ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
18-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 168, పేజీలు : 10+6 వెల : 6.50

**తమిళ మంత్రి, ఎంపి కుమారుని ఇళ్లలో ఇడి తనిఖీలు**

**మణిపూర్‌లో మళ్లీ కాల్పులు: ఇద్దరు మృతి**

5లో



సోమవారం బెంగళూరులో జరిగిన విపక్ష కూటమి సమావేశంలో పాల్గొన్న నేతలు

# ఎన్డీయేను ఓడిస్తాం

## అది మా ఏకైక లక్ష్యం

## విపక్షనేతల రెండో విడత భేటీకి 50 మంది నేతలు హాజరు

## విందు భేటీలో అభిప్రాయ భేదాలకు పరిష్కారం

**బెంగళూరు, జులై 17:** విపక్షాల ఉమ్మడి కార్యాచరణ ప్రధాన అజెండాగా బెంగళూరులో రెండో విడత విపక్ష ఐక్యకూటమి సమావేశం ప్రారంభం అయింది. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి సుమారు 26 పార్టీలనుంచి 50 మందివరకూ నాయకులు హాజరయ్యారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సైతం బెంగళూరు సమావేశానికి రావడం పార్టీపరంగా అత్యంత ప్రాధాన్య ≫2

# నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు

2లో

# గణనీయంగా పెరిగిన ఆదాయం

## గత యేడాదితో పోల్చితే 23.74 శాతం వృద్ధి

## మైనస్ 5.28 శాతం లిక్కర్ అమ్మకాలు

## రాష్ట్రానికి ఆదాయాన్నిచ్చే శాఖలపై సమీక్షించిన సిఎం జగన్



**విజయవాడ,జులై17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఆయా విభాగాల పరిధిలో ఆదాయాలు గణనీయంగా పెరిగాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. గతంలో ఆదాయాల పరంగా ఉన్న లీకేజీలను అరికట్టడం వలనే ఇది సాధ్యమైందన్నారు. పారదర్శక విధానాలు, మన ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు కూడా ఆదాయాన్ని పెంచాయన్నారు. రవాణారంగంలో సంస్కరణలు అవసరమన్నారు. ఈ రంగంలో ఆదాయ వృద్ధి పెరగాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం జరగాలన్నారు. వాహనాలపై పన్నుల విషయంలో కొత్త విధానాలను అన్వేషించాలన్నారు. ఇవి కొనుగోలుదారులను ప్రోత్సహించే దిశలో ఉండాలన్నారు. ఆదాయ అర్జనలపై ఈ ఆర్థికసంవత్సరంలో గత మూడు నెలల ప్రగతిపై సీఎం సోమవారం తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో గత నెలవరకు 91శాతం లక్ష్యం చేరిన జీఎస్టీ పన్నుల వసూళ్ళు చేసిన అధికారుల పనితీరు ప్రశంసనీయమన్నారు. జూన్ వరకు రూ.7,653.15కోట్లు జీఎస్టీ పన్నులు వసూళ్ళు అయ్యాయని అధికారులు సీఎంకు సమావేశంలో వివరించారు. గత యేడాదితో పోలిస్తే ఇదేకాలంలో 23.74శాతం జీఎస్టీ వసూళ్ళు పెరిగాయని అధికారులు సీఎం కు వివరించారు. ఈ వృద్ధిపెంచాలని కోరారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని బాగా తగ్గించాలన్నారు. నాటు సారా అనే మాట రాకూడదన్నారు. నాటు సారా తయారీ చేస్తున్న కుటుంబాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలు చూపాలన్నారు. ఆయా కార్యక్రమం కింద రూ.16.17 కోట్లు ఇప్పటికే వారి సంక్షేమం కోసం పంపిణీచేసామని అధికారులు సిఎంకు వివ రించారు. వారందరు ఇతర జీవనోపాధి రంగాల్లో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిరంతం కొనసాగించాలన్నారు. ఆయా గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్న వారిలో చైతన్యం కలిగించాలన్నారు. రీ సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభఅయ్యాయని అధికారులు సిఎంకు వివ ≫2



## సభా హక్కుల కమిటీ

# చైర్మన్‌గా భూమన

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సభా హక్కుల కమిటీ చైర్మన్‌గా తిరుపతి శాసనసభ్యులు, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు ఉత్తర్వులు సోమవారం జారీ అయ్యాయి. కరుణాకర్ రెడ్డి వైకాంగ్రెస్‌పార్టీ శాసనసభ్యులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అత్యంతసన్నిహితులు. స్వతహా అభ్యుదయభావాలున్నవ్యక్తి కరుణాకరరెడ్డికి సీఎం జగన్ మలిదశ మంత్రివర్గ విస్తరణలో ≫2

# రాష్ట్ర హక్కులు కాపాడలేని వైఎస్సార్సీ

## ఎపిలో విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లో గళమెత్తండి

## పోలవరంపై ప్రభుత్వ తప్పిదాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి

## టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు



సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ ఎంపీలతో సమావేశమైన టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి, జూలై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. 10ఏళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరికొద్ది నెలల్లో ముగుస్తున్నా, వైకాపా ప్రభుత్వం రాష్ట్రహక్కులు కాపాడలేకపోయిందన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి పార్లమెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలతోచంద్రబాబునాయుడు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశమయ్యారు. 31మంది ఎంపిలు ఉండి, కేంద్రం నుంచి రాష్ట్రానికి వీళ్లఏంసాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రత్యేక హోదాతెస్తానని ఊరూరాతిగిరి ఓట్లువేయుంచుకున్న జగన్‌రెడ్డి ≫2



# జనసేనతో బిజెపి పొత్తు

## పార్టీ జాతీయ ఒబిసి అధ్యక్షుడు లక్ష్మణ్

**రేణిగుంట, జూలై 17 ప్రభాతవార్త:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందని బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బీజేపీ ఎన్నికల కమిటీ సభ్యులు డా. కె.లక్ష్మణ్ అన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా సోమవారం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో కాషాయదళం ఘనంగా స్వాగతం పలికింది. పలువురు బీజేపీ నేతలు ఆయనకు పూలమాలలు వేసి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. విమనాశ్రయ పోర్టు కోలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జనసేనతో పొత్తు పెట్టుకుంటుందన్నారు. బీజేపీ పార్టీని దక్షిణాది రాష్ట్రాల్లో బలోపేతం చేయడానికి ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. అందులో భాగంగా సంస్థాగత మార్పులో ≫2






సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము, తదితరులు

# ఎన్డీయేను ఓడిస్తాం

≫ తను సంతరించుకుంది. నిరుద్యోగం, ఉమ్మడి శిక్షాస్మృతి, మణిపూర్ హింస, వంటి అంశాలపై చర్చించడంతోపాటు 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించడం ఏకైక లక్ష్యంగా ఈ భేటీ జరుగుతోంది. గడచిన రెండునెలల్లో రెండోసారి విపక్ష కూటమి సమావేశం అవుతోంది. ఎన్డీయే ఓటమి కర్ణాటకనుంచే ప్రారంభం అవుతున్నదని ఈసందర్భంగా కర్ణాటక సీఎం, డిప్యూటి సిఎంలు పేర్కొనడం సమావేశానికి వచ్చిన నేతల్లో జోష్ నింపింది. బీహార్ సిఎం నితీష్‌కుమార్, ఆర్జెడీ నేత లాలూప్రసాద్‌యాదవ్, హిమాచల్‌సిఎం, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, బెంగాల్‌సిఎం మమతా బెనర్జీ ఇతర ముఖ్య నేతలందరూ పాల్గొన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌నుంచి ముగ్గురు మాజీ సీఎంలుసైతం సదస్సులో పాలు పంచుకున్నారు. ఎఐసిసి ప్రస్తుత అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతోపాటు బీహార్‌డిప్యూటిసిఎం తేజస్వియాదవ్, పంజాబ్ సిఎం భగవంత్‌మాన్,జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్; మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే, యుపి మాజీ సిఎం అఃలేష్ యాదవ్, సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజా తదితరులు పాల్గొన్నారు. తొలిసమావేశానికి హాజరయి విపక్ష కూటమికి పలుసూచనలు చేసిన ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తొలిరోజు సమావేశానికి రాలేదు. అయితే రెండోరోజు సమావేశంలో పాల్గొంటారని ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి వేణుగోపాల్ చెప్పారు. ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగుతాయని సీట్ల పంపకం, కేటాయింపు, సమిష్టి ఉమ్మడి కార్యాచరణ, బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారంచేయడం వంటి వాటిపై ఏకాభిప్రాయానికి వచ్చే కృషిజరుగుతుందన్నారు. బెంగళూరుకువచ్చిన నాయకులందరికీ ముందు ప్రత్యేక విందును ఏర్పాటుచేసారు కర్ణాటక నేతలు. ఈసందర్భంగానే సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ కర్ణాటకనుంచే బిజెపి పతనం ప్రారంభం అయిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచే సమస్యేలేదంటూ ఢంకా బజాయించి చెప్పారు. ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా మాట్లాడుతూ భావసారూప్యత కలిగిన రాజకీయ పార్టీలన్నీ ఏకం కావడంతో ఇక ముందుముందు బిజెపికి నిద్రలేని రాత్రులే మిగులుతాయని వ్యాఖ్యానించారు. మంగళవారం రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకే ప్రారంభం అవుతుంది. లోక్‌సభ మెజార్టీ స్థానాల్లో కామన్ విపక్ష అభ్యర్థులను పోటీకి దించాలన్న ప్రతిపాదనతోపాటు కనీస ఉమ్మడి ప్రణాళిక ముసాయిదాకు ఒక కమిటీని ఏర్పాటుచేయడం, 2024 సార్వత్రిక ఎన్నికలకు విపక్ష కూటమి ప్రధాన అజెండా రూపకల్పన,రాష్ట్రాలవారీగా సీట్ల పంపకాలు, ఇవిఎంలు, ఎన్నికల సంస్కరణలు, అలయన్స్ అధ్యక్షుడు లేదా చీఫ్ పదవికి విపక్షనేతలు ఒక అభ్యర్థిని సూచించడం వంటివి ప్రధాన అజెండాగా నిలిచాయి. సదస్సు ప్రారంభం రోజు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ 40 మందిపార్టీల మద్దతు ఉందని ప్రకటించుకుంటున్న ఎన్‌డిఎ అభ్యర్థి ప్రధానిమోడీకి భయంపట్టుకుందని, 40 పార్టీల వివరాలు చెప్పాలని పేర్కొన్నారు. గతంలో విపక్షకూటమిపై విమర్శలు చేసిన బిజెపికి ప్రధానికి ఇపుడు ఓటమి భయం పట్టుకుందని, అందుకే హడావిడిగా సమావేశం ఏర్పాటుచేసుకున్నారని చెప్పారు. రెండోవిడత విపక్ష కూటమి సమావేశానికి హాజరైన నాయకులంతా కూడా బిజెపి, ఎన్డీయే వైఖరిని దుయ్యబడుతూ మాట్లాడారు. రెండోరోజు జరిగే సమావేశంలోనే కచ్చితమైన అజెండాను రూపొందించడంతోపాటు పార్టీ భవిష్యత్‌కార్యాచరణను కూడా నిర్ణయిస్తారని పలువురు నాయకులు వెల్లడించారు.

# గణనీయంగా పెరిగిన ఆదాయం

≫ రించారు. వీటి ద్వారా రూ.8.03 కోట్లు ఆదాయం వచ్చిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. గనులు - ఖనిజాల శాఖ నుంచి గడి చిన మూడేళ్లలో 32శాతం సీఏజీఆర్ సాధ్య మైందని అధికారులు వెల్లడించారు. 2018-19లో ఈ శాఖ నుంచి ఆదాయం రూ.1950 కోట్లు వస్తే, 2022-23 నాటికి రూ.4,756 కోట్లు వచ్చిందన్నారు. 2724 మైనింగ్ లీజుల్లో 1555 చోట్ల తిరిగి కార్యకలపాలు ప్రారంభించినట్లు అధికారులు సీఎం జగన్‌కు నివేదించారు. ఈ ఆదాయం మరింత వృద్ధి చేయాలని కోరారు. ఏపీఎండీసీ ఆర్థిక పనితీరు మెరుగుపడిందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ఏపీఎండీసీ ఆదాయం 22-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1806 కోట్లుకు పెరిగిందని తెలిపారు. 2023-24 నాటికి రూ.4వేల కోట్లుకు ఏపీ ఎండీసీ ఆదాయం చేరుతుందని అంచనా అని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఏపీఎండీసీకి మంగంపేట బైరటీస్,సులియారీ బొగ్గుగనుల నుంచి భారీగా ఆదాయం లభిస్తుందని తెలిపారు. సులియారీ నుంచి ఏడాదికి 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. గతంలో గనుల, ఖనిజాల శాఖ, ఏపీఎండీసీ నుంచి వచ్చే ఆదాయాలకన్నా మనం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆదాయం గణనీయంగా పెరగడం ప్రశంసనీయమని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. హోం శాఖ మంత్రి తానేటి వనిత, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, అటవీ పర్యావరణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుమార్ ప్రసాద్, పురపాలక పట్టణాబివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా,రోడ్లు రవాణా,భవనాల శాఖ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, రవాణా శాఖ కమీషనర్ మనీష్ కుమార్ సిన్హా,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్,గుల్జార్, చీఫ్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ ఎం.గిరిజా శంకర్, ప్రొహిబిషన్ అండ్‌ఎక్సైజ్ కమిషనర్ వివేక్ యాదవ్, మున్సిపల్ అడ్మిని స్ట్రేటివ్ కమీషనర్ కోటేశ్వరరావు,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమీషనర్ రామకృష్ణ, ఏపీ స్టేట్ బెవరెజెస్ కార్పొరేషన్ ఎండీ డీ,వాసుదేవరావు, మైన్స్ డైరెక్టర్ వెంకటరెడ్డి తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర హక్కులు కాపాడలేని వైఎస్సార్సీ

≫ ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్రానికి కనీసం ఒక్క ప్రాజెక్టు గానీ, ఒక సంస్థను గానీ తెచ్చారా? అని ప్రశ్నించారు. తెదేపా చొరవతో రాష్ట్రంలో ఏర్పాటు అయిన కేంద్ర సంస్థలకు ఈ నాలుగేళ్లలో కనీసం నిధులు కూడ తేలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రాజెక్టులపై ఒక్క ఎంపీ కూడ ఒక్కసారి కూడ కేంద్రానికి విన్నపం చేసిన దాఖలాలు లేవని అన్నారు.. విశాఖ రైల్వేజోన్, మెట్రో, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు సహా ఏ ఒక్క ప్రాజెక్టు విషయంల కూడ ఒక్కసారి కూడ వైకాపా ప్రభుత్వం కేంద్రం నుంచి ఏమీ తేలేకపోయిందని విమర్శించారు. జగన్ తన కేసుల విషయంలో లాబీయింగ్ కోసమే తన పార్టీ ఎంపీలను వాడుతున్నారు తప్ప,, రాష్ట్ర ప్రయోజనాలపై వారికి కనీస బాధ్యత లేదని అన్నారు.. వైకాపా ప్రభుత్వానికి అప్పులు తెచ్చుకోవటంలోఉన్న శ్రద్ధ హక్కులు సాధించటంలో లేదని అన్నారు. తాము ఎంపిలమన్న విషయం ఎంపిలు ఎప్పుడో మరిచిపోయారని అన్నారు, వాళ్లు ఎంపిలు అని ఇటు రాష్ట్ర ప్రజలూ గుర్తించటం లేదని వారి పనితీరు అంత దారుణంగా ఉందని చంద్రబాబు అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన సమస్యలపై టిడిపిపిలో చర్చించారు.. రాష్ట్రంలో పూర్తిగా గాడి తప్పిన లా అండ్ ఆర్డర్, విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లోమాట్లాడాలని చంద్రబాబు ఎంపి లకు సూచించారు. స్వయంగా కేంద్ర మంత్రులే రాష్ట్రంలో పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో.. రాష్ట్ర పరిస్థితులన పార్లమెంట్ వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అక్రమ కేసులు, దళిత, గిరిజనులు, బిసి, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం తన అసమర్థత కారణంగా తప్పులమీద తప్పులు చేసి జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరంను ఎలా నాశనం చేసిందో కూడ పార్లమెంట్‌లో లేవనెత్తాలని చంద్రబాబు సూచించారు.. పిపిఎ హెచ్చరికలు, కేంద్రప్రభుత్వ సూచనలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రివర్స్ నిర్ణయాల వల్ల పోలవరానికి జరిగిన నష్టాన్ని పార్లమెంట్‌లో చర్చించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలనానరు.. అనుసంధానం వల్ల జరిగే లబ్ధిని ప్రత్యేకంగా పార్లమెంట్‌లో చర్చించాలని, తెదేపా హయాంలో నదుల అనుసంధానంపై మన ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే ఫలితాలను కూడ చర్చకు తీసుకురావాలని కోరారు.. కేంద్రం కూడ దేశంలో నదుల అనుసంధానంపై దృష్టిపెట్టాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లోరానున్న బిల్లులపై ఆయా సందర్భాలకు అనుగుణగా పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని పార్టీ ఎంపీలకు చంద్రబాబు తెలిపారు. ఈసమావేశంలో పార్టీ ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, కేశినేని నాని, కనకమే డల రవీంద్రయాదవ్, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు ఉన్నారు.



సోమవారం బ్యాంకాక్‌లో బంగ్లా విదేశాంగమంత్రి అబ్దుల్ మోమెన్ బృందంతో భేటీ అయిన భారత విదేశాంగమంత్రి జైశంకర్

# సభా హక్కుల కమిటీ ఛైర్మన్‌గా భూమన

≫ మంత్రి పదవి లభిస్తోందని భావించారు.స్పీకరు తమ్మినేని సీతారామ్‌కు మంత్రి పదవి ఇస్తే కరుణాకర్‌రెడ్డికి స్పీకరు పదవి ఇస్తారని భావించారు.అది జరుగలేదు.అనంతర పరిణామాల్లో ఆయనకు టీటీడీ ఛైర్మన్ లేని పక్షంలో కేబినెట్ హోదా కూడిన పదవిని ఇస్తారని భావించారు.ఈ నేపథ్యంలో ఆయనను సభా హక్కుల కమిటీ ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది.ఇక ప్రివిలేజీ కమిటీ సభ్యులుగా మాజీ డిప్యూటీ స్పీకరు కోన రఘుపతి,భాగ్యలక్ష్మి,సుధాకర్‌బాబు,అబ య్యచౌదరి.చిన్న అప్పలనాయుడు,అనగాని సత్యప్రసాద్‌లు నియమితులయ్యారు.వీరిలో అనగాని సత్య ప్రసాద్ రేపల్లె నుంచి ఎన్నికైన తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యుడు.గత నాలుగేళ్ళగా అసెంబ్లీలో టీడీపీ శాసనసభ్యులతో కలిసి స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేయడం ద్వారా అనగాని సత్యప్రసాద్ గుర్తింపు పొందారు.వీటితో పాటు అసెంబ్లీ జాయింట్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించింది.

# జనసేనతో బిజెపి పొత్తు

≫ భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులను మార్చిందన్నారు. అటు తెలంగాణలో ఒంటరిగా ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేనతో కలిసి పాగా వేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మహా సన సంపర్క్ అభియాన్ పథకంలో భాగంగా గత 9 సంవత్సరాల బీజేపీ పాలనలోని అభివృద్ధిని గ్రామ గ్రామాల్లో తెలియజేస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని గెలిపించకపోయినా మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం టీం ఇండియాలో భాగంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కుల, కుటుంబ, ప్రాంతీయ రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. తెలుగుదేశంపార్టీతో పొత్తు ఉండదా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా సమాధానాన్ని సున్నితంగాదాటవేశారు. అన్ని పార్టీలు అంగీకరిస్తే జమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దీని వల్ల ఎన్నికల ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు కోలా ఆనందకుమార్, సామంచి శ్రీనివాస్, బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బీడీ బాలాజీ, బీజేపీ నేతలు జయరాం, వరప్రసాద్, గురవయ్య యాదవ్, నవీన్, మణి, వాసు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఎన్డీయే సమావేశానికి 38 పార్టీలు

## బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా



**న్యూఢిల్లీ,జులై 17:** ఎన్టీయే ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న 18వ తేదీ సమావేశానికి మొత్తం 38 పార్టీలు హాజ రవుతున్నాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా చెప్పారు. ఏడాదిలోపే లోక్‌సభ ఎన్నిక లకు వెళుతు న్నందున ప్రధాని మోడీ మరోసారి ఈ ఎన్నికల్లో గెలిచేవి ధంగా వ్యూహాలను అమలుచేస్తున్నారు.ఎన్టీయే కీలక సమా వేశంలో నడ్డాతోపాటే ప్రధాని మోడీ కూడా పాల్గొంటారు. ఇందుకోసం అన్ని వర్గాల సమతుల్యతకోసం మొత్తం అన్నిపార్టీలను కూడా సమావేశానికి ఆహ్వానించారు.మోడీతోనే నేరుగా ఈ పార్టీల నాయకులు భేటీ అవుతారు. బిజెపి చీఫ్ నడ్డా సోమవారం పాత్రికే యులతో మాట్లాడుతూ ఎన్డీయే గడచిన తొమ్మిదేళ్లలో ఎంతో వృద్ధిని సాధించిందని చెప్పారు. ప్రధానిమోడీ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను అన్నివర్గాలు ఆదరిస్తున్నాయని చెప్పారు. ఈ వారాం తంలోనే ఎస్‌బిఎస్‌పి అధినేత సుహేల్‌దేవ్ భారతీయసమాజ్‌పార్టీ అధినేత రాజ్‌భర్‌తాను ఎన్డీయేలో చేరుతు న్నట్లుప్రకటించారు.ఎస్సీ ఎస్టీబిసి వర్గాలను కలుపుకునిపోయే క్రమంలోనే రాజ్‌భర్‌కు ఆహ్వానంపలికినట్లు తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:17/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 267148
2nd Prize Rs.7000/- 28786
3rd Prize Rs.3500/-
09999 11063 13374 18442 28212
47241 54105 66646 73312 76485
4th Prize Rs.200/-
2086 2345 3691 3777 3876 5068 5763
5956 9573 9647
5th Prize Rs.100/-
1893 3349 4517 4755 6015 6905 7631
9072 9121 9991
6th Prize Rs.50/-
0054 1440 3248 4783 6138 7678 8956
0124 1513 3296 4784 6140 7693 9089
0275 1514 3339 4809 6141 7758 9096
0320 1596 3371 4817 6188 7878 9160
0339 1631 3445 4850 6538 8246 9271
0343 1643 3637 4888 6626 8298 9381
0366 1763 3782 4958 6881 8418 9643
0512 1915 3904 4964 7059 8482 9727
0671 2044 4048 5098 7132 8598 9879
0855 2182 4079 5115 7206 8635 9946
0990 2462 4222 5334 7221 8713
1030 2504 4393 5428 7318 8716
1240 2727 4460 5601 7396 8724
1272 2914 4705 5958 7435 8878
1412 3049 4738 6136 7619 8904

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 521971
2nd Prize Rs.7000/- 42615
3rd Prize Rs.3500/-
03858 15553 23615 25829 48203
57023 63614 71111 71780 85963
4th Prize Rs.200/-
2992 4172 4382 4628 5650 6915 7334
8139 8630 8718
5th Prize Rs.100/-
0423 0580 0713 1828 2334 4342 4629
5360 5637 8528
6th Prize Rs.50/-
0297 1335 2840 4483 5785 7129 8178
0308 1591 3278 4514 5854 7133 8346
0388 1595 3390 4647 5899 7183 8370
0456 1607 3396 4722 5901 7208 8809
0474 1626 3442 4798 6021 7272 9093
0673 1819 3601 4808 6124 7345 9140
0730 1887 3721 4970 6167 7368 9202
0734 1984 3736 5234 6381 7486 9368
0749 2004 3832 5286 6547 7553 9565
0765 2011 3965 5340 6600 7654 9660
0781 2078 4037 5424 6670 7785
0891 2111 4101 5590 6728 7794
1042 2304 4152 5595 6763 7949
1052 2562 4279 5613 6854 8054
1079 2812 4350 5741 7111 8108

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:17/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 912357
2nd Prize Rs.7000/- 27367
3rd Prize Rs.3500/-
15019 24764 25854 26315 29483
32840 38505 39999 55573 96220
4th Prize Rs.200/-
0999 1519 3043 4090 4671 4814 6170
7958 9563 9627
5th Prize Rs.100/-
0479 0759 2169 2527 2554 2740 3506
3558 4568 6732
6th Prize Rs.50/-
0043 1066 3166 4327 5775 7242 8562
0151 1108 3196 4332 5957 7321 8729
0160 1127 3267 4360 6042 7325 8964
0229 1163 3478 4783 6086 7662 8968
0309 1173 3499 4908 6393 7923 9263
0314 1321 3514 4955 6513 8018 9347
0408 1474 3555 5009 6520 8027 9415
0500 1494 3803 5011 6533 8069 9475
0698 1509 3806 5179 6706 8122 9583
0786 1667 3830 5180 6823 8178 9674
0870 1672 3887 5189 6948 8213
0879 2120 3989 5367 7082 8381
0885 2797 4248 5539 7126 8425
0920 2882 4287 5653 7135 8520
1002 3039 4318 5708 7207 8558

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 532423
2nd Prize Rs.7000/- 40082
3rd Prize Rs.3500/-
10630 24170 24588 31538 34385
36833 48640 51854 58386 98044
4th Prize Rs.200/-
0180 0615 1937 2441 2606 3815 5463
6376 7525 7939
5th Prize Rs.100/-
0022 0963 3118 5025 5573 6085 6506
8630 9315 9687
6th Prize Rs.50/-
0116 2075 3589 5069 6530 7644 9167
0400 2184 3642 5118 6620 7840 9185
0448 2209 3974 5152 6777 7913 9514
0626 2216 3980 5230 6909 8169 9552
0832 2218 3990 5332 7037 8368 9633
1032 2336 4040 5448 7104 8409 9646
1678 2359 4047 5567 7168 8551 9896
1819 2670 4405 5873 7211 8580 9932
1838 2832 4413 5876 7247 8686 9963
1869 2865 4455 5880 7402 8848 9988
1886 2896 4512 5962 7471 8858
1935 3117 4515 6028 7516 8946
1936 3140 4896 6123 7524 8948
2031 3346 4952 6187 7526 8991
2045 3458 4993 6294 7633 9064

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 485139
2nd Prize Rs.7000/- 49743
3rd Prize Rs.3500/-
31051 31665 55878 61475 66258
73537 76924 84224 96822 99414
4th Prize Rs.200/-
0017 1201 1510 2824 3300 7558 7850
8674 9435 9646
5th Prize Rs.100/-
2101 2547 2965 3296 3836 4122 4715
5073 8150 9901
6th Prize Rs.50/-
0016 1778 3047 4804 6262 7578 8971
0075 1796 3077 4882 6290 7594 9107
0442 2047 3081 4905 6330 7634 9240
0470 2072 3237 4955 6453 7637 9311
0519 2259 3399 5094 6521 7651 9318
0617 2320 3437 5212 6530 7664 9358
0648 2387 3472 5362 6831 7861 9375
0680 2403 3523 5469 6943 8308 9628
0784 2507 3570 5554 7083 8434 9873
0977 2553 3763 5790 7179 8505 9940
1033 2561 3806 5791 7265 8511
1039 2605 3850 5817 7370 8591
1405 2633 4001 5881 7403 8593
1407 2639 4092 5885 7491 8634
1472 2948 4134 5922 7492 8637

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 415856
2nd Prize Rs.7000/- 72626
3rd Prize Rs.3500/-
06371 09367 23904 44041 52433
71689 76171 77377 84873 93318
4th Prize Rs.200/-
1756 2116 2727 2885 3747 4047 4636
4945 6054 7854
5th Prize Rs.100/-
0691 1701 4501 5166 5247 5698 5842
6451 7009 8064
6th Prize Rs.50/-
0003 1818 3387 5334 6429 7929 8996
0040 2055 3825 5374 6538 7974 9007
0106 2072 3868 5462 6560 8125 9358
0427 2267 3913 5466 6578 8291 9387
0477 2329 4245 5590 6611 8322 9412
0584 2442 4343 5756 6638 8344 9554
0964 2550 4484 5773 6706 8436 9731
1179 2565 4548 5825 6853 8498 9745
1182 2877 4566 5930 6866 8499 9866
1183 2897 4594 5946 6969 8535 9989
1229 2959 4714 6060 7004 8647
1282 3006 4977 6209 7036 8678
1337 3058 5100 6343 7349 8756
1631 3263 5181 6374 7713 8787
1769 3303 5256 6380 7846 8812

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:17/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 385683
2nd Prize Rs.7000/- 55060
3rd Prize Rs.3500/-
06893 08759 26434 32855 34051
50249 57846 68754 77403 86811
4th Prize Rs.200/-
0647 2684 2975 3755 4332 6152 6448
6942 8744 9241
5th Prize Rs.100/-
0364 0388 0710 0741 4416 5218 5609
5917 7717 7842
6th Prize Rs.50/-
0041 1848 3199 4322 6070 7383 9385
0165 1986 3210 4434 6093 7393 9405
0170 2176 3431 4607 6243 7402 9536
0270 2186 3550 4897 6440 7882 9549
0383 2208 3700 5043 6478 7902 9621
0424 2218 3726 5061 6483 7966 9743
0648 2313 3727 5102 6499 7982 9833
0816 2386 3934 5202 6533 7996 9866
1008 2629 4040 5385 6536 8105 9921
1073 2680 4056 5421 6615 8255 9942
1160 2733 4083 5542 6616 8606
1377 2740 4127 5731 7000 8662
1640 2884 4150 5945 7004 8767
1736 2888 4179 5974 7157 8919
1803 3170 4202 6023 7279 8937

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 434970
2nd Prize Rs.7000/- 10672
3rd Prize Rs.3500/-
07723 13939 30088 66736 67177
70060 78997 89308 93626 99720
4th Prize Rs.200/-
1596 1813 2130 2149 2351 4040 5002
7478 7888 8099
5th Prize Rs.100/-
1506 1671 3374 3392 4592 6005 7730
7828 8092 8925
6th Prize Rs.50/-
0004 1478 2583 4677 6279 7756 8966
0032 1679 2622 4952 6352 7935 9007
0194 1727 2918 5192 6354 7940 9191
0276 1779 2923 5211 6400 8071 9636
0539 1787 2947 5262 6436 8141 9655
0594 1864 3073 5356 6469 8204 9693
0612 1954 3411 5372 6516 8528 9731
0635 2097 3512 5498 6543 8530 9908
0647 2105 3540 5695 6793 8595 9911
0902 2176 3559 5757 6900 8609 9956
0994 2299 3571 5809 7220 8738
1100 2392 3950 5814 7381 8739
1368 2431 4092 5851 7435 8784
1383 2491 4474 6031 7495 8837
1404 2513 4623 6148 7750 8956

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:17/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 843839
2nd Prize Rs.7000/- 33183
3rd Prize Rs.3500/-
08154 08406 20342 31068 48855
52974 58189 58642 70508 90634
4th Prize Rs.200/-
1025 1314 1607 3799 4503 5604 8393
9056 9534 9634
5th Prize Rs.100/-
0060 0666 1709 1732 1968 2625 6788
7980 8394 9221
6th Prize Rs.50/-
0029 1126 2554 4762 5859 7204 8634
0047 1138 2636 4837 6020 7263 8797
0064 1186 2652 4910 6178 7365 8810
0153 1283 3070 4931 6188 7461 9200
0167 1368 3083 4989 6196 7560 9354
0209 1381 3104 5081 6237 7598 9417
0290 1670 3173 5140 6256 7601 9511
0332 1867 3209 5196 6431 7689 9739
0390 1901 3436 5329 6461 7705 9837
0418 1943 3450 5397 6537 7757 9958
0435 2104 3893 5544 6617 7773
0482 2134 3959 5653 7005 8280
0556 2209 4119 5681 7107 8332
0910 2357 4212 5736 7156 8385
0985 2373 4454 5740 7199 8545

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 556717
2nd Prize Rs.7000/- 48582
3rd Prize Rs.3500/-
19640 26500 32286 32362 35463
43468 58294 59846 72077 82161
4th Prize Rs.200/-
1823 2868 3550 4549 5124 5681 5993
7717 8566 9146
5th Prize Rs.100/-
0360 0853 1423 3043 3101 3173 4173
4266 5504 5849
6th Prize Rs.50/-
0057 1505 3619 5514 7383 8374 9561
0084 1646 3680 5938 7485 8431 9578
0157 1903 3730 5956 7564 8446 9609
0176 2143 3764 5981 7584 8536 9664
0256 2156 3859 6072 7682 8649 9713
0367 2375 3879 6244 7695 8709 9766
0780 2431 3979 6254 8007 8764 9813
1047 2489 4101 6340 8045 8824 9884
1122 2739 4319 6455 8051 8880 9962
1134 2778 4404 6561 8080 9078 9982
1234 2969 4650 6909 8103 9255
1242 3115 4714 7015 8173 9336
1430 3231 4912 7121 8233 9363
1437 3389 5366 7266 8243 9464
1450 3602 5383 7356 8253 9499

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:17/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 831844
2nd Prize Rs.7000/- 86312
3rd Prize Rs.3500/-
18639 31342 42129 42543 53629
64818 75207 75749 86906 97449
4th Prize Rs.200/-
0566 0987 2911 3448 3565 5171 5489
6434 7727 8346
5th Prize Rs.100/-
0425 1073 2686 2981 3472 6152 8857
8869 8998 9089
6th Prize Rs.50/-
0115 1453 2876 4933 6295 6974 9106
0151 1668 3037 4982 6301 7136 9185
0389 1688 3041 5048 6384 7146 9321
0479 1718 3381 5086 6438 7171 9348
0496 1966 3406 5128 6519 7476 9354
0513 2015 3407 5393 6646 7546 9628
0567 2236 3794 5465 6667 7555 9721
0757 2340 3886 5550 6677 7579 9758
0878 2521 3906 5574 6681 7788 9872
0905 2631 3962 5575 6693 8027 9929
0911 2705 4089 5636 6703 8088
1005 2712 4209 5664 6711 8745
1148 2720 4417 5737 6818 8770
1240 2795 4505 5885 6901 8822
1435 2841 4732 5913 6952 9075

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 728305
2nd Prize Rs.7000/- 39359
3rd Prize Rs.3500/-
17109 28752 39721 41125 52718
63136 74557 85511 96418 96758
4th Prize Rs.200/-
0511 0761 0775 1588 2965 3757 6867
6985 7130 7999
5th Prize Rs.100/-
0755 1053 2007 5423 6398 6668 7769
7837 8604 9261
6th Prize Rs.50/-
0229 1971 3654 5810 6814 8152 8892
0295 2019 3655 5921 6893 8262 9019
0422 2064 3838 5961 7004 8343 9231
0582 2140 4071 5994 7058 8365 9242
0695 2259 4149 5996 7097 8379 9340
0721 2312 4226 6087 7100 8383 9422
0850 2492 4232 6092 7152 8437 9452
0980 2513 4448 6246 7184 8514 9651
1046 2543 4558 6249 7331 8545 9680
1132 2596 4790 6334 7359 8569 9727
1146 2721 4836 6545 7443 8600
1220 2840 5083 6569 7490 8670
1348 3064 5089 6654 7598 8703
1473 3112 5191 6784 7624 8704
1572 3501 5480 6787 7824 8721

# ఏపి రాష్ట్ర విద్యాశాఖలో భారీ అవినీతి!



ధర్నాచౌక్‌లో నిరసన చేపడుతున్న కెజిబివి ఉపాధ్యాయులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలిక (కెజిబివి) విద్యాలయాల్లో ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులను తిరిగి విధుల్లో కొనసాగించాలని నూతనంగా యిచ్చిన నోటిఫికేషన్‌లో గతంలో చేసిన గెస్ట్ ఫ్యాకల్టీలను పిజిటి, సిఆర్జీలను కొనసాగిస్తూ కొత్తవారిని మిగిలిన ఖాళీల్లో భర్తీ చేయాలని, గాంధీనగర్ ధర్నాచౌక్‌లో జరిగిన దర్నాలో జై భీమ్ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు అదాడి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగు, ఇంగ్లీషు ఫ్యాకల్టీలను క్రమబద్ధీకరణ చేసి తిరిగి వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని కెజిబివిలో గెస్ట్ ఫ్యాకల్టీలను కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగిస్తూ తద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మేమంతా పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా ఏడు సంవత్సరాల క్రితం నోటిఫికేషన్ ద్వారా డెమో వెరిఫికేషన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా పద్ధతి ప్రకారం సెలక్టయి విధుల్లో ఉన్నామని, ఇప్పుడు 1500 నూతన సిబ్బందికి ఉద్యోగాలు ఇస్తున్నట్లు నోటిఫికేషన్లు ప్రకటించారు. ఏడు సంవత్సరాల నుండి మేము పనిచేస్తున్నా పట్టించుకోకుండా, విధుల్లోకి తీసుకోకుండా కొత్త సిబ్బందికి రాత్రికి రాత్రి రిక్రూట్‌మెంట్, అపాయింట్‌మెంట్ జాయినింగ్ ఆర్డర్ చేసి యిచ్చారు. ఇందులో అవినీతి లేదా..? అని విద్యాశాఖ మంత్రిని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై స్పందించనట్లయితే మేము అమరణ నిరాహార దీక్ష లేదా సిఎం ఇల్లు ముట్టడికి పిలుపునిస్తూ కార్యచరణ చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఎం రాజేశ్వరి నవభారతి రేష్మ స్వప్న కుమారి శ్రీలక్ష్మి సి.అంకమ్మ ఎస్.అనిత పి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్-5జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ 21కి వాయిదా

**విజయువాడ,జూలై 17,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంతంలో ఆర్-5 జోన్ పరిధిలోని సీఆర్డీఏ భూముల్లో పేదలకు ఇళ్ళ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 21వ తేదికి వాయిదా వేసింది.ఈ సీఆర్డీఏ పరిధిలోని ఈ భూముల్లో ఇంచుమించు 50వేల మందికి ఏపీ ప్రభుత్వం ఇళ్ళ పట్టాలను ఇచ్చింది.ఈ పట్టాల కేటాయింపుపై కొందరు ఏపీ హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు వేసారు.న్యాయస్థానాలు ఈ పిటిషన్‌లను కొట్టివేస్తూ, అక్కడ ఇళ్ళ ఇవ్వడానికి అనుమతినిచ్చిన తరువాతనే నివేశన స్థలాల పట్టాలను ప్రభుత్వం ఇచ్చింది.ఇళ్ళ స్థలాలను ఇచ్చిన పేదలకు ఇళ్ళు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఆ మేరకు సన్నాహకాలను ప్రారంభించింది.ఇళ్ళ నిర్మాణానికి సుప్రీం కోర్టు అనుమతి ఇవ్వలేదని,అయినా ఈ భూములను సీఆర్డీఏకి రైతులు పూర్తిగా బదలాయించలేదని, వాటిని పేదలకు పంచడానికే వీలులేదని,ఇళ్ళ నిర్మాణానికి అనుమతి ఏలా ఇస్తారని ప్రశ్నిస్తూ కొందరు హైకోర్టులో పిటిషన్‌లు వేసారు.సుప్రీం కోర్టు తీర్పు అంశాలను హైకోర్టుకు తెలిపాలని గత విచారణలో హైకోర్టు ప్రభుత్వాన్ని కోరుతూ ఆదేశాలు జారీ చేసింది.ఈ నేపథ్యంలో నేడు హైకోర్టు ఇదే పిటిషన్‌పై విచారణ నిర్వహించింది.

ఈ క్రమంలో సు ప్రీం కోర్టులో ఇళ్ళ స్థలాల కేటాయింపుకు అనుమతినిచ్చారు తప్పించి నిరా ్మణాలకు ఇవ్వలేందంటూ మరో పిటిషన్ హైకోర్టులో దాఖలైంది.దీంతో ఈ పిటిషన్‌పైన కౌంటరు దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ సందర్భంలో హైకోర్టు పిటిషనరులపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది.పేదలు ఇళ్ళు కట్టుకుంటే నష్టమేమిటని ప్రశ్నించింది.అయితే భూములు పూర్తిగా రైతుల నుంచి సీఆర్డీఏకి బదలాయింపు కాలేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు.అలా ఏలా జరుగుతుందీ,అయినా ఈ విషయంలో ప్రభుత్వ కౌంటర్‌ను కోరతామని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

18-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పాడ్యమి రా.11-57; పుష్యమి పూర్తి
వర్జ్యం మ.01-12 ల 02-57
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. చిరకాల కోరిక తీరుతుంది.

**వృశ్చికం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కుంభం:** ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** అనుకోని వార్తలు వింటారు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

18-07Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:18 AM Page 1




అంతరిక్ష కక్ష్యలో చంద్రయాన్-3

# రెండవ రైజింగ్ ఆపరేషన్ విజయవంతం

**శ్రీహరికోట (తడ), జూలై 17 ప్రభాతవార్త:** గత శుక్రవారం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం భూమి చుట్టూ ప్రదక్షణాలు చేస్తోంది. దీనిని ఎప్పటికప్పుడు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు నియంత్రిస్తున్నారు. ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ రైజింగ్ ఆపరేషన్ల ద్వారా అపోజిని పెంచుకుంటూ పోతున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్లు జరుపుతున్నారు. ఇప్పటికి రెండు ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతం కావడంతో ఉపగ్రహం భూమికి దూరంగా, చంద్రునికి దగ్గరవుతోంది. ఇటువంటివి మరిన్ని పూర్తి చేసి ఇస్రో శాస్త్రవేత్తలు చంద్ర కక్ష్యలోకి దగ్గర చేసే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతానికి భూమికి దగ్గరదూరం 223 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 42వేల కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 పరిభ్రమిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరో ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ మరికొన్ని గంటల్లోనే నిర్వహించే అవకాశం ఉంది.


పిఎస్ఎల్వి రాకెట్

# 26న పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం

## ఇది పక్కా కమర్షియల్ రాకెట్

**శ్రీహరికోట (తడ), జూలై 17 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు ఉత్సాహంగా మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక ద్వారా ఈ నెల 26న పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం జరపనున్నారు. కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా ఈ రాకెట్ను నిర్మించారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లే రాకెట్లు స్ట్రాపాన్లు లేకపోయినా కక్ష్యకు చేరుకుంటాయి కాబట్టి ఇప్పుడు కూడా ఈ తరహా రాకెట్నే రూపొందించారు. ఇది పక్కా కమర్షియల్ రాకెట్ ఇందులో మొత్తం ఏడు పేలోడ్లను ప్రయోగిస్తున్నారు. అందులో సింగపూర్కు చెందిన 351.9 కిలోల బరువు ఉన్న భూపరిశీలన ఉపగ్రహం డిఎస్-ఎస్ఎఆర్ ప్రధానమైనది. దీనితో పాటు 23.58 కిలోల బరువు ఉన్న ఆర్కేడ్, 23 కిలోల బరువు ఉన్న వెలాక్-ఎఎం, 12.8 కిలోల బరువు ఉన్న ఆర్బ్12, స్టైడర్ ఉపగ్రహాలు ఉన్నాయి. మిగతా మూడు నానో శాటిలైట్లు. వీటి బరువు అన్నీ కలిపి 10 కిలోలు మాత్రమే ఉన్నాయి. అందులో గెలాసియా-2 పేలోడ్ బరువు కేవలం 3.84కిలోలు కాగా, స్కూప్-2 బరువు 4.1 కిలోలుగా ఉంది. ఇక ఈ ప్రయోగంలోనే అతి తక్కువ బరువైన పేలోడ్ నులియన్ 3.05 కిలోలు మాత్రమే ఉంది. ఈ ప్రయోగంలో రాకెట్ లోఎర్త్ ఆర్బిట్లో ఉపగ్రహాలను విడిచిపెట్టనుంది. శ్రీహరికోటలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

# బిసిల మాటెత్తే కనీస అర్హత చంద్రబాబుకు లేదు

## మంత్రి జోగి రమేష్



**విజయవాడ,జూలై17ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల మాటెత్తే కనీస అర్హత మాజీ సీఎం చంద్రబాబుకు లేదని ఏపీ గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు మీతిమీరిన అహంభావంతో బీసీలపై విరుచుకుని పడిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో వారి పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని నిలిపిన ఘనత సీఎం జగన్దన్నారు. సామాజికవారికి న్యాయం చేస్తున్నారు. అధికారంలోను, స్థానిక సంస్థల్లోను వారి 50శాతం పైగా ప్రాధాన్యతను కల్పించారన్నారు. ప్రభుత్వంలో 70శాతం వరకు బీసీలకు అవకాశం కల్పించారన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. మీడియా సమావేశంలో జోగి రమేష్ మాట్లాడుతూ బీసీల అంటే ఏ మాత్రం గౌరవం లేని చంద్రబాబు గతంలో వారిని ఏ విధంగా అమలు పరిచారో చరిత్ర మరిచిపోదన్నారు. బిసిలు ఆయన ప్రవర్తనను గమనించిన తరువాతే దూరమయన్నారు. ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బీసీలు గుర్తుకు వస్తారన్నారు. పవన్ కల్యాణ్ తన ఉనికి కోల్పోయి చంద్రబాబు చేతిలో కీలు బొమ్మ మాదిరిగా మారిపోయాడన్నారు. అత్యంత దారుణంగా దిగజారి మహిళలను అవమాన పర్చే దిశకు పవన్ చేరుకున్నాడన్నారు. ప్రపంచం మెచ్చుకుంటున్న వలంటీర్ వ్యవస్థ పవన్ దూషిస్తూ మాట్లాడడంటే దారుణమన్నారు. పవన్ ఇదే రకంగా మాట్లాడుతుంటే ప్రజలకు గట్టి గుణపాఠం చెబుతారన్నారు. అతని, అతని దత్త తండ్రికి వచ్చే ఎన్నికల తరువాత అడ్రసు గల్లంతన్నారు. అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ పేదలకు సెంటు భూమి ఇవ్వలేదన్నారు. జగన్ పేదల మనిషి కాబట్టే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని న్యాయ సమస్యలు సృష్టించినా 32లక్షలమంది వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చారన్నారు. వాటిలో ఇళ్లు కట్టించి ఇస్తున్నారన్నారు. అయిదు లక్షల వరకు ఇళ్ళ నిర్మాణం పూర్తయితే, 8లక్షల వరకు ఇళ్ళు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. 12లక్షల వరకు ఇళ్ళను ఈ సంవత్సరాంతానికి పేదలకు అప్పగిస్తామన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు రాకుండా చంద్రబాబు బినామీలు అమరావతి రైతుల ముసుగులో అడ్డుకున్నారన్నారు. అయినప్పటికి సీఎం జగన్ హైకోర్టు, సుప్రీం కోర్టు దాకా వెళ్ళి న్యాయపోరాటం చేసారన్నారు. సీఎం జగన్ను జనం నమ్మారు. ఆయన జనాన్ని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను చూసి అసూయతో అల్లాడిపోతుందన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు ఎన్ని కపట వాగ్దానాలు చేసినా జనం నమ్మరన్నారు. టీడీపీ మోసపు వాగ్దానాలను, పొత్తులను నమ్ముకుని ఎన్నికల్లో గెలవాలనుకుంటుందన్నారు. అది జరిగే పని కాదన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జులై 17 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **విశాఖ-బెనారస్ల మధ్య ప్రత్యేక రైళ్లు :** ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం- బెనారస్-విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి బెనారస్ వెళ్లే నెంబర్ 08588 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ ఈ నెల 19 నుంచి ఆగస్టు 30 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 12:30 గంటలకు బయల్దేరి మరు సటి రోజు సాయంత్రం 4:30 గంటలకు బెనారస్ చేరుకుం టుంది. తిరుగు ప్రయాణంలో బెనారస్ నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08587 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి ఆగస్టు 31 వరకు గురువారం సాయంత్రం 6:00 గంటలకు బెనారస్ నుంచి బయల్దేరి మరుసటి రోజు రాత్రి 8:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమ ధ్యంలో ఈ రైళ్లు-సింహాచలం, కొత్తవలస, విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, రాయిగడ్, మునిగుడ, కెసింగ, తిత్లాఘర్, బాలంగీర్, బార్గర్రోడ్, సాంబల్పూర్, జర్సుగూడ, రేర్కేలా, హాటియ, రాంచీ, మురి, బర్కాకాన, లతేహార్, డల్టోన్ గంజ్, గర్వార్రోడ్, డెహ్రోన్సన్, ససారాం, భాబువా రోడ్, మొఘల్ సరాయ్, వారణాసి రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి. **సికింద్రాబాద్-అర్సికెరల మధ్య:** సికింద్రాబాద్-అర్సికెర- సికింద్రాబాద్ల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీ సులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి అర్సికెర వెళ్లే నెంబర్ 07231 ప్రత్యేక వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 20 నుంచి సెప్టెంబర్ 28 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1:00 గంటలకు అర్సికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అర్సికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07232 ప్రత్యే వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతిశుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అర్సికెర నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు..షాద్నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి, గద్వాల, కర్నూలు, డోన్ (ద్రోణాచలం), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, చిక్బన్వార్, తుంకూర్, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.


సోమవారం చెప్పులు చూపిస్తునే మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అనిత

## మహిళలపై అసభ్యపోస్టులు

# ఇక సహించం

## తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత

### విజయవాడలో చెప్పలు చూపిస్తూ 'తెలుగుమహిళల' ఆందోళన

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలపై అసభ్యకర పోస్టులను పెడితే ఇకపై సహించేదిలేదని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత హెచ్చరించారు. ఇష్టం వచ్చినట్లుగా సామాజిక మాధ్యమాలు వస్తున్న ఈ పోస్టులన్నింటి వైకాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలన్నారు. ఈ పోస్టులకు వ్యతిరేకంగా తమ పోరాటం చాలా తీవ్రంగా ఉంటుందన్నారు. తమ సహనాన్ని పరీక్షించాలను కోవడం వారి పతనానికి నాందవుతుందన్నారు. విజయ వాడ నగరంలో సోమవారంవంగలపూడి అనిత ఆధ్వర్యంలో సామాజిక మాధ్య మాల్లో మహిళలను అవమాన పరిచే పోస్టులకు నిరసనగా చెప్పులు చూపిస్తూ ర్యాలీ నిర్వహించారు. మహిళలను కాపాడాలంటూ ఇంద్రకీలాద్రి వద్ద శ్రీకనక దుర్గమ్మ అమ్మవారికి కొబ్బరి కాయలుకొట్టారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లా డుతూ తనతో సహా సామాజిక మాధ్యమాల్లో పలువురు మహిళలపై పేటీఎం బ్యాచ్, వైకాంగ్రెస్ నేతలు చెప్పుకోవడానికి వీలులేనంత అసభ్యమైన, అశ్లీలమైన పోస్టులు పెడుతున్నారన్నారు. వీటిని పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. పోలీ సులు ఇంతదారుణంగా ఒక పక్కకు పనిచేస్తుంటే మహిళలకు రక్షణ ఎక్కడిద న్నారు. అశ్లీల, అసభ్య పోస్టుల విషయం మహిళా కమీషన్ దృష్టికి తీసుకుని వెళ్ళితే కనీసం స్పందించడం లేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కుటుంబసభ్యులపై పోస్టింగ్లు వస్తే మహిళా కమీషన్ చైర్మన్ పద్మ అల్లాడి పోయారన్నారు. వెంటనే స ్పందించి సెమినార్ పెట్టారన్నారు. తమ ఆత్మాభిమానం దెబ్బతీసేలా పోస్టులు వస్తే ఏపీ మహిళా కమీషన్ ఏమీ చేస్తుందన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ కన్నా జాతీయ మహిళా కమీషన్ ఎంతో నిష్పాక్షికంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ పోస్టులపై సీఎం జగన్ ఎందుకు స్పందించడం లేదన్నారు. ఆయన ఈ పోస్టుల విషయంలో తన భార్యతో కలిసిపైశాచికానందం పొందుతున్నారన్నారు. తాము ఇక తిరగబడతా మన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెట్టిస్తూ దుర్మార్గులను ప్రోత్సహిస్తున్న వారికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు అన్ని మహిళా సంఘాలు కలిసి ముందుకు రావాలన్నారు. ఆచంట సునీత తదితరుల ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి కలంకారి కళ మహాద్భుతం: బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో కలంకారి కళ మహాద్భుతం అని బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్,వరుణమల్లిలు సోమవారం అభివర్ణించారు. భారత దేశంలోని సంప్రదాయ కళల్లో కలంకారి ప్రాధాన్యత గురించి విన్న వారు సోమవారం స్వతహాగా పరిశీలించుటకు వచ్చారు. మొదట వారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణం, ఇక్కడి శిల్పకళ, ఆలయ నిర్వహణ, అమావాస్య సందర్భంగా హాజరైన వేలాది భక్తులను పరిశీలించిన బ్రిటిష్ డెప్యూటీ కమిషనర్ ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. తరువాత వారు 'కలంకారి కళ' గురించి పరిశీలించాలని కోరారు.

**భానోదయ కలంకారి కళాకేంద్రం సందర్శన:** శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను దేశ విదేశాల్లో ఇనుమడింపజేస్తున్న సంప్రదాయ కళ కలంకారి. వెజిటబుల్ కలర్స్తో రూపొందించే మహాద్భుత చిత్రాలను తిలకించాలని కళ గురించి తెలుసుకోవాలని డెప్యూటీ కమిషనర్ కోరారు. వెంటనే పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్లు ఏర్పాటు చేసారు. ఆలయానికి సమీపంలో ఉన్న భారోదయ కలంకారి కళలో శిక్షణ పొందుతున్న కళాకారులతో మమేకమయ్యారు. ఆలయానికి సమీపంలోని ఆహ్లాదకరమైన జీవనది స్వర్ణముః తీరాన వందలాది మందికి శిక్షణ ఇస్తున్న భానోదయకలంకారి కళానిలయాన్ని వారు సందర్శించారు. వారికి ఏర్పాట్లను నారాయణ స్వామి పర్యవేక్షించగా వ్యవస్థాకురాలు పాలూరు పద్మావతి వివరించారు. బ్రిటిష్ కమిషనర్ అక్కడ చిత్రిస్తున్న కళాకారుల కళానైపుణ్యాన్ని పరిశీలించారు. వారితో కళ గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి పద్మావతి వెజిటబుల్ కలర్స్ ఎలా మిక్స్ చేసుకుంటారు? చూర్ణం ఎలా తయారు చేస్తారు? తరువాత కళాకారులు చిత్రిస్తున్న 'శ్రీరామపట్టాభిషేకం' దృశ్యాలను చూసిన ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. అలాగే శారీస్పై లిఖిస్తున్న నేటి అభిరుచికి తగ్గట్లు రూపొందిస్తున్న కళాఖండాలను వారు పరిశీలించారు. కళ గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక కళాఖండం రూపొందించటానికి ఎంత కాలం పడుతుందని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇక్కడి మార్కెటింగ్ సదుపాయాల గురించి వాకబు చేసారు. ధరలు ఎలా ఉంటాయి? అవి గిట్టుబాటు అవుతాయా? లేదా? అని పద్మావతితో అడిగి తెలుసుకున్నారు. భానోదయ కలంకారి మరో నాలుగు చోట్ల కళాకారులను ప్రోత్సహిస్తున్నామని కళలో శిక్షణ ఇస్తున్నామని పద్మావతి వివరించారు. వారి చొరవను డెప్యూటీ కమిషనర్ అభినందించారు. నిరక్షరాస్యులుకూడా అద్భుతంగా కలంకారి కళను నేర్చుకోవటం కనువిందు చేసే విధంగా చిత్రించటంను గమనించిన డెప్యూటీ కమిషనర్ కళాకారులను అభినందించారు. బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్, భారత డెప్యూటీ హైకమిషనర్ ఖాజామొహిద్దీన్, పివిఆర్ గ్రూప్స్ డైరెక్టర్స్ జనార్ధన్రావు జె పవార్, పరమేశ్వరరావు వి. పవార్, రమణస్వామి తదితరులున్నారు.


చీరపై కలంకారి కళను లిఖిస్తున్న కళాకారులను,కళను పరిశీలిస్తున్న బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ గ్యారెట్ విన్ ఒవేన్

# ఆపదమొక్కులవాడికి శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయంలో సోమవారం ఉదయం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పర్వదినం సందర్భంగా శ్రీరంగం నుంచి తీసుకువచ్చిన నాలుగు పట్టువస్త్రాలను ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అలంకరింపజేశారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి దేవదేవుడు ఉత్సవమూర్తి మలయప్పస్వామికి, మరొకటి విశ్వక్సేనులకు అలంకరించారు. ఆణివార ఆస్థానంలో భాగంగా ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు బంగారువాకిలిలో ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. ఇక్కడే శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు తలకు స్వామివారి పాదవస్త్రంతో పరివట్టం కట్టుకుని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి "నిత్యైశ్వర్యోభవ" అని స్వామివారిని ఆశీర్వదించారు. అనంతరం వేదోక్తంగా పెద్దజీయర్స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి ఆలయ తరపున ఇఒ ఏవి ధర్మారెడ్డి కి వరుస క్రమంలో "లచ్చన" తాళపు చెవి గుత్తిని చేతికి తగిలించి హారతి ,చదనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేశారు. అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

# అసెంబ్లీ ఓఎస్డి ప్రభాకర్కు విశ్వగురు వరల్డ్స్ జీవిత సాఫల్య పురస్కారం


ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్

**సచివాలయం, జూలై17, ప్రభాతవార్త:** ప్రముఖ రచయిత ఏపీ అసెంబ్లీ ఓఎస్డీ డాక్టర్ ప్రభాకర్కు జీవిత సాఫల్య పురస్కారం అందజేస్తున్నట్టు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రభాకర్ సాహిత్య రంగంలో సామాజిక సేవా రంగంలో నాలుగు దశాబ్దాలపాటు అందించిన సేవలకు గాను ఈ పురస్కారం అందిస్తున్నట్టు పేర్కొంది. వైఎస్సార్ జిల్లా పొద్దుటూరులో జన్మించిన ప్రభాకర్ ఎంఎ పట్టభద్రులు, ఏపీ టెక్నికల్ ఎడ్యుకేషన్లో అధికారిగా పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ ఛీఫ్ విప్కు ఓఎస్డీగా పనిచేస్తున్నారు. వీరు ప్రభుత్వ అధికారిగా పనిచేయడమే కాకుండా అనేక గ్రంథాలను రచించారు. అభివృద్ధి-సంక్షేమం, నోమోర్ టీయర్స్, జననం-జీవనం-మరణం, వాయులీన విద్వాంసులు శ్రీ పెద్ద జమాలప్ప వంటి పుస్తకాలను రచించారు. మంచుపల్లకి, రాగం తానం పల్లవి, వీరులు-వైద్యులు- విద్వాం సులు పుస్తకాలు త్వరలో వెలువడనున్నాయి. వీరికి గతంలో సాహితీమిత్ర, ఆంధ్రరత్న, తెలుగురత్న పురస్కారాలతో పాటు ఏసియన్ వేదిక్ కల్చర్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ నంచి గౌరవ డాక్టరేట్ లభించింది. విశ్వగురు ఇంటర్నేషనల్ జీవిత సాఫల్య పురస్కారాన్ని విజయవాడలో జరిగే ఒక కార్యక్రమంలో రాజ్య సభసభ్యులు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి తనయుడు రామనాథ్ ఠాకూర్ చేతుల మీదుగా అందించనున్నట్టు విశ్వగురు వరల్డ్ సంస్థ సిఈవో సత్యవోలు రాంబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆదివారం అమావాస్య: భోళాశంకరుని దర్శనానికి నిరీక్షణ

## రికార్డు స్థాయిలో 8వేల రాహుకేతుదోష నివారణ పూజలు


కంచుగడప వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్, ఇఓ,డిప్యూటీ ఇఓ పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. రెప్పపాటు శివయ్య దర్శనం కోసం భక్తులు తహ తహలాడారు. కనీసం క్యూలైన్లో ప్రవేశిస్తే 4గంటలు పట్టింది. స్థానికులకు కూడా ప్రవేశించలేని దుస్థితి చోటు చేసుకుంది. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవచూపు తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 8 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. సోమవారం ఉదయంనుంచి సాయంత్రం వరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కంచుగడప వద్ద తిష్టవేసి దళారుల ఆట కట్టించారు. ఆలయంలో రోజురోజుకు దళారుల దందాలు, ఆగడాలు మితిమీరిపోతున్నట్లు గుర్తించి కట్టడికి చర్యలు తీసుకున్నారు. అమావాస్య సందర్భంగా ఆలయ ఇఓ కె విసా గర్బాబు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఆలయ ఇఓ వికె సాగర్బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షించుకున్నారు. ఎవరు పిఆర్ఓ కార్యాలయం, ఎవరు దళారులో అర్థం కాని పరిస్తితి, ఈ నేపథ్యంలో ఆదివారం అమావాస్య కావటంతో ఇక్కడ భక్తుల రద్దీని గుర్తించి పొద్దుపొడవక ముందే ఇద్దరు ఇద్దరు అధికారులు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ సాగర్బాబు, ఆయన సహచరులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. ఇక ఇఓ సుమారు 4 గంటల పాటు కంచుగడప వద్ద నిల్చొని క్రమబద్ధీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు. అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు ఎండలను సైతం లెక్క చేయక వేల మంది పూజలు జరిపించుకున్నారంటే రద్దీ అర్థమౌతుంది.

**వేసవి, వరుస సెలవులతో పెరిగిన రద్దీ:** అమావాస్య వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు. అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా ఇఓ పసి బిడ్డలకు పాలు, వృద్దులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు. అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, ఎస్పిఎస్ సిబ్బంది, సెక్యూటిరి సిబ్బంది సహాకరించారు.

# విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం

## అట్టహాసంగా ఎస్కేయు స్నాతకోత్సవం

## విద్యార్థులు సవాళ్లను స్వీకరించాలి

## రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

## 58 బంగారు పతకాలు,71 పిహెచ్డి పట్టాలను విద్యార్థులకు అందజేసిన గవర్నర్

## 9150 విద్యార్థులకు పట్టాలు అందజేత

**ఎస్కేయూ,జూలై 17,ప్రభాతవార్త:** శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం కన్నులపండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులపతి హోదాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ యం. గౌతమి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, సెంటర్ యూనివర్సిటీ విసి కోరీ, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్వజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగజనార్థన్, యోగి వేమన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, మాజి మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయ యూఇవర్శిటీలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎస్కేయూ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నేటి ముఖ్య అతిథి, వక్త డాక్టర్ మహంతేష్కి అభినందనలు. క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా అతను దృష్టి లోపం ఉన్న యువ ఆటగాళ్లను క్రికెట్ను కెరీర్గా కొనసాగించమని ప్రోత్సహించాడు. దేశంలోనే అంధుల క్రికెట్కు మరింతగా అభివృద్ధి చెందడానికి మరియు మరింత గుర్తింపు పొందడానికి డాక్టర్ మహంతేష్ కృషి చేస్తున్నాడని కొనియాడారు. డీగ్రిలు పొందుతున్న విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు. ఇందుకు మీ కృషి, అంకిత భావం, అంచలంచలమైన నిబద్ధత మీ జీవితంలో ఈ కీలక క్షణానికి మిమ్మల్ని నడిపించాయన్నారు. విద్యార్థులు ఎన్నో రోజులు శ్రమించి సవాళ్లను అధిగమించి, మేధో పరిధులను విస్తరించి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేషన్లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం మరియు నైపుణ్యాలు నిర్దేశించిన ప్రాంతాలను నావిగేట్ చేయడానికి మరియు సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి మీకు సహాయపడతాయన్నారు. ఈ రోజు మీరు మీ డిగ్రీలను స్వీకరిస్తున్నప్పుడు ఇది మీ అభ్యాస ప్రయాణానికి ముగింపు కాదని, జ్ఞానం కోసం జీవితకాల అన్వేషణకు నాంది అని గుర్తించుకోవాలన్నారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విజయాన్ని కేవలం భౌతిక సంపద లేదా వృత్తిపరమైన విజయాల ద్వారా కొలవబడదు. మీరు ఇతరుల జీవితాలను ఎలా స్పృశిస్తారు, మీ చుట్టూ ఉన్న వారికి ఎలా ఉద్ధరిస్తారు, మీరు ఎలా సహకరిస్తారనే దానిపై నిజమైన విజయం ఉంటుంది. మానవాళి పురోగతికి అని అన్నారన్నారు.

**మహంతేష్కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్:** క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షులు, స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు గ్రహీత దివ్వజ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత, సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్కు వర్శిటీ డాక్టరేట్ను రాష్ట్ర గౌవర్నర్ అందజేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూఇవర్శిటీలో 21వ స్నాతకోత్సవం సందర్భంగా ఎస్కేయూ పరిధిలో 2022 సంవత్సరంలో డిగ్రీలో పూర్తి చేసుకున్న 9150 మందికి పట్టాలను అందజేశారు. పీజీ, ఎంఫిల్, పిహెచ్డీ పూర్తి చేసిన 1143 మందికి పట్టాలను అందజేశారు. పీజీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 57 మంది విద్యార్థులకు పథకాలు అందజేయగా, అందులో 39 బంగారు పతకాలు, 12 మెమోరియల్ ప్రైజులు, 2 నగదు పురస్కారాలు, 4 యూనివర్శిటీ ప్రైజ్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్కి శాలువా కప్పి ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్రారెడ్డి, ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి తదితరులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ రిజిస్టర్ లక్ష్మయ్య, డీన్స్ నాగభూషనం రాజు, జీవి రమణ, శివకుమారి, ఎమ్మెల్సీ మంగమ్మ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్స్, యూనివర్శిటీ ప్రొఫెసర్లు, పట్టుభద్రులు తదితరులు పాల్గొన్నారు.


సోమవారం శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో 21వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్


**KAKINADA MUNICIPAL CORPORATION**
e-PROCUREMENT NOTIFICATION

Roc No.19565/2023/E2, Dated: 17-07-2023

Tenders invited through ap e procurement platform for 09 works with an estimated contract value of **Rs.9,87,37,350/-** from the eligible contractors in the following manner.

Five Works for an amount of **Rs.4,01,62,696/-**
Last date and time for downloading bid documents: **28.07.2023 upto 02-00 PM**
Last date and time for submission of bids: **28.07.2023 upto 02-30 PM**

Four Works for an amount of **Rs.5,85,74,654/-**
Last date and time for downloading bid documents: **08.08.2023 upto 02-00 PM**
Last date and time for submission of bids: **08.08.2023 upto 02-30 PM**

Tender Inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada,** Mail: Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Yours faithfully,
**Sd/- Dr. R. Mahesh Kumar, IAS,**
**Commissioner,**
**Municipal Corporation,**
**Kakinada**

18-7Pg4 :Layout 1 1/1/02 6:17 AM Page 1



వార్త


సముద్రం తన తీరాన్ని దాటి ఎరగదు,
మనిషి జీవన మరణాలు దాటి ఎరగడు.

- గుంటూరు శేషేంద్రశర్మ

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతిమహాభాగ్యమే ఆశయంగా అహర్నిశలు కృషిచేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యవ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి వైద్యం అనేది కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇన్నేళ్ల తర్వాత కూడా భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలేచెబుతున్నాయి. మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా ప్రజారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. నాణ్యతలేని మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. భారతదేశంలో నకిలీ మందుల వ్యాపారం విలువ పదిహేను నుంచి ఇరవై వేలకోట్లవరకు ఉండవచ్చునని అనధికార అంచనా. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న నకిలీ మందులను మార్కెట్లో ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నకిలీ మందుల వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభంకాకపోయినా రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ఒకసారి ముంబాయిలో ఒక ఆస్పత్రిలో మానిటాల్ అనే మెదడువాపు వ్యాధికి వాడే మందులో కల్తీ జరగడంతో ఏకంగా పద్నాలుగు మంది మరణించారు. ఆనాటి ప్రభుత్వం జస్టిస్‌లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధాల విభాగాలు లొసుగులను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆ నివేదికలను, ప్రతిపాదనలను, సిఫార్సులను పాలకులు పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగిపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యం దెబ్బతినడమేకాక ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్యఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈపరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న కరోనా విస్తరించి లక్షలాది మందిని గడగడలాడిస్తున్నప్పుడు కూడా నకిలీ, నాసిరకం విజృంభించాయి. ఆ సమయంలో భారతదేశ ఆరోగ్యవ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా, బలహీనంగా ఉందో బయటపడింది. మందులు, డాక్టర్లు అటుంచి కనీసం మౌలికవసతులు కూడా లేవనే విషయం వెలుగు చూసింది. దాహం వేసినప్పుడు బావితవ్వుకున్నట్లు కరోనా విజృంభించి వేలాదిమందిని అస్వస్థపాలు చేసిన తర్వాత కానీ పాలకులు కళ్లు తెరవలేదు. అసలు అంత మంది రోగులకు వెంటిలేటర్లు, మాస్కులు లాంటి కనీస అత్యవసరాలు కూడా తీర్చలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉన్న వెంటిలేటర్లకు అధికంగా ఎనభైశాతంపైగా కావాలని వైద్యవర్గాలే అంచనా వేశాయి. అప్పటికప్పుడు ఆస్పత్రి నిర్మాణం, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేయడంలో నిమగ్నం కావాల్సి వచ్చింది. చివరకు ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులకు ఆక్సిజన్ అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దేశవ్యాప్తంగాదారిద్య్ర రేఖకు దిగువనున్న కోట్లాది బడుగువర్గాలకు వైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. నేటికీ గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలో లేరు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్నచిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత, అనుభవం లేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం వైద్యుల్లా చెలామణి అవుతున్న వారిలో 18.8 శాతం మందికి మాత్రమే పూర్తి అర్హతఉన్నట్లు వెలుగుచూసింది. అలాగే అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లోని వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మందివరకే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు లక్షకు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగనిష్పత్తి ప్రతి వెయ్యిమంది రోగులకు ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్ష మందికి ఒక డాక్టర్ కూడా లేదు. ఇక రోగనిర్ధారణ పరీక్షా కేంద్రాల వ్యవహారం ఒక మిథ్యగా తయారైంది. ఎలాంటి అనుమతులు పొందకుండా దేశవ్యాప్తంగా పరీక్షాకేంద్రాలు లక్షల సంఖ్యలో నడుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరణ చేసేందుకు నిర్దిష్టమైన చట్టరూప కల్పనకు చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి పెండింగులో పెట్టారు. వ్యాధిని సకాలంలో గుర్తించడం జరగకపోతే జబ్బుముదిరి ప్రాణాలను బలితీసుకుంటాయనేది అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో అకాల మరణాలకు చాలావరకు సాంక్రమితేతర వ్యాధులే కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. మరోకపక్క వాతావరణంలో వచ్చిన మార్పులు, సీజన్‌మారిన తర్వాత వచ్చేవ్యాధులు డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ వర్షాకాలంలో ప్రజారోగ్యానికి అత్యంత క్లిష్టపరిస్థితులు ఏర్పడబోతున్నట్లు వైద్యరంగనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు,
వర్తమానాన్ని ఆలోచించని వాడు,
భవిష్యత్తుపై ఆశ లేనివాడు
మనిషిగా మనలేడు.




షెల్లీ

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం
ఈ రెండింటి మధ్య ఎగిరిపడే
ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర్ తిలక్

# ప్రజావాక్కు



### పాలనా వైఫల్యం

ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుని రెక్కీ నిర్వహించి మరీ కిరాతకంగా హత్యచేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని చెప్పవచ్చు అదీ విద్యామంత్రి సొంత జిల్లాలో రోజూహత్యలు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు పత్రికల్లో పతాక శీర్షికల్లో వస్తున్నాయి. అయినా పాలకులు తమకు బాధ్యత లేదన్నట్లు అమాయకంగా నటిస్తున్నారు. పోలీసులు సైతం ఏదో పాతకక్షలు అంటూ ముక్తాయిస్తున్నారు. కేసుల నమోదు తీరు చూస్తుంటే ఏ ఒక్కరికీ న్యాయస్థానంలో శిక్షపడే పరిస్థితి లేదు. పాలనాయంత్రాంగం మొత్తం భ్రష్టు పట్టిపోయింది. ఐ.ఎ.ఎస్, ఐపిఎస్‌అధికారులు సైతంన్యాయస్థానాల ముందు తలలు వంచడానికి సిగ్గుపడటంలేదు. ప్రజలు రాష్ట్రం వదిలిపోవాల్సిందే. అన్న భావనకు వస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రాజ్యాంగ ఉల్లంఘనలకు జవాబుదారీ ఎవరు?

రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. నదీగర్భం నుంచి రేవన్నది లేదన్నట్లు తవ్వుకుపోతున్నారు. ఇందుకు అధికారపార్టీ నాయకులే సూత్రధారులు, పాత్రధారులు. ఇకరెవెన్యూ పోలీసుశాఖల తీరు చెప్పేదేముంది? ఎవరి వాటావారికి! ఇలా అక్రమంగా తవ్వుకుపోయే వాళ్లకుపోలీసు సిబ్బందే పహారా కాయడం పత్రికల్లో చూశాం. వాటాల్లో తేడాలువచ్చి నేతల మధ్య తగవులు, నిత్యకృత్యమైపోయాయి. ఈదోపిడీలో ఇరుక్కుపోయి, డబ్బురాక ఆత్మహత్యలుచేసుకున్నవారు సైతంఉన్నారు. ఈ నేపథ్యంలో గత మార్చి మాసంలో జాతీయహరిత ట్రిబ్యునల్ ఇసుక అక్రమ తవ్వకాలపై నిషేధం విధిస్తే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం, సుప్రీంకోర్టు కూడా సమర్థించడం తాజా పరిణామం.

-జి.కృష్ణ, కృష్ణాజిల్లా

### వరదభయం లేనిది అమరావతికే?

ఈసంవత్సరం వర్షాకాలం ఆరంభంలోనే దేశ రాజధాని ఢిల్లీని వరదలు ముంచెత్తాయి. ప్రముఖ నగరాలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌వంటి నగరాల్లోకూడా వర్షం/వరదల బెడద అంతా ఇంతా కాదు. మరి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత8సంవత్సరాలుగా ఎటువంటివరద తాకిడి చూడలేదు. నిజానికి అమరావతి అన్ని విధాలా మన రాష్ట్రరాజధానికి తగిన ప్రాంతం. అమరావతికి ప్రత్యామ్నాయం లేదు. పాలకులు ఇప్పటికైనా తమ సంకుచిత ఆలోచనలకు స్వస్తి చెప్పి అమరావతిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వరదల బీభత్సం

దేశంలో కొన్నిరాష్ట్రాలు వర్షాభావంతో సతమతమవుతుంటే ఉత్తరాది రాష్ట్రాలు కొన్నిరికార్డుస్థాయి వర్షాలు, వరదలతో విలవిల్లాడు తున్నాయి. వారం రోజుల వ్యవధిలో లక్షలకోట్ల ఆస్తి నష్టం తోగజగజవణుకుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్ భారీవర్షాలతో అతలాకుతలమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయి 120 మందికిపైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం 2013 ఉత్తరాఖండ్ ఆకస్మిక వరదలు తరువాత ప్రతియేటా ఏదోఒక చోట ఇలాంటి ప్రకృతివైపరీత్యాల తీవ్రతను దేశం చవిచూస్తోంది. పర్యావరణ అసమతుల్యత, విధ్వంసకర అభివృద్ధి కారణంగా ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. రియల్ ఎస్టేట్‌వ్యాపారం విస్తరించి, పట్టణాలు, నగరాల్లోని నీటి ప్రవాహ మార్గాలు పెద్దఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. వీటిని తక్షణం తొలగించకపోతే భవిష్యత్తులో మహానగరాలు తరచుగా ముంపునకు గురవుతాయని పర్యావరణ వేత్తలు చేస్తున్న హెచ్చరికలు మన పాలకులకు చెవికెక్కడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగులకు ప్రత్యేక శాఖ

తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల వివిధ సమస్యలపై అధికారులకు ఇచ్చినదరఖాస్తులు వివిధశాఖల్లో కొన్ని సంవత్సరాలుగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయంకోసం పోలీసుస్టేషన్‌లో రెవెన్యూశాఖలో చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. 2016వికలాంగులచట్టం సెక్షన్ 92 ప్రకారం వివక్షత చూపుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి. ఆచట్టంపై అన్నిశాఖల అధికారులకు అవ గాహన కల్పించాలి. వీరి దరఖాస్తులు వెంటనే పరిష్కరించే వి ధంగా తగిన చర్యలుతీసుకోవాలి. ఆఫీసులచుట్టూ వికలాంగులు అనేక సార్లు తిరగలేకపోతున్నారు. వారి దరఖాస్తులు పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయంతీసుకోవాలి. ఇచ్చేహామీలు ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. ఈ విషయంపైరాజకీయపార్టీ నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కోరలు చాస్తున్న కరవు ఛాయలు

**మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నవేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారితీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడుగెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి.**



మేకిరి దామోదర్

అన్నదాత ఇంట్లో సిరులు కురిపిస్తూ దేశం, రాష్ట్రం అన్నపూర్ణగా వెలుగొందేలా చేసే వానాకాలం సీజన్‌లో మనదేశంలో ఉత్తరాదిన అతివృష్టి, దక్షిణాదిన అనావృష్టి తాండవించే ఛాయలు కమ్ముకున్నాయి. ఈ సీజన్లో వాతావరణ పరిస్థితులు, అడపాదడపా పడే వర్షాలతో రాష్ట్రంలో పంటల సాగు చేయడంలో అనూహ్యపరిణామాలు కొనసాగుతున్నాయి. జూన్, జులైనెలలో నేటికీ వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేసినా మొలకెత్తకపోవడం, అక్కడక్కడ మొలకెత్తినవి వర్షాలు లేక ఎండిపోవడం జరుగుతుంది. వరినారు పోసిన తర్వాత ఎండిపోవడంతో రైతులు మళ్లీమళ్లీ విత్తనాలు, వరినార్లు పోయాల్సి వస్తుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 36 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అయ్యాయని తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో సుమారు నాలుగు లక్షలకుపైగా ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తుంది. అందులో వరి రెండు లక్షల ఎకరాలు, పత్తి లక్షన్నర ఎకరాలు, మొక్కజొన్న, కంది ఇతర పంటలు కలిసి మరో 50వేల ఎకరాలలో మూడుసార్లు విత్తనాలు వేయడం గమనార్హం. వర్షాకాలం సీజన్లో అరకొర వర్షపాతంతో రైతులు వారి పొలాల్లో మూడుసార్లు విత్తనాలు నాటినవి తడి లేక మొలకెత్తకపోవడంతో రైతులకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. ఇప్పటికీ వానలులేక పంటల సాగుకు తీవ్ర ఆలస్యం అవుతుంది. దీనితో రైతులు ప్రతిరోజు విత్తనాలు నాటి మేఘాలవైపు చూస్తున్నారు. ప్రతిరోజు వాతావరణం మేఘావృతం అవ్వడం. ఉక్కపోతగా ఉంటుంది కానీ వర్షం మాత్రం పడడం లేదు. ఆకాశం మేఘావృతం కావడమే తప్ప భారీ వర్షాల జాడే లేదు. ఇలా మన రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రాష్ట్ర రైతాంగం బెంబేలెత్తిపోతున్నారు. వర్షం కురవకపోగా, వర్షాకాల సీజన్ దాటిపోతున్న తరుణంలో కరవు ఛాయలు కమ్ముకుంటున్నాయని ఆవేదన చెందుతున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే కరవును ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడానికి సంసిద్ధం కావాల్సి ఉంది. కరవు అంచనా, వర్షాపాతం ఆధారంగా కరవును అంచనా వేస్తారు. దానికి కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అది ఇలా లెక్కిస్తారు. వరుసగా ఇరవై ఒక్క రోజులు వర్షం పడకపోతే కరవు ఛాయలు నెలకొన్నట్లుగా భావిస్తారు. అలాగే ఇరవై ఒక్క రోజుల నుండి 28 రోజులు వర్షం కురవకపోతే కరవు కింద అంచనా వేస్తారు. ఇక పోతే 28 నుంచి 43రోజులు వాన రాకపోతే 'తీవ్రమైన కరవు'గా



నిర్ణయిస్తారు. అలాగే పడాల్సిన దానికన్నా 19శాతం లోపు వర్షపాతం తక్కువ పడితే 'లోటు' వర్షపాతంగా, 35 శాతం లోపు పడితే 'కరవు' ప్రాంతంగా 35పైన పడితే 'తీవ్రమైన కరవు'గా భావిస్తారు. వర్షం పడాల్సిన దానికంటే 25 శాతంలోపు ఉన్న జిల్లాలు మనరాష్ట్రంలో ఇప్పుడు 30జిల్లాలు ఉన్నాయి. 51 శాతం నుంచి 75 శాతం ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్‌లో పడింది. వర్షపాతం మొత్తం 119.0 ఎంఎంకుగాను 66.9శాతం పడింది. దీనికి గానులోటు 44 శాతం తక్కువగా ఉంది. 20 శాతంలోపు జిల్లాలు సంగారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణ ఖేడ్, నల్గొండ, నాగర్‌కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ప్రభుత్వ గణాంకాల మేరకు వానాకాలంలో 1.34 కోట్ల ఎకరాల్లో పంటలు వేయాలి. కానీ వర్షాభావంతో సాగు విస్తీర్ణం తగ్గినట్లు తెలుస్తుంది. ఈ పరిస్థితులు ఇలానే మరోపదిరోజులు కొనసాగితే వరి మినహా తక్కువ కాలంలో పండే మెట్టపంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి. ఆ వైపుగా రైతులను చైతన్యపరచాల్సి ఉందని వ్యవసాయశాఖ నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి కరవు పరిస్థితుల నుండి ప్రభుత్వాలు గుణపాఠం నేర్చుకొని ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు వానాకాలం కంటే ముందే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. కొద్దిపాటి వర్షం పడినప్పటికీ ఆ నీరును వృధా కాకుండా చివరి ఆయుకట్టు వరకు సాగునీరు వెళ్లేలా ప్రణాళికలు విధి విధానాలు అమలు జరపాల్సి ఉంది. రుతుపవనాల రాక ఆలస్యంతోపాటు ఎల్‌నినో వాతావరణ పోకడ ప్రభావంతో మనదేశంలో 70 శాతం వర్షపాతానికి కారణమయ్యే నైరుతి రుతుపవనాలను దెబ్బతీసినట్లు తెలుస్తుంది. వర్షాలు తగ్గడానికి దీని ప్రభావం కావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీనితో ఆహార ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం ఉంటుంది. దీని మూలంగా పంటల దిగుబడులు తగ్గితే నిత్యవసరాలకు కొరత ఏర్పడవచ్చు. ఫలితంగా ధరలు పెరగవచ్చు అని తెలుస్తుంది. ఈ ప్రత్యేక అసాధారణ, వాతావరణ పరిస్థితులు, కరవు పరిణామాల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలను వెంటనే అప్రమత్తపరిచి తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, కరవు కోరల నుండి రైతాంగాన్ని, ప్రజలను కాపాడాలి. వెంటనే రాష్ట్రం ఈ ప్రత్యేక నివేదికలు కేంద్రానికి పంపిస్తూ, రాజకీయాలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే విపత్తునుండి ప్రజలను కాపాడాల్సి ఉంది. మొన్నటిదాకా కరోనా విజృంభణతో ప్రజలు అతలాకుతలమైనారు. ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వేళ మరోరూపంలో కరవు మేఘాలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండడం ఎంతో అవసరం. అలా కాకుండా ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఆహార, ఆర్థికసంక్షోభంవైపు దారి తీస్తుంది. ప్రభుత్వాలకు స్థితప్రజ్ఞత, ముందుచూపు ఎంతో అవసరం. 'చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదు' బతకడం అంటే మనం మాత్రమే జీవించడం కాదు. రైతులు ఏడ్చిన రాజ్యం పొడుగెల్లదు. ఇది రైతుల ఒక్కరి సమస్య మాత్రమే కాదు యావత్ భారతజాతి సమస్యగా భావించాలి. ●

# అధ్యక్ష మార్పుతో పార్టీకి జరిగే మేలు ఎంత?

డాక్టర్ తిరుణహరిశేషు

ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలలో బిజెపి పార్టీ చేపట్టిన సంస్థాగత మార్పుల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల పార్టీ అధ్యక్షులను మార్చివేయడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. ఎలాంటి ముందస్తు సంకేతాలు లేకుండా భారతీయజనతాపార్టీ ఎందుకు ఈ మార్పులు చేసిందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటన ఖరారుఅయిన తరువాత హడావుడిగా రాష్ట్ర అధ్యక్షుడైన బండి సంజయ్ కుమార్‌ని మార్చి కేంద్ర మంత్రిగా ఉన్న గంగాపురం కిషన్‌రెడ్డికి నాలుగోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. మంత్రి పదవిని వదులుకోవడానికి కిషన్‌రెడ్డి, అధ్యక్ష బాధ్యతలను వదులుకోవడానికి బండి సంజయ్ సుముఖంగా లేని సందర్భంలోకూడా బిజెపి అధిష్టానం ఈమార్పులు చేపట్టడం మరొక ఐదునెలలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో అధ్యక్షమార్పు బిజెపికి నష్టం చేస్తుందా లేక ఎంత మేరకు కలిసివస్తుంది అనేఅంశంపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. బండిసంజయ్ రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర శాఖ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అనుకూలమైన ఫలితాలనే సాధించింది. అయితే బండి సంజయ్ దూకుడు పార్టీ బలంగా ఎదగడానికి దోహదపడింది. కానీ పార్టీని సమిష్టిగా నడిపించడంలో పాత కొత్త నాయకుల మధ్య సమన్వయం సాధించడంలో బండి సంజయ్ వైఫల్యం, ఎన్నికలకు ముందు కొత్తవారిని పార్టీలో చేర్చుకోవడంలో చొరవ చూపకపోవడం, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేకపోవడం లాంటి అంశాలు ఎన్నికలలో పార్టీని గెలిపించలేవని బిజెపి అధిష్టానం భావించడంతో ఎన్నికలకి ముందు బండిసంజయ్‌ని మార్చినట్లుగా కనిపిస్తుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఒకసారి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన కిషన్‌రెడ్డి అనుభవం వివాదరహిత వ్యక్తిత్వం పార్టీని ఎన్నికలలో గెలిపించడానికి సమిష్టి నాయకత్వం అందించగలరని బిజెపి భావించడంతో బండిసంజయ్ స్థానంలో కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత కొంతకాలంగా దేశంలోని రాజకీయపార్టీలు సామాజిక సమీకరణాలను సంక్షేమ పథకాలను గెలుపుమంత్రాలుగా భావిస్తున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ వివిధ రాష్ట్రాలలో అనేక ఎన్నికలలో గెలుపుకోసం సోషల్ ఇంజినీరింగ్ పొలిటికల్ ఇంజినీరింగ్‌పోల్ మేనేజ్‌మెంట్‌లాంటి వ్యూహాలతోసత్ఫలితాలు సాధించింది. అయితే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి చేపట్టిన సంస్థాగత మార్పులలో సామాజిక సమీకరణాలను పెద్దపీట వేసి ఎన్నికలలో లబ్ధిపొందాలని చేసిన ప్రయత్నంగా కనబడుతుంది. కిషన్‌రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం రాష్ట్రంలోని బలమైన సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వటమే కాదు ఆ సామాజిక వర్గంపూర్తిగా కాంగ్రెస్‌వైపు వెళ్లకుండా అడ్డుకట్టవేయడంలో భాగంగానే భావించాలి. అలాగే ఈటెల రాజేందర్‌కి ఎలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఒకఅతిపెద్ద బలహీనవర్గాలకు చెందిన సామాజికవర్గానికి ఇచ్చిన అవకాశంగా ప్రచారం చేసుకుని ఆయా వర్గాల ఓట్లను పొందే ఎత్తుగడ బిజెపి వేసింది అనే చెప్పాలి. కేంద్రమంత్రివర్గ విస్తరణ ద్వారారాష్ట్రంలోని మిగతా సామాజికవర్గాలకు అవకాశాలు ఇవ్వడం ద్వారా ఆయా సామాజిక వర్గాలను సంతృప్తిపరిచి ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి సోషల్ ఇంజినీరింగ్ చేస్తున్నట్లుగా కనపడుతుంది. బిజెపి తెలుగు రాష్ట్రాలలో అనుసరించబోయే రాజకీయవ్యూహంలో భాగంగానే రాష్ట్రఅధ్యక్ష బాధ్యతల నుండి బండి సంజయ్‌ని తప్పించారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. దక్షిణాది రాష్ట్రాలలో ఇప్పటికి కర్ణాటకలో అధికారంకోల్పోవడం బిజెపి నేతలను ఆందోళనకు గురిచేస్తుంది. కర్ణాటక తరువాత బలంగా ఉన్న తెలంగాణలో కూడా మెరుగైన ఫలితాలు సాధించలేకపోతే దక్షిణాదిలో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయి. మొత్తం ఆరు దక్షిణాది రాష్ట్రాలలో కేరళ తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ప్రాతినిధ్యమే లేదు. కర్ణాటక తెలంగాణలో మాత్రమే బిజెపి ప్రాతినిధ్యం ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలలో మొత్తం 129 లోక్‌సభ స్థానాలు ఉంటే బిజెపికి 29 లోక్‌సభస్థానాలు మాత్రమే ఉన్నాయి. వీటిలో కూడా ఒక్క కర్ణాటక నుండి మాత్రమే 25 లోక్‌సభస్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బిజెపి బలపడాలంటే తెలంగాణ తన సత్తాచాటాల్సిన అవసరం ఉందని బిజెపి అధిష్టానం భావిస్తుంది. తెలంగాణలో బిజెపి ద్విముఖవ్యూహం అనుసరించబోతుంది. ఎన్నికలకుముందు తెలంగాణలో తన బలం పెంచుకోవడంతోపాటు తెలంగాణలో ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్‌ని అధికారంలోకి రాకుండా చూడడం కాంగ్రెస్ విజయపరంపర కర్ణాటక నుండి తెలంగాణలో కూడా కొనసాగితే దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్‌కి బలం పెరగడమే కాదు అది దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బలంపుంజుకోవడానికి దోహదపడుతుందని బిజెపి భావిస్తుంది. అందుకే తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టే క్రమంలోనే బండిసంజయ్ మార్పు జరిగిందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో టిఆర్‌ఎస్ గెలిచినా పర్వాలేదుకానీ కాంగ్రెస్ గెలవకూడదనేది బిజెపి ప్లాన్ బిగా కనపడుతుంది. దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యంత బలమైనపార్టీగా ఎదిగిన బిజెపికి దక్షిణాదిరాష్ట్రాలలో రాజకీయం కొరుకుడు పడటంలేదు. అలాగే దక్షిణాదిలో పట్టుచిక్కకపోవడం ఆ పార్టీకి ఆశ్చర్యం కలిగిస్తుంది. కర్ణాటకలోగెలిచి తెలంగాణలో పాగావేయాలని తద్వారా దక్షిణాదిలోకూడా బలమైన పార్టీగా ఎదగాలనే ఆపార్టీ ఆశలు అడియాశలు అయ్యాయనే చెప్పాలి. ఏ రాజకీయపార్టీయినా సామాజిక సమీకరణాలు రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలుపోల్ మేనేజ్‌మెంట్ విజయంసాధించి పెడుతుందని నమ్మితే ఆ పార్టీ భ్రమలలో ఉన్నట్లేలెక్క. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీస్సులు మన్ననలను పొందిన పార్టీలకి తిరుగులేని విజయమే దక్కుతుంది. ●

# ప్రాజెక్టుల నిర్మాణంపై వాతావరణ ప్రతికూల ప్రభావం

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

వెలుగు వెంట చీకటి, దారి వెంట ముళ్లు, దీపం వెలిగితే నల్లటి మసి, శిలాజ ఇంధనాలను కాల్చితే ప్రమాదకర కార్బన్ ఉద్గారాలు, అభివృద్ధి కోరుతూ ప్రాజెక్టుల స్థాపనతో కొంత మేరకు వాతావరణ కాలుష్య మార్పులు సహజంగానే ఇమిడి ఉంటాయి. ప్రపంచంలో ఏభారీ ప్రాజెక్టు లేదా మౌలిక వసతుల కల్పన జరిగినా పర్యావరణ ఆరోగ్యానికి స్వల్ప విఘాతం కలగక తప్పదు. ఇలాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించతలపెట్టిన ప్రతిసారి పర్యావరణ ప్రేమికులతోపాటు మేధావులు, లాభాపేక్ష కోరుకునే స్వార్థ సంఘాలు, ప్రజాసంఘాలు తమ గళాలను వివిధ కారణాలతో వినిపిస్తూనే ఉన్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని సమ్మెలు, నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు లాంటివని నిర్వహించడం కూడా చూస్తున్నాం. ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించే క్రమంలో ప్రకృతి సహజత్వానికి కొంత వరకు ప్రతికూల ఫలితాలు కలుగవచ్చు. ఇటీవల దేశంలో చేపట్టిన రెండు భారీ అభివృద్ధి ప్రాజెక్టులైన 'దియోఘర్ అంతర్జాతీయ విమానాశ్రయం' బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ రహదారులను మన ప్రధాని ప్రారంభించారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు కనీస అవసర మౌలిక వనరుల కల్పన నిమిత్తం చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని కొన్నిస్వచ్ఛంద సంస్థలు, పర్యావరణానికి తామే అసలైన యజమానులమని భావించే సమూహాలు గొంతుచించుకున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. దేశ ప్రధాని ఫిబ్రవరి 2020లో శంకుస్థాపన చేసిన బుందేల్ ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే 14,850 కోట్ల వ్యయంతో 296 కి.మీ మేర నాలుగు వరుసల ఎక్స్‌ప్రెస్ రహదారిని రికార్డు సమయంలో 29మాసాల్లో నిర్మించడం విశేషంగా పేర్కొనబడింది. అన్ని రంగాల్లో వెనుకబడిన యూపి, యంపి రాష్ట్రాల్లో భాగమైన బుందేల్‌ఖండ్ ప్రాంతంలో ఎలాంటి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు రాకుండా గత పర్యావరణ పరిరక్షణ సంఘాలు అడ్డుకున్నాయి. ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో చిత్రకూట్ నుండి ఢిల్లీకి ప్రయాణ సమయం నాలుగు గంటల వరకు తగ్గుతున్నదని, ఈ సౌకర్యంతో ఈ ప్రాంతం అభివృద్ధి వెలుగులను చూడనుందని విశ్లేషకులు అంటున్నారు. నీటి కొరత అధికంగా ఉన్న బుందేల్‌ఖండ్ ప్రాంతవాసులు జీవనోపాధి కోసం సమీప పట్టణాలకు వలసలు వెళ్లడం సర్వసాధారణంగా జరుగుతూనే వస్తున్నదని గుర్తు చేసుకోవాలి. దియోఘర్ అంతర్జాతీయ విమానాశ్రయం, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ఈ వెనుకబడిన ప్రాంతాల ప్రజలు నవ్య డిజిటల్ లోకానికి దగ్గర కానున్నారు. దియోఘర్ ప్రాంతం చిన్న, మధ్యతరహా పరిశ్రమల నిలయంగా పేరొందింది. జార్ఖండ్‌లోని ఈ వెనుకబడిన ప్రాంతంలో డాబర్ కంపెనీ పరిశ్రమ కూడా పనిచేస్తున్నది. గతంలో ఈ ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణాలను పర్యావరణవేత్తలు తమ ఆందోళనలతో నిన్నటివరకు నిలువరించగలిగారు. గతంలో



పశ్చిమ బెంగాల్‌లో తలపెట్టిన 'టాటా నానో ప్రాజెక్టును పలు యన్‌జిఒలు వ్యతిరేకించడం, స్థానిక అమాయకులను సామ దాన బేధ దండోపాయాలు ప్రయోగించి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో పనులను మధ్యలోనే ఆపేసి టాటా కంపెనీ బయటకు రావడం మనకు గుర్తుంది. దేశ సత్వర సుస్థిరాభివృద్ధిలో కీలకపాత్రను నిర్వహించే భారీ ప్రాజెక్టులు వెనుకబడిన ప్రాంతాల్లో రాకుండా ఆర్థిక లాభాపేక్ష కలిగిన పర్యావరణ సంఘాలు నిరంతరం ఆందోళనలు చేస్తూ నిబద్ధతగల సంఘాలకు కూడా చెడ్డపేరు తెచ్చేలా, ప్రగతిని అడ్డుకోవడం దేశ నలుమూలల పలు సందర్భాల్లో జరుగుతోంది. అదేవిధంగా ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలో జె.కెస్టీల్ కంపెనీ 1174 హెక్టార్లలో ఏడాదికి 13.2 మిలియన్ టన్నుల ఉక్కును తయారు చేయగల పరిశ్రమ పనులను నిలువరించడానికి నేటి పర్యావరణప్రేమికులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తమిళనాడు తుతుకుడిలో వేదాంత కంపెనీ కాపర్ లోహ పరిశ్రమ అదనంగాసాలీనా ఉత్పత్తిని నాలుగు లక్షల టన్నుల నుంచి ఎనిమిది లక్షల టన్నులకు స్థాయికి పెంచడానికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద కాపర్ పరిశ్రమగా నిలిపేందుకు పనులను ప్రారంభించగా ఆందోళనల వల్ల పరిశ్రమల స్థాపన ఆగిపోవడంతో 20వేల మంది ప్రత్యక్ష ఉద్యోగులు, పరోక్షంగా దాదాపు లక్షప్రజలు ప్రభావితం అవడం జరిగింది. ఇలాంటి భారీ పరిశ్రమలు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకునే అశాస్త్రీయ, అనాలోచిత, అసంబద్ధ మేధావులు, ఆందోళనకారులు యాజమాన్యాలతో కాని, ప్రజావేదికపై బహిరంగ చర్చలకు గాని రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేయడం చూశాం. భారీ పరిశ్రమలురాకుండా విదేశీ, స్వదేశీ బడాబాబులు తమ స్వార్థప్రయోజనాలకు కృత్రిమ పర్యావరణ ఉద్యమాలకు ఊపిరిపోస్తూ వాటి స్థాపనకు ఉత్పత్తులను అడ్డుకోవడం పరిపాటిఅయింది. జపాన్ సంస్థ ఆర్థిక సహాయంతో కేంద్ర రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన అహ్మదాబాదు ముంబాయి హై స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టుకు నిన్నటి ఉద్ధవ్ థాకరే నేతృత్వ మహారాష్ట్ర ప్రభుత్వం అటవీ, భూసేకరణలను ఇవ్వకపోవడంతో 1,10,000 కోట్ల (జపనీ సంస్థ పెట్టుబడులు 88వేల కోట్లు)పనులు ఆగిపోయాయి. నేడు ఏక్‌నాథ్‌షిండే నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం వెంటనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ప్రపంచ జనాభాలో 17శాతంగా ఉన్న భారతదేశం కేవలం ఐదుశాతం ప్రపంచ కార్బన్ ఉద్గారకాలకు కారణం అవుతున్నదని మరిచిపోరాదు. ప్రభుత్వాలు, పర్యావరణ ప్రేమికులు అభివృద్ధికి, వాతావరణ మార్పులకు సమప్రాధాన్యాన్ని ఇస్తూ, పర్యావరణానికి కనిష్టహానితో భారీప్రాజెక్టులను రూపకల్పన చేస్తూ మారుమూల ప్రాంతాలకు అభివృద్ధిఫలాలను రుచి చూపవలసిందే. వాతావరణ మార్పులప్రచారం, అమలులో భారత ప్రభుత్వం నిబద్ధతతో అంతర్జాతీయ జీ7, ఐ2యూ2, క్వాడ్ సమావేశాల్లో తన వాదనలు వినిపిస్తూనే ఉన్నది. తీవ్రవాతావరణ మార్పులకుకారణమైన పరిశ్రమలను స్థాపించతలపెట్టిన స్వార్థపర 'మేధా'వుల నిరసనలను అదుపుచేస్తూ భారీ ప్రాజెక్టులతోపాటు దేశ సుస్థిరాభివృద్ధిదిశగా చిన్నమధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పుతూ అభివృద్ధి చెందినదేశంగా భారతాన్ని నిలుపుదాం. అన్నివర్గాలకు చెందిన అణగారిన బడుగులబతుకుల్లో ప్రగతి వెలుగులు చూపుదాం. ●

18-07Pg5:Layout 1 1/1/02 6:17 AM Page 1



# 24 గంటల్లో రెండోసారి ఎన్సీపి అధినేతను కలిసిన అజిత్‌పవార్

ముంబయి,జులై 17: మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్సీపీ ప్రకంపనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈవారంలోనే రెండు పర్యాయాలు అజిత్‌పవార్ ఇంటికి వెళ్లిన అబ్బాయి అజిత్‌పవార్ సోమవారం మరోసారి అజిత్‌పవార్‌ను కలుసుకుని చర్చలుజరిపారు. వెళుతూ వెళుతూ ఆయనతోపాటే కేబినెట్‌మంత్రులు, పవార్



విధేయులనుకూడా తీసుకువెళ్లారు. ఆయన ఆశీస్సులు పొందేందుకు పవార్ వద్దకువెళ్లినట్లు పైపైకి చెపుతున్నా ఎన్డిఎ సమావేశానికి ఆహ్వానించేందుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రఫుల్‌పటేల్‌వంటి పవార్ విధేయులు కూడా మళ్లీ పెద్దాయన్ను కలిసి ఆశీస్సులు పొందామని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత వీరంతా మళ్లీ శరద్‌పవార్‌ను కలిసారు. అజిత్‌వర్గం చెప్పిన అంశాలన్నిటినీ శరద్‌పవార్ ఓపిగ్గా విన్నారని సీనియర్‌నాయకులు తెలిపారు. ఇదిలా ఉంటే శరద్‌పవార్ వర్గం నాయకులు ఢిల్లీలో న్యాయసలహాలు కోరినట్లు తెలుస్తోంది. తిరుగుబాటు ప్రకటించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేసేందుకు వీలుగా అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలతో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు పవార్ యోచిస్తున్నందువల్లనే అజిత్‌వర్గం ఆయన్ను కలిసి చర్చలుజరిపినట్లు తెలుస్తోంది. న్యాయసలహాలుపొందిన పవార్ వర్గం ప్రతిపక్ష బెంచిల్లోనూ కూర్చోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా తమ తీర్మానాన్ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇవ్వాలని కూడా నిర్ణయించింది. ప్రఫుల్‌పటేల్, అజిత్‌పవార్‌లు ఇద్దరూ కూడా 18వ తేదీ ఢిల్లీలో జరిగే సమావేశానికి వెళ్లనున్నట్లుప్రకటించారు. అంతకుముందు ఎమ్మెల్యేలు, అజిత్‌వర్గనేతలు మాట్లాడుతూ శరద్‌పవార్‌నుకలిసి పార్టీని ఐక్యంగా ఉంచాలని విజ్ఞప్తిచేసినట్లు సమాచారం. అయితే పవార్ మాత్రం అందరు చెప్పింది కూడా ఒర్పుగా విన్నారు. ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. 24గంటల్లో రెండోసారి కలిసేందుకువెళ్లిన అజిత్‌వర్గం ఈసారి ఎలాంటి ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండానే నేరుగా వెళ్లికలిసారు. అజిత్‌వర్గం నేతలందరు చెప్పింది ఒర్పుగా విన్న తర్వాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ తాను ఎప్పటికీ ప్రతిపక్ష రాజకీయాలనే కొనసాగిస్తానని, ఎన్డీయేలో చేరి బిజెపికి మద్దతిచ్చే ప్రసక్తేలేదని స్పష్టంచేసారు. 82 ఏళ్ల ఎన్సీపీ వ్యవస్థాపకుడు వివిధ ప్రతిపక్ష పార్టీలను ఏకంచేసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు విశేష కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్సీపీ ఈపులో లీలక పవ్సినతర్వాత అజిత్‌పవార్ ప్రతిపక్ష ర్యాంక్‌ను వీడి డిప్యూటీ సిఎంగా పదవీప్రమాణంచేసారు. అయినా కూడా శరద్‌పవార్‌సన్నిహిత సంబంధాలను కోరుకోవడం వెనుక ఫిరాయింపు అస్త్రం ప్రయోగించకుండా ఉండేందుకేనని స్పష్టం అవుతోంది.



# తమిళనాడు మంత్రి, ఎంపి కుమారుడి ఇళ్లల్లో ఇడి సోదాలు

## రూ.60 లక్షల నగదు స్వాధీనం

చెన్నై,జులై 17: తమిళనాడు ఉన్నత విద్యాశాఖ మంత్రి కె పోన్ముడి, ఆయన ఎంపి కుమారుడు గౌతమ్ సిగమణిల నివాసాలనుంచి దర్యాప్తు సంస్థల బృందం 60 లక్షల నగదును స్వాధీనంచేసుకుంది. ఈ మొత్తంలో 10 లక్షలు విదేశీ కరెన్సీ కూడా ఉందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తెలిపారు. మనీలాండరింగ్ అభియోగాలపై తమిళనాడు మంత్రి, ఆయన కుమారుడి నివాసాల్లో సోదాలునిర్వహించిన ఈడీ నగదును స్వాధీనంచేసుకుంది. చెన్నై, విల్లుపురం ప్రాంతాల్లో ఈ దాడులు నిర్వహించింది. ఈసోదాలపై డిఎంకె తీవ్రంగా స్పందించింది. రాజకీయ కక్షతోనే ఈ దాడులునిర్వహిస్తున్నారన్నారు. 72 ఏళ్ల మంత్రి తిరక్కోయూర్ నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన కుమారుడు 49 ఏళ్ల సిగమణి కాళ్లకురిచి స్థానంనుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో అనేక అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు వచ్చాయి. 2007 నుంచి 2011వరకూ ఆయన గనుల మంత్రిగాపనిచేసారు. క్వారిలైసెన్సుల జారీలో నిబంధనలు అతిక్రమించారని, దీనివల్ల ప్రభుత్వానికి 28 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ఆరోపించింది. రాష్ట్రపోలీసులు కేసునమోదుచేసారు. దీని ఆధారంగానే మంత్రి, ఆయన కుమారుడిపై దర్యాప్తు చేసారు. మద్రాస్ హైకోర్టు గత జూన్‌నెలలో ఈకేసులో విచారణపై స్టేవిధించేందుకు నిరాకరించింది. ఎంపి కుమారుడు సిగమణి స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను తోసిపుచ్చింది. తన కుమారుడిపేరిట మైనింగ్, క్వారీ లైసెన్సులు సంపాదించేందుకు మంత్రి అడ్డదారులు తొక్కారని అభియోగాలున్నాయి. మంత్రి తన కుమారుడు, ఇతర కుటుంబసభ్యులపేరిట లైసెన్సులు పరిమితికి మించి రెడ్‌శాండ్‌ను తవ్వి తీసారని ఆరోపించారు. యుపిఎ మిత్రపక్షాలతో కలిపసి బెంగళూరు సమావేశంలో తమ డిఎంకె అధినేత పాల్గొంటున్నందుననే ఈ దాడులు జరిగాయని, భయం నెలకొల్పేందుకు ఈడీ ఏజెన్సీలను ప్రయోగిస్తున్నారని డిఎంకెనాయకులు ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ ప్రతీకారమేనని, పార్టీ ప్రతినిధి ఎశరవణన్ అన్నారు. ఎఐఎడిఎంకె నాయకుల అవినీతిపై కేంద్ర సంస్థలు ఏం చేస్తున్నాయని, గుట్కా కుంభకోణం ఏంచేసారని ప్రశ్నిస్తున్నారు. ఈడీ స్టాలిన్ కేబినెట్‌లోని మరో మంత్రిపైనా దర్యాప్తు చేపట్టారు. సెంథిల్ బాలాజీపై నగదు కొట్టండి ఉద్యోగం తీసుకోండి కుంభకోణం పరంగా మనీ లాండరింగ్ అభియోగాలు నమోదు చేసారు. సెంథిల్‌బాలాజీని అరెస్టుచేయడంపై స్టాలిన్ స్పందిస్తూ కేంద్రంలోని బిజెపి కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలను భయాందోళనలకు గురిచేసేందుకే ఈచర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు.

# బాబాయి స్థానంనుంచే పోటీ చేస్తానన్న చిరాగ్‌పాశ్వాన్

## తన తండ్రి స్థానం తనకే ఇవ్వాలని కోరిన ఎల్జేపిచీఫ్

న్యూఢిల్లీజులై 17: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేతో కలిసి నడుస్తామని ప్రకటించిన ఎల్జేపీ నేత చిరాగ్‌పాశ్వాన్ సోమవారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయ్యారు. అంతేకాకుండా తమ పార్టీకి ఆరు లోక్‌సభ స్థానాలివ్వాలనికోరారు. ప్రస్తుతం తన చిన్నాన్న పశుపతి పరాస్ ఐదు స్థానాలతో ఉంటే ఒకస్థానం ఎక్కువగా ఆరుసీట్లు కావాలనికోరారు. 2019 ఎన్నికల్లో పాశ్వాన్‌జూనియర్‌పై తిరుగుబాటుప్రకటించి బాబాయి పశుపతి వేరుకుంపటి లేవదీసిన సంగతి తెలిసిందే. బిజెపి ముఖ్య వ్యూహకర్త, కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయిన చిరాగ్‌పాశ్వాన్ తనప్రతిపాదనలు ముందుంచినట్లు తెలుస్తోంది. బాబాయి, అబ్బాయిలమధ్య నలుగుతున్న వివాదాన్ని పరిష్కరించి ఎల్జేపీని ఒకే పార్టీగా మార్చాలన్నది ప్రస్తుతం అమిత్‌షా ఆలోచనల్లో ఒకటి అని చిరాగ్ వర్గీయులు చెపుతున్నారు. 18వ తేదీ ఎన్డీయే సమావేశానికి ముందు చిరాగ్ అమిత్‌షాతో కీలకభేటీ అయ్యారు. అలాగే హామ్ పార్టీ అధినేత జితన్ రామ్ మాంఝిని కూడా ఎన్డీయే ఆహ్వానించింది.



వచ్చే ఎన్నికలకోసం అన్ని కులాల్లో సమతుల్యత తెచ్చేందుకుగాను బిజెపి చిన్న పార్టీలను కూడా కలుపుకుని వెళ్లాలని చూస్తోంది. ప్రస్తుతం ఎల్జేపీలోని రెండు వర్గాలను విలీనంచేసే ప్రక్రియ భుజానికెత్తుకుంది. ఆరుశాతం ఓటర్లు చిరాగ్‌పాశ్వాన్‌కు మద్దతిస్తున్నారే కాని ఆయన బాబాయికి కాదని తేలింది. ముస్లిం యాదవ్ ఓట్లు, లవ్‌కుష్ అంటే కుర్మి, కోయిరీ కులాల ఓట్లు కూడా రాబట్టుకునేందుకు ఇపుడు బిజెపి గట్టిప్రయత్నాలనే చేస్తోంది. చిరాగ్‌పాశ్వాన్ చేస్తున్న డిమాండ్లను అంగీకరించినా బిజెపికి బీహార్‌లో అంత సులువేమీ కాదు. ఇపుడు బాబాయి పశుపతి పరాస్‌కు కేంద్ర మంత్రి నిత్యాయనంద్‌రాయ్ ఇప్పటికే రిక్త హస్తంచూపించారు. పరాగ్‌ప్రస్తుతం ఆహార పౌరసరఫరాల మంత్రిగా ఉన్నారు.ఆయన పోటీచేసిన స్థానాన్నే చిరాగ్‌పాశ్వాన్ డిమాండ్‌చేస్తున్నారు. హాజీపూర్‌స్థానంపైనే బాబాయి అబ్బాయిలు గురిపెట్టుకున్నారు. రామ్‌విలాస్ గత వైభవాన్ని తామే పొందాలన్నప ట్టుదలతో ఇద్దరూ ఉన్నారు. 2019లో పరాస్ ఈస్థానంనుంచి గెలిస్తే చిరాగ్ పాశ్వాన్ జాముయి స్థానంనుంచి గెలిచారు. ఇపుడు పరాస్ తన హాజీపూర్‌స్థానం వదులుకోనని మొండికేసారు. ఈప్రక్రియలో బిజెపి ముందు రెండుగ్రూపులు విలీనం కావాలని ఇద్దరికీ సర్దిచెపుతోంది. పరాస్ అందుకు ససేమిరా ఒప్పుకోవడంలేదు. నీ తండ్రి బతికున్న కాలంలోనే నీవు జాముయినుంచి ఎందుకు పోటీచేసావు హాజీపూర్‌నుంచి ఎందుకు పోటీచేయడంలేదని ప్రశ్నించారు. ఎల్జేపీ బీహార్‌చీఫ్ చిరాగ్‌పాశ్వాన్ వర్గం హాజీపూర్ సమస్య పరిష్కరించారని, అమిత్‌షాతో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసాయని చెపుతున్నారు. ఈసారి ఎన్నికల్లో చిరాగ్ హాజీపూర్‌సీటునుంచే పోటీచేస్తారని, పరాస్ వ్యాఖ్యలను తాము ఖాతరుచేసేదిలేదని చెపుతున్నారు. బీహార్‌లో 40 లోక్‌సభ సాథనాలున్నాయి.ఎన్‌డిఎ 39 స్థానాలు గెలుచుకోగా 17 స్థానాలు బిజెపి, 16స్థానాలు నితీష్‌కుమార్‌జెడియుకు లభించాయి. ఆరుస్థానాలు ఎల్జేఈకి వచ్చాయి. కాంగ్రెస్ ఒకస్థానం, లాలూప్రసాద్ ఆర్జేడీ ఒక్కస్థానం కూడా గెలుచుకోలేకపోయాయి.



# సాగర్ వద్ద కారు, ట్రక్కు ఢీ

## ఆరుగురు మృతి, మరొకరికి గాయాలు

సాగర్(మధ్యప్రదేశ్), జులై 17: రాష్ట్రంలోని సాగర్ జిల్లాలోని సనోధా జటశంకర్ లోయవద్ద ప్రయాణీకులతో వెళుతున్న ఎస్‌యువీ ఒక ట్రక్కును ఢీకొనడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే భయంతో ట్రక్కుడ్రైవర్ వాహనాలను విడిచి పరార య్యాడు. తీవ్ర గాయాల పాలయిన వ్యక్తులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వివరాలప్రకారం ఎస్‌యువి కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారు. ఎంఐ లోని సాగర్‌నుంచి గధాకోటకు వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీనితో కారు అక్కడకిక్కడే తీవ్రంగా దెబ్బతినగా ట్రక్కు ఒక చెట్టును ఢీకొంది. అత్యంత వేగంగా చెట్టును ఢీకొనడంతో ఆ వృక్షం కూడా కూలిందని పోలీసులు తెలిపారు. సాగర్‌ఎస్‌పి అభిషేక్‌శర్మ మాట్లాడుతూ కారులో ఏడుగురు ప్రయాణిస్తున్నారన్నారు. వారిలోన నలుగురు చనిపోగా మరో ఇద్దరు ఆసుపత్రిలో మరణించినట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రమాదస్థలానికి పోలీస్ ఉన్నతాధికారులు చేరుకుని ప్రమాదం వివరాలను సేకరించారు. ట్రక్కు డ్రైవర్‌ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నట్లు ఎస్‌పి అభిషేక్‌శర్మ చెప్పారు.



# దేశవ్యాప్తంగా రూ.2,381 కోట్ల డ్రగ్స్ ధ్వంసం!

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన షా

న్యూఢిల్లీ, జులై17: దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకున్న 1.40 లక్షల కిలోల మాదకద్రవ్యాలను అధికారులు సోమవారం ధ్వంసం చేశారు. వీటి విలువ దాదాపు రూ.2,381 కోట్లు. ఆ ప్రక్రియను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ధ్వంసం చేసిన వాటిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో హైదారబాద్ యూనిట్ స్వాధీనం చేసుకున్న 6590 కిలోలు, ఇండోర్ విభాగం స్వాధీనం చేసుకున్న 822 కిలోలు, జమ్మూ యూనిట్ స్వాధీనం చేసుకున్న 356 కిలోల డ్రగ్స్ ఉన్నాయి. వీటితో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన మాదక ద్రవ్యాల నిరోధక సంస్థలు సైతం మత్తుపదార్థాలను నాశనం చేశాయి. దీంతో ఈ ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం నాశనం చేసిన డ్రగ్స్ మొత్తం 10 కిలోలలకు చేరుకుంది. వీటి విలువ సుమారు రూ.12 వేల కోట్లు.

# బైడెన్ సర్కారులో మరో భారత-అమెరికన్‌కు కీలక పదవి


వాషింగ్టన్, జులై 17: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వంలో మరో భారత-అమెరికన్‌కు కీలక పదవి దక్కింది. ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త, మాస్టర్ కార్డ్ సెంటర్ ఫర్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ వ్యవస్థాపకురాలు షమీనా సింగ్‌ను ఎగుమతుల మండలి' సభ్యురాలిగా బైడెన్ నియమించారు.



ఈ మేరకు అగ్రరాజ్య అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఎగుమతుల మండలిలో షమీనా కీలక పాత్ర చేపట్టనున్నట్లు శ్వేతసౌధం తెలిపింది. తన నియామకంపై షమీనా ఆనందం వ్యక్తం చేశారు. ప్రెసిడెంట్ ఎగుమతుల కమిటీలో చేరడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ మండలి అమెరికా అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన జాతీయ సలహా కమిటీగా వ్యవహరిస్తుంది. వాణిజ్యం, ఎగుమతుల విస్తరణ, వాణిజ్య సంబంధ అంశాలపై ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలకు ఈ మండలి అధ్యక్షుడికి సలహాలు ఇస్తుంటుంది. షమీనా సింగ్ గతంలోనూ శ్వేతసౌధం, ప్రతినిధుల సభలో కీలక పదవులు చేపట్టారు. ఆసియాన్ అమెరికన్స్ అండ్ పసిఫిక్ ఐలాండర్స్‌పై మొదటి అధ్యక్ష సలహా కమిషన్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. 2015లో అమెరికార్ప్స్ బోర్డు సభ్యురాలిగా అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆమెను నియమించారు. బైడెన్ యంత్రాంగంలో ఇప్పటికే దాదాపు 150కిపైగా మంది భారత అమెరికన్లు కీలక పదవుల్లో ఉన్నారు. తాజాగా షమీనా సింగ్ కూడా ఈ జాబితాలో చేరారు.

# అమెరికాలో పిడుగుల అలజడి 2,600 విమానాల రద్దు

వాషింగ్టన్, జులై 17: అమెరికాలో పిడుగులతో కూడిన వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. దీని కారణంగా దాదాపు 2,600 విమాన సర్వీసులను రద్దు చేశారు. దీంతోపాటు మరో 8వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముఖ్యంగా దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొన్నట్లు పేర్కొన్నాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ సమాచారం ప్రకారం, ఈశాన్య ప్రాంతంలో 1,310 విమాన సర్వీసులు రద్దు కాగా, వాటిల్లో 350 న్యూజెర్సీలోని న్యూఆర్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే ఉన్నాయి. దీంతోపాటు జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్ట్, లా గార్డియన్ ఎయిర్‌పోర్టుల్లో పలు సర్వీసులు రద్దు చేశారు. జెఎఫ్‌కె విమానాశ్రయంలో 318 రద్దు కాగా, 426 సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇక లా గార్డియన్‌లో 270సర్వీసులు రద్దుకాగా, 292 ఆలస్యంఆ ప్రయాణిస్తున్నాయి.



చాలా విమానయాన సంస్థలు అడ్వైజరీలను ట్విట్టర్‌లో పోస్టు చేశాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు, మరోసారి విమాన సమయాలను, వాతావరణ పరిస్థితులను చెక్ చేసుకోవాలని సూచించాయి. ఈశాన్య అమెరికా ప్రాంతంలో భారీ వర్షాలు పడుతుండడంతో పలు చోట్ల వరదలొస్తున్నాయి. న్యూయార్క్, న్యూజెర్సీ, కనెటికల్, పెన్సిల్వేనియా, మాస్సాచుసెట్స్, వెర్మాంట్ ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు వరద హెచ్చరికలు జారీచేశారు. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా మెరుపు వరదలు సంభవించే అవకాశం ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ పేర్కొంది. ఇక కనెటికట్, మస్సాచుసెట్స్, న్యూహాంప్‌షైర్, న్యూయార్క్, రోడే దీవిలో టోర్నడో వచ్చే ప్రమాదం ఉందని కూడా హెచ్చరికలు జారీఅయ్యాయి. మరోవైపు అమెరికాలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాల్లో మాత్రం ఎండలు దంచి కొడుతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వార్తలొస్తున్నాయి. ఆదివారం కాలిఫోర్నియాలోని డెత్‌వ్యాలీలో ఏకంగా 52 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ భూమిపై అత్యంత వేడిగా ఉండే ప్రదేశాల్లో డెత్‌వ్యాలీ కూడా ఒకటి. కాలిఫోర్నియా నుంచి టెక్సాస్‌దాకా శక్తిమంతమైన వేడి గాలులు వీస్తున్నాయని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ వెల్లడించింది. సాధారణం కంటే 10 నుంచి 20 డిగ్రీల ఫారన్‌హీట్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. ఆరిజోనా రాష్ట్రంలో పగటి మయం అధికంగా ఉంటోంది. రాజధాని ఫీనిక్స్‌లో వరుసగా 16రోజుల పాటు 109 డిగ్రీల ఫారన్‌హీట్ కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఐదేళ్లలో 13.5 కోట్లమందికి పేదరికం నుంచి విముక్తి

న్యూఢిల్లీ,జులై 17: దేశవ్యాప్తంగా గడచిన ఐదేళ్లలో 13.5 కోట్లమంది పేదరికాన్ని అధిగమించి జనజీవనస్రవంతిలోకి వచ్చారని నీతి ఆయోగ్‌ప్రకటించింది. ఐదేళ్లలో దేశంలోని ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందని వివరించింది. జాతీయ భిన్నదృక్కోణాల పేదరిక సూచీ ఒక ప్రగతి నివేదిక 2023 పేరిట నీతి ఆయోగ్ నివేదిక విడుదలచేసింది. వైస్‌ఛైర్మన్ సుమన్ బేరి విడుదలచేసారు. 2015-16లో 24.85శాతం ఉన్న పేదరికం 2019-21 సంవత్సరాంతానికి 14.96శాతానికి తగ్గిందని, దీన్నిబట్టిచూస్తే 9.89శాతం తగ్గినట్లు స్పష్టం అయిందన్నారు. జాతీయ ఎంపిఐ గణాంకాలు, అదేసమయంలో ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలగణాంకాలను బేరీజువేసిన నీతి ఆయోగ్ మొత్తం 12 సుస్థిర లక్ష్యసాధన సూచీల ఆధారంగా మదింపుచేసినట్లు వివరించింది. గ్రామీణ ప్రాంతాల్లోనే పేదరికం గణనీయంగా తగ్గుతున్నదని 32.59 శాతంనుంచి 19.289శాతానికి దిగివచ్చినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది. అలాగే పట్టణ ప్రాంతాల్లోకూడా 8.65శాతంనుంచి 5.27శాతానికి పేదరికం తగ్గుముఖం పట్టినట్లు వివరించింది. మొత్తం 36 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు, 707 పాలనా జిల్లాల్లో నిర్వహించిన సర్వే ప్రకారంచూస్తే భిన్నదృక్కోణాల్లో అంటే పలు విభాగాల్లో పేదరికం మరింతగా తగ్గిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో ఈ తగ్గుదల కనిపిస్తోందని వివరించింది. ఐదేళ్లలో ఎంపిఐ విలువలు సగానికి తగ్గాయి. 0.117నుంచి 0.066శాతంగా ఉందని, పేదరికంలో ఉన్న జనసాంద్రత కూడా 47 నుంచి 44శాతానికి తగ్గినట్లు వివరించింది. ప్రభుత్వం పారిశుద్యం, పౌష్టికాహారం, వంటగ్యాస్, ఆర్థిక చేకూర్పు, సురక్షిత తాగునీరు, విద్యుత్ వంటివాటిపై ఎక్కువ ఫోకస్ పెట్టడంవల్లనే పేదరికం కూడా తగ్గిందని వివరించింది. మొత్తం ఎపిఐకి కొలమానంగా ఉన్న 12 పారామీటర్లలోను ఆశించినంతగా మెరుగుదలనమోదుచేసినట్లు తేలింది. ఇక పాఠశాల విద్య, పారిశుధ్యం, వంటగ్యాస్ విభాగాలు పేదరికాన్ని తగ్గిచడంలో కీలకపాత్రపోషించినట్లు నీతి ఆయోగ్ విశ్లేషించింది.

## నీతి ఆయోగ్ విశ్లేషణ



# మణిపూర్‌లో కాల్పులు ఇద్దరు మృతి

ఇంఫాల్, జులై 17: మణిపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మిలిటెంట్లు ఒక మహిళను కాల్చి చంపారు. ఆమె ముఖంపైకాల్పులు జరిపారు. 24 గంటల్లో వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న లూసి మారిమ్(55) అనే మహిళపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాల్పుల అనంతరం నిందితులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ ఘటన తూర్పు ఇంఫాల్‌లోని కెయిబి హేకాక్ మాపాల్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇదిజరిగిన కొన్ని గంటల్లోనే కాంగ్‌పోక్పి జిల్లాలోని తంగ్‌బుహ్ గ్రామంలో జాంగ్‌ఖోలున్ హౌకిప్ (34) అనే మరో వ్యక్తి కాల్పులకు బలి అయ్యాడు. మహిళ మృతితో సంబంధమున్న తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి బాంబులు, ఒక వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఆదివాసీ గిరిజన నాయకుల ఫోరం ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసింది. 'ఈ ఘటనలు చూస్తుంటే శాంతిభద్రతలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది" అని ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనలకు వ్యతిరేకంగా గిరిజన కమిటీ జాతీయ రహదారిపై 72 గంటల పాటు నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిసింది.

# మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు 4% డిఎ పెంపు

భోపాల్, జులై 17: అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న మధ్యప్రదేశ్‌లోప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు శాతం డిఎను పెంచుతున్నట్లు సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌ప్రకటించారు. సెహోర్‌జిల్లాలోని గిల్లార్‌ఖ్‌గ్రామంలో జరిగిన సామూహిక వివాహాల కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ ప్రభుత్వ ఉద్యోగులకు డిఎను పెంచుతున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మధ్య నాలుగుశాతం డిఎ వ్యత్యాసం ఉంది. ఇపుడు సిఎం ప్రకటనతో ఈ తేడా కూడా భర్తీ చేసినట్లు సిఎం తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని 230 స్థానాలకు ఈ ఏడాదిచివరిలో ఎన్నికలు జరుగుతాయి. నవంబరు ప్రాంతంలో ఎన్నికలు ఉంటాయని అంచనా. 2018 ఎన్నికల్లోచూస్తే హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. కాంగ్రెస్ ఏకైక పెద్దపార్టీగా 114 స్థానాలతో వస్తే 109 స్థానాలు బిజెపికి వచ్చాయి. ప్రాథమికంగా కాంగ్రెస ప్రభుత్వం ఏర్పాటు చేసినా సీనియర్ రాజకీయ వేత్త కమల్‌నాథ్‌సిఎంగా బాధ్యతలుచేపట్టారు. గ్వాలియర్‌రాజు జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేసి బిజెపికి మద్దతు ప్రకటించడంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ మళ్లీముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టారు. ఇపుడు ఉద్యోగులకు వరాలు ప్రకటించిన సీఎం చౌహాన్ ప్రజలకు కూడా హామీలు కుమ్మరిస్తున్నారు. గత మార్చి 24వ తేదీ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పింఛన్‌దార్లకు 38 శాతంనుంచి 42శాతానికి డిఎను పెంచింది. ఆ తర్వాత యుపి ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు నాలుగు శాతం పెంచింది. గతనెలలోనే పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ కరువుభత్యం బకాయిలపై వడ్డీని కూడా పెంచారు. ప్రసుప్తత డిఎరేట్, మూలవేతనం ఆధారంగా డిఎను లెక్కిస్తారు. మూలవేతనం 29 వేల రూపాయలుగా ఉంటే డిఎ 42శాతం అయితే 29,200రూపాయలను 42 శాతంతో భాగిస్తే వస్తుంది.

# ఎన్నికల ప్రచారంలో ఇడి: స్టాలిన్ ఘాటు వ్యాఖ్యలు

చెన్నై, జులై 17: మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా తమిళనాడు మంత్రి కె.పొన్ముడి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం సోదాలు చేపట్టారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. ఈడీ 'ఎన్నికల ప్రచారం'లో చేరిందంటూ దర్యాప్తు సంస్థలపై ఘాటు విమర్శలు చేశారు.



2007-2011 మధ్య గత డిఎంకె ప్రభుత్వంలో పొన్ముడి గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో క్వారీ లైసెన్సు నిబంధనలను ఉల్లంఘించారని, గనుల కేటాయింపుల విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ఇందులో భాగంగానే సోమవారం ఉదయం పొన్ముడి, ఆయన కుమారుడు, ఎంపి గౌతమ్ సిగమణి పొన్ నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. కాగా మనీలాండరింగ్ కేసులో రాష్ట్ర మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ గత నెల అరెస్టు చేసిన విషయం విదితమే. రోజుల వ్యవధిలోనే మరో మంత్రిపై ఈడీ దర్యాప్తును ముమ్మరం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కుట్రపూరితంగానే తమ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తోందని డిఎంకె మండిపడింది. విపక్షాల సమావేశం కోసం బెంగళూరు బయల్దేరిన సిఎం స్టాలిన్ తాజా సోదాలపై స్పందించారు. 'ఇటీవలే పొన్ముడిపై ఉన్న రెండు కేసులను కోర్టు కొట్టేసింది. ఇప్పుడు ఈడీ సోదాలు చేపట్టింది. ప్రతిపక్షాల భేటీ నుంచి ప్రజల దృష్టికి మళ్లించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే మా కోసం తమిళనాడు గవర్నర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈడీ కూడా ఈ ప్రచారంలో చేరింది. ఇక మా ఎన్నికల పని సులువుగా అవుతుందని భావిస్తున్నా' అంటూ సిఎం వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఎన్నికల వేళ ఈడీ చేపట్టే ఈ దాడులు సాధారణమేనని, ఇలాంటి బెదిరింపులకు డిఎంకె భయపడదని అన్నారు. అటు కాంగ్రెస్ కూడా ఈ సోదాలను తీవ్రంగా ఖండించింది. 'విపక్షాల భేటీకి ముందు తమిళనాడు మంత్రిపై దాడులు జరగడాన్ని మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. విపక్షాలను విడగొట్టేందుకు మోడీ ప్రభుత్వం రాసిన స్క్రిప్ట్ ఇది. మోడీ ప్రభుత్వం పాల్పడుతున్న ఈ రాజకీయ కుట్రలపై పోరాడేందుకు విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేందుకు చేసే ఈ ప్రయత్నాలకు మ ఎన్నడూ తలొగ్గం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే మండిపడ్డారు.

# ఇరాన్‌లో మళ్లీ హిజాబ్ గస్తీలు - రంగంలోకి నైతిక పోలీస్ విభాగం!

తెహ్రాన్, జులై17: హిజాబ్ ధరించలేదని ఓ యువతిని దారుణంగా కొట్టడంతో గతేడాది మహిళల ఆందోళనలతో ఇరాన్ దద్దరిల్లిపోయింది. అప్పట్లో నైతిక పోలీస్ విభాగాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసనలు తగ్గుముఖం పట్టాయి. కానీ ఇరాన్ అధికారులు మరోసారి బహిరంగ ప్రదేశాల్లో మహిళల డ్రెస్‌కోడ్ అమలుపై గస్తీలు నిర్వహించడం మొదలుపెట్టారు. మహిళల వస్త్రాలంకరణ, శిరోజాలను కప్పి ఉంచుకొన్నారా లేదా అనే అంశాలను వారు పరిశీలిస్తున్నారని ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది.



గత కొంతకాలంగా ఇరాన్‌లో అతివాద వర్గం నాయకులు హిజాబ్ గస్తీలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో వీటిని పునరుద్ధరించినట్లు తెలుస్తోంది. ఇరాన్ అనుసరిస్తున్న షరియా చట్టం ప్రకారం మహిళలు ఖచ్చితంగా తమ శిరోజాలను హిజాబ్‌తో కప్పి ఉంచాలి. పొడవాటి వదులైన వస్త్రాలను ధరించాలి. ఈ అంశాలు అమలయ్యేలా దేశంలోని నైతిక పోలీస్ విభాగం పర్యవేక్షిస్తుంది. 2005లో ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఇరాన్‌లో ఒక ప్రత్యేక పోలీస్‌విభాగం. స్థానికంగా గస్తే ఎ ఇర్షాద్‌గా పిలుస్తారు. పౌరులు ఇస్లామిక్ నైతిక విలువలను గౌరవించేలా చూడటం, సక్రమంగా దుస్తులు ధరించనివారిపై చర్యలు తీసుకోవడం వంటివి సిబ్బంది విధుల్లో భాగం. తాజా పరిస్థితిపై ఇరాన్ పోలీస్ ప్రతినిధి సయీద్ మాంటజెరోల్ మహిది మాట్లాడుతూ గస్తీ సమయంలో నిబంధనలు పాటించని మహిళలను తొలుత హెచ్చరిస్తాం. అప్పటికీ మా ఆదేశాలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకొంటాం అని వెల్లడించారు. గతేడాది సెప్టెంబరులో అమీనీ అనే యువతి హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంతో అక్కడి నైతిక విభాగం పోలీసులు టెహ్రాన్‌లో అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి ఆమె మరణించింది.

## హిందీ పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

భీమునిపట్నం, జూలై 17, ప్రభాతవార్త

దక్షిణ భారత హిందీ ప్రచార సభ, చెన్నై ఆధ్వర్యంలో 9, 10 తేదీల్లో నిర్వహించే హిందీ పరీక్షలకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 25 వరకు గడువు పెంచారు. రూ.10 అపరాధ రుసుముతో ఈ నెల 26 నుండి 31వరకు గడువు విధించారు. లోయర్ పరీక్షలైన పరిచయ, ప్రాథమిక, మధ్యమిక రాష్ట్ర భాష, ప్రవేశకతో పాటు హయ్యర్ పరీక్షలైన రాష్ట్ర భాష విశారద ఉత్తరార్ధ, రాష్ట్ర భాషా ప్రవీణ పూర్వార్ధ, రాష్ట్ర భాష ప్రవీణ ఉత్తరార్ధ పరీక్షలు రాయాలనుకునే అభ్యర్థులకు ఉచిత శిక్షణ, ఇతర సూచనలకు సంప్రదించాలని స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కేఎస్ఆర్ కృష్ణారావు తెలిపారు. వివరాలకు 8985897419 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.


## రోడ్డు నిర్మాణం చేపట్టాలి



భీమునిపట్నం, జూలై 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు పరిధి సంగివలస ఎన్.ఆర్.ఐ. రోడ్డులోని ఊళ్ళపేటలో 2వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, భీమునిపట్నం జోనల్ కమీషనర్ బి.రాము పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజీ సిస్టమ్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని కోరగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఊళ్ళపేట బుడుమూరి వారి ఇళ్ల నుండి జాతీయ రహదారి వరకు కాలువ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరగా పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, చోడిపిల్లి సాయి జై శంకర్, ఊళ్ళ దుర్గారావు, బర్ల సూర్యనారాయణ, సరగడ గోపిరెడ్డి, చిల్ల అప్పలరెడ్డి సార్, జీరు సత్యం, జీరు ఈశ్వర్రావు, జోగ సన్యాసిరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా మారిన గోతులు



హుకుంపేట, జూలై 17, ప్రభాతవార్త

మండలంలోని భారామసి పంచాయితీలో బిఎస్ఎన్ ఎల్ టవర్ కేబుల్ నిర్మాణ పనులో భాగంగా తవ్విన గోతులు ప్రమాదభరితంగా మారి పశువులు మృత్యు వాత పడుతున్నాయని జనసేన సినీయర్ నాయకుడు సురేష్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతు టవర్ పనులు చేపట్టి అర్థంతరంగా నిర్మాణ పనులు నిలిపివేయడంతో గోతులు ప్రమాదకరంగా తయారైందన్నారు. అర్ధాంతరంగా టవర్ పనులు నిలిపిన గోతుల్లో మూడు ఆవులు గత మూడు రోజుల్లో పడిపోగా గ్రామస్తులు అతి కష్టం మీద రెండిటిని పైకి తీయడం జరిగిందని ఒకటి మాత్రం మృత్యువాత పడినట్లు తెలిపారు. వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న గిరిజన రైతులు సంవత్సరమంతా పైసా పైసా కూడా పెట్టి పశువులు కొనుగోలుచేసి మేపుతూ ఉంటే ఇట్లాంటి సంఘటనలు జరుగుతూ ఉంటే వారు ఎలా ఆర్థికంగా ఎదగగలరని ఆరోపించారు. అదే కాక గోతులు దాటడానికి వీలు లేక మంచినీటి కోసమని కిలోమీటర్ల దూరం వరకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆవులు మృత్యువాత పడడానికి సెల్ టవర్ కాంట్రాక్టర్ బాధ్యత వహిస్తూ మరణించిన ఆవుకి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో తవ్విన టవర్ కేబుల్ గొతులు వెంటనే మూయించే ఏర్పాటు చేయాలని లేకపోతే మనుషులు కూడా గోతుల్లో పడి మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సంఘటనలపై అధికారులు చర్యలు చేపట్టకపోతే గ్రామపంచాయితీ ప్రజలు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మోతుగూడెంలో 400 కేజిల గంజాయి పట్టివేత

### సిఐ అప్పలనాయుడు ఎస్సై గోపాలరావులను అభినందించిన ఎస్.పి



మోతుగూడెం, జూలై17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా వారి ఆదేశాల మేరకు, చింతూరు డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా సూచనలతో చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అప్పల నాయుడు పర్యవేక్షణలో మోతు గూడెం ఎస్సై జి.గోపాలరావు తన సిబ్బందితో కలిసి మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్న పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తుండగా డొంకరాయి గ్రామ శివారు అటవీప్రాంతం నుండి మహారాష్ట్ర రాష్ట్రంలో వున్న సోలా పూర్ పట్టణానికి ఇన్నోవా క్రిస్టా నెంబర్ ఎం.హెచ్ 45 ఏడి 3969, మహింద్రా ఎక్స్యూవి ఎం.హెచ్ 12ఆర్కె 7639 మహింద్రా 500 ఎక్స్యూవి టి.ఎస్ 28 ఎఫ్ 0009 కార్లలో 20 ప్లాస్టిక్ బ్యాగ్లలో తరలి స్తున్న 400 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగినది ఏ ఎస్.పి రాహుల్‌మీనా విలేఖరుల సమావేశంలో తెలిపారు. గంజాయిని ఒడిషాకు చెందిన రమేష్ బత్ర అనే వ్యక్తి మహారాష్ట్రకు చెందిన సాగర్ దిగంబర్ కదం, యోగేష్‌లకు అమ్మినట్లుయ విచారణలో తెలిపారన్నారు. గంజాయి విలువ సుమారుగా పన్నెండు లక్షల రూపాయలుగా వుంటుందన్నారు. భారీ మొత్తంలో గంజాయి అక్రమ రవాణాను పట్టుకున్న చింతూరు సి.ఐ అప్పలనాయుడు మరియు మోతుగూడెం ఎస్సై జి.గోపాలరావులను సిబ్బంది పనితీరును జిల్లా ఎస్.పి, ఏఎస్పిలు అభినందించారు. మరో నలుగురు ముద్దాయిలు పరారీలో ఉన్నారని వారిలో ఇద్దరు మహారాష్ట్రకి చెందినవారు కాగా ఒకరు ఒడిషాకి ఒకరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన వారని తెలిపారు. పట్టుబడిన వాహనాలు సెల్ఫోన్లను సీజ్ చేసామన్నారు. పట్టుబడ్డ ముద్దాయిలు పది మందిని రంపచోడవరం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఏఎస్ఐలు పట్నాల రామయ్య, రాజేశ్వర రావు, హెడ్ కానిస్టేబుల్లు సోమరాజు, రవికుమార్‌రాజు, కానిస్టేబుల్ మురళి కృష్ణ, ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో పథకాలు సాధించిన చోడవరం, అనకాపల్లి విద్యార్థులు


చోడవరం, జూలై 17, ప్రభాతవార్త



ఈ నెల 15,16వ తేదీలలో విజయనగరం, రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 6వ కొడెట్ క్యొరుగి, పూమ్ సే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో చోడవరం, అనకాపల్లికి చెందిన విద్యార్థులు 1గోల్డ్ మెడల్స్ 9 సిల్వర్, 1బ్రాంజ్ మెడల్స్ సాధించారు. క్యొరుగి డివిజన్లో అనకాపల్లికి చెందిన అండర్ 75కెజీలో విభాగంలో డిఎస్ఎస్ అంజని ప్రియ బంగారు పతకం సాధించింది. చోడవరంకు చెందిన గ్రూప్ పూమ్ సే బాలుర డివిజన్లో బొల్లిపిల్లి సత్య రామచంద్ర, గండి కారుణ్య సందీప్, సోనారి తన్వ్ గ్రూప్ పూమ్ సే బాలికల విభాగంలో వి జెస్సిక రోజిలి, ఎం.హేమశ్రీ, డిఎస్ఎస్ అంజని ప్రియ, ఇండివిజెల్ పూమ్‌సేలో గండి కారుణ్య సందీప్, పెయిర్ పూమ్‌సేలో బి.దీపక్, డిఎస్ఎస్ అంజని ప్రియలు రజిత పతకాలు సాధించారు. అలాగే క్యొరుగి అండర్ 45కెజీల జివి శ్రీ వర్షిణి కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల28, 29 తేదీలలో లక్నో, ఉత్తరప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యారని, ఎంపికైన విద్యార్థుల తో పాటు, పతకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్ దాలం వెంకట రమేష్, సందీప్ ప్రశాంత్ లక్ష్మీ, నోవిహ ప్రసాద్, గండి శేఖర్ బాబు, ఆస్పాలను ప్రత్యేకించి తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.హర్ష వర్ధన్ ప్రసాద్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పల్లం. మురళీకృష్ణ, సెక్రటరి పి.గణేష్, కోశాధికారి చవల చంద్ర శేఖర్, సీనియర్ కోచ్‌లు కొల్లిపార ప్రదీప్ కుమార్, షేక్ ఆలీలు అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయంలో బీజామృతంతో విత్తన శుద్ధి

చోడవరం, జూలై 17, ప్రభాతవార్త



చోడవరం మండలంలోని దొమలపల్లి భోగాపురం గ్రామాలలో సోమవారం రైతులకు కలిసి విత్తన శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ డిపిఎం ఆర్.వి. రామ నాయుడు హాజరై ప్రకృతి వ్యవసాయంలో బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తే పంటలకు, ఎటువంటి తెగుళ్ళు రాకుండా కాపాడుతుందన్నారు. దీనివల్ల విత్తనం 100% మొలకెత్తుతుందన్నారు. భూమి నుండి వచ్చే తెగుళ్లు పంట ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. వారికి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామంలో ప్రజలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి నారుమడిలో యాజమాన్య పద్ధతులు కీలకం

### యలమంచిలి వ్యవసాయ డివిజన్లో శాస్త్రవేత్తల బృందం పర్యటన

యలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త



సోమవారం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సేద్య విభాగ ప్రధాన శాస్త్రవేత్త డా.రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అనకాపల్లి తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏడీయం శిరీష, సహాయ వ్యవసాయ సంచాల కులు యలమంచిలి, రవి ప్రకాష్, డిఆర్సి అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ పి.విజేత ఏఈఓ శ్రదేవుడు కలిసి వరి, నారుమడులను సందర్శించారు. వరి నారుమడులలో కలుపు నివారణకు 15 నుంచి 20 రోజుల తరువాత, బిస్ పైరి బ్యాక్ సోడియం మందును 0.5ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. అలాగే 15 నుంచి 20 రోజులకు 19-19-19 ఫోలియార్ స్ప్రే 3-5 గ్రాములు/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. చెరుకులో మ్యూరేట్ ఆఫ్ పొటాషియం 25కేజీలు, యూరియా 25 కేజీలు ఎకరానికి రైతులు వేసుకోవాలి. సందర్శనలో భాగంగా యలమంచిలి మండలంలో రామారాయుడు పాలెం, తురంగులపాలెం, గొల్లగుంట గ్రామాలు సందర్శించడం జరిగింది. రాంబిల్లి మండలంలో నారాయణపురం మామిడివాడ గ్రామాలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో పాటుగా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోషి, స్వాతి, అరుణ, పాల్గొన్నారు. రైతులు, గోర్లే మురళి గోర్లే ఈశ్వరరావు, కర్రెడ్ల నాగరాజు, బోడ్డేడి గణేష్ పాల్గొన్నారు.

## చోడవరం బాలికల పాఠశాలలో కంటి పరీక్షలు



చోడవరం, జూలై 17, ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చోడవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్య సిబ్బంది విద్యార్థినిలను పరీక్షించి అవసరం అయిన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో 659 మంది విద్యార్థులను పరీక్షించిన సిబ్బంది వారిలో 89 మందికి అంధత్వ లోపాన్ని గుర్తించి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఆప్తాలమిక్ అధికారి కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మన ప్రభుత్వం పనిచేస్తుంది

### జగనన్న సురక్షతో ప్రజలకు మేలు : జగనన్న సురక్ష ప్రోగ్రాంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

కోటవురట్ల, జూలై 17, ప్రభాతవార్త



జగనన్న సురక్ష ప్రోగ్రాం అందరూ సద్వినియోగం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పిలుపు నిచ్చారు. సోమవారం కోటవురట్ల మండలం సుంక పూర్ గ్రామ సచివాలయంలో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి కుల, ఆదాయ, నివాస, కొత్త రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులో మార్పులు, మ్యుటేషన్ తదితర ధృవపత్రాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు విద్యార్థులకు అవసరమగు ధృవపత్రాలను ఉచితంగా ఈ కార్యక్రమం సకాలంలో అందించడం జరుగుతుందని అవసరమైన వారు ధృవపత్రాల కొరకు వారి పరిధిలో వాలంటీర్లను సంప్రదించి ధృవపత్రాల కొరకు దరఖాస్తు చేయవచ్చు న్నారు. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడు బాబు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులపై రవాణాశాఖ అధికారుల ప్రత్యేక తనిఖీలు... 9 కేసులు నమోదు



మాధవధార, జూలై 17, ప్రభాతవార్త

ఆనందపురం, బోయపాలెం, మద్దిలపాలెం, ఎన్ఏడి, గాజువాక, తదితర ప్రాంతాలలో స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరిగింది. అందులో 6 టస్సులకు ఓవర్ లోడ్, 2 బస్సులకు ఇతర కేసులు రాయడం జరిగింది. ఫిట్నెస్ సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కాలేదు. ఈ తనిఖీలలో మోటర్ వాహన తనిఖీ అధికారులు గణేష్ రెడ్డి, ఆర్.సుధీర్, రోక్కి మున్నిసా, ఓ.ప్రనీతకుమార్, చింత మన్ మోహన్, పి.సిరిపా, హరిప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, సుమన్ కుమార్, సృజన, మాధవి, వై.లలిత తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు మేలు : మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు

కోటవురట్ల, జూలై 17, ప్రభాతవార్త



జగనన్న సురక్ష ప్రోగ్రాం అందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు పిలుపునిచ్చారు. సోమవారం కోటవురట్ల మండలం బోడపాలెం, నీలిగుంట గ్రామ సచివాలయంలో అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి కుల, ఆదాయ, నివాస, కొత్త రేషన్ కార్డు కొరకు, రేషన్ కార్డులో మార్పులు, మ్యుటేషన్ తదితర ధృవపత్రాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు విద్యార్థులకు అవసరమగు ధృవపత్రాలను ఉచితంగా ఈ కార్యక్రమం సకాలం లో అందించడం జరుగుతుందని అవసరమైన వారు ధృవపత్రాల కొరకు వారి పరిధిలో వాలంటీర్లను సంప్రదించి ధృవపత్రాల కొరకు దరఖాస్తు చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బోడపాలెం సర్పంచ్ నాయుడు, నీలుగుంట సర్పంచ్ వరహాలు బాబు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారికి అమావాస్య ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్న సంతర్పణ



యలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయంలో సోమవారం ఆషాడ మాసం చివరి అమావాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు ఆచరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ వారు రావి నూకరాజు, ఆడారి నరసింహమూర్తి, గంధం శివ, నాగిరెడ్డి గణేష్, లావేటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అదును పదునుతో నాణ్యమైన దిగుబడులు...

యలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త



సరైన సమయంలో ఖచ్చితమైన చర్యల ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని కొక్కిరాపల్లి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.అప్పల స్వామి అన్నారు. సోమవారం సోమలింగపాలెం గ్రామంలో బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ పంటలపై అవగాహన కల్పించారు. రకం ఏదైనాప్పటికీ మనం రెండవ పంట వేసుకునే విధంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వరిలో రకాల ఎంపిక సాగు పద్ధతులు సేంద్రియ వ్యవసాయ విధానాలతో చౌడు తగ్గించుకునే పద్ధతి సుడిదోమ నియంత్రణకు నాట్లు వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు చక్కగా వివరించారు. భారతీయ వ్యవసాయం పరిశోధనా మండలి (ఐసిఎఆర్ ఇసిఏఆర్) 95వ వ్యవస్థాపక దినోత్సవ (జూలై 16) సందర్భంగా సాంకేతిక దినోత్సవ వేడుకలని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్టు బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సోమలింగపాలెంలో కూడా చౌడు భూముల యాజమాన్యం, వరిలో నూతన వంగడాలు తెగుళ్ల నియంత్రణ, సేంద్రియ వరి సాగు, కొబ్బరిలో కొమ్ము పురుగు యాజమాన్యం, నువ్వులు ప్రొద్దుటూరు పంటలలో దిగుబడిని పెంచే కీలక యాజమాన్యం చర్యలు వంటి అంశాలపై చేసిన ప్రయోగ ఫలితాలను వివరించారు. కొబ్బరిలో కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు యాజమాన్యం, ఏడాదికి అవసరమైన ఎరువులు వేసే విధానం ద్వారా దిగుబడిలో పెరుగుదల వంటి అంశాలపై ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ రామదుగు అవగాహన కల్పించారు. కేవలం ఒక మొక్కకి రూ.150 ఖర్చు ద్వారా రూ.500 అధిక ఆదాయాన్ని ఒక సంవత్సరంలో ఎలా రాబట్టవచ్చునో తెలియజేశారు. వరి నారుమడులలో చీడపీడల యాజమాన్యం గురించి సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మెంబర్ సత్తిబాబుతో పాటు, బీసీటీ సామాజిక కార్యకర్త ఎస్.వెంకటరమణ, అభ్యుదయ రైతులు, గ్రామ రైతులు, వ్యవసాయ విద్యార్థినులు మొత్తం 72 మంది పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై17, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ సచివాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ గోవింద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ద్వారా త్వరితగతిని పూర్తయిన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 14 రకాలు సేవలను జగనన్న సురక్ష ద్వారా సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాణి అమ్మాజీ, వైస్ ఎంపీపీ శేషు, జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, ఎంపీడీవో అప్పలనాయుడు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

పీఎం పాలెం, జూలై 17, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈహెచ్ఆర్ ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శత శాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులకు అభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్ళినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్ళవలెను అని ఆదేశించారు. తదుపరి నేషనల్ ఫీవర్ హెల్త్ సర్వే గురించి మిగిలిన అన్ని యాప్స్ అప్లోడ్ గురించి వైద్యాదికారులకు, 5కు పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెదవలస పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష - పేద ప్రజలకు రక్ష

### అర్హులైన అందరికీ ఉచితంగా 11 రకాల ధృవపత్రాల మంజూరు



గూడెంకొత్తవీధి, జూలై 17, ప్రభాతవార్త

మండలంలో పెదవలస గ్రామ పంచాయితీలో స్థానిక సర్పంచ్ వంశీకృష్ణ మండల వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, స్థానిక వైస్ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గూడెంకొత్తవీధి మండల తహశీల్దార్ ప్రసాద్ విచ్చేసి ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయం కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూనుపెన్నడూ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలందరికీ ఉచితంగా సుమారు 11 రకాల ధృవపత్రాలు ఇచ్చే విధంగా రాష్ట్రంలో నెల రోజులు పాటు నిర్వహించడం పేద ప్రజలందరికీ ఒక సువర్ణ అవకాశం అని కొనియాడారు. గతంలో ఎలాంటి ధృవపత్రాలు కావాలన్నా ఆయా మండల కేంద్రాలలో చెప్పులు అరిగిపోయేలా తిరగాల్సిన పరిస్థితి నుంచి ఈరోజు ఇంటికి మనం కోరుకున్న ధృవపత్రాలను మన జగనన్న ఏర్పాటు చేసిన వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అందిస్తూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గర చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అందాలంటే అర్హత కలిగిన ప్రతి ధృవపత్రాలు అవసరం కాబట్టి ఈ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎటువంటి తారతమ్యాలు లేకుండా అవినీతికి తావు లేకుండా పరిపాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వం అని అన్నారు. ఇలాంటి గొప్ప ప్రభుత్వాన్ని అందరూ ఆదరించి రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం అర్జీ పెట్టుకున్న వారికి ఆయా ధృవపత్రాలను మండల వైస్ ఎంపీపీతో కలిసి అందజేశారు. జగనన్న సురక్షలో 1884 మంది వివిధ ధృవీకరణ పత్రాలకు అర్జీ పెట్టుకోనగా 1555 మందికి వివిధ ధృవీకర పత్రాలను అందజేశారు. మిగతా పత్రాలను పరిశీలన అనంతరం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, కంకిపాటి శ్రీరాములు, లక్కవరపుపేట వైస్ సర్పంచ్ గంగాధర, మండల పిఓపిఆర్టి పాపరావు, హౌసింగ్ ఏఈ వినయ్ స్థానిక పంచాయితీ సెక్రెటరీ బాలకృష్ణ వీఆర్వో గంగాభవాని సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంకాడ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం

### ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష -పేద ప్రజలకు రక్ష : ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి, జూలై 17, ప్రభాతవార్త





మండలంలో సంకాడ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి జడ్పిటిసి కిముడు శివరత్నం, స్థానిక సర్పంచు అధ్యక్షతన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సచివాలయం పరిధిలో వివిధ అర్హతలకు 1557 దరఖాస్తులు చేసుకోగా శుక్రవారం నాటికి 342 మందికి ధ్రువీకర పత్రాలు జారీ చేయడం జరిగిందని మిగతా ధ్రువీకరణ పత్రాలు పరిశీలన అనంతరం గ్రామ వాలంటీర్ల ఆధ్వర్యంలో జారీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని అర్హత పత్రాలు ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరు గుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రజలకు అన్ని అందుబాటులో అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడికి అన్యా యం జరగకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నూతనంగా ఈ ప్రణాళిక రూపొందిం చడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ అందిస్తున్న 11 ఉచిత సర్వీసుల అవకాశాన్ని ప్రజ లందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వమందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలని తెలిపారు. అల్లూరి జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, పీడీ, జెడ్పిటిసి కిముడు శివరత్నం, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ లోత దేముడు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం



ముంచంగిపుట్టు, జూలై 17, ప్రభాతవార్త

వనుగుమ్మ, రంగాబయలు పంచాయితీ సెగ్మెంట్ ప్రజలకు, వైఎస్ఆర్ సీపీ కుటుంబ సభ్యులకు వనుగుమ్మ, రంగాబయలు సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యురాలు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి మాట్లాడుతూ 18న మంగళవారం రోజున ఉదయం 10గం.కు వనుగుమ్మ గ్రామ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున పంచాయితీల పరిధిలోగల ప్రజలు వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.

## నేడు జగనన్న సురక్ష కార్యక్రమం

ముంచంగిపుట్టు, జూలై 17, ప్రభాతవార్త



పంచాయితీ పరిధిలో గల ప్రజలకు, మండల వైఎస్ఆర్ సీపీ కుటుంబ సభ్యులకు జర్జుల పంచాయితీ స్థానిక సర్పంచ్ డి.పోర్తిమ, వైఎస్ఆర్సిపి యువ నాయకులు పాంగి పద్మారెడ్డి మాట్లాడుతూ 18న మంగళవారం ఉదయం 10గం.కు జర్జులగ్రామ సచివాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున పంచాయితీల పరిధిలోగల ప్రజలు వైఎస్ ఆర్సిపి మండల సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ పాల్గొనీ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు.

## దార్లపూడిలో జగనన్న సురక్ష.. లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ





ఎస్.రాయవరం, జూలై 17, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైకాపా సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వర్రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు చేపట్టడమే ఈ జగనన్న సురక్ష పథకం ముఖ్యోద్దేశమని, గ్రామస్తుల్లో ఎవరైనా ఇప్పటికి అర్హులై ఉండి పథకాలు అందని వారు ఉంటే ఈ జగనన్న సురక్ష పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామచంద్రమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ కె.శ్యామ్ కుమార్, దార్లపూడి ఎంపిటిసి 1 గుడాల దేముడమ్మ, ఎంపిటిసి 2 పినపోలు అప్పయ్యమ్మ, పార్టీ నాయకులు బాబీ, సతీష్, వాసు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పథకాలు ఉపయోగించుకోండి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు

నక్కపల్లి, జూలై 17, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని దోసలపాడు సచివాలయం పాయకరావుపేట పరిధిలో సోమవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఉప తహశీల్దార్ నీరజల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలందిస్తున్నారని అటువంటి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు చేసుకున్న ధృవపత్రాల లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణతో పాటు డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఐనంపూడి మణి రాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, మండల కో-ఆప్షన్ సభ్యులు చంద్రరావు, సీనియర్ పార్టీ నాయకులు సీరం నరసింహ మూర్తి, ఎంపీటీసీ కక్కుర్తి రమణ, ప్రకాష్, సచివాలయ కార్యదర్శి అప్పలరాజు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.





నక్కపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు సమక్షంలో వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో తహశీల్దార్ అంబేద్కర్, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించిన దృశ్యం...(నక్కపల్లి -ప్రభాతవార్త)

కాలుష్య నియంత్రణకు బస్సులో

## మేయర్, సైకిల్‌పై కమిషనర్ ప్రయాణం




11లో

ప్రకాశం జిల్లాలో యువగళం పాదయాత్రలో

## నారాలోకేష్‌ని కలిసిన గంటా



11లో

బాబు మాయాఫెస్టోలో ప్రకటించిన సంక్షేమాలు

## ఐదేళ్ళ అధికారంలో ఎందుకు అమలు చేయలేదు?

-ఎంపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



జగదాంబ, జూలై 17,ప్రభాతవార్త

ప్రజలకు అన్నీ అర్థం అవుతున్నాయి. ఇప్పుడు బాబు మాయా ఫెస్టోలో ప్రకటిస్తున్న సంక్షేమాలు ఐదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో ప్రశ్నించారు. రాష్ట్రం శ్రీలంక, పాకిస్తాన్ అవుతోందని గొల్లుమన్నవారు రేపు సంక్షేమానికి ఫండ్స్ ఎక్కడి నుంచి తెస్తారో అని వేచి చూడాల్సిందేనన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షులు రేసులో...కోల గురువులు

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి, మాజీ ఎమ్మెల్యేలు తెనాలి విజయ్‌కుమార్, ఎస్ఆర్ రెహామాన్



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విశాఖపట్నం, వైసీపీ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల రాజీనామా చేసిన రమేష్‌బాబు ఆస్థానంలో బీసీ వర్గానికి చెందిన కోలా గురువులును అధిష్టానం పరిశీలిస్తున్నది కోల గురువులు ఇటీవల ఎమ్మెల్సీ స్థానాలు ఓడిపోవడం కూడా జరిగింది. అయితే పార్టీకి విధేయుడుగా ఉండడం, అందర్నీ కలుపుకుకోవడం ఆయన నైజం గత ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇలాంటి వ్యక్తిని పార్టీ అధ్యక్షులు ఉంటే పార్టీ మానవుడు ఉంటుందని వ్యూహంతో మూడు జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పరిశీలిస్తున్నట్లు వినికి వినబడుతుంది. పార్టీలో కూడా కొంతమంది ఎమ్మెల్యేలు కోల గురువులు ఇస్తే బాగుంటుందని అది స్థానానికి తెలియజేసిన సమాచారం గతంలో అధ్యక్షుడు పనిచేసిన మిగతా 11లో



జోన్-2 సచివాలయం 67లో

## అక్రమ బడ్డీల ఏర్పాటు

ఖాళీ స్థలాల్లో పెట్టడం-తొలగించమంటే డబ్బుల డిమాండ్ -అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుస్తున్న వైనం -టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించినా యాధావిధిగా ఏర్పాటు -స్పందనలో ఫిర్యాదు చేసిన బాధితులు -అక్రమంగా పెట్టిన బడ్డీని తొలగించాలని స్పందనలో ఫిర్యాదు

(విశాఖక్రైమ్-ప్రభాతవార్త)

మధురవాడ,డాక్‌యార్డు కాలనీలో మహ్మద్ యూసఫ్ కుటుంబం ఓ ఇంటి స్థలాన్ని కొనుగోలుచేసుకున్నారు. ఇదిలా ఉండగా ఏడాదికి ఒకసారి కుటుంబం మొత్తం పండగ నిమిత్తం తమిళనాడుకు వెళ్ళి వస్తుంటారు. అదేవిధంగా కొన్నేళ్లక్రితం వచ్చేసరికి వారి ఇంటికి ఆనుకుని కాంతమ్మ అనే మహిళ బడ్డీని ఏర్పాటు చేసింది. ప్రశ్నిస్తే జీవనోపాదజ నిమత్తంపెట్టుకున్నాని ప్రాధేయపడింది. భవిష్యత్‌లో ఇంటి నిర్మాణంచేసేటప్పుడుబడ్డీని తొలగిస్తానని మహ్మద్‌యూసఫ్ కుటుంబ సభ్యులకు నమ్మించింది. అప్పటి నుంచి అక్కడ చిరువ్యాపారం సాగిస్తూనే ఆ బడ్డీని అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చేసారు. తాజాగామిగతా 11లో

## జనసేనలోకి కొణతాల నిజమేనా?

ఉత్తరాంధ్రలో మారుతున్న రాజకీయ సమీకరణాలు -పవన్ ఉత్తరాంధ్ర పై ఊహత్మక అడుగులు వేస్తున్నారా -వారాహి యాత్ర ఉత్తరాంధ్ర అడుగు పెట్టక ముందే కొంతమంది తీర్ధం పుచ్చుకుంటారా



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర రాజకీయంలో తనకుంటూ ముద్ర వేసుకున్న కొణతాల రామకృష్ణ జనసేనలో చేరుతారా అనేది నిజమేనా? నేడు రాజకీయాల్లో హాట టాపిక్‌గా మారింది. విశాఖ జిల్లా అధ్యక్షుడు పదవికి రాజీనామ చేసి పంచకర్ల జనసేన చేరుతాడని స్వయంగా ప్రకటించడంతో ఇప్పటికే జిల్లాల హాట్ టాపిక గా మారింది కొణతాల కూడా చేరుతారని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్త నేడు ఉత్తరాంధ్రలో హార్ట టాపిక్‌గా మారింది. మౌనంగా ఉంటున్న కొణతాల అప్పుడెప్పుడో ఉత్తరాంధ్రపై మిగతా 11లో

## జగనన్న సురక్షతో అర్హులకు ధృవపత్రాలు



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలంలోని పిండ్రంగి లంకవానిపాలెం గ్రామపంచాయితీల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ మిగతా 11లో

## చిత్రలేఖన పోటీలో విజేతకు బహుమతులు ప్రధానం చేసిన నగర మేయర్, కమిషనర్





విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విద్యార్ధులలో పర్యావరణపై అవగాహన పెంపొందించేందుకు చిత్రలేఖన పోటీలు అవసరమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇకో-వైజాగ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలోని విద్యార్ధులకు జూలై 7వ తేదీ నిర్వహించిన పర్యావరణంపై చిత్రలేఖన పోటీలలో ఉత్తమ చిత్రాలు గీసిన విద్యార్ధులకు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విద్యార్ధులలో పర్యావరణంపై సృజనాత్మకను పెంపొందించేందుకు ఇటువంటి చిత్రలేఖన పోటీలు అవసరం అన్నారు. నగర పరిశుభ్రతకు మిగతా 11లో

## రోడ్డు విస్తరణలో మూడంతస్తుల భవనం కుప్పకూలింది

ప్రమాదంలో ఎవరికీ ఏమి జరగలేదు
-ఊపిరి పీల్చుకున్న అధికారులు




అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

అనకాపల్లి చిన్న నాలుగు రోడ్ల నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. మధ్యలో మూడంతస్తుల భవనం పురాతనం అవడం వలన పనులు చేస్తున్నప్పుడు ఒక్కసారిగా కూలింపోయింది. ఆ సమయంలో భవనంలో ఎవరూ లేకపోవడం, చుట్టుప్రక్కల కూడా సిబ్బంది దూరంగా ఉండడం ప్రజలు కూడా పనులుక దూరంగా ఉంచడం పట్ల పెద్ద ప్రమాధం తప్పినట్లు అయింది. దీంతో జీవీఎంసీ అధికారులలు ఎటువంటి ప్రాణ నష్టం జరగపోవడంతో అధికారులు ఊపీరిపీలుచ్చుకున్నారు. వెంటనే ఉన్నతాధికారులలు సంఘటన పరిశీలించి పలు సూచనలు చేశారు. మరి నీ బిల్డింగులు తొలగించేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు.

## చంద్రబాబుకి ఇదే ఆఖరి పోరాటం

ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకి ఇదే ఆఖరిపోరాటం అని అర్ధమైనట్లుందని కాబట్టే ఆయన ఖరీదైన దుష్ప్రచారం మొదలు పెట్టించారని రాజ్యసభ సభ్యులు వైయాస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఉదయమో చోద్యం, సాయంత్రమో వింత అనే బాబు నైజం ప్రజలిన ఎమోషన్ కామెడీ, సెంటిమెంట్లు, విషాదం లో ముంచెత్తుతొందని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై సోమవారం నాడు స్పందించారు. ఏకపత్నీవ్రతుడైన రాముని ఇల్లాలు సీతమ్మ ప్రస్తావన చంద్రబాబు తేవడం బాధాకరమన్న ఆయన పోలికకు ఒక హద్దుండాలని మండిపడ్డారు.

### దిక్కుతోచని స్థితిలో టీడీపీ నేతలు...

టీడీపీ నాయకులు అనేక మానసిక జాడ్యాలతో పాటు సిద్ధాంతపరంగా కూడా మిగతా 11లో

## విశాఖలో సిఐల బదిలీలు

విశాఖ క్రైం - ప్రభాతవార్త



విశాఖపట్నం రేంజ్‌లో సిఐలను బదిలీ చేస్తూ సోమవారం డిఐజి హరికృష్ణ ఉత్తర్వులను జారీ చేశారు. విశాఖ రేంజ్‌లో ఉన్న కేకెవి విజయానంద్‌ను విజయనగరం డిఎస్పీ కె.కె.లక్ష్మణమూర్తిని శ్రీకాకుళం డిసిఆర్బీకి వి.బాబ్జీరావును శ్రీకాకుళం సిసిఎస్‌కు బదిలీ చేశారు. అలాగే విజయనగరం డిఎస్పీలో ఉన్న జి.రాంబాబును విఆర్‌కు శ్రీకాకుళం నరసన్నపేట సర్కిల్‌కు అక్కడ ఉన్న డి.రామును విఆర్‌కు బదిలీ చేశారు.



## యువతి ఆత్మహత్య

11లో

## గెడ్డలపై ఆకర్షణీయమైన స్క్రీనింగ్ ఏర్పాట్లు చేయండి

జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ



జగదాంబ, జూలై 17, ప్రభాతవార్త

నగరంలో ప్రధానగెడ్డలపై ఆకర్షణీయమైన స్క్రీనింగ్ ఏర్పాటు చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రసాయి పర్యటనలో భాగంగా రుషికొండ, సాగర్‌నగర్, ఎంవిపి తదితర ప్రాంతాల్లోని గెడ్డలపై ఏర్పాటు చేసిన ఆకర్షణీయమైన స్క్రీనింగల పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్యావరణ పరిరక్షణే ద్యేయంగా నగరంలోని ప్రధానగెడ్డలపై రోడ్డుకిరువైపులా ఉన్న కల్వర్టులకు ఆకర్షనీయంగా ఆ ప్రాంత నామాన్ని తెలుపుతూ వ్యర్థాలతో తయారుచేసిన నమూనాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రుషికొండ బీచ్‌లోని గెడ్డ కనిపించకుండా ఏర్పాటుచేసిన క్లీన్ అవర్ షి ప్లాస్టిక్ ఫ్రీ నినాదంతో తీర్చిదిద్దడం జరిగిందని, అలాగే ఎంవిపిలో గెడ్డపై మొక్కల కుండీలు విన్నూత్నంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. నగరంలో 44 ప్రధానగెడ్డలను గుర్తించి వాటిని ఆయా ప్రాంతాలు తెలిపే ఆకృతులను ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్దంచేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో డిటిహెచ్ దామోదరరావు, జోనల్‌కమిషనర్ విజయలక్ష్మి, ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందాలనేదే జగన్ లక్ష్యం



**'జగనన్న సురక్ష' కార్యక్రమంలో అక్కరమాని విజయనిర్మల**

ఆరిలోవ, జూలై 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందరికీ అందాలనేదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక 12వ వార్డు పరిధిలోగల సంతపాలెంలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామాన్ ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగాసేవలు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందరికీ అందాలఽ లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టమన్నారు. సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న 1703 మంది లబ్దిదారులకు ఆమె చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోజోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వైకాపా నాయకులు సత్తిమందారెడ్డి, కన్నెటీ సుబ్బారెడ్డి, పి. బాలరాజు, ఈగల బుజ్జి, రంగోలి శ్రీను, సంజీవ్ ఎటీఎం రాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# రైతులంతా ఈపంట నమోదుచేసుకోవాలి

**తహసిల్దార్ ఎస్‌వి అంభేద్కర్**

నక్కపల్లి, జూలై 17 ప్రభాతవార్త

రైతులకు వ్యవసాయ పథకాలు వర్తించడంకోసం ఈపంట నమోదుతప్పనిసరిగా తహసిల్దార్ ఎస్‌వి అంభేద్కర్ తెలియచేసారు. రైతులసౌలభ్యంకోసం మండలంలోనిఅన్నిరైతుభరోసా కేంద్రాలలో సిబ్బంది రైతులకు ఈపంట చేస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయశాఖ పథకాలు సున్నావడ్డీ పంట రుణాలు వైఎస్సార్ ఉచితపంటలభీమా రైతుభరోసా పండించిన పంటను ప్రభుత్వం కొనాలన్నా అలాగే ఇన్పుట్‌సబ్సిడీ అందాలంటే ఈపంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో రైతుభరోసా కేంద్రాల సిబ్బందికి గ్రామరెవెన్యూఅధికారులకుసూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్, గణాంకఅధికారిణి రమణి, ఆర్‌బికె సిబ్బంది విఆర్ఓలు పాల్గొన్నారు.

# రైలునుండి జారిపడిన సంఘటనలో యువకుడు మృతి



పాయకరావుపేటరూరల్, జూలై 17 ప్రభాతవార్త

రైలునుండి ప్రమాదవశాత్తూ జారిపడిన యువకుడు మృతిచెందినట్లు తుని రైల్వేఎస్ఐ అబ్దుల్‌మారూఫ్ తెలియచేసారు. గౌహతినుండి సికింద్రాబాద్ వెళ్తున్న సూఫర్‌ఫాస్టు వీక్లీఎక్సుప్రెస్ నుండి సోమవారం ఉదయం 10గంటలసమయంలో పాయకరావుపేట స్థానికనాగరాజుపేట రైల్వేగేటుసమీపంలో ప్రమాదవశాత్తూ ఒకయువకుడు (45)రైలునుండిజారిపడి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు రైల్వేప్రయాణపు టికెట్‌ఆధారంగా కేసును దర్యాప్తుచేస్తున్నామని మృతుడు ఆచూకీ ఇంకా తెలియలేదనితెలిపారు. మృతదేహం తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినందు భద్రపరచినట్లురైల్వేఎస్ఐ అబ్దుల్‌మారూఫ్ తెలియచేసారు.

# ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టభద్రత కల్పించాలి

**మాదిగజాతికి జరుగుతున్న అన్యాయానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలి**

**రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగుసురేష్**



పాయకరావుపేట, జూలై 18 ప్రభాతవార్త

పార్లమెంటు ఈవర్షాకాలసమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టభద్రత కల్పించాలనిపాయకరావుపేట నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ అనుభందసంఘాల నాయకులు కోరారు.సోమవారం పాయకరావుపేట స్థానిక అంభేద్కర్‌పార్కునందు ఎంఆర్‌పిఎస్ అనుభందసంఘాల సమీక్షాసమావేశం జరిగింది. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షులు రుద్రపోగుసురేష్ మాట్లాడుతూ ఆగష్టునెల రెండవవారంలో జరగనున్న ఛలో హైదరాబాద్ విశ్వరూపం మహాసభను విజయవంతం చేయడంకోసం మాదిగప్రజలు సిద్ధంకావాలని ఈపార్లమెంటుసమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లును ఆమోదించి మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో న్యాయం చేయాలని కోరారు. తరతరాలుగా మాదిగజాదికి జరుగుతున్నఅన్యాయానికి న్యాయమైన ముగింపు ఇవ్వాలని అన్నారు. పాయకరావుపేట ఎంఆర్‌పిఎస్‌సీనియర్‌నాయకులు గంపలచినరాజు ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ జిల్లాకన్వీనర్ గొటివాడ సామ్రాట్‌కుమార్‌సభాధ్యక్షులుగా వహించిన ఈకార్యక్రమంలో అనకాపల్లిజిల్లాయువసేనఅధ్యక్షులు ఎలకమల్లిబాబు,మరొక అతిధిగా జరిగిన ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సలికేగోవిందు, అచ్చియ్య,ఏడిదసురేష్, తుమ్మలపల్లికుమార్, ముంజులూరిదుర్గాప్రసాద్, కందేలచంటి, తుమ్మలపల్లిసురేష్, బోడపాటిసతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపలో సంక్షేమం : గ్రామానికి రూ.1.78 కోట్లు సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త

గడపగడపలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. సోమవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పంచాయతీ ఆదే గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ మిరియాల గణిలక్ష్మిఅధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ద్వారా అందిన పధకాలను పత్రాలను ఇచ్చి సమస్యలను తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య ఉందని గ్రాముస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. జలజీవన్ మిషన్ రెండోదశలో గ్రామంలో త్రాగునీటి సమస్యకు రూ.48 లక్షలు మంజూరు కాగా టెండర్ దశ ఖరారు కావాల్సి ఉందని ఎమ్మెల్యే గ్రాముస్తులకు వివరించారు. లాగరాయి గ్రామంలో 410 గృహాల్లో ఉంటున్న 503 కుటుంబాలకు రూ.1కోటి 78లక్షల 74 వేలు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి అందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, ట్రాన్స్‌కో ఏఇ సురేష్‌కుమార్, వెలుగు ఏపియం ఆదినారాయణ, సిడిపిఓ దేవమణి, విఆర్వో నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వంశీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ నాగేశ్వరరావు, సర్పంచులు మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, బూసరి సత్యనారాయణ, కొంగర మురళీకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, బొద్దు వెంకటరమణ, చీడిపల్లి అప్పారావు కుశరాజు, సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ తోట్లపాటి శివ నరేంద్రప్రసాద్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు బకాయిపడ్డ జీతాలు వెంటనే చెల్లించాలి



చోడవరం, జూలై 17, ప్రభాతవార్త

చోడవరం మేజర్ పంచాయతీలో పెర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులు 2020కు ముందు ఉన్న నెలలు జీతాలు చెల్లించవలసి వుండగా నేటికీ కూడా చాలా సార్లు చోడవరం పంచాయతీ అధికారులు దృష్టిలో పెట్టినా బకాయి పడిన జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని సీఐటీయు అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులు పట్ల కక్ష సాధింపు మరియు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారన్నారు. జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణి వదులు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమంగి దేముడు, పొట్టు న్నారు అప్పలనర్స, జడగడుగుల అప్పలకొండ, యేసు, రాము, చిలుకమ్మ, పాల్గొన్నారు.

# వెదురుపర్తి తేగాడ గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం

కశింకోట జూలై 17 ప్రభాతవార్త



మండలంలోని వెదురుపర్తి తేగాడ గ్రామాలలో సోమవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు జెడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు పాల్గొని లబ్ధిదారులకు జగనన్న సురక్ష పథకం యొక్క ఉపయోగాలు ప్రజలకు తెలిపారు. అనంతరం కుల ధృవీకరణ పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి.సత్యనారాయణ ఎంపీడీవో వివి రవికుమార్ వైసీపీ నాయకులు మలసాల కిషోర్ నీటిపల్లి దివాకర్ పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మాదిగలను కొండ మాదిగలుగా గుర్తింపుపై ముఖ్యమంత్రి దృష్టి సమస్యను తీసుకువెళ్తా

**రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు**



రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉన్న మాదిగలను కొండమాదిగలుగా గుర్తింపు సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్తానని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు అన్నారు. సోమవారం ఏజెన్సీలో మాదిగల పల్లెలను పలుకరిద్దాం అనే కార్యక్రమంలో భాగంగా రాజవొమ్మంగి, జెడ్డంగి గ్రామాలను రెల్లి కార్పోరేషన్ చైర్మన్, దళితసంఘాల జాయకులుతో కలిసి పర్యటించారు. రాజవొమ్మంగిలో మోర్త బుజ్జి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో అల్లూరి, అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలను వేసారు. అనంతరం డప్పులతో ర్యాలీగా ఎస్సీ కాలనీకి చేరుకున్నారు. సభకు విచ్చేసిన ముఖ్యఅతిదులకు రాజవొమ్మంగి దళిత నాయకులు పూలమాలలను వేసి స్వాగతం పలికారు. అక్కడ జరిగిన సభలో కనకరావు మాట్లాడుతూ ఏజెన్సీలో మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. ఈప్రభుత్వంలో ఎస్సీ కార్పోరేషన్‌ను మాల, మాదిగ, రెల్లి అని మూడు విభాగాలుగా చేసి ముగ్గురు చైర్మన్లలను నియమించి అందరికీ సామాజిక న్యాయం జరిగేలా పాలిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. మాదిగలకు ఎమ్మెల్సీ, నెల్లూరులో యానాదులను మేయర్‌గా ప్రాదాన్యత ఈప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందన్నారు. 2వేల గ్రామాల్లో ఎస్సీ కాలనీ స్మశాన వాటికలకు స్థలం, 30 లక్షల మంది ఇళ్ళపట్టాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి లకు చెందిన 60 వేల ఎకరాల ఎసైన్డ్‌భూములకు ఈప్రభుత్వంలో హక్కు కల్పించడం జరిగిందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఈప్రభుత్వం తోనే అమలు అవుతుందన్నారు. రాష్ట్ర రెల్లి కార్పోరేషన్ చైర్మన్ మధుసూధనరావు మాట్లాడుతూ ఎస్సీల సమస్యపై రెల్లి కార్పోరేషన్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. అనంతరం జెడ్డంగి గ్రామంలో ఎస్సీ కాలనీకి చేరుకుని అక్కడ స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలను వేసారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను వేమగిరి రాజులు చైర్మన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. అక్కడ నుండి రంపచోడవరం చేరుకుని ఐటిడిఏ పిఓ సూరజ్‌గనోరే, సబ్‌కలెక్టర్ శుభం బన్సల్‌లను కలిసి సమస్యలను చైర్మన్లు వివరించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గొల్లపూడి రమణి, వైస్‌యంపిపి చప్పా సత్యచంద్రరాణి, దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకరావు, రెల్లి కార్పోరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూధనరావు, ఇన్‌ప్రాం ఇంటర్నేషనల్ చైర్మన్ గెడ్డం బాపిరాజు, దళిత సంక్షేమ సంఘ వ్యవస్థాపక అద్యక్షులు ముద్దా పిచ్చియ్య, ఎన్‌ఎమ్‌ఐ ముప్పిడి సునీల్, ఇన్‌పాం రాష్ట్ర అద్యక్షులు మట్టా విద్యార్థి, దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు, శీలం రాంబాబు, సగలి సుదర్శనరావు, రాజవొమ్మంగి ఎస్సీ కమిటీ నేతలు గుండేపల్లి జీవరత్నం, పిల్లికిరణ్, బొడ్డపాటి కామరాజు, కండెల చిన అప్పారావు, అయినవిల్లి అనిల్, కాకాడ కుమార్, వేమగిరి రాజులు, తాతిపూడి నాగేశ్వరరావు, ముసిలిబాబు, మల్లవరపు ఏసుబాబు, వంగలపూడి సురేష్, దళితులు పాల్గొన్నారు.

# వలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రశంసనీయం : సర్పంచ్ ఆదిరాజు

**సమస్యలు పరిష్కారానికే జగన్నన సురక్ష : సర్పంచ్ కె.కాంతం**

రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త




గ్రామాల్లో ఇంటింటికీ వచ్చి నిరంతరం ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు ప్రసంశనీయమని, కేవలం రూ.5వేలు ప్రోత్సాహంతో సామాజిక సేవలను అందిస్తున్నరంటూ మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు కన్నీటి పర్యంతమయ్యారు. సోమవారం రాజవొమ్మంగి మండలం వంచంగి సచివాలయం వద్ద వంచంగి, మారేడుబాక పంచాయతీల జగన్నన సురక్ష కార్యక్రమం వంచంగి సర్పంచ్ కూంట్రు కాంతం అద్యక్షతన యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు ఆద్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ కాంతం మాట్లాడుతూ 11 సేవలను జగన్నన సురక్ష ద్వారా ఉచితంగా అందిచడం జరుగుతుందని, సమస్యలు ఉంటే తనతో బాటు మారేడుబాక సర్పంచ్, యంపిటిసి దృష్టి తేవాలని అన్నారు. వాల్మీకి కులధ్రువపత్రాలు సమస్యను వాల్మీకులు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తెచ్చారు. అర్జీ చేసుకుంటే రికార్డులను పరిశీలించి విచారణ చేస్తామని డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ అన్నారు. సెల్ప్ డిక్లరేషన్ ద్వారా వాల్మీకులు పించన్లు, కులధ్రువపత్రాలు సమస్యను ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి దృష్టికి తీసుకుని వెళ్ళామని, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళి పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అన్నారని కూంద్రు అర్జున్ అన్నారు. 840 అర్జీలు రాగా, వాటిలో 240 ధ్రువపత్రాలను సర్పంచులు, యంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, డిటి సత్యనారాయణ, యంపిడిఓ పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచులు కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, యంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, వంచంగి ఉపసర్పంచ్ కొర్రాబు పద్మ, మారేడుబాక ఉపసర్పంచ్ ముర్ల లక్ష్మి, కూంద్రు అర్జున్, మంపా నరసింహ, గోము అక్కమ్మ, బిత్తరి జయబాబు, కోసూరి ధర్మరాజు, నాగేశ్వరరావు, పాతగొలుసుల రమేష్‌బాబు, మిరియాల నల్లబ్బాయి, విఆర్వో సీతారపు నానాజీ, పంచాయతీ కార్యదర్శి విష్ణుమూర్తి, సచివాలయ ఉద్యోగులు దబ్బారావు, దూరిపూడి శ్రీను, సుమ్మర్ల రాంబాబు, వలంటీర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు.

**జగన్నన సురక్ష ద్వారా 11 రకాల ఉచిత సేవలు : సర్పంచ్ సవిరాల చంద్రుడు**

గడుఒకుర్తి పంచాయతీ చీడిపాలెంలో సోమవారం జగన్నన సురక్ష కార్యక్రమం తహాశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి ఆద్వర్యంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు అద్యక్షతన జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ చంద్రుడు మాట్లాడుతూ 50 గృహాలకు వలంటీర్లు సేవలను అందిస్తున్నారని, ఇంకా అర్హత ఉండి పథకాలు పొందలేని వారికి అందించేందుకు 11 రకాల ఉచిత సేవలను అందించడానికి జగన్నన సురక్ష కార్యక్రమ లక్ష్యమని అన్నారు. 532 అర్జీలు రాగా వాటిలో 134 ధ్రువపత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, సెక్రటరీ వంశీ, విఆర్వో సరస్వతి, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు నాగలక్ష్మి, లావణ్య, కిషోర్, చిన్నయ్య, ప్రసాద్, వలంటీర్లు, గృహసారధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కరువుకు లేదు తావు..పేదలముఖాల్లో చిరునవ్వు !

**ఇదే వైసిపిప్రభుత్వలక్ష్యం-'గడపగడపకు'ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి**



కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎక్కడా కరువు కనిపించకుండా, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే సిఎంజగన్ నేతృత్వం లోని వైసిపిప్రభుత్వ లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కంఠారం గ్రామసచివాలయపరిధిలోని అంకంపాలెం, నేలపాడు, బకులూరు గ్రామాల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి 275గడపలను సందర్శించారు. ఈ సంధర్భంగా ప్రజలసమస్యలను అడిగితెలుసుకుంటూనే నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ,అభివృద్ధి పధకాలను ప్రజలకు వివరించారు. ఒక్కో కుటుంబానికి రూ.4నుండి5లక్షల వరకు సంక్షేమఫలాలు అందుతున్న విషయాన్ని ఆమె ఈ సంధర్భంగా గుర్తుచేసారు. నాలుగేళ్లలో ప్రభుత్వం సంక్షేమపధకాలరూపంలో అందించిన ఆర్థికసాయాన్ని గణాంకాలతో సహా వివరించారు. ప్రజలకు ప్రభుత్వాలు ఇంతపెద్దఎత్తున ఆర్థికసాయాలు అందించిన సంధర్భాలు లేవని ఆన్నారు. సంక్షేమపధకాలవల్ల ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడ తాయని, కరువనే మాటకే తావుండదన్నారు. గడపగడపలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకచొర చూపిస్తున్నట్లు వివరించారు. అవసరమైనచోట సిసిరోడ్లు, తాగునీరు, డ్రైనేజీల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొట్టికశ్రీను, వైస్‌సర్పంచ్ కుమారి, ఎంపిటిసి కవటంవజ్రమ్మ, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, సచివాలయ మండలకన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, సోషల్‌మీడియా కన్వీనర్ బల్లాప్రసాద్, సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, ఎంపిటిసి మల్లీశ్వరి, జిల్లాప్రచారకమిటిసభ్యులు ధోనిబాబ్జీ, పిఎసిఎస్ మాజీచైర్మన్ గజ్జయదొర, సీనియర్‌నేత గాడిసత్యనారాయణ, పాటిచంద్రశేఖర్, సావిత్రి, బుజ్జి, గాడిఅచ్చిరాజు, దూపంశ్రీను, నీలాపుసూరిబాబు, కొర్రారాజు, పెయ్యలరాజుబాబు, పలువురు మండలాధికారులు, గ్రామసచివాలయసిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అల్లూరి విజ్ఞానకేంద్రానికి స్థలాన్ని కేటాయించాలి

**అల్లూరి సీతారామరాజు యువజన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు 'పడాల'**

కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త

హైవేరోడ్డు నిర్మాణంలోభాగంగా కాకరపాడుజంక్షన్‌లో తొలగింపబడిన అల్లూరిసీతారామరాజు విగ్రహానికి బదులుగా అదేగ్రామంలోని యూనియన్‌బ్యాంకు ఆవరణలో అల్లూరివిజ్ఞానకేంద్రాన్ని ఏర్పాటుచేసి అల్లూరి నిలువెత్తువిగ్రహాన్ని ఏర్పాటుచేయాలని అల్లూరియువజనసంఘ రాష్ట్ర వ్యవస్థాపకఅధ్యక్షులు పడాలవీరభద్రరావు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఒకవినతిని అందించారు. ఈమేరకు ఇప్పటికే జిల్లాకలెక్టర్ వారికి విన్నవించడం జరిగిందని, ఈ విషయమై సాద్యాసాద్యాలను పరిశీలించాల్సిందిగా తహశీల్దార్‌వారికి ఆదేశాలు అందాయ న్నారు. కాకరపాడుజంక్షన్‌లో తొలుత యూనియన్‌బ్యాంకు నిర్వహించిన ప్రదేశంలో 3నుండి 4సెంట్లు స్థలాన్ని ఈ అల్లూరి విజ్ఞానకేంద్రానికి కేటాయించాలని, ఏర్పాటుచేయబోయే విగ్రహం శాశ్వతప్రాతిపదికన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయసిబ్బంది దుమంతి సత్యనారాయణ, జి,మణిమాల, టి.పండయ్య, సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామలవరలక్ష్మి, సహాయకార్యదర్శి మాకాడబూర్గులయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు పాదాభిషేకం..శివప్రసాద్ ఉన్నతసంస్కారం!

**వారిసేవలు అమూల్యం..ఇటువంటి వ్యవస్థ దేశంలో ఇదేప్రప్రధమం**



కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త

రాత్రనక,పగలనక మారుమూలగ్రామాల్లో సైతం లబ్ధిదారులకు సకాలం ప్రభుత్వపధకాలు అందిస్తున్న గ్రామవాలంటీర్లసేవలు అమూల్యమైనవని, వారికి పాదాభిషేకం చేయడం ఎంతోపుణ్యమని అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ అన్నారు. ఎంపి గొడ్డేటిమాధవి సూచనతో ఆమె భర్త శివప్రసాద్ సోమవారం మండలంలోని శరభన్నపాలెంలో గ్రామవాలంటీర్ల కాళ్లుకడిగి వాలంటీర్లపట్ల తనకున్న గౌరవాన్ని తెలియజేసారు. ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ-వాలంటీర్లు చేస్తున్న సేవ గతంలో ఏ ప్రభుత్వహయాంలోనూ జరగలేదన్నారు. తమకు ప్రభుత్వం అప్పగించిన విధులను భారంగా కాకుండా, బాధ్యతగాతీసుకుని సేవకులుగా వ్యవహరిస్తూ ప్రతిఇంటి ముంగిటకు ప్రతీ లబ్ధిదారునిచెంతకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమపధకాలు అందజేస్తున్న వాలంటీర్లను ఉద్దేశించి జనసేననేత పవన్‌కళ్యాణ్ అభ్యంతరకర వ్యాఖ్యలుచేయడం తగదన్నారు. వాలంటీర్‌వ్యవస్థ దేశానికే గర్వకారణమన్నారు. కాగా తమకు జరిగిన ఈ సత్కారం తమకు గతమెన్నడూ జరగలేదని, ఈ సత్కారాన్ని తాము జీవితంలో మరవబోమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వారానూకరాజు, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, ఎంపిటిసి లోకులసోమగాంధీ, పలువురు పార్టీకార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రజలజీవితాల్లో 'సంక్షేమ'వెలుగులు..!

**ఆ దిశగానే జగన్ అడుగులు-'జగనన్నసురక్ష'లో ఎమ్మెల్యేభాగయ్యలక్ష్మి**



కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో రాష్ట్రప్రజల జీవితాల్లో వెలుగులు కనిపిస్తున్నాయని, ఈ దిశగానే జగన్‌సర్కారు అడుగులువేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి అభివర్ణించారు. సోమవారం మండలంలోని కంఠారంగ్రామసచివాలయంలో జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగాపాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పలువురికి వివిధ దృవపత్రాలు అందజేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ-అర్హత ఉండికూడా సంక్షేమపధకాలు అందుకోలేకపోతున్నవారికి ఈ పథకమెంతో ఉపయోగపడుతుందన్నారు. కేవలం వివిధ సాంకేతిక కారణాలతో దృవపత్రాలు చేతిలోలేక ఎంతోమంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపధకాలను పొందలేకపోతున్నారని, అటువంటివారికి కూడా పధకాలు అందించాలన్న ఉద్ధేశ్యంతో ప్రభుత్వమే ఇంటికి పంపించి, కావాల్సిన దృవపత్రాలు తెలుసుకుని ప్రజలకు ఉచితంగా అందించడం శుభపరిణామమన్నారు. వైసిపిప్రభుత్వం పారదర్శకపాలన అందిస్తుందని చెప్పడానికి ఈ జగనన్నసురక్ష కార్యక్రమమే ప్రత్యక్షసాక్ష్యమన్నారు. ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగినా అందని దృవపత్రాలు మన ఇంటిముంగిటకే రావడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఇటువంటి అత్యుత్తమపాలన అందిస్తున్న జగన్‌నే రాబోయే సార్వత్రికెన్నికల్లోనూ మరలా ప్రజలు ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ జంపా కన్నాయమ్మ, వైస్‌సర్పంచ్ కాళ్లవనంబాబు, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, ఎంపిడిఒ లాలంసీతయ్య, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, రాష్ట్రబిసికార్పోరేషన్ డైరెక్టర్ గాడినాగమణి, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్‌చ సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, ఎంపిటిసి మల్లేశ్వరి, పిఎసిఎస్ మాజీచైర్మన్ గజ్జయదొర, జిల్లాప్రచారకమిటి అధ్యక్షులు ధోనిబాబ్జీ, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, గాడిఅచ్చిరాజు, సావిత్రి, పాటిచంద్రశేఖర్, రెడ్డినాయుడు, రామరాజు, బుజ్జి, మాకిరెడ్డి అప్పలనాయుడు, తాతారావు, వెంకునాయుడు, పైలకృష్ణ, శివశంకర్, బొడ్డునూకరాజు, వేమలరమణ,పలువురు మండలాధికారులు, గ్రామసచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు పాల్గొన్నారు.

**శరభన్నపాలెంలో 'జగనన్నసురక్ష' కార్యక్రమం :**

మండలంలోని శరభన్నపాలెం గ్రామసచివాలయంలోనూ సోమవారం జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేనుసైతం వ్యవస్థాపకులు కె.శివప్రసాద్, జెడ్పీటిసి వారానూకరాజు, తహశీల్దార్ తిరుమలరావు, ఇఒఆర్డీ ఆర్‌పినాయుడు, ఎంపిటిసి లోకులసోమగాంధీ, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, బట్టపనుకుల సర్పంచ్ బాలకృష్ణ, వైసిపినేత పొట్టికపోతురాజు, నీలాపుసూరిబాబు, ఉపసర్పంచ్ త్రిమూర్తి, పంచాదశ్రీరామ్మూర్తి, ఫృధ్వీ, లోకేష్, ఇరవాడసత్యనారాయణ, గ్రామసచివాలయసిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొని పలువురికి వివిధ దృవపత్రాలు అందజేసారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలి

కశింకోట, జూలై 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జీవన నైపుణ్యాలు అలవర్చుకోని విజయం సాధించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం,మేజిక్ బస్సు సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని రానున్న మూడు సంవత్సరాల లో ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు అధునాతన జీవన నైపుణ్యాలు సాధించే విధంగా చేయడానికి నాంది పలికామని ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ వైస్ ప్రిన్సిపల్, కోర్సు సహాయ కోఆర్డినేటర్ గొట్టేటి రవి అన్నారు.విశాఖపట్నం జిల్లాలో 50 పాఠశాలలో ఒక ఫిజికల్ డైరెక్టర్ కు,ఒక చురుకైన ఉపాధ్యాయునకు డైట్ ఆద్వర్యంలో కశింకోట నందలి సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల శిక్షణను ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో ఒక విద్యా సంవత్సరంలో 28 కృత్యాలను విద్యార్థులు ఆలోచనా విధానం,సామాజిక సహకారం,సమస్యా సాధన,స్వయం క్రమశిక్షణ అభివృద్ధి చెందేవిధంగా నిర్వహించారు.సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపల్ రూప మాట్లాడుతూ విద్యార్థులతో జీవన నైపుణ్యాలను ప్రేరేపించగలవారు ఉపాధ్యాయులేనని,మరీ ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయుల పట్ల పిల్లలు ఆకర్షితులవుతారని,అందుచేత వారిలో మంచి లక్షణాలు ఆటల ద్వారా అందించవచ్చని ఆ బాధ్యత నెరవేర్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమం బుధవారం వరకు వంద మంది ఉపాధ్యాయులతో జరుగుతుందని వీరు మరలా పాఠశాల స్థాయిలో మ్యాజిక్ బస్సు వాలంటీర్ల సహకారంతో అమలు చేయవలసి ఉంటుందని,విద్యార్థులు ఒక సంవత్సరంలో సాధించావలసిన నైపుణ్యాలను వారి ప్రగతిని మ్యాజిక్ బస్సు అకాడమీ ఆస్ వారి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని మాజిక్ బస్ అనకాపల్లి జిల్లా కోఆర్డినేటర్ అశోక్ కుమార్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు జె.మాధవి మాజిక్ బస్ అనకాపల్లి కోఆర్డినేటర్ అశోక్ కుమార్,అనకాపల్లి జిల్లా గెమ్స్ ఫెటరేషన్ కార్యదర్శి ఎ.శేఖర్,పి.ఈ.టి సంఘ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లు తొలగించమని వినతి

కశింకోట జూలై 17,ప్రభాతవార్త

సోమవారం అనకాపల్లి జిల్లా అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కశింకోట మండలం తీడ గ్రామంలో 1,2,3 బూత్‌లులో గత కొన్ని రోజులుగా 243 బోగస్ ఓట్లు చేరడం జరిగింది. ఈ బోగస్ ఓట్లు తొలగించమని ఎన్నికల అధికారులు గాని మండల అధికారులు కానీ ఎన్నిసార్లు వాళ్ల దృష్టిలో పెట్టిన పట్టించుకోకుండా ఈ దొంగ ఓట్ల తొలగించకుండా ఉన్నారు. అలాగే ఈ వైసీపీ ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత ఉండడం వలన వాలంటీర్ వ్యవస్థని అడ్డు పెట్టుకొని మళ్లీ దొడ్డి దారిన అధికారంలోకి రావడానికి ప్రయిత్నిస్తున్నారు. కావున ఈ దొంగ ఓట్లు తొలగించకుండా ఉన్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది..అలాగే సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో స్పందన కార్యక్రమంలో కశింకోట మండలం నుండి తీడ గ్రామం లో 1,2,3 బూత్ లో ఉన్న 243 బోగస్ ఓట్లు ను తొలగించమని అనకాపల్లి నియోజికవర్గ ఇంచార్జ్ శ్రీ పీల గోవింద్ సత్యనారాయణ ఆదేశాలు మేరకు కశింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి ఆధ్వర్యంలో తీడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి సన్యాసి నాయుడు మరియు క్లస్టర్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్ మరియు అనకాపల్లి ఐ.టి.డి.పీ ఇంచార్జ్ చిరికి చైతన్య కలసి జిల్లా కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.



## గీతంలో నూతన విద్యార్థుల సందడి

రుషికొండ, జూలై 17, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఫార్మశీ, ఆర్కి టెక్చర్, సైన్స్, లా, మేనేజ్‌మెంట్ హ్యుమానిటీస్, నర్సింగ్, పారా మెడికల్ కోర్సులలో 2023 విద్యాసంవత్సరానికి ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సోమవారం సర్టిఫికేట్ల పరిశీలన వసతి గృహాలలో ప్రవేశాలు , అవగాహన తరగతులను ప్రారంభించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యారుధలకు ర్యాంకుల ఆధారంగా వివిధ కోర్సులలో ప్రవేశాలు కల్పించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో విశ్వవిద్యాలయంలో సందడి నెలకొంది. విద్యార్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్కులతో పాటు బస్‌పాస్ సౌకర్యం తదితర సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శివాజీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతంలో ప్రవేశం పొందే ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్నామని కెరీర్ గైడెన్స్ విభాగానిన బలోపేతం చేసామని తెలిపారు. గీతం నుంచి ఏటా 3వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ మరియు ఎన్‌సిసి విభాగాలతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉచితంగా ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు అభ్యసించేలా కురసెర సంస్థతో ప్రత్యేక ఒప్పందం చేసుకున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉన్నత విద్యాను అందించడం లక్ష్యంగా ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు రెండు వారాల పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వవికాసం నైతిక విలువలు తదితర అంశాలపై అవగాహన తరగతులను నిర్వమించనున్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో మొక్కలను నాటే కార్యక్రమం

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విశాఖపట్నం సోమవారం ఎన్ఎస్ఎస్ రోటరీ క్లబ్ గ్రీన్ క్లైమేట్ టీమ్ సంయుక్తంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారని కళాశాల ప్రిన్సిపాల్ , జోన్ -1 డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. కళాశాలలో 100మొక్కల్ని వేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ ఏ హెచ్ డి పుష్పలత, ఎస్ అనూరాధ, డా. బి. హైమావతి, గ్రీన్ క్లైమెట్ ఫౌండర్ రత్నం, రోటరీ క్లబ్ మెంబర్ స్టాఫ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ నాయకులను కలుసుకున్న విజయసాయిరెడ్డి


జగదాంబ, జూలై 17,ప్రభాతవార్త

తాడేపల్లిలోని వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకున్నారు. వివిధ సమస్యల పరిష్కారంకోరుతూ వారు సమర్పించిన వినతులను స్వీకరించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్యనందించాలి

**-విశాఖ కలెక్టర్‌కు తెలుగు జర్నలిస్ట్ ఫోరం వినతి**

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త



విశాఖ పరిధిలోని పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్య అందించేలా చూడాలని తెలుగు జర్నలిస్ట్ ఫోరం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి ఈశ్వర్ చౌదరి బిజర్జి ఫెర్నాండేజ్ సోమవారం విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో కరవు తాండవిస్తోందని జర్నలిస్టులు కనీసం తమ పిల్లలకు ఫీజులు కూడా చెల్లించుకోలేని పరిస్థితుల్లో కూడా చెల్లించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని గుర్తు చేశారు. అనంతరపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ జిల్లాలో ఉచిత విద్యే అమలవుతోందని పేర్కొంటూ 2023-2024కాలానికి ఉచిత విద్య అమలయ్యేలా జిల్లా విద్యాశాఖ అధికారుల్ని ఆదేశించాలని కలెక్టర్ ను కోరామని అందుకు అనంతపురం జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడిరగ్స్ కాపీని కూడా చూపించారు అందుకు కలెక్టర్ కూడా సానుకూలంగానే స్పందించారన్నారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నందకుమార్, విశాఖ అధ్యక్షుడు ఎల్‌జీ నాయుడు , ఉపాధ్యక్షుడు సుంకర సూర్యం, వాజీ చానల్ బ్యూరో చీఫ్ పైడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న జరిగే జిల్లా స్థాయి యోగా పోటీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విశాఖ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ విశాఖపట్నం అన్ని వయస్సుల వారికి జిల్లా స్థాయి యోగా పోటీలను ప్రారంభిస్తోంది. ఈ జిల్లా స్థాయి యోగా పోటీలు జూలై 30వ తేదీన ఆదివారం ఉదయం 7.30ని కృష్ణమందిర్ సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ విశాఖలో జరుగనున్నాయి అని తెలిపారు. ఆసక్తిగల వారు జూలై 30 2023 లోపు ఈ క్రింద వారిని సంప్రదించి వారి పేరును నమోదు చేసుకోవలెను ఈ పోటీలలో అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చును ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో జగనన్న సురక్ష క్యాంపు

**-ప్రజల వద్దకే పరిపాలన కె కె రాజు**

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు ఊర్వశి జంక్షన్ స్టీల్ సిటీ పబ్లిక్ స్కూల్లో జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్దిదారులకు సంబంధిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 48వార్డు ఇంచార్జి నీలి రవి, ఏఈ అర్చన, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కర్రి రామారెడ్డి వసంతల అప్పారావు, కె సత్యనారాయణ రెడ్డి, గురువోజీ, రాంబాబు, జాన్సన్ జాగరపు అప్పారావు, నరేష్, డి శ్రీను, పద్మా, పి అప్పారావు, పార్వతి, గోపీ భరత్, సీనియర్ నాయకులు ఇతర ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు రెండు సంవత్సరాలు పూర్తి

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త





విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్‌గా నియమితులై రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 43వ వార్డు కార్పొరేటర్ పెద్ది శెట్టి ఉషశ్రీ, ఆధ్వర్యంలో నందగిరినగర్ 43వ వార్డు పార్టీ ఆఫీసులో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి జక్కంపూడి సత్య నారాయణ, భైర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును కాపాడుకుందాం : రాకేష్‌రెడ్డి

గాజువాక, జులై17, ప్రభాతవార్త



విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేష్‌రెడ్డి తెలిపారు. విశాఖ ఉక్కు కార్మిక ఉద్యమానికి మద్దతు తెలియజేసేందుకు గాను ఈనెల 22న గాజువాక జింక్ గేట్ నుంచి కూర్మన్నపాలెం లోని దీక్ష శిబిరం వరకు మహాప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీహెచ్‌పీవీ ఇంటక్ కార్యాలయానికి వచ్చిన ఆయనకు నియోజకవర్గ సమన్వయకర్త గవర వెంకటరమణారావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కు ఏర్పాటుకు నాడు కాంగ్రెస్ పునాది వేస్తే నేడు మోదీ సర్కార్ ప్లాంటును ప్రైవేటుపరం చేస్తున్నట్లు ప్రకటించి కార్మిక ద్రోహానికి పాల్పడిందని ఆరోపించారు. ప్లాంటును ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని లేకుంటే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఉద్యమానికి మద్దతుగా నిలిచేందుకు గాను వచ్చే నెల ఆఖరున పార్టీ అగ్రనేత రాహూల్‌గాంధీ ఉక్కునగరం రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వేగి వెంకటేష్, గొంప గోవిందరాజు, లక్కరాజు రామారావు, ఉరుకూటి బాబూరావు, ఉరుకూటి అచ్చిబాబు, దొమ్మేటి రమణారావు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఫోన్ లౌడ్‌స్పీకర్

**-మామా అల్లుడిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి -ఒకరు మృతి...మరొకరికి గాయాలు**

**-ఆనందపురం, గండిగుండంలో ఘటన -దర్యాప్తు చేస్తున్న ఆనందపురం పోలీసులు**

(విశాఖక్రైమ్-ప్రభాతవార్త)



చిన్న కారణంతో మొదలైన వివాదం ఒ వ్యక్తిప్రాణాల మీదకు తెచ్చింది. సాధారణంగా ఫోన్ రాగానే కొందరు మామూలుగా మాట్లాడతారు, మరొకొందరు లౌడ్ స్పీకర్ పెట్టుకుని మాట్లాడతారు, మరికొంత మంది లౌడ్‌స్పీకర్ పెట్టడమే కాదు , గట్టిగా మాట్లాడడం కూడా అలవాటు .ఈ అలవాటే ఒ వ్యక్తి ప్రాణం పోవడానికి కారణమైంది. తాజాగా ఇదే తరహాలో విశాఖలోని ఆనందపురం మండలం, గండిగుండం గ్రామంలో జరిగిన ఫోన్‌లౌడ్ స్పీకర్ వివాదంలో ఘర్షణ జరిగి వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే... ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగుండం సమీప రామవరంకు చెందిన అక్కిరెడ్డి బంగార్రాజుకు ఫోన్‌కాల్ వచ్చింది. దీంతో అలవాటుగా రోడ్డుమీదకు ఫోన్ పట్టుకుని వచ్చాడు. ఇంటి ఎదుట రోడ్డుపై లౌడ్‌స్పీకర్ పెట్టుకుని మాట్లాడుకుంటూ వస్తున్నాడు. బంగార్రాజు. అయితే..అదేసమయంలో స్నేహితుడు రమణతో ద్విచక్ర టూవీలర్‌పై అటుగా వెళ్తున్నాడు. యారాడకుచెందిన బాక్సర్ బంక అజయ్ (33) అప్పుడే అజయ్‌కి కూడా కాల్‌రావడంతో ఫోన్ మాట్లాడుతన్నాడు. పక్కనే లౌడ్ స్పీకర్‌లో బిగ్గరగా బంగార్రాజు మాట్లాడుతుండడంతో ఇబ్బంది పడ్డాడు అజయ్. తనకు కూడా ఫోన్ వచ్చిందని, అలా లౌడ్ స్పీకర్ పెట్టుకుని అంతగట్టిగా మాట్లాడ్డమేమిటంటూ బాక్సర్ అజయ్..బంగార్రాజుపై ఆగ్రహం వ్యక్తం చేసాడు. నా ఊళ్ళో నేను నా ఇంటి దగ్గర మాట్లాడితే నీకెందుకు అని అజయ్‌కు బదులిచ్చాడు బంగార్రాజు. దీంతో అజయ్‌కి కోపం వచ్చి బిగ్గరగా అరిచాడు. తమ గ్రామానికి వచ్చి తమపైనే దురుసుగా మాట్లాడతారా అంటూ బంగార్రాజు కూడా ప్రశ్నించాడు. ఇద్దరిమధ్య వాగ్వాదం మొదలయ్యింది. ఘర్షణకు దారి తీయడంతో అజయ్‌ని స్నేహితుడు వారించాడు. ఈ లోగా...బంగార్రాజు భ్యార్య, మామ భీమవరపు దేముడు (49) కూడా బాక్సర్ అజయ్‌ను ప్రశ్నించేందుకు బయటకు వచ్చారు. దీంతో..అజయ్ మరింత ఊగిపోతు బంగార్రాజు,దేముడిపై దాడిచేసాడు. దీంతో దేముడు కుప్పకూలీ ప్రాణాలు కోల్పోయాడు. చిన్న విషయానికే ఇరువర్గాల మధ్య గొడవ జరగడం, ఒ వ్యక్తి మృతిచెందడంతో ఆ ఘటన సంచలనంగా మారింది. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. సిఐ రామచంద్రరావు. కేవలం లౌడ్‌స్పీకర్‌తో మాట్లాడినందుకు వివాదం మొదలై దాడిలో దేముడు ప్రాణాలు కోల్పోయినట్టు తమ విచారణలో తేలిందన్నారు. అయితే..నిందితుడు బాక్సర్ కావడంతో కొట్టిన దెబ్బకు కుప్పకూలిపోయాడు దేముడు. అల్లుడు బంగార్రాజుకు స్వల్పగాయాలయ్యాయి. ఇద్దరి మధ్య చిన్న విషయం కోసం ఘర్షణ.. ఏపాపం ఎరుగని మూడో వ్యక్తి ప్రాణాలపైకి తెచ్చింది.

## గడపగడపకు సంక్షేమ ఫలాలు....

**-43వార్డులో గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె కె రాజు**

విశాఖపట్నం, జూలై 17,ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాక ఉత్తర నియోజకవర్గం 43వ వారుడ జగన్నాధరావు సచివాలయం అక్కయ్యపాలెం మెయిన్ రోడ్ , యలమంచిలి వీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా



ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్కూలి 2 వెళ్లె పిల్లలు దగ్గర నుంచి 60సంవత్సారాలు దాటిన వృద్దులు వరకు కూడా అందరికి అన్ని రకాలుగా నవరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయనలో ప్రజలకు సేవ చేయాలనే నిజాయితీ నిబద్ధత పట్టుదల కష్టపడి పనిచేసే తత్వాన్ని మన అందరం కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మన అందరం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి అండగా నిలబడాని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, 43వ వార్డు నాయకులు జక్కంపూడి సత్యనారాయణ, యస్ తిరుపతి, భైర వెంకట్, పారుపల్లి రవి, వీరబాబు, రాణి, యస్ కుమార్, వెంకటేష్, షేఖ్ బాబ్జి, బలిరెడ్డి గోవింద్, యం సునీల్ కె చిన్నా, సమ్మెట్ల , అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చే బాధ్యత ప్రజలదే

**-గోపాలపురంలో బెల్టు షాపులు తొలగిస్తాం -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్**


అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త



రాష్ట్రంలో గత ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విస్తృత స్థాయిలో అభివృద్ధిని చేపట్టిందని అందుకే తిరిగి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత ప్రజలు తీసుకోవాలని రాష్ట టపరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామంలో ఎంపీపీ గొర్లె సూరిబాబు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరమైన 11రకాల ధ్రువపత్రాలను పత్రాలను కేవలం ఒకటి రెండు రోజుల్లోనే ఎటువంటి రుసుము వసూలు చేయకుండా అందిస్తున్నామని గత ప్రభ్యాలలో కాళ్ళు అరిగేలా కార్యాలయాలు చుట్టూ తిరిగి ఫీజులు చెల్లించినా ధ్రువపత్రాలు చేతికందేవికావని ఆయన చెప్పారు. గోపాలపురం లో ఎనిమిది వందల గడపలు ఉండగా అందులో 616ఇళ్లలో గృహసారథులు వాలంటీర్లు సర్వేలు నిర్వహించి తొమ్మిది వందల మందికి టోకెన్లు ఇచ్చారని ఇందులో 440మందికి ధ్రువపత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. గోపాలపురం గ్రామంలో కమ్యూనిటీ హాలు సచివాలయం హాస్పిటల్ రైతు భరోసా, కేంద్రం రోడ్లు కాలువలు తన హయాంలోనే నిర్మించామని అమర్నాథ్ పేర్కొన్నారు. గతంలో ఈ నియోజకవర్గంలో నుంచి గెలిచినవారు ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో 195మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేసామని , ఇంకా అర్హులైన వారికి మరోమూడు నెలల్లో ఇళ్ల మంజూరు చేస్తామని , బెల్ట్ షాపులు తొలగించాలని చాలామంది మహిళలు తనను కోరారని మహిళల విజ్ఞప్తి మేరకు వాటిని త్వరలోనే తొలగిస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. ప్రజలు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా చూస్తున్నారని ఇంటింటికి అవినీతి రహితంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తిరిగి అధికారంలో తీసుకురావల్సిన బాధ్యత ప్రజలపై ఉందని వచ్చే ఎన్నికల్లో తనను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ అమర్నాథ్ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనకాపల్లి నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో ఈ నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయిని గత ప్రభుత్వ నాయకులను ఇక్కడ ప్రజలు నోరు తెరిచి తమసమస్యలు చెప్పుకున్నా వినిపించుకున్న దాఖలాలు లేవని ఇప్పుడు అడిగిన వెంటనే పను చేసి చూపిస్తున్న గుడివాడ అమర్నాథ్ తిరిగి గెలిపించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని సూరిబాబు చెప్పారు.

## సీబీఎన్ మిత్రమండలిని బలోపేతం చేయాలి: హర్షవర్దన్

గాజువాక, జులై17, ప్రభాతవార్త



సీబీఎన్ మిత్రమండలిని మరింత బలోపేతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు హర్షవర్దన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో అధ్యక్షులు పాండ్రంగి జయరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క సభ్యుడు భాద్యతగా వ్యవహరించాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం 79వ వార్డు నాయకులు మామిడి నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అండిబోయిన గురుమూర్తి, దేవులపల్లి సీతారామ్, నెల్లి శ్రీనివాసరావు, ఉరుకూటి పైడిరాజు, బంధం అప్పలరాజు, పసుపులేటి శ్రీనివాస్, కర్రి ఈశ్వరరావు, పూడి శాంతి, పేర్ల ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా వేస్తు టు వండర్ పార్క్ ప్రారంభించిన మేయర్

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త



ఆహ్లాదం కొరకు పార్కులను ఆధునికరించడం జరుగుతుందని నగర మేయం గోలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె మూడవ జోన్ 19 వార్డ పరిధిలోని ఆధునికరించిన లాసెన్స్‌బే పార్కును తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల వార్డు కార్పొరేటర్ నొల్లి నూకరత్నంతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆలోచనతో వేస్ట్ టు వండర్ పార్కును ఆధునికరించి తీర్చిదిద్దామన్నారు. ప్రజలకు ఆహ్లాదం కల్పించేందుకు పార్కుల అవసరమని వాటిని ఆధునికరించి అందరికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా లాసెన్స్ బే లో వేస్ట్ టు వండర ద్వారా రెండు ప్లే గ్రౌండ్‌లను గుర్తించి వాటిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సుమారు రూ. 16.5లక్షల వ్యయంతో వ్యర్థాలు 1900కేజీల పనికిరాని పాత టైర్లను ఉపయోగించి వివిధ ప్రతిభావంతులు చిన్నపిల్లలు వృద్ధులు కు ఉపయోగిపడే విధంగా వివిధ ఆకృతలతో ఆకర్షణీయంగా పార్కును తీర్చేదిద్దడం జరిగిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాదికారి నరేష్‌కుమార్, ఏ ఎం ఓ హెచ్ రాజేష్, ఇతర జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాఖాంబరి అవతారంలో పార్వతీపరమేశ్వరులు

**స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో హాజరైన భక్తులు**

పాడేరు,జూలై 17,ప్రభాతవార్త



ప్రసిద్ధ శైవ క్షేత్రం పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆది దంపతులు మహాదేవుని పార్వతీపరమేశ్వరులు శాఖాంబర స్వామీగా భక్తులకు సోమవారం దర్శనం ఇచ్చారు. ఆషాడ మాసం పురష్కరించుకుని లోక కళ్యాణార్ధం లోకం ధుభిక్షంగా ఆరోగ్యం, అష్టశ్వర్యాలతో పాడి పంటలతో ఉండాలని దేవతామూర్తులకు వివిద రకాల కూరగాయలతో అలంకరించి స్వామి వారికి అభిషేకాలు,పంచామృత అభిషేకం ఆలయ ప్రధాన అర్చకులు రారం ,అర్చకులు నిర్వహించారు.శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువై ఉన్న కాశీ కాలభైరవ స్వామి,శ్రీ త్రినాధ స్వాములు,శ్రీ అయ్యప్ప స్వామి,శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి,వీరబ్రహ్మాస్వామి తదితర దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పార్వతీపరమేశ్వరులు శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో విశేష పూజలను నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,సభ్యులు కొట్టగుల్లి రామారావు,పోతురాజు,దేసేది బాబురావు,వంతాల రాజుబాబు,దాసరి నాగు,పలాసి బాలన్న మాస్టార్,రవిశంకర్,శివరాత్రి శ్రీనివాస్ కుమార్,ముకుందరావు,ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.అలాగే సోమవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో స్వామి వారి దర్శనానికి వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక సేవా బృందం సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది. అలాగే శాఖాంబరి మహోత్సవాలు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో జరిగాయి.

## ఉచిత ఆధార్ క్యాంప్‌కు విశేష స్పందన

గాజువాక, జులై17, ప్రభాతవార్త



లయన్స్ కల్బ్ ఆఫ్ గాజువాక విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత ఆధార్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. 5సంవత్సరాలలోపు పిల్లలుకు ఉచితంగా ఆధార్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ క్యాంపులో సుమారు 50మంది పిల్లలు వరుకు సద్వియోగం చేసుకున్నారని నిర్వాహాకులు తెలిపారు. కార్యక్రమంలో చిక్కా సత్యనారాయణ, సత్యాల కోటోశ్వరరావు, సీహెచ్ జగదీశ్, బలివాడ సత్యారావు, అచ్చుత్‌రావు, నున్నా శ్రీనివాసరావు, బోయన బాబూరావు, బొజ్జ దుర్గాప్రసాద్, వడ్డి ప్రభాకర్‌రావు, వీరయ్య, వాడాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మల్కాపురం సీఐని కలిసిన తిలక్

గాజువాక, జులై17, ప్రభాతవార్త



మల్కాపురం శాంతి భద్రతల సీఐగా బాధ్యతలు స్వీకరించిన జీడీ బాబును సీనియర్ జర్నలిస్ట్ తిలక్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో రౌడీయిజం, అసాంఘిక శక్తులను పూర్తిగా నిర్మూలిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉక్కు ఉద్యోగి మంగరాజు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో సమాజంలో మసులుకోవాలి:సీఐ జీడీ బాబు

గాజువాక, జులై17, ప్రభాతవార్త



నేరవృతిని విడనాడి ప్రతీ ఒక్క రౌడీషీటర్ సత్ప్రవర్తనతో సమాజంలో మసులుకోవాలని మల్కాపురం శాంతి భద్రతల సీఐ జీడీ బాబు అన్నారు. ఇటీవల మల్కాపురం సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయిన ఆదివారం రౌడీషీట్ కలిగిన వారిని స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. మారని పక్షంలో చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని హెచ్చరించారు.



**షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం శ్రీవెంకటేశ్వరస్వామికి మల్లెపూలతో సహస్రనామార్చన నిర్వహించి నక్షత్రహారతి, ఏకాంత సేవ నిర్వహించారు. గాజువాక, ప్రభాతవార్త**



## మొక్కల పంపిణీ

నక్కపల్లి, జూలై 17, ప్రభాతవార్త

మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో వద్ద పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేసిన మొక్కలను రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పాయకరావు పేట శాసనసభ్యులు గొల్ల బాబురావు చేతుల మీదుగా సోమవారం అందజేశారు. తహశీల్దార్ అంబేద్కర్, ఈవో పిఓపిఆర్డి వెంకట నారాయణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉప సర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, అల్లాడ కొండబాబు, కొల్లాట నానాజీ కర్రి బాబ్జి, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణి రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, పార్టీ నాయకులు సీరం నరసింహమూర్తి, మన బాల తాతారావు, ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను సకురు రమణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే గొల్ల బాబురావును ఘనంగా సత్కరించిన వీసం బ్రదర్స్

నక్కపల్లి, జూలై 17, ప్రభాతవార్త



ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని నక్కపల్లి సచివాలయం వద్ద జరిగిన కార్య క్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావును వీసం బ్రదర్స్ ఘనంగా సత్కరించారు. సోమవారం వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఉపసర్పంచ్ వీసం రాజులు సత్కరించిన వారిలో ఉన్నారు సర్పంచ్ నేతల జయ రత్నకుమారి ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోసలకాసులమ్మ ఎంపీటీసీ వీసం దేవి తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం సచివాలయ వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలందిస్తున్నారని అటువంటి సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబేద్కర్, ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ, సచివాల కార్యదర్శి పివిపి రాజశేఖర్, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు ఐనంపూడి మణిరాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మన బాల తాతారావు, అల్లాడ కొండబాబు గొడుగులు బంగార్రాజు, కొల్నాటి నానాజీ, కర్రీ బాబ్జి, సురేష్, మండల కో-ఆప్షన్ సభ్యులు చందర్రావు, సీనియర్ పార్టీ నాయకులు సీరం నరసింహమూర్తి, సచివాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి ఉన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతి



ఎస్.రాయవరం, జూలై 17, ప్రభాతవార్త

మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురంలో గల విశ్వశాంతి విద్యా సంస్థ ప్రిన్సిపాల్ గుడ్ల శ్రీనివాస్ సతీమణి గుడ్ల కృష్ణవేణి సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో హటాత్తుగా మరణించారు. దైవదర్శనానికి స్థానికంగా ఉన్న గుడికి వెళ్లి ఇంటికి వచ్చిన అనంతరం కూర్చొని ఉండగా హఠాత్తుగా గుండె పోటు రావడంతో మరణించారు. ఈమె భర్త గుడ్ల శ్రీనివాస్ అడ్డురోడ్డు లో 1990వ సంవత్సరం నాడు ప్రారంభించిన విశ్వశాంతి కాన్వెంట్‌ను అతి తక్కువ కాలంలో మంచి ఫలితాలను సాధించి అభివృద్ధి పదంలో నిలవడంలో భర్తకు తోడుగా ఈమె తన సేవలను అందించారు. అందరికి సుపరిచితురాలు అయిన కృష్ణవేణి మృతితో అడ్డురోడ్డులో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈమె మృతి పట్ల స్టానికులు తమ సంతాపాన్ని తెలియచేశారు.

## విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి



భీమునిపట్నం, జూలై 17, ప్రభాతవార్త

స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సోమవారం ఆర్జెడి కళాశాల విద్య జోన్-1 అధికారిని డా.ఎస్.శోభారాణి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని దాని ద్వారా సమాజాభి వృద్ధికి ఉపయోగపడాలని, యువతలో ఎక్కువ కొత్త ఆలోచనలు ఉంటాయని వాటిని కార్యచరణ లో పెట్టి భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడాలని ఆమె సూచించారు.

## స్పందనలో 6 ఆర్జీలు



భీమునిపట్నం, జూలై 17, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 06 అర్జీలు వచ్చినవని జోనల్ కమిషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం 01 ఇంజనీరింగ్ విభాగానికి -05 ఆర్జీలు వచ్చినవి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

## గడపగడప ద్వారా ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం

### గడపగడపలో అపూర్వ స్పందన ఉప ముఖ్యమంత్రి బూడి



మాడుగుల, జూలై 17, ప్రభాతవార్త

గడపగడప కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి అవకాశం కలుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. ఇప్ప టికే ఈ కార్యక్రమంలో అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా సోమవారం ఆయన మండలం లోని జెడి పేట గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. జెడి పేట ఎల్ గ్రామంలో కొండల పాడు గ్రామంలో ఆయన గడపగడపకు పర్యటించారు. రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవ నాన్ని మంత్రి ప్రారంభించారు. రూ.21.73 లక్షలతో చేపట్టిన నాడు నేడు అభివృద్ధి పనుల శిలాఫల కాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. జేడిపేట పంచాయతీలో 110 ఇల్లు నిర్మాణానికి కోటి తొంబై లక్షలు మంజూరు అయ్యాయి. వాటిలో 45 ఇల్లు నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఏడు ఇల్లు పూర్తయ్యా, మిగిలిన నీళ్లు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాగా జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి వేసే కార్యక్రమానికి జెడి పేటకు కోటి రూపాయలు మంజూ రయ్యాయని, ఎల్ గవరవానికి రూ.30 లక్షలు కొండలపాడుకి రూ.25 లక్షలు మంజూరయ్యాయి అని మంత్రి వివరించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పాఠశాలను మంత్రి పరిశీలించారు. గ్రామ సర్పంచ్ కె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రామ ధర్మజ, మండల ఉపాధ్యక్షులు టీవీ రాజారాం కే శ్రీనివాస్, జడ్పీటీసీ కె రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు, ఓఎసిఎం పోలినాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ బి శ్రీనివాసరావు, తహశీల్దార్ పీవీ రత్నం, ఎండిఓ మీనా కుమారి, మాడుగుల సర్పంచు కాళవతి ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, సహకార సంఘం అధ్యక్షులు కాళ్ల రామ, కే.చలం నాయుడు, జి రాజేష్, పి వెంకట్రావు, రామారావు, మాజీ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు, కాళ్ళ అప్పలనాయుడు, ఎస్ నారాయణరావు హైదరాబాద్ నాయకులు పాల్గొన్నారు.

## అంకుపాలెం బెన్నవోలులో జగనన్న సురక్ష



చోడవరం, జూలై 17, ప్రభాతవార్త

చోడవరం మండలం అంకుపాలెం, బెన్నవోలు గ్రామాలకు సంబంధించి సోమవారం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. బెన్నవోలు సర్పంచ్ మూడెడ్ల శంకరరావు, అంకుపాలెం సర్పంచ్ పరమేశ్వర రాంబాబు చేతుల మీదుగా సురక్ష ధ్రువపత్రాలు మొత్తం రెండు గ్రామాలకు సంబంధించి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. వెయ్యికి పైగా పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల బాబు, ఆరీఐ మండల ఏవో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష.. ప్రజలందరికి శ్రీరామరక్ష



మాడుగుల, జూలై 17, ప్రభాతవార్త

గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా ప్రజల చెంతకే చేర్చుకున్న సురక్ష ధ్రువపత్రాలు ప్రజలకు శ్రీరామరక్షని, వాటిని సద్వినియోగపరుచు కోవాలని తహశీల్దార్ పివి రత్నం చెప్పారు. సోమవారం ఎం.కోటపాడు ఎం.కేబెలం గ్రామాలకు సంబంధించిన జగన్ అన్న సురక్ష కార్యక్రమాన్ని ఎం.కోటపాడు సచివాలయంలో గ్రామ సర్పంచ్ సానాపతి గంగాధర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌తో పాటు ఈరు గ్రామాల సర్పంచులు గంగాధర్, రామ మాట్లాడుతూ ఈ సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్విని యోగించుకోవాలని కోరారు. గతంలో రెవెన్యూ కార్యాలయం నుంచి ఒక సర్టిఫికెట్ తెచ్చుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారిమని ఈరోజు ఆ పరిస్థితి లేదని నేరుగా ఇంటివద్దకే చేర్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారని సర్పంచులు చెప్పారు. ఈ సందర్భంగా వెయ్యి ఎనిమిది మందికి సురక్ష ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున మద్యం బాటిల్స్ స్వాధీనం

### 14 లక్షలు విలువైన 10వేలు బాటిల్స్.. ఆరుగురు అరెస్టు

మాడుగుల, జూలై 17, ప్రభాతవార్త



అక్రమ వ్యాపారానికి బెల్ట్ షాపులు సరఫరాకు సిద్ధం చేసిన సుమారు రూ.14 లక్షల విలువచేసే 10వేల 633 మద్యం క్వార్టర్ బాటిల్‌ను మాడుగుల పోలీసులు స్వాధీనపరుచు కున్నారు. ఇందుకు సంబంధించి ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం సిఐ ఎస్ తాతారావు అందించిన వివరాలు ప్రకారం అందిన సమాచారం మేరకు ఎస్సై దామోదర్ నాయుడు సిబ్బంది మాడుగుల మండలం గాదిరాయి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా ఓ పశువుల పాకలో ఈ మద్యాన్ని స్వాధీనపరుచుకున్నారు. 240 అట్టపెట్టెలలో 10,633 మద్యం క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. దీనిని ఒరిస్సా నుంచి రెండు విడతలుగా బొలెరో వ్యాన్లో దిగుమతి చేసుకొని బెల్ట్ షాపుల ద్వారా అక్రమ వ్యాపారం చేసేందుకు సిద్ధం చేయగా పట్టుకున్నట్టు చెప్పారు. బయటి మార్కెట్లో ఈ మద్య విలువ రూ.13 నుంచి 14 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఇందుకు సంబంధించి గాదిరాయి గ్రామానికి చెందిన పడాల నాగేశ్వరరావు, ఒమ్మలి గ్రామానికి చెందిన సుంకర సింహాచలం, సేనాపతి సత్యం అప్పారావు, పడాల మహాలక్ష్మి నాయుడు, చిన్నపాచీలు గ్రామాని కి చెందిన సాసుబిల్లి కోదండం, మొల్లి శ్రీనులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు సీఐ తెలిపారు.

## పంచాయతీ నిధులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పంచాయతీ నిధులు పంచాయతీ ఖాతాలో జమ చేయాలి : జిల్లా ఎస్పీని సర్పంచ్‌లు వినతి

పాడేరు,జూలై17,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ ఏజెన్సీ సర్పంచులు 14,15వ ఆర్థిక సంఘం నిధులు కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే పాడేరు డివిజన్ ఏజెన్సీ ప్రాంత పంచాయతీ నిధులు జమ చేయ వలసిన 66140704/ 6కోట్ల అరవై ఒక లక్షల నలభై వేల ఏడు వందల నాలుగు రూపాయలు పంచాయతీ ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హాను పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు సారథ్యంలో సర్పంచులు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, సర్పంచులు బాకురు వెంకటరమణ రాజు, పాంగీ పాందురంస్వామి, తామర్ల సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా సర్పంచులుగా ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న రాజ్యాంగ బద్దంగా జనాభా ప్రాతిపదికనా కేంద్ర ప్రభుత్వం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాలో జమ చేస్తే సర్పంచ్ అనుమతి గాని పంచాయతీ తీర్మాన అనుమతి లేకుండా పంచాయతీ ఖాతాలో ఉన్న నిధులను రాష్ట్ర వైసీపీ జగన్ ప్రభుత్వం దోచుకోవడం రాజ్యంగా చట్ట విరుద్దామని ఇదంతా మేధావులు విద్యావంతులు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పంచాయతీ నిధులు తక్షణమే పంచాయతీ ఖాతాలో జమ చేయకపోవటం వల్ల పంచాయతీ అభివృద్ధి కుంటిపడిందని ప్రభుత్వం తిరు మారకపోతే ప్రజల అగ్రహానికి వైసీపీ జగన్ ప్రభుత్వం గురి కాక తప్పదని సర్పంచుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ కంబిడి సరోజినీ, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు కంబిడి జ్ఞాన ప్రకాష్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పాఠశాలలో చేరుటకు పెదబయలు జడ్పీ హైస్కూల్లో అడ్మిషన్స్

### ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కోడా సింహాద్రి



పాడేరు,జూలై 17,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పెదబయలు బడిఈడు దివ్యాంగ పిల్లలను పెదబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కోడా సింహాద్రి పాత్రికేయుల తో మాట్లాడుతూ తెలియజేశారు. దివ్యంగా పిల్లలను పాఠాలు బోధించడానికి ప్రత్యేక ఉపాధ్యాయులు కొర్ర బాలరాజును ప్రభుత్వం నియమించిందనీ ప్రధానోపాధ్యా యులు తెలి పారు. కావున మండలంలో వివిధ గ్రామాలలో ఉన్న దివ్యంగపిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్కూల్లో జాయినింగ్ అయ్యి ప్రభుత్వం తరపునఅందిస్తున్న ఉచిత విద్య, విద్యా సంబంధిత అన్ని రాయితులు పొందాలని కోరుతున్నామన్నారు. సదరం సర్టిఫికెట్ చేయు టకుకావలసిన సమాచారం కూడా అందించబడును. కావున దివ్యాంగుల విద్య హక్కును వినియోగించుకుందామని ఇందులో భాగంగా రోజువారి వచ్చే పిల్లలకు ట్రాన్స్‌పోర్ట్, ఎస్కార్ట్ అలవెన్స్ సదుపాయం గలదు. అలాగే గవర్నమెంట్ వారిచే ప్రశాత్ యాప్‌లో పిల్లలకు సంబంధించిన వైఖల్యాలను ప్రాథమిక స్థాయిలో గుర్తించడానికి వీలుగా రూపొందించబడిందని సదరం సర్టిఫికెట్ పొందుటకు సులభతరం అవుతుందన్నారు.

## సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆన్లైన్, బెట్టింగ్, ఫ్రెండ్‌షిప్ లాంటి వివిధ యాప్‌లను తొలగించాలి -యువత చెడు అలవాటుకు బానిస కాకుండా అవగాహన కల్పించాలి -జిల్లా కలక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

పాడేరు, జూలై 17, ప్రభాతవార్త



సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఆన్‌లైన్ యాప్‌ల వలన ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఈ యాప్‌లను ప్రభుత్వాలు నిషేధించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ లక్షల మంది యువత క్రికెట్, రమ్మీ, ఇతర ఆటల యాప్‌లో బెట్టింగ్‌లు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఘరానా మోసగాళ్ళు లివింగ్ యాప్ పేరుతో యువతను ఆకర్షించి వీడియో కాల్‌లో రికార్డ్ చేసుకుని బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షల రూపాయల ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఫ్రెండ్స్ యాప్ ద్వారా పరిచయలు పెట్టుకుని డబ్బులు ఇవ్వకపోతే మీ ఫ్రెండ్స్‌కు అశ్లీల మర్ఫింగ్ ఫోటోలు పంపుతామని బెదిరిస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. మీకు లింక్ పంపుతున్నామని ఓపెన్ చేస్తే మీకు కొంత మొత్తం నగదు వస్తుందని ఆశ చూపి బ్యాంకులు ఉన్నా నగదును లాగేసుకుంటున్నారన్నారు. ఇటువంటి కారణంగా చాలా మంది ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకోవడంతో పాటు ఎవరికి చెప్పుకోలేక మానసిక ఒత్తిడికి గురౌతున్నారన్నారు. కాబట్టి తక్షణమే ఈ యాప్ లను నిషేధించి, విద్యార్థులను, యువతను, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించి, చెడు మార్గం పట్టకుండ చూడాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి ఎస్.పితో మాట్లాడుతానన్నారు. ఈ వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పర్వర్డ్ చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని కె. రాజశేఖర్ ఏం. లక్ష్మణ్ తెలిపారు.

## బర్రేమామిడి గ్రామంలో మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు, జూలై 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారు మూల ప్రాంతం కుంతుర్ల పంచాయతీ బర్రేమామిడి గ్రామంలో మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. రాధాకృష్ణ మాట్లాడుతూ బర్రేమామిడి గ్రామంలో కాలి బిందెలతో మంచినీటి సమస్య తక్షణ పరిష్కరించాలని ఆందోళన చేపట్టడం జరిగింది. బర్రె మామిడి ఏడు వీధులు 120 కుటుంబలు నివసిస్తున్నారు. గత కొంతకాలంగా మంచి నీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీరు కోసం కొండవాలు జారుతున్న కలుషిత నీరు త్రాగవలసిన దుస్థితి ఏర్పడింది. అనేకమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని మహిళలు వాపోయారు. ఐటీడీఏ గ్రీవెన్స్ కూడా ఫిర్యాదు చేశామని కానీ మా సమస్య పరిష్కారం మార్గం అధికారులు చూపలేదు. కలుషిత నీరు త్రాగటం వలన విషజ్వరాలు వేధిస్తున్న పరిస్థితి ఉంది. ముమ్మరంగా వ్యవసాయ పనులు చేస్తున్న పొలం వరి నాట్లు పొలం పనులు పక్కన పెట్టి మంచినీటి కోసం సుమారు కిలోమీటర్ దూరం వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది. లక్షల రూపాయలు వెచ్చించి మంచినీరు ట్యాంక్ నిర్మించినప్పటికీ అది అలంకారప్రాయం తప్ప పేరుకే పెద్ద వాటర్ ట్యాంక్ గుక్కెడు నీరు కూడా అందించే పరిస్థితుల్లో లేదు. ఏడు వీధులకు సంబంధించి గ్రేట్ పైప్ లైన్లు కుళా యిలు అలంకరంగా వెళ్ళిన వెంటనే దర్శనమిస్తుంది కానీ తాగడానికి చిక్కనీరు కూడా లేదు తక్షణమే అధికారులు స్పందించి బర్రె మామిడి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి లేనిపక్షంలో మహిళలతో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు ఒక ప్రకటన డిమాండ్ చేశారు. వంతల భీమ్ నాయుడు, బోనంగి మత్య కొండపడాల్, లోచలి పుష్పాలమ్మ, కించే కళావతి, వంతాల కాసులమ్మ, సిర్గం సావిత్రమ్మ, పూటి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## జవహార్ నవోదయ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జూలై 17, ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరానికి జవహార్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశాలకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం వెల్లడించారు. ఆగస్టు 10వ తేదీలోగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.నవోదయ. జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. 2024 సంవత్సరం జనవరి 20న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరగుతోందన్నారు. రాత పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చింతూరు డివిజన్ పరిధిలోని ఎటపాక నవోదయ విద్యాలయంలో ప్రవేశం కల్పిస్తామని పేర్కొన్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో ఏడు మండలాలు, చింతూరు పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ధృవపత్రాలు మంజూరు 14,120, పంపిణీ 5,882 : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

పాడేరు, జూలై 17,ప్రభాతవార్త

సోమవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 5,882 ధృవపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 మండలాల పరిధిలోని 15 సచివాల యాల్లో జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. 12,007 గృహాల నుంచి వాలంటీర్ల యాప్‌లో వివిధ సర్టిఫికెట్ల కోసం 12,937 వినతులు రాగా, 16,565 టోకెన్లు నమోదు చేయడం జరిగింది. 14,120 దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరిగిందని, అందులో 5,882 సర్టిఫికెట్లు పంపిణీ చేశామని, 8 దరఖాస్తులు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 8,230 సర్టిఫికెట్లు రానున్న రెండు, మూడు రోజుల్లో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుందని కలక్టర్ వివరించారు.

## పేదల రేషన్ బియ్యం పక్కదారి...?

### అక్రమార్కులపై కనిపించని చర్యలు...? -వారికే వంత పాడుతున్న అధికారులు -బాధ్యులను విధులు నుంచి తొలగిస్తారా లేక కొనసాగిస్తారా? -విచారణ నామమాత్రమేనా అని ఆరోపణలు -అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం -మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతుందా...? -రేషన్ బియ్యంపై పొంతనలేని సమాధానాలు -నిర్లక్ష్యంతో రెవిన్యూ అధికారులు

ఎటపాక, జూలై 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాయనపేట గ్రామ పంచాయితీలో గత మూడు నెలల నుంచి రేషన్ బియ్యం ఇవ్వకపోవడంతో ప్రజాప్రతినిధుల పిర్యాదు మేరకు స్పందించిన ఉన్నతాధికారులు లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకున్న విషయం విధితమే. ఇదిలా ఉంటే రెవిన్యూ అధికారులు, ఎం.డి.యూ ఆపరేటర్ నిర్లక్ష్యం వల్లనే ప్రజలకు అందవలసిన మూడు నెలల రేషన్ బియ్యంలో జాప్యం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా యం.డి.యు ఆపరేటర్ రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టించారని, అటువంటి వ్యక్తి మాకు వద్దు అని ప్రజలు ఆరోపించినా స్థానిక ప్రజాప్రతినిధులు కొందరు మంతనాలు జరిపి అధికారులను పక్కదారి పట్టించి తిరిగి అదే వ్యక్తిని కొనసాగిస్తున్నారనే విమ ర్శలు కూడా వ్యక్తం అవుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు వ్యతిరేకించినా అధికారులు ఏమా త్రం పట్టించుకోకుండా అసలు ఎందుకు అతన్ని కొనసాగిస్తున్నారన్న విషయం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ప్రజాప్రతినిదులు ఫిర్యాదుతో స్పందించిన అధికారులు చేసిన విచారణ నామ మాత్ర మేనా..? బాధ్యులను విధుల నుంచి తొలగిస్తారా...కొనసాగిస్తారా అనేది మండలంలో చర్చగా మారింది. తీగ లాగితే డొంక కదిలినట్లు విచారణ చేసే కొద్ది రేషన్ బియ్యం అందని గ్రామాలు ఎన్నో..? నిన్న రాయనపేట నేడు చోడవరం పంచాయతీలోని మద్దులగూడెం గ్రామంలో ఇదే పరిస్థితి. ఇలా మండల వ్యాప్తంగా రేషన్ బియ్యం అందని గ్రామాలు ఎన్ని ఉన్నాయో? ఆ గ్రామంలో గత మూడు నెలలుగా బియ్యం పంపిణీ చేయకపోవడంతో అధికారులు దగ్గర ఉండి మరీ బియ్యం పంపిణీ చేయాల్సిన దుస్థితి ఎందుకు నెలకొంది. రేషన్ బియ్యం పంపిణీలో అసలు ఏమి జరుగుతుంది..? అసలు ఎం.డి.యూ ఆపరేటర్ అంత నిర్లక్ష్యంగా ఎందుకు ఉన్నారు..? అతని వెనుక ఉన్న అసలు సూత్రధారి ఎవరు ? అధి కారులా...లేక ప్రజాప్రతినిధులా లేక మరి కొందరా, పేద ప్రజల బియ్యం పంపిణీ చేయకపోవడం వెను క ఉన్న ఆంతర్యం ఏమిటి..? బియ్యం పంపిణీ విషయంలో ఇలా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్ప టికైనా ఉన్నత స్థాయి అధికారులు దృష్టి పెట్టి పేద ప్రజల బియ్యం పంపిణీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిని విధులు నుంచి తొలగించి వారిపై తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల అభివృద్ధి అధికారిగా ప్రేమ్‌సాగర్

ఎటపాక, జూలై 18 ప్రభాతవార్త



ఎటపాక మండల అభివృద్ధి అధికారిగా ప్రేమ్ సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడిఓ విధులు నిర్వహించిన విఠల్ పాల్ సెలవు పెట్టడంతో కూనవరం ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ సాగర్ ఇక్కడ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది అలాగే ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందన లు తెలిపారు. అనంతరం గోదావరి వరదల సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## లంబసింగిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న జడ్‌పిటిసి పోతురాజు బాలయ్య



చింతపల్లి, జూలై 17, ప్రభాతవార్త

స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు కావస్తున్నప్పటికి ఇంతగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వాన్ని మునుపెన్నడూ చూడలేదని ఈ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చింతపల్లి జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం చింతపల్లి మండలం లమ్మసింగిలో సర్పంచ్ కొర్రా శాంతకుమారి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి వక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అనే పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు అవసరమయ్యే అతి ముఖ్యమైన 11 రకాల పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అర్హులైన లబ్ధిదారులు అందరూ ఈ సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి సభ్యులు పిలుపు నిచ్చారు. అనంతరం తహశీల్దార్ లచ్చాపాత్రుడు మాట్లాడుతూ ప్రజలందరు బాల్య వివాహాలను విడనాడాలని, పిలుపునిస్తూ దానివలన కలిగే అనర్థాలను వివరించారు. అలాగే ప్రజలకోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్‌లు కొర్రా రఘునాథ్, నూకరాజు, అరకు పార్లమెంటు కార్యదర్శి గణబాబు ఎంపిటిసి నాగమణి, ఐసిడిఎస్ పిఒ, విఆర్ఒ భారతి, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న 5 రోజులు భారీ వర్షాలు : ఆర్ఎఆర్ఎస్ ఎడిఆర్ సురేషకుమార్

చింతపల్లి, జూలై 17, ప్రభాతవార్త

రానున్న 5 రోజులు బారి వర్షలు పడే అవకాశం ఉందని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎడిఆర్ ఎం.సురేష్ కుమార్ సోమవారం తెలిపారు. గరిష్ట ఉష్ణోగ్రతలు 27.0-32.3 డిగ్రీ.సెంటి గ్రేడ్‌ల మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 24.4-26.2 డిగ్రీ.సెంటీ. గ్రేడ్ల మధ్య ఉండవచ్చన్నారు. గాలిలో తేమశాతం ఉదయం సమయాల్లో 90-95 శాతం మధ్యాహ్న సమయాల్లో 77-92 ఉండవచ్చన్నారు. గాలి వేగం గంటకు 17.0-19.0కిమీ వేగంతో వీచే సూచనలున్నాయన్నారు.

### వాతావరణ ఆధారిత సూచనలు

రానున్న వారంలో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని సురేష్ కుమార్ అన్నారు. రైతులు నారుమడు లకు, పంటలకు సరియైన మురుగు నీరు పోవు సౌకర్యాన్ని కలిగించాలన్నారు. అన్ని పంటలలో కూడా వర్షాలు ఆగిన తర్వాత నేలలోని తేమ శాతాన్ని చూసుకుని విత్తుకోవాలన్నారు. వర్షాల వలన పురుగులు తెగుళ్ళ ఉధృతి ఎక్కువగా ఉండవచ్చన్నారు. కావున రైతులు వర్షాలు ఆగిన తరువాత సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతులు గాలివేగం ఎక్కువగా ఉండటం వలన మొక్కలు ఒరిగి పోకుండా ఊత కర్రలతో సహాయం అందించాలన్నారు.రైతులు వ్యవసాయ పనులు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, రైతులు మేఘాలను, వర్షాల రాకను ఆధారంగా సస్యరక్షణ చర్యలను చేపట్టాలని ఆయన తెలిపారు.

## తాజంగి-2 గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం

### పాల్గొన్న చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషదేవి


చింతపలి, జూలై 17, ప్రభాతవార్త



దరఖాస్తు చేసుకున్న రోజే సర్టిఫికెట్ల మంజూరు చేయ డం అనేది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇది తొలిసారి అని చింతపల్లి ఎంపీపీ అనూషదేవి అన్నారు. చింత పల్లి మండలం తాజంగి-2 గ్రామ సచి వాలయం పరిధిలో టి.కోరుకొండ గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేశంలోని మన రాష్ట్రంలో మాత్రమే ఇటువంటి గొప్ప కార్యక్రమం ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. ఇంతకుముందు ఈతరహాలో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందజేయడం జరగలేదన్నారు. అందుకు మనం అందరం 2024 ఎలక్షన్‌లో జగనన్నకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ప్రజలకు కోరారు.అనంతరం ఆమే వివిధ సర్టిఫికెట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో తాజంగి సర్పంచ్ మహేశ్వరి ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కన్వీనర్లు, గృహసారథులు చింతపల్లి ఎంపీడీవో ఆశాజ్యోతి చింతపల్లి డిటి రాజ్ కుమార్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, వివిధ శాఖల నుండి విచ్చేసినటువంటి అధికారులు వైఎస్ఆర్ పార్టీ తాజంగి నాయకులు కోరాబు అంగద రావు సదా, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఒక పచ్చని మొక్కను పెంచాలి : ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

యలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త



యలమంచిలి మండలంలో పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే యు వి.రమణ మూర్తి రాజు డిసిసిబి మాజీ చైర్మన్ సుకు మార వర్మ,మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సంఘములో ఉన్న ప్రతి సభ్యురాలు మొక్కలు నాటితే గ్రామం పచ్చగా ఉంటుందని అన్నారు. 1930 మొక్కలు రావడం మండల సమైక్యకులకు వచ్చాయని మొక్కలను ఎంపీపీ బోదుపు గోవిందు చేతుల మీదుగా మండలంలో ఉన్న గ్రామ సంఘమునకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎర్రయ్య దొర వాన కొత్తూరు సర్పంచ్ కొత్తది సర్పంచ్, సిసివిఏఎస్ పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణకు బస్సులో ...

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విధులలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి సోమవారం తమ సొంత వాహనాలను వదిలి, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తూ పలువురి ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం మేయర్ ఆరిలోవలోని తమ క్యాంపు కార్యాలయం నుంచి బస్సులో ప్రయాణించగా జివిఎంసీ కమిషనర్ సైకిల్ పై కార్యాలయంనకు చేరి వారి వారి విధులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురూ మాట్లాడుతూ నగరంలో వాయు శబ్ద కాలుష్యం పెరిగిపోయిందని వాటి నియంత్రణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నగరంలో ప్రైవేటు ప్రభుత్వ సంస్థల యామాన్యాలు వారంలో ఒక్క రోజు ప్రజారవణాను వారి సిబ్బంది ఉపయోగించేలా చూడాలన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా సాధ్యమైనంతవరకు విద్యుత్ వాహనాలను ఉపయోగించాలన్నారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసీ విశేష కృషి చేస్తుందని మొక్కలు సంరక్షణ, కార్యాలయంలోనికి ఉద్యోగుల వాహనాలు అనుమతించక పోవడం వాహనాలు అనుమతించక పోవడం వంటి చర్యలు తీసుకున్నామన్నారు.



## ప్రకాశం జిల్లాలో యువగళం పాదయాత్రలో...

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విజయవాడ శ్రీ దుర్గాదేవి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక జిల్లాలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ని గంటా రవితేజతో కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షులు రేసులో...కోల గురువులు

7వ పేజీ తరువాయి..

భీమలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కూడా అధ్యక్ష పదవిలో ఉన్నట్లు సాంకేతిక పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన గతంలో అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు అందర్నీ కలిపి పోయాడని భావన అందిరలోనూ ఉంది నేడు కొత్తవారికి ఇస్తారా, పాత అధ్యక్షుడికి ఇస్తారపార్టీ పెద్దలు ఆలోచిస్తున్నారు. ఆయనతో పాటు పోటీలో మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ఎస్ ఏ రహమాన్ ఉన్నారు. వీరు కూడా పార్టీలో సీనియర్ నాయకులు, గతంలో ఎమ్మెల్యేలుగా చేసిన వ్యక్తులు వీరు అధిష్టానం ఆదేశిస్తే జిల్లా అధ్యక్షులు పదవి తీసికోవడానికి రేసులో ఉన్నామని సాంకేతిక పంపిస్తాన్నారు రానున్న రెండు మూడు రోజుల్లో వైసీపీ జిల్లా అధ్యక్ష పదవి ఎవర్నవరస్తుందని పార్టీ కార్యకర్తలు, నాయకులు సరైన సమరాధుడైన వ్యక్తికి జిల్లాపగ్గాలు చెప్పాలని శ్రేణులు ఆశిస్తున్నారు.

## జోన్-2 సచివాలయం 67లో.....

7వ పేజీ తరువాయి..

మహ్మద్ యూసప్‌కుటుంబం ఇంటి నిర్మాణం చేయడానికిసిద్దపడి బడ్డీని తొలగించమని చెప్పారు. అయితే దీనికి కాంతమ్మ బడ్డీని తొలగించడం కుదరదని చెప్పడంతో పాటు మధ్యవర్తులను పంపించి బడ్డీని తొలగించాలంటే డబ్బులు డిమాండ్‌చేసింది. దీంతో భాధితుల 67వ సచివాలయంపన్నింగ్ సెక్రటరీకి రాతపూర్వక ఫిర్యాదచేసారు. అనంతరం టౌన్‌ప్లానింగ్ అధికారులకు కూడా తమ సమస్యను విన్నవించుకొన్నారు. దీంతో మూడురోజుల క్రితం టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమంగా పెట్టిన బడ్డీని తొలగించారు. అయితే సదరు మహిళా కాంతమ్మ తన అనుచరులు కలిసిజివిఎంసి అధికారులను ఛాలెంజ్‌చేస్తూ సోమవారం తెల్లవారుజామున తిరిగి యధావిధిగా అక్రమంగా బడ్డీని నిలబెట్టారు. దీంతోభాధితులు మహ్మద్ యూసఫ్ కుటుంబం సోమవారం స్పందనలో జివిఎంసి జోన్-2 కమిషనర్ కనకమహాలక్ష్మికి ఫిర్యాదు చేసారు. తొలగించిన బడ్డీని ఏర్పాటుచేయడంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరుకున్నారు.

### బడ్డీలు తొలగించమనంటే డబ్బులు డిమాండ్....

అక్రమంగా బడ్డీలను ఏర్పాటుచేయడం తొలగించమంటే డబ్బులు డిమాండ్ చేసే మాఫియా వాళ్ళు మధురవాడలో ఎక్కువయ్యారు. కొందరు ఇదే ప్రవృత్తిగా వారిని పీడిస్తున్నట్టు తెలుస్తుంది. దీనికి తగ్గట్టుగా కొందరు స్థానిక చోటో నేతలు సదరు మాఫియా వాళ్ళకు అండగా నిలబడి స్థానిక ఎమ్మెల్యే పేరు వాడుతున్నట్టు తెలుస్తుంది. నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలిచే అతనికే ఎమ్మెల్యే ప్రజల సమస్యలను న్యాయబద్దంగా పరిష్కరిస్తూ అందరి మన్ననలు సొంత, బడ్డీల మాఫియా మాత్రం అతని పేరును వాడుకుని చెడ్డపేరు తీసుకొనిరవడం సబబు కాదని కొందరు స్థానికనేతలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

## జనసేనలోకి కొణతాల నిజమేనా?

7వ పేజీ తరువాయి..

ఒక సమావేశం ఏర్పాటు చేసి నేడు ఎక్కడ రాజకీయాల్లో కనబడలేదు. టీడీపీ లోకి వెళ్తారని ఊహగానాలు వనిపిస్తున్నాయి. అయితే విశాఖపట్నం, అనకాపల్లి, జిల్లాలో అయ్యన్నపాత్రుడు తో స్నేహంగా ఉంటారా ఉండరా సందేహంలో ఉంటారా ఉండరా సందేహంలో అనేది ప్రశ్న కొణతాల రామకృష్ణ టీడీపీ కి కన్నా జనసేనలోకి అయితే తన రాజకీయ భవిష్యత్తు బాగుంటుందని పలువురు దగ్గర వాపోయినట్లు తెలుస్తుందని పలువురు దగ్గర వాపోయినట్లు తెలుస్తుంది నాదెండ్ల మనోహర్ తో ఉన్న సంబంధం కలిసి వస్తుందని ఉమ్మడి విశాఖపట్నం, జిల్లాలో ఆయనకు తగిన ప్రాధాన్యత కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు నాదెండ్ల మంచి స్నేహితుడని ఎటువంటి విభేదాలు ఉండవని స్నేహితుడు దగ్గర వాపోయినట్లు సమాచారం కోణతాల రామకృష్ణ జనసేపలోకి వెళ్తే పార్టీ మైలేజ్ పెరగడంతోపాటు కొంతమందికి తన అనుచరులకు ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించుకునేంత అనుభవం ఉన్నది ఉత్తరాంధ్ర అనుభవ గలిగిన నాయకుడు లేకపోవడం జనసేనకు పార్టీకి నష్టం కలుగుతుంది మాజీ మంత్రి జిల్లాలో పట్టు ఉన్న వ్యక్తి ఉత్తరాంధ్ర పగ్గాలు అప్ప చెబితే జనసేనకు తిరిగి లేదని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నాయి. రానున్న రోజులో ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

## జగనన్న సురక్షతో అర్హులకు ధృవపత్రాలు

7వ పేజీ తరువాయి..

పాల్గొని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఆ గ్రామపంచాయితీ సర్పంచులు మాట్లాడుతూ ప్రజలకు పథకాలు ఏ రోజున వస్తాయో తెలియజేసే ఎకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమేనని పింద్రంగి సర్పంచ్ జె వెంకటరామలక్ష్మి , లంకవానిపాలెం సర్పంచ్ దోరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రకాల ధృవపత్రాలను అర్హులకు అందజేశారు ఈకార్యక్రమాలలో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి డిప్యూటీ తాహాశీల్దార్ జె రమేష్‌బాబు ఎంపీడీవో సచిదేవి, ఎక్స్ సర్పంచ్ ఏ సోంబాబు, ఎంపీటీసీ లెక్కల గోపి కన్వీనర్లు రాజేష్, సెక్రటరీ ఏ వై పాత్రుడు సచివాలయ కార్యదర్శి భాగ్యశ్రీ, విఆర్ఓ ఈశ్వరరావు, గోవింద తదితర మండల స్థాయి అధికారులు ఈకార్యక్రమాలను పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## చిత్రలేఖన పోటీలో విజేతకు బహుమతులు ప్రధానం చేసిన నగర మేయర్, కమిషనర్

7వ పేజీ తరువాయి..

పర్యావరణానికి విద్యార్థి దశ నుంచే అవగాహన కనిపించడం ద్వారా కొంతమేర కాలుష్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. 592 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలోని 30వేల మంది విద్యార్థులు ఈ చిత్రలేఖన పోటీలో పాల్గొనగా వీరిని సీనియర్ జూనియర్ విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహించడం జరిగిందని నగర పరిశుభ్రతపై ఉత్తమ చిత్రాలు గీసిన సీనియర్ విభాగానికి మొదటి బహుమతి 25వేలు రెండువ బహుమతి 15వేలు 3వ బహుమతి 10వేలు అలాగే జూనియర్ విభాగానికి మొదటి బహుమతి 15వేలు రెండవ బహుమతి 10వేలు 3వ బహుమతి భాగానికి ఇద్దరిని ఎంపిక చేయడం జరిగిందని వారికి ఒక్కొక్కరికి3500చొప్పున బహుమతులు ఇవ్వడంతోపాటు సర్టిఫికేట్, మెమెంటో లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇవే కాకుండా మరో 20మందికి ప్రత్యేక బహుమతులు సీనియర్ జూనియర్ విభాగాలకు అందించామన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, నగర పరిశుభ్రత పై విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి అవసరమం అన్నారు. విశాఖ నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్వచ్ఛసర్వేక్షణ 2023లో విశాఖ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పలు సంఘాల సహకారంతో ఎంతో కృషి చేస్తుందని ఇకో-వైజాగ్ లోగల ఇకో క్లీన్ ఇకోగ్రీన్, ఇకో బ్లూ ఇకో జీరో ప్లాస్టిక్ ఇకో జీరో పొల్యూషన్ అనే ఐదు కాన్సెప్ట్ లలో ఎదేని ఒక కాన్సెప్ట్ నను థీమ్‌గా ఎంచుకొని విద్యార్థులు చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు అని తెలిపారు. ఈకార్యక్రమంలో వైయస్సార్సీపీ ఫోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు పలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులతోపాటు ఇతర జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య ....

ఆరిలోవ, జూలై 17, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువతి ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది. సీ.ఐ. సోమశేఖర్ తెలిపిన వివరాలు మేరకు ధీనదయాళ్‌పురం ఏడాది నుండి ఓ ఆద్దె ఇంట్లో నివాసముంటున్న శెట్టి స్వప్న(21)అనే యువతి రామాటాకీస్ వద్ద ఉన్న బ్యూటీ పార్లర్‌లో పని చేస్తుండేది. సోమవారం మధ్యాహ్నం సబ్బవరంలో ఉన్న తన స్నేహితుడికి వీడియో కాల్ చేసి నీకు ఒక సర్ప్రైస్ అంటూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీంతో తన స్నేహితుడు సబ్బవరం నుండి నేరుగా స్వప్న ఇంటికి వచ్చి చూసేసరికి ఆమె ఆత్మహత్య చేసుకుని ఉండడంతో వెంటనే ఆరిలోవ పోలీసులకు పిర్యాధి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రేమవ్యవహారమే కారణంగానే యువతి ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసు సీ.ఐ. సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబుకి ఇదే ఆఖరి పోరాటం

7వ పేజీ తరువాయి..

దిక్కుతోచని స్థితిలో ఉన్నారని విజయసాయిరెడ్డి చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఓటమి తధ్యం అని ముందే అంగీకరించినట్టు జరుగుతున్న పరిణామాలను బట్టి అర్థమవుతోందన్నారు. ప్రజలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ వారి మన్నలను పొందుతున్న వలంటీర వ్యవస్థ పై చంద్రబాబు ఆయన బృందం చేస్తున్న మతిలేని అసంబద్ధ చిల్లర రాజకీయాలు ఆపార్టీ పతనాన్ని మరింత వేగంగా తెచ్చిపెడుతున్నాయని చెప్పారు. టీడీపీ చేస్తున్న ప్రకటనలన్నీ ప్రజలకు ఆర్ధం అవుతున్నాయన్నారు. ఇప్పుడు చంద్రబాబు మాయాఫోస్టోలో ప్రకటిస్తున్న సంక్షేమాలు ఐదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వ పథకాల వల్ల రాష్ట్రం శ్రీలంక, పాకిస్తాన్ అవుతోందని గొల్లుమన్న వారు రేపు సంక్షేమానికి ఫండ్స్ ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు.

### ప్రతిపక్షాలకు రాష్ట్ర అభివృద్ధి ప్రధానం కాదు...

ఏపీలోని ప్రతిపక్షాలకు ఏపీకి సంబంధించిన ఎ జెండా లేదు, వారికి కేవలం జెండాలు మాత్రమే ఉన్నాయి. ఏపీ అభివృద్ధిపై దృష్టిలేదు ప్రణాళికాబద్ధమైన విధాన ఆలోచనలు లేవని అన్నారు. వారి ఏకైక ఎజెండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ప్రతికూల ప్రచారం మాత్రమేనని అన్నారు. ఎన్నికలొస్తే సీఎం స్థానంతో మ్యూజికల్ చైర్స్ ప్లే చేస్తారని అన్నారు.

### పొలిటికల్ విజిటర్స్ సాధించిందేమీ ఉండదు....

టీడీపీ నాయకుల నోటి నుంచి ఒకే రకమైన విద్వేష జ్వాలలు ఎగిసిపడుతున్నాయని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. క్రెడిబులిటి లేనివారు ఎన్ని మాట్లాడినా కంఠశోష తప్ప నమ్మేవారుండరని ఆయన అన్నారు. వారంలో మూడు రోజులు ఆవేశంగా మాట్లాడి కనిపించకుండా పోవడం ప్రతివారం జరిగే తంతేనని ఈ పొలిటికల్ విజిటర్స్ సాధించేది ఏమీ ఉండదని ప్రజలకు తెలుసని అన్నారు.

### కోస్తా తీరానికి కొత్త అందాలు...

బీచ్ పర్యాటకంతో కోస్తా తీరానికి కొత్త కళ చేకూరనుందని పన్నెండు జిల్లాల్లో కోస్తా తీరం వెంట 363 బీచ్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు. ఫిషరీష్ యూనివర్సిటీ పర్యాటక శాఖ మత్స్య శాకలతో 11బృందాలు కోస్తా తీరం వెంబడి ఎక్కడెక్కడ బీచ్ లను అభివృద్ధి చేయ్యవచ్చో గుర్తించారని ఆయన అన్నారు.

### వినతులు స్వీకరించిన విజయసాయిరెడ్డి....

తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, ప్రజలను కలుసుకుని వారి నుంచి వినతలు స్వీకరించారు.

## బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్‌గా అమృతాంజన్ హెల్త్‌కేర్

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలో 130సంవత్సరాలు చరిత్ర కలిగిన సంస్థ అమృతాంజన్ హెల్త్‌కేర్ ఇప్పుడు ఎకనామిక్ టైమ్స్ బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్స్ ఈవెంట్ 6వ ఎడిషన్‌లో బెస్ట్ హెల్త్‌కేర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది దాదాపు వేయి కు పైగా బ్రాండ్‌లను పరిశీలించడంతో పాటుగా కఠినమైన ఎంపిక ప్రక్రియ తర్వాత అమృతాంజన్ హెల్త్‌కేర్ ఈ గుర్తింపు కు ఎంపిక చేయబడింది పరిమిత సంఖ్యలో ఓవర్ ది కౌంటర్ బ్రాండ్‌లకు మాత్రమే సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించబడు తున్నందున ఈ గుర్తింపు ప్రత్యేకించి ప్రతిష్టాత్మకమైనదని, సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ శంభుప్రసాద్ తెలిపారు ఉత్తమ హెల్త్‌కేర్ బ్రాండ్‌లలో ఒకటిగా గుర్తించబడటాన్ని గౌరవంగా భావిస్తున్నామని విలువైన వినియోగదారుల జీవితాలను గణనీయంగా మెరుగుపరిచే పరిష్కారాలు ఆసాధారణమైన ఆరోగ్య సంరక్షణను అందించడంలో అమృతాంజన్ యొక్క అవిశ్రాంత అంకితభావానికి ఈ విజయం నిదర్శనమన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ళలో ఆర్టీఇ సీట్లు నోటీసుబోర్డులో బహిర్గతం చేయాల్సిందే

### -బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు సీతారాం

జగదాంబ, జూలై 17,ప్రభాతవార్త

ఈ విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత విద్యానిర్బంధ హక్కుచట్టం 2009 (ఆర్టీఇ) ని అనుసరించి కేటాయించిన సీట్లు, సంబంధిత వివరాలను ఆయా ప్రైవేటు స్కూళ్ళ నోటీసుబోర్డుల్లో బహిర్గతం చేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు.ఎంవిపి కాలనీలోని వివిధ పాఠశాలలు సందర్శించారు.దీనిలో భాగంగా శ్రీసత్యసాయి పాఠశాల, క్విన్స్ పాఠశాలల్లోని నోటీసు బోర్డుల్లో ఈ ఏడాది ప్రభుత్వం కేటాయించిన ఆర్టీఇ సీట్లు వివరాలు లేకపోవడంతో స్కూలు ప్రిన్సిపాల్లు కౌసల్య, భాస్కరిల నుండి ఆరా తీశారు. ఆయా వివరాలనను దగ్గరుండి అతికింపచేసారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిలో ఈ చట్టాని అమలు చేస్తున్నందున కరోనాతో మరణించిన తల్లిదండ్రుల పిల్లలకు, పేద,బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేటు స్కూళ్ళఓ విద్య ఒక వరంగా మారనుందని అన్నారు.ఈ చట్టం అమలుపై ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రత్యేక దృష్టితో అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులను జాగృతపరుస్తూ పారదర్శకంగా శతశాతం కేటాయింపలు జరిగేలా జారీచేసిన ఆదేశాలు సఫలవంతమైన ఫలితాలు అందినట్టు భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో వివరాలు బహిర్గతం చేయాల్సిందేనని అన్నారు. ఈ సీట్లు పొందిన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేలా కృషి చేయాలని అన్నారు.సీట్లు కేటాయింపుల్లో విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కమిషన్‌చైర్‌పర్సన్ కె.అప్పారావు సారథ్యంలో ఆయా జిల్లాల అధికారులకు ఆదేశాలు, సూచనలు, సలహాలు అందించేందుకు సిద్దంగా ఉన్నట్టు తెలిపారు. ఈపర్యటనలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ చైల్డ్ డెలవప్‌మెంట్ ప్రొజెక్ట్ అధికారి శ్రీలత, ఐసిపి ఎస్‌పిఇ , ఐసి.మమత, జిల్లా విద్యాశాఖాధికారులు , వార్డుల మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఎమినిటి, సంక్షేమ కార్యదర్శులు ఎల్లయ్య, శకుంతల,శేఖర్, లవకుశ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం...

### -తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన? -మరో మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో తెలుగు రాష్ట్రాలలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర దక్షిణ కోస్తాలలోపలు చోట్ల రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పార్వతీపురం, శ్రీకాకుళం, మన్యం విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో సోమవారం మోస్తరుగా వర్షాలు కురవస్తున్నాయి. ఉత్తరాంధ్రలో విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాలు ఏలూరు. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల, నంద్యాల కర్నూలు జిల్లాల్లో మోస్తరు వానపలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వాయువ్య బంగాళాఖాతంలో ఉపరిత అవర్తనం కాస్తా అల్పపీడనంగా మారిందని మంగళవారం నాటికి అది వాయుగుండంగా బలపడు నునందని తెలిపింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో పాటు అక్కడక్కడా పిడుగుల పడవచ్చని ఐఎండీ అధికారులు తెలిపారు. తెలంగాణలోనూ సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## క్రీడల ద్వారా మానసిక పరివర్తన లక్ష్యం

### -ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య

జగదాంబ, జూలై 17,ప్రభాతవార్త

క్రీడల ద్వారా మానసిక పరివర్తనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య తెలిపారు.శారీరక, మానసిక శ్రేయస్సుకు క్రీడలు ఎంతగానోఉపకరిస్తాయన్నారు. పరివర్తన్ ప్రిజన్ టుప్రైడ్ ఐదో దశ,నయి దిశ-స్మైల్ ఫర్ జువెనైల్ రెండో దశను అంతర్జాతీయ ఇండియన్ ఆయిల్ క్రీడాకారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీల సానుకూల పరివర్తనకుక్రీడలు, క్రమశిక్షణ, జట్టుకృషి, పట్టుదలను పెంపొందించడంలో లక్ష్యాన్ని అందించడంలో తోడ్పడుతాయన్నారు. పరివర్తన్ ఐదో దశ ఏడు జైళ్ళకు, నయి రెండో దశ 17 రాష్ట్రాల్లో వెయ్యి మంది పాల్గొంటారని, 18 బాలల గృహాలను కవర్ చేస్తుందన్నారు.జువైనల్ హోమ్‌లలోని యువ ఖైదీల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నయాదిశ ద్వారా యువతను సానుకూల వృద్ధిపథం వైపు నడిపించడంలోసహాపడుతుందన్నారు. వివిధ క్రీడలలో శిక్షణతో వారి శక్తిని నిర్మాణాత్మకంగా మార్చాలని ఆశిస్తున్నామని తెలిపారు.పరివర్తన్ నయి దిశ సమాజంలోనఅ అత్యంత వెనుకబడిన, బలహీనవర్గాలకు చేరువయ్యాయన్నారు. పరివర్తన్-ప్రైజన్ టు ప్రైడ్ మొదటి దశ ఆగస్టు 15,-2021 న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ 75వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రారంభించామన్నారు. ఇది 21 రాష్ట్రాలు,ఐదు కేంద్రపాలిత ప్రాంతాలలో 51జైళ్ళను కవర్‌చేసిందన్నారు. గత నాలుగుదశల్లో 2900 మంది ఖైదీలకు శిక్షణ ఇచ్చామన్నారు. జనవరి 26,2023 న నయాదిశ-స్మైల్ ఫర్ జువెనైల్ మొదటిదశను ప్రారంభించామన్నారు. ఈ దశలో 135 మందిఖైదీలను కవర్ చేసే త్రీ జువెనైల్ అబ్జర్వేషన్ హోమ్‌లలో బ్యాడ్మింటన్, వాలీబాల్ చెస్, క్యారమ్‌లలో ఖైదీలకు శిక్షణ ఇవ్వడంపై దృష్టి సారించామన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్ల రాయితీలు ఇప్పించండి

### -ఏపీ డబ్ల్యూజే కలెక్టర్కు వినతి



అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పరిధిలో ఉన్న కార్పొరేట్ స్కూల్ కాలేజీల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఉచిత విద్య అందించాలిని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర రవిపట్టన్ శెట్టిని అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కలెక్టర్ స్పందించారు వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.అలాగే జర్నలిస్టులకు ఉచితమెగా వైద్య శిబిరం నిర్వహించాలని జర్నలిస్టు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ప్రీమియం చెల్లించే విషయంలో సహకరించాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్తలాలు ఇవ్వాలని కోరటం జరిగింది. నాయకులు ప్రస్తావించిన అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే ఫోన్లో ఉచిత విద్యపై ఆదేశాలు ఇచ్చారు డీఈఓను కలవాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు జిల్లా అధ్యక్షుడు స్వామి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ ఏపిఈఎంజెప రాష్ట్ర కార్యదర్శి కిషోర్ చింతల తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో మొక్కుబడిగా జరిగిన వరద సమీక్షా సమావేశం

### ఈ నెలలో అన్ని వరద రిలీఫ్ కేంద్రాల్లో బఫర్ స్టాక్ ఏర్పాటు -వరదలను ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం -తహశీల్దార్ అనసూయ - సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు



కూనవరం, జూలై 17, ప్రభాతవార్త

వరదలు సంభవిస్తే ఎదుర్కోవటానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, వరదల సమయంలో సమిష్టిగా సహకరించాలని, ఈనెల 25వ తేదీ లోపున అన్ని వరద రిలీఫ్ కేంద్రాలలో బఫర్ స్టాక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక తహశీల్దార్ అనసూయ అన్నారు. కూనవరంలో సోమవారం రోజున తహశీల్దార్ కార్యాలయంలో వరద సమీక్షా సమావేశం జరిగింది. మొక్కుబడిగా జరిగిన ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, లాంచీల యజమానులు హాజరు కాకపోవడం విశేషం. స్థానిక జడ్పిటిసి గుజ్జా విజయ మాట్లాడుతూ గత ఏడాది వరదలలో సహాయక చర్యల విషయంలో లోపాలు జరిగాయన్నారు. వరదలు అనంతరం ఇండ్లు కోల్పోయిన వారికి ఎన్యుమరేషన్ చేసిన అధికారులు సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల బాధితులకు నష్టపరిహారం అందలేదని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వరదలను సమర్థవంతంగా ఎదుర్కొందామని బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు. తర్వాత వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ రిలీఫ్ కేంద్రాల్లో టెంపరరీగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, కొత్త బోర్లు ఏర్పాటు చేసి మంచినీటి కొరత ఏర్పడకుండా చూడాలని కోరారు. అలాగే ప్రతీ రిలీఫ్ కేంద్రంలో జనరేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. వరదల సమయంలో ముఖ్యంగా పడవల ఏర్పాటు తగినంతగా ఉండాలన్నారు. ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో పడవలను ఏర్పాటు చేయాలని పలు విషయాలను సర్పంచులు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడం బోటు యజమానులు హాజరు కాకపోవటం గమనార్హం. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్, జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ, ఎంపీటీసీలు కొమ్మాని అనంతలక్ష్మి, బండారు సాంబశివరావు, ఎస్సై వెంకటేష్, ఫారెస్ట్ రేంజ్ అధికారిని మోహిని విజయలక్ష్మి, గ్రామ పంచాయతీల సర్పంచులు, వీఆర్వో పిట్టా వెంకన్న, మండల ప్రముఖులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు సకాలంలో అందేలా కృషి

### అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఓ భాస్కర్



అడ్డతీగల, జూలై17, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు సకాలంలో అందేలా కృషి చేస్తానని ఏజెన్సీ అదనపు వైద్యాధికారిగా (అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ) బాధ్యతలు స్వీకరించిన డా.భాస్కర్ అన్నారు. అడిషనల్ డిఎం అండ్ హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరేను కలిసి పుష్పగుచ్చం అందజేసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలో మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించేందుకు ప్రతి ఒక్కరిని సమన్వయపరచుకుంటూ కృషి చేస్తానని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయడమే కాకుండా హాస్పటల్స్‌లలో వైద్యపరంగా ఏవైనా సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

## మిద్దె తోటల ద్వారా రైతులను ప్రోత్సహించండి

### కిసాన్ మోర్చా కమిటీలు ఏర్పాటు చేయండి : విశాఖ పార్లమెంటు బిజెపి ఇన్‌చార్జ్ పుట్ట గంగయ్య



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

వ్యవసాయంలో మార్పులు తెచ్చి రైతుల మేడలపైన స్వయంగా కూరగాయలు పెంచుకునే విధంగా మిద్దె తోటలను ప్రోత్సహించాలని విశాఖపట్నం పార్లమెంటు జిల్లా బిజెపి ఇన్‌చార్జ్ పుట్ట గంగయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం విశాఖపట్నం బిజెపి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కిసాన్ మోర్చా సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో రైతులను సంఘటిత పరిచి మిద్దె తోటల ద్వారా కూరగాయలు పెంచుకునేందుకు వారిలో అవగాహన తేవాలని సూచించారు. అలాగే పార్టీ పరంగా గ్రామస్థాయి నుంచి కిసాన్ కమిటీలను ఏర్పాటు చేసి రైతులతో కూడా పార్టీని మరింత బలపరచాలని కోరారు. పార్లమెంట్ పరిధిలో గల ప్రతి మండలంలోని మండల కిసాన్ కమిటీలు ఏర్పాటు చేసి తద్వారా గ్రామ కమిటీలు కూడా ఏర్పాటు చేయడం ద్వారా పార్టీనీ మరింత బలోపేతం చేయవచ్చు అని చెప్పారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పి ప్రసాద్ పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు మేడపాటి రవీంద్రబాబు కూడా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కిసాన్ జోనల్ ఇన్‌చార్జి రవిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దానేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్



నక్కపల్లి, జూలై 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో సర్పంచ్ నేతల జయరత్న కుమారి మాట్లాడుతూ నక్కపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న నాలుగు రోడ్ల సెంటర్‌నందు రహదారి దాటాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తుందని, ఈ సెంటర్ నుంచి పక్క గ్రామాలకు రోడ్డు దాటడం గాని, ప్రయాణీకులు, స్కూల్ విద్యార్థులు ఇలా చాలా మంది ప్రతిరోజు ఉన్న ట్రాఫిక్ విషయంలో ఇబ్బందులు పడుతూ ఏక్షణం ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం వెంటాడుతుందని నక్కపల్లి మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, ముద్దా శ్రీను, కొల్నాటి వెంకటరమణ, నవర నూకరాజుశర్మ, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ తదితరులు తెలిపారు. తక్షణమే జిల్లా పోలీసు అధికారులు స్పందించి సెంటర్‌లో సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు.

## మనమందరం అదృష్టవంతులం

### జగనన్న సురక్షలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నక్కపల్లి, జూలై 17, ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పేద ప్రజలకోసం ఆలోచించే ముఖ్య మంత్రి ఎవరైన ఉన్నారంటే ఆనాడు దివంగత నేత వైఎస్ ఆర్ అయితే ఈనాడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డిని అటువంటి ముఖ్యమంత్రి దొరకడం మనందరి అదృష్టమని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్‌సి, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన నక్కపల్లి సచివాలయం 5లో సర్పంచ్ నేతల జయరత్నకుమారి అధ్యక్షతన కార్యదర్శి, పివిపి రాజశేఖర్ ముందుగా జగనన్న సురక్షకు సంబంధించిన ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు పట్టణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, వార్డు సభ్యులు, ఉపాధ్యక్షులు వీసం రాజు, అల్లాడ కొండబాబు, గొడుగుల బంగారాజు, కొల్నాటి నానాజీ, కర్రి బాబ్జీ, సురేష్, కొల్నాటి దుర్గాప్రసాదులతో పాటు మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ కొల్నాటి తాతాజీ, వీసం సురేష్, దేవవరపు సత్తియ్య, ముద్దా శ్రీను, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన దృష్టికి కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు లేకుండా చాలా మంది నిరుపేదలు ఉండిపోయారని స్థలాలు ఇచ్చేందుకు స్థలం ఉందని మీ ఆమోదంతో ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అర్హత కలిగిన వారికి రామకృష్ణ



ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. తహశీల్దార్ ఎమ్మెల్యే అర్హులైన వారి వివరాలు సేకరించామని ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని ప్రాంతాల్లో ఉన్న వారికి పథకాలు అందించాలనే ఏకైక ధ్యేయంతో ముందుకు పోతున్నారని అందులో భాగమే ఉచితంగా ధృవపత్రాలు పంపిణీ అని అన్నారు. 30 సం.ల పాటు జగనన్న కు తిరుగులేదని, ఆ విధంగా ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఆసైన్డ్ భూములను పూర్తిస్థాయిలో హక్కు కల్పించే అద్భుత కల్పించడం ఊహించని పరిణామమన్నారు. ప్రతి సచివాలయంలో అన్ని కార్యాలయాలు ఉండాలి, సేవలందించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నాన్నారు. ఈ మేరకు తహశీల్దార్ అంబేద్కర్, ఇవో ఆర్డి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, వీసం రామకృష్ణ చేతుల మీదుగా ధృవ పత్రాలను దరఖాస్తు చేసుకున్నవారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో - ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, డిసిసిబి మాజీ ఉపాధ్యక్షులు యలమంచిలి మణిరాజు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు పొడగల పాపారావు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు జనపరెడ్డి శేషారత్నం, సీనియర్ పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవింద, మనబాల తాతారావు, మండల స్థాయి అధికారులు కృష్ణ రాజులతో పాటు పలు విభాగాలకు చెందిన వారితో పాటు సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఏగిరెడ్డి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన బేబీనాయన



తెర్లాం, జూలై 17 ప్రభాతవార్త

ఉద్దవోలు గ్రామంలో సోమవారం స్వర్గస్తులైన ఏగిరెడ్డి కృష్ణ మాస్టార్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన శనివారం నాడు కొత్తపేట గ్రామం వచ్చి ఆ కుటుంబీకులను పరామర్శించి వారి ఓదారుస్తూ మేమంతా మీకు అండగా ఉంటామని వారికి ధైర్యాన్ని చెప్పడం జరిగింది. తదుపరి గ్రామంలో ప్రజలందరినీ కలిసి ఇటువంటి దుర్మర్గమైనటువంటి చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఆయన ప్రాణాలు తీసిన వారిని శిక్షపడేలా ప్రభుత్వం చేయాలని మా ద్వారా మేము ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తెలియజేస్తూ, ఈ దుశ్చర్యపై ప్రజలందరూ కూడా సమయమనం పాటించి శాంతియుతంగా ఉంటూ ఎవరూ కూడా ఏ అఘాయిత్యానికి పాల్పడకుండా ఎవరికి ఏ ఇబ్బందులు కలగజయకుండా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ మాస్టర్ కుటుంబానికి అన్ని విధాల న్యాయం చేసే విధంగా మేము మీకందరికీ అండగా ఉంటామని తెలియపరుస్తూ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఉన్నారు.

# వికసించిన బ్రహ్మ కమలం పుష్పం



పార్వతీపురం, జూలై 17 ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీశ్రీ త్రినాధస్వామి దేవస్థానంలో రాత్రి 9గంటల సమయంలో బ్రహ్మకమలం పుష్పం వికసించింది. దీంతో పరిసర ప్రాంతమంతా సువాసన వెదజల్లింది. దేవస్థానం అర్చకులు మాట్లాడుతూ మూడేళ్ళ కిందట బ్రహ్మకమలం మొక్కను నాటామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆ పుష్పం ఎప్పుడు వికసిస్తుందా.. అని ఎదురుచూశాం. చివరకు పవిత్రమైన బ్రహ్మకమలం పుష్పం ఆలయ ప్రాంగణం వికసించడంతో పుష్పంను దర్శనం చేసుకుంటే మన జీవితాలు కూడా బ్రహ్మ కమలం పుష్పంలా వికసిస్తుందని ఆలయ అర్చకులు పద్మనాభ మహాపాత్రో తెలిపారు.

# అభివృద్ధి పనులపై నియోజకవర్గ స్థాయి సమీక్షలు



విజయనగరం, జూలై 17 ప్రభాతవార్త

జిల్లాలో చేపట్టిన ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసేందుకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షతన అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న పనులపై సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రదాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలో జూలై 22 నుంచి నియోజకవర్గస్థాయి సమీక్షలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు షెడ్యూల్ ఖరారు చేసినట్టు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. దీని ప్రకారం జూలై 22న విజయనగరం, ఆగస్టు 5న రాజాం, 19 బొబ్బిలి, 26న గజపతినగరం నియోజవర్గాల సమీక్షలు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ నెలలో 16న ఎస్.కోట, 23న చీపురుపల్లి, సాలూరు, మెంటాడ మండలాలక, 30 నెల్లిమర్ల నియోజకవర్గం సమీక్షలు జరుగుతాయన్నారు. ఆయా రోజుల్లో 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఈ సమావేశాలు జరుగాయని పేర్కొన్నారు. వ్యవసాయం, నీటిపారుదల నిర్మాణంలోని సాగునీటి ప్రాజెక్టులు, వైద్య ఆరోగ్య, విద్యాశాఖలో నాడు-నేడు పనులు, ఫ్యామిలీ డాక్టరేట్ విదానం, గృహ నిర్మాణం ఉపాధి నిధులతో కన్వర్జన్షన్ పనులు, గడపగడపకు మన ప్రభుత్వం, ఆయా నియోజవకర్గాలోని ఇతర సమస్యలపై ఈ సమావేశాల్లో సమీక్షిస్తారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా అధికారులు, నియోజకవర్గస్థాయి అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొంటారు.

# పిటిషనర్ల సంతృప్తి లక్ష్యంగా ఆర్జీలు పరిష్కారం

విజయనగరం, జూలై 17 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాంలో వచ్చిన ఏదైనా అంశంపై వచ్చిన వినతిని ఆయా ప్రభుత్వశాఖలు పరిష్కరించిన తరువాత ఆ విషయాన్ని వినతిని అందజేసిన పిటిషనర్‌కు సంబందిత శాఖాధికారులు స్వయంగా కలిసి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సంబందిత వినతి సంతృప్తికరంగా పరిష్కారమైనట్లు ఆయా వినతిదారుల నుంచి ఆమోదం పొందాలన్నారు. జిల్లా ఆర్జీదారుల వినతుల పరిష్కారంలో సంతృప్తి స్థాయి ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్ల కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్డీఓ ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్‌లు పద్మలత, సూర్యనారాయణ, సుందర్శనదొర తదితరులు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర ్బంగా గత వారం రోజుల్లో సంతృప్తికర స్థాయిలో పరిష్కారం కాని వినతులపై జిల్లా కలెక్టర్ సంబందిత శాఖల అధికారులతో సమీక్షించారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు ఆయా సమస్యలు పరిష్కారం చేసినట్లు చూపిస్తున్నప్పటికీ వినతిదారుల నుంచి సంతృప్తి వ్యక్తం కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన వినతులు ఎక్కువగా ఉంటాయని, దీనిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ, గృహనిర్మాణ, ప్రజారవాణా, పంచాయతీరాజ్, పోలీస్,రోడ్లు భవనాలు, గ్రామీణ నీటి సరఫరా, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖలతో పాటు వాలంటీర్ల పనితీరుపై వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి కలెక్టర్ సమీక్షించారు.

**జగనన్నకు చెబుదాంకు 259 వినతులు**



కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమానికి వివిధ వర్గాల ప్రజల నుంచి 161 వినతులు అందాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి అత్యధికంగా 161, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 38, గృహ నిర్మాణ సంస్థకు 23, పంచాయతీరాజ్ శాఖకు పది, డిఆర్‌డిఎకు 9, మున్సిపల్ శాఖకు 7, వైద్య ఆరోగ్యశాఖకు 6,ఆసుపత్రుల విభాగానికి 3, ఇపిడిసిఎల్‌కు రెండు, అందాయి.

# పలు గ్రామాల్లో మందకొండిగా పారిశుద్ధ్య పనులు

## పట్టించుకోని అధికారులు

లక్కవరపుకోట, జూలై 17 ప్రభాతవార్త

వర్షకాలం సమీపించి అప్పుడప్పుడు వర్షాలు పడటం ప్రారంభమైనా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు కొన్ని గ్రామాలలో మందకొడిగా సాగుతూనే ఉన్నాయి. సాధారణ సమయాలలో కంటే వర్షకాలంలో దోమలు, ఈగలతో పాటు బ్యాక్టీరియా వైరస్ వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటప్పుడు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించాల్సి అవసరం ఉంది. అయినా గ్రామాలలో అలా చేయడం లేదు. ఎప్పుడు చేస్తున్నట్లే అప్పుడప్పుడు పనులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు. కిత్తన్నపేట గ్రామంలో మురుగు కాల్వల నిర్వహణ అధ్వాన్నంగా ఉంది. అలాగే కొట్యాడ గ్రామంలో చెత్త ఎక్కడికక్కడ దర్శనమిస్తుంది. ఇలా చాలా గ్రామాలలో చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రాలు అలంకార ప్రాయంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. చెత్త సేకరణ మురుగు కాల్వల నిర్వహణ సక్రమంగా జరుగక పోవడానికి కారణం అధికారుల పర్యవేక్షణ లేక పోవడమే కారణంగా కనిపిస్తుంది. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యం పాలు కావడం ఖాయం.ఇప్పటికైనా అధికారులు, నాయకులు పారిశుద్ధ్యం పట్ల శ్రద్ద పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మున్సిపల్ ఆప్కాస సిబ్బంది పర్మినెంట్ చేయాలి




సాలూరు, జూలై 17 ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని వాటిని వెంటనే పరిష్కరించాలని పట్టణ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సందర్బంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంటు చేయాలని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అలాగే సిపిఎస్ రద్దు చేయాలని క్లాప్ డ్రైవర్లకు 18,500గా జీతం పెంచాలని కోరారు. ఈనెల 20,21 తేదీల్లో మున్సిపల్ ఆఫీస్ వద్ద రిలే నిరాహారదీక్ష చేపడతామని ఇంకా 27వతేదీన కార్యాలయం ముట్టడి చేస్తామన్నారు. అంతేకాకుండా ఆగస్టు 7న కలెక్టరేట్ల ముట్టడి అలాగే 15వ తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అందరూ పాల్గొని జయం ప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ నాయకులు టి.రాముడు, టి.శంకరరావు, శ్రీను, టి.రవి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షకు అనుహ్యాస్పందన

## ఎమ్మెల్యే శ్రీనివాసరావు



వేపాడ, జూలై 17 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అనుహ్య స్పందన వస్తోందని ఎస్.కోట ఎమ్మెల్యే శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సోమవారం వేపాడ మండలంలోని బల్లంకి, బానాది గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ప్రజలే చెప్పడం ఎంతైనా హర్షణీయమని అన్నారు. అలాగే గత ప్రభుత్వాల హయాంలో ఎంతో ఖర్చుతో కూడుకున్న ధృవపత్రాలు కూడా నేడు ఉచితంగా ప్రజలు పొందుతున్నారని ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి అభినందనీయుడని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ పట్టం కట్టాలని ఆయన కోరారు. ఇకపై మండలస్థాయిలో సురక్ష జరగాల్సిన గ్రామాల ప్రజలు కూడా వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బల్లంకి ప్రాంతంలో నాటుసారా తయారీ జరుగుతుందని, చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయగా అక్కడే ఉన్న వల్లంపూడి ఎస్.ఐ కోనేటి రాజేష్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సచివాలయ పరిధిలోని లబ్దిదారులకు మంజూరైన ధృవపత్రాలను ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి ఛైర్మన్ మూకల కస్తూరి, జడ్పీటీసీ శానపతి అప్పారావు, మండల పార్టీ అధ్యఓఉడు ముమ్ములూరి జగన్నాథం, జెసిఎస్ మండల ఇన్‌చార్జి భోజంకి శ్రీను, బల్లంకి సర్పంచ్ బల్లంకి లక్ష్మి, బానాది సర్పంచ్ కర్రి యశోద, ఎంపిటిసి గొంప తులసి, అరిగిపాలెం ఎంపిటిసి టి.వి.రమణ, సచివాలయ కన్వీనర్లు, వైసిపి నాయకులు, వాలంటీర్లు, గృహసారధులు, సచివాలయం సిబ్బంది ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరఘట్టం సమితి యూనిట్ అధ్యక్షునిగా నాగభూషణరావు




వీరఘట్టం, జూలై 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల వీరఘట్టం సమితి యూనిట్ అధ్యక్షునిగా వీరఘట్టం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మజ్జి నాగభూషణరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ఈయనను ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే ఉపాధ్యక్షునిగా ఎ.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.త్రినాధరావు, సంయుక్త కార్యదర్శిగా జి.సత్యన్నారాయణ, కోశాధికారిగా కె.రామ్మోహన్, 1వ జిల్లా కౌన్సిలరగ్‌గా వై.వెంకటరమణ, 2వ జిల్లా కౌన్సిలర్‌గా డి.కిషోర్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వై.వి.సూరపునాయుడు, సతివాడ సత్యన్నారాయణలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరికీ ఉద్యోగులందరూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన వైకాపా ప్రభుత్వం

## మాజీ మంత్రి కొండ్రు



రాజాం, జూలై 17 ప్రభాతవార్త

రాజాం మండలం శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి రాజాం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మురళీమోహన్ అధ్యక్షతన రేగిడి, సంతకవిటి, వంగర, మండల క్లస్టర్ ఇన్‌చార్జిలకు, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు, బూత్ ఇన్‌చార్జ్‌లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, వివిధ అనుబంధ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఐటిడిపి, ఆర్టీఎస్, మన టీడీపీ బూట్ టెలిగ్రామ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా పార్టీని మరింత బలోపేతం చేయడానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కొండ్రు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. వైసీపీ నాయకులు విశాఖపట్నంలో అడ్డుగోలుగ కోట్ల రూపాయలు విలువ చేసే భూములను దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఉదాహరణకు శనివారం కృష్ణమూర్తి అనే ఉపాధ్యాయుడును నడిరోడ్డుపై హత్య చేశారని గుర్తు చేశారు. నాలుగేళ్లలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో నిరుద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కోసం మినీ మేనిఫెస్టోలో మహిళలకు మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాల నుంచి 58 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయలు, జిల్లాలో ఆడపడుచులు తన పనులకు వెళ్లడం కోసం ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వాళ్లందరికీ సంవత్సరానికి 15000 రూపాయలు, ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మంచి రోజులు రావాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించవల్సిన బాధ్యత కార్యకర్తలపై, నాయకులపై ఉందని తెలియజేశారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



రేగిడి, జూలై 17 ప్రభాతవార్త

మండలం బొడ్డవలస గ్రామ సమీపంలో గల తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో గ్రామానికి చేరుకుని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 33840 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌తో పాటు కానిస్టేబుల్ శివ, సిబ్బంది ఉన్నారు.

# స్త్రీలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

దత్తిరాజేరు, జూలై 17 ప్రభాతవార్త

స్త్రీలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి బుద్ధులు నేర్చుకోవాలని అప్పుడే మంచి స్థాయికి చేరుతామని మనల్ని సమాజం గుర్తిస్తాదని తాత్కాలిక సూపర్‌వైజర్ అపర్ణ రాణి అన్నారు. మండలంలోని రాజుల రామచంద్రపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో రికార్డులు,స్టాకులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిశోర్ బాలికలకు సఖీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని చదువులు బాగా చదవి, విద్యలో పోటీతత్వం ఏర్పడినప్పుడు ఆనుకున్న గమ్యానికి చేరుతామన్నారు. వ్యసనానికి దూరంగా ఉండాలని మంచి బుద్దిని అలవరుచుకోవాలని సమాజానికి మనం గుర్తింపు ఉండాలంటే ఏదో ఒకటి సాధించాలని అప్పుడే సమాజం మనల్ని గుర్తిస్తాదన్నారు. కౌమారదశలో సాధారణంగా వచ్చే పౌష్టిక లోప వ్యాధి దీనిని హిమోగ్లోబిన్ తక్కువ ఉండటానికి గుర్తిస్తారు. మనశరీరానికి ఇనుం అత్యంత అవసరమైన దాతు రక్తంలో ఉండే హిమోగ్లోబిన్ తయారీకి ఇనుము ఉపయోగపడుతుందని హిమోగ్లోబిన్ మనం పీల్చే గాలిలోని ప్రాణవాయువును శరీరంలోకి ప్రతి కణానికి చేరవేస్తుందని శరీరంలోని ఏ భాగం పని చేయాలన్న ఆక్సిజన్ చాలా అవసరం స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం అంగన్వాడీ వర్కర్లు కిశోర్ బాలికలు పాల్గొన్నారు.

# పొలాలకు దారి కల్పించడంలో అధికారులు స్పందించాలి



మెంటాడ, జూలై 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మెంటాడలో జాతీయ ఆరు రహదారులు నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి నిర్మాణం చేపట్టాలని వీటికి విరుద్ధంగా జాతీయ రహదారి నిర్మాణాలు చేపట్టడంపై రైతులంతా ముక్తకంఠంతో రహదారిపై శనివారం బైఠాయించి నిరసన తెలియజేశారు. పనులు కోసం మెటీరియల్ తీసుకెళ్ళాల్సిన వాహనాలను వెళ్లనీయకుండా రైతులు రోడ్డుపై దర్నా చేపట్టారు. దీంతో రైతులు తమకు రావాల్సిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని, అతి చౌకధరలో రైతుల నుంచి దౌర్జన్యం రీతిలో భూములు తీసుకోవడం జరిగిందని జాతీయ రహదారి అధికారుల వద్ద రైతులు మొరపెట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా భూములకు నష్టపరిమారం చెల్లించి రైతులకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రీన్‌పీల్డ్ రహదారి, రింగ్‌రోడ్డు నిర్మాణం కోసం సుమారు 180 ఎకరాలు నష్టపోవడం జరిగిందని, మిగతా భూములకు రహదారి కల్పన కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీని విషయంలో జాతీయ రహదారుల అధికారులు దర్నా చేపట్టిన సంఘటన స్థలానికి చేరుకుని రైతులను బుజ్జిగించే పనిలో నిమగ్నమయ్యారు. రైతులు మాత్రం లిఖిత పూర్వకంగా హామీ ఇస్తే మీరు పనులు చేపట్టాలని కోరారు.మిగిలి ఉన్న బూములకు రహదారి కల్పన కల్పించే వరకూ పోరాటం ఆగదని రైతులు డిమాండ్ చేశారు. అంతవరకు రోడ్డు పనులు నిలుపదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేసి మీ పనులు చేపట్టడం మంచిదని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెంటాడ గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు, మాజీ ఎంపిటిసి మండల తిరుపతిరావు, పతివాడ విశ్వేశ్వరరావు, పసుపురెడ్డి గోవింద, సత్యనారాయణ పాండ్రంగి సత్యనారాయణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# 21న పార్వతీపురంలో మెగాజాబ్ మేళా



పార్వతీపురం, జూలై 17 ప్రభాతవార్త

మెగాజాబ్‌మేళా ఈ నెల 21వతేదీన నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు తెలిపారు. జాబ్‌మేళా పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పార్వతీపురంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాబ్ మేళాకు 19 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమో,డిగ్రీ, పిజి, బి.టెక్, ఎంబీఎ చదివిన అభ్యర్థులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 6305110947, 7993795796 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# జనసేన సత్తిబాబుకు ఇన్‌చార్జ్ పదవి ఇవ్వాలి



శృంగవరపుకోట, జూలై 17 ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ (సత్తిబాబు)కు ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జిగా పదవిని ఇవ్వాలని నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణులు నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఒబ్బిన సత్తిబాబు నియోజకవర్గంలో జనసేనపార్టీ పటిష్టత, బలోపేతం కోసం తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో అనేక పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించి వేలాది మంది జనసైనికులను పార్టీలో చేర్పించి వబ్బిన సత్తిబాబు ఒక నాయకుడుగా ఎదిగారు. అయినప్పటికీ పార్టీకి సత్తిబాబు కృషి చేస్తున్నారు తప్పా పార్టీలో ఎటువంటి పదవులను ఆశించలేదు. నియోజకవర్గ నుంచి జనసేన పార్టీకి ఎవరికి ఎటువంటి పదవులు లభించలేదు. అయినప్పటికీ ప్రతి ఒక్కరూ పార్టీ అధినేత పవన్ కల్యాణ సిద్దాంతాలను అభిమానాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో జనసైనికులు ఇప్పటివరకు పార్టీ కోసం ఆహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. ఇక ప్రస్తుతం వబ్బిన సత్తిబాబు పేరు తెరపైకి వచ్చింది. నియోపజకవర్గ ఇన్‌చార్జిగా నియమించాలని నియోజకవర్గ పార్టీ శ్రేణులు నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి నియోజకవర్గ పార్టీ శ్రేణుల నుంచి వస్తున్న అభిప్రాయాలను పార్టీ అదిష్టానం దృష్టిలో ఉంచుకుని పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న వబ్బి సత్యనారాయణకు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిగా పదవిని కట్టబెడుతుందో లేదో వేచి చూడాల్సిందే.

# జన నీరాజనాలతో మాధవికి స్వాగతం



భోగాపురం, జూలై 17 ప్రభాతవార్త

మండలంలోని పూతికపేట గ్రామంలో జనసేన పార్టీ పూతికపేట గ్రామంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి లోకంమాదవి ఆధ్వర్యంలో ఇంటింటికి జనసేన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పూతికపేట గ్రామస్తులు మాదవి జన జననీరాజనాలతో స్వాగతించారు. మాదవి గడపగడపకు తిరుగుతూ గతంలో రెండు ప్రభుత్వాలకి మద్దతు తెలియజేశారని, ఇప్పటికి నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అని, ప్రజల బతుకుల్లోమార్పు రావాలంటే పారిశ్రామికంగా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో జనసేన ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పతివాడ శ్రీనివాసరావు,పతివాడ సువర్ణ, శీల ప్రసాద్, యడ్ల పండు, శీర శ్రీనివాసరావు,యడ్ల వెంకటేష్, కొత్తూరుశ్రీనివాసరావు, గోవింద్, రామునాయుడు, సువ్వాడ రమణ,రేవల్ల రమణ జనసేన కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు

## మేయర్ విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, జూలై 17 ప్రభాతవార్త

అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని నాల్గవ డివిజన్‌లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం ఎంతో విశిష్టమైందన్నారు. ప్రజల ముగింటికే వెళ్ళి ప్రభుత్వ పాలనను అడిగి తెలుసుకునే తీరు ఆదర్శప్రాయమన్నారు. స్థానిక కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ డివిజన్‌లో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి అనుహ్య స్పందన లభిస్తుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అప్పలరాజును కలిసిన కార్పొరేటర్



విజయనగరం కార్పొరేషన్, జూలై 17 ప్రభాతవార్త

రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును 39వ డివిజన్ కార్పొరేటర్ వింత ప్రభాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.నగరంలో అదిత్య నగర్‌లో తన స్నేహితుడు ఇంటికి మంత్రి అప్పలరాజు వచ్చిన విషయాన్ని తెలుసుకున్న ప్రభాకర్‌రెడ్డి ఆయనను కలిశారు. కొద్దిసేపు మంత్రితో ప్రభాకర్ రెడ్డి ముచ్చటించారు.

# స్త్రీనిధి రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



గరుగుబిల్లి, జూలై 17 ప్రభాతవార్త

స్త్రీనిధి రుణాలతో మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీనిధి ఏరియా మేనేజర్ టి.చంద్రమౌళి అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో సోమవారం మండల వైఎస్సార్ క్రాంతి పదం కార్యాలయ సిబ్బందితో పాటు మండల గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో స్త్రీనిధి రుణాలకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరుగుబిల్లి మండలానికి సంబంధించి ఉన్నతాధికారులు ఆరు కోట్ల రూపాయలు మేర స్త్రీనిధి రుణాలు పంపిణీకి లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని ఈ లక్ష్యాన్ని అధిగమించేందుకు మండల వైఎస్సార్‌క్రాంతి పథం సిబ్బంది అవసరమైన చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర పెదిరెడ్ల అప్పలనాయుడుకు సూచించారు. ఇంతవరకు మూడు కోట్ల రూపాయలు మేర మహిళా సంఘాల స్యులకు మంజూరు చేయడం జరిగిందని మిగిలిన మూడు కోట్ల రూపాయలు వచ్చే ఏడాది మార్చిలోగా పంపిణీ చేయాల్సి ఉందని ఈ సందర్భంగా సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. గతంలో ఒక మహిళ సంఘం సభ్యురాలికి యాభై వేల రూపాయలు మేర స్త్రీనిధి రుణాలు మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం లక్ష రూపాయులు వరకు రుణం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తిరిగి సకాలంలో చెల్లించాలని కోరారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మరికొంత మంది సభ్యులకు రుణాలను ఇచ్చేందుకు వీలుంటుందని తెలిపారు.ఈసమావేశంలో మండల వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు, ఆఫీస్ సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వతాతలకు నేత్రశస్త్ర చికిత్సల కోసం తరలింపు



కురుపాం, జూలై 17 ప్రభాతవార్త

అవ్వ తాతాలకు నేత్ర చికిత్సలకు తరలించారు. సోమవారం కురుపాం ఆసుపత్రి నుంచి 40 మందిని తరలించారు. రాష్ట్రంలో జరుగుతున్న వైఎస్సార్ అవ్వతాత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల పరిధిలో ఉన్న గతంలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ అవ్వతాత కంటి వెలుగు వైద్య శిబిరంలో ఇప్పటి వరకు నిర్వహించిన నేత్ర పరీక్షలలో కేటారాక్ట్ (అంతర కుసుము) బేరిజియం (కొయ్యకండ) ఉన్న వారిని గుర్తించారు. వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు కోసం కురుపాం సామాజిక ఆరోగ్యకేంద్రం నుంచి ఎన్టీఆర్ కంటి ఆసపత్రి తగరపువలసకి 40 మందిని సోమవారం తరలించి రేపు శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డాక్టర్ నగేష్‌రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్లజోళ్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. డాక్టర్ వై.ఎస్.ఆర్ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా మాలాంటి అవ్వతాతలకు కంటి చూపును తెప్పించే బాధ్యతగా తీసుకుని మాకు దగ్గరుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటివైద్య సహాయకులు శైలజ, రోజా, మల్లిక, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే ప్రజల భవిష్యత్ గ్యారంటీ

### కరణం శివరామకృష్ణ



గజపతినగరం, జూలై 17 ప్రభాతవార్త

ప్రజల భవిష్యత్‌కు టీడీపీ పాలనతోనే గ్యారంటీ ఉంటుందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని సాలిపేట గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్ళి తమ పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. స్థానిక ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. రాష్టంలో ఆరాచక పాలనకు చరమగీతం పాడాలన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమలో టీడీపీ నాయకులు లంక చిన్నంనాయుడు, మిత్తిరెడ్డి వెంకటరమణ, కర్రి సత్యనారాయణ, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి జీతాలు చెల్లించాలి



పార్వతీపురం రూరల్, జూలై 17 ప్రభాతవార్త

గ్రామీణ పారిశుద్ధ్య కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శిపై మన్మధరావు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ, గొర్లె వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ పథకంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నేటికీ 16 నెలలు జీతాలు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్ల జీతాలు చెల్లించే బాధ్యతను పంచాయతీలకు అప్పగించి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకునే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. 15 రోజుల్లో పంచాయతీలకు నిధులు మంజ కానున్నాయని ఆ నిధుల నుంచి మొదటి ప్రాధాన్యత పంచాయతీ ప్రార్థి కార్మికులకు కాయి వేతనాన్ని పూర్తిస్థాయిలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్స్ యూనియన్ నాయకులు వెంకటనాయుడు, గౌరి, పకీరు, వైదయ్య, సుజాత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏగిరెడ్డి హత్యకేసులో పరారీలో ఉన్న నిందితుడు గణపతి అరెస్ట్

### డీఎస్పీ చక్రవర్తి



రాజాం, జూలై 17 ప్రభాతవార్త

రాజాం మండలం కొత్తపేట గ్రామం వద్ద జూలై 15న జరిగిన ఏగిరెడ్డి కృష్ణ హత్యకేసులో పరారీలో ఉన్న నిందితుడు మరడాన గణపతి (ఎ5)ను సోమవారం అరెస్ట్ చేసినట్లు విజయనగరం డీఎస్పీ చక్రవర్తి తెలిపారు. పరారిలో నిందితుడు గణపతి 17వ తేదీ సోమవారం నాడు రాజాం వచ్చాడని పక్కా సమాచారం రావడంతో రాజాం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రవికుమార్, ఎస్సై రవికిరణ్, ఇతర పోలీస్ సిబ్బంది సహకారంతో పట్టుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరడాన రామస్వామి కుటుంబం గతంలో ఉద్దవోలు గ్రామంలో చేసిన కాంట్రాక్ట్ పనులకు బిల్లులు మంజూరు కాకుండా అడ్డు పడడంతో సుమారు 2 కోట్ల రూపాయలు అప్పులు పాలైనట్లు చేసి తనను ఆర్థికంగా నష్టపర్చిన ఏగిరెడ్డి కృష్ణను ప్రణాళిక ప్రకారం హత్య చేసినట్లుగా విచారణలో నిందితుడు మరడాన గణపతి అంగీకరించాడని డీఎస్పీ చక్రవర్తి పత్రిక సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో చీపురుపల్లి డీఎస్పీ చక్రవర్తి, రాజాం టౌన్ సిఐ కె.రవికుమార్, ఎస్సై రవికిరణ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెకెసి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సంతకవిటి, జూలై 17 ప్రభాతవార్త

మండలంలో నిర్వహిస్తున్న జెకెసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయ సిబ్బందిని స్థానిక ఎంపీడీఓ రవికుమార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్షతో పాటు జెకెసి గడపగడపకు వైఎస్సార్ పథకాలను పెద్దఎత్తున తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. అలాగే తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు జగనన్న కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. జెకెసి కార్యక్రమాన్ని కూడా నిర్విరామంగా నిర్వహించడంతో పాటు జగన్న సురక్ష కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులకు వ్యతిరేకత ఎదురవుతుండడంతో. సర్టిఫికేట్లు జారీ చేయడానికి ఇటువంటి పథకాలు పెడుతున్నారా మాకు ఇచ్చేది ఏమిటి అంటూ ప్రజలను నిలదీస్తున్నారు.

## లింగాలవలసలో లోక కళ్యాణార్థం రుద్రాభిషేకం





రేగిడి, జూలై 17 ప్రభాతవార్త

మండలం లింగాలవలస గ్రామంలో గల శ్రీఉమాబిలింగ లింగేశ్వరస్వామి శివాలయంలో ఆలయ అర్చకులు బి.కామేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కర్కాటక సంక్రమణ అమావాస్య పర్వదినం సందర్భంగా లోకకళ్యాణార్థం రుద్రాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాముల నాలుగు గంటల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కామేశ్వరరావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కర్కాటక సంక్రమణ అమావాస్య పర్వదినం సందర్భంగా లోకకళ్యాణం నమక, చమక, పారాయణ అనంతరం పంచ సూక్త విధానంగా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రుద్రాభిషేక కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తోకలవలస, చిన్న లింగాలవలస, వావిలవలస తదితర చుట్టుప్రక్కల గ్రామస్తుల భక్తులు, లింగాలవలస గ్రామ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రమ్మను పరామర్శించిన కోళ్ల లలికుమారి



శృంగవరపుకోట, జూలై 17 ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర గ్రామానికి చెందిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్.కోట మండల పార్టీ ప్రచార కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌చార్జి ఇందుకూరి శ్రీనివాసురాజు తల్లి ఇందుకూరి సావిత్రమ్మ గతకొద్ది రోజుల అనారోగ్యంతో బాధపడుతూ, వారి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలికుమారి సోమవారం వారి నివాసానికి వెళ్ళి పరామర్శించి, స్వయంగా ఆమె ఆరోగ్యపరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వారికి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. అదేవిధంగా మీకు ఎల్లప్పుడూ ఎటువంటి ఇబ్బంది ఉన్న టీడీపీ పార్టీ ఆదుకుని, అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు.

## నడకతోనే ఆరోగ్యం : వాకర్స్‌క్లబ్ గవర్నర్ కర్రోతు సత్యం



విజయనగరం టౌన్, జూలై 17 ప్రభాతవార్త

నడకతోనే ఆరోగ్యం సాధ్యమని వాకర్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ -102 గవర్నర్ సత్యం పేర్కొన్నారు. సోమవారం ఉదయం తోష్నివాల్ వాకర్స్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరగిన నడక పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని, నడక విశిష్టతను వివరించారు. నడక పోటీలను తోష్నివాలా వాకర్స్‌క్లబ్ ఉపాధ్యఓఉడు అల్లంకి బసవమూర్తి, వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఈపు విజయకుమార్, నిర్వహించారు. ఈ పోటీలలో 70 ఏళ్లకు పైబడి వారి గ్రూపులో మొదటి మూడు స్థానాలను ఎస్ అంజిబాబు, కె.ఎర్నాయుడు, ఎస్.ఎస్.నాయుడు సాధించారు. 60 ఏళ్ళ వయస్సు నుంచి 70 ఏళ్ళ వయస్సులోపు కేటగిరిలో మొదటి మూడుస్థానాలను టీ చిన్నారావు, పి.కృష్ణారావు, డి.శ్రీరామమూర్తి సాధించారు. 60 ఏళ్ళ లోపు కేటగిరిలో మొదటి రెండు స్థానాలను పుష్ప విశ్వనాథ్, బి.కోటేశ్వరరావు సాధించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సన్యాసిరాజు తదతరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువుగా సీతారామకల్యాణం



విజయనగరం టౌన్, జూలై 17 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీ మద్రామాయణ ప్రాంగనం శ్రీరామనారాయణంలో సీతారాములకు కల్యాణం పండువుగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారాములకు స్నపనం, పంచామృతాభిషేకాలు గావించారు. అనంతరం వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కల్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజపల్లి దంపతులు, అచ్యుతాపురం కామకోటి శుక్లయుజర్వేదం వేదపాఠశాల ఇన్‌చార్జి లక్ష్మి, కన్నతల్లి, వెంకట కృష్ణ సంపత్, వేద పాఠశాల విద్యార్థులు,వెంకటపతిరాజు, అప్పలరాజు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సోషల్ ఆడిట్



కురుపాం, జూలై 17 ప్రభాతవార్త

కురుపాం మండలంలో మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో ఈ ఏడాది ఖర్చు చేసిన నిధులపై సోషల్ ఆడిట్ జరిగింది. సోమవారం కురుపాం మండలపరిషత్ కార్యాలయంలో 2022-23 సంవత్సరంలో జరిగిన 2,274 పనులను పరిశీలించి గ్రామాల్లో సోషల్ ఆడట్ నిర్వహించారు. ఆర్థిక సంవత్సరంలో మొత్తం 14,73,55,508 రూపాయలు ఖర్చు చేయగా అందులో వెజిన్ నిమిత్తం 11,77,03,875 రూపాయలు, మెటీరియల్ నిమిత్తం 2,96,51,663 రూపాయలు ఖర్చు చేశారు. ఇందులో పలువురు వాలంటీర్లు పనులు చేసే నిమిత్తం డ్రా చేసిన నిధులకుపనులకు తేడా కనిపించింది. సోషల్ ఆడిట్‌లో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, వైస్ ఎంపిపి అన్నాజీరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు నిషార్ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రరావు, ఎపిడిలు సురేష్ నాయుడు, జి.శ్రీహరి, ఎపిఒ పి.బాలాజీ అంబులెన్స్ మెన్ సన్యాసిరాజు, ఎంపిడిఒ శివరమప్ప ఎస్సార్స్‌లు తిరుపతిరావు, గోవింద్, మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పేరుకే ఉచిత సరుకులు అంతంత మాత్రంగా సరఫరా పెదివి విరుస్తున్న పేదలు



లక్కవరపుకోట, జూలై 17 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీలో సబ్సిడీపై ఇవ్వాల్సిన సరుకులు సక్రమంగా ఇవ్వకుండా ఒక్కో నెల ఒక్కో వస్తువులు ఇవ్వకపోవటం అడిగితే డీలర్స్ ఎండియు ఆపరేటర్లు ప్రభుత్వం సరఫరా చేయలేదని, చెబుతూ చేతులు ఎత్తేయడంతో ఒక్క బియ్యం తప్ప మిగిలిన పప్పు, చక్కెర ప్రతి నెల ఇవ్వకపోవడంతో కార్డుదారులు పౌరసరఫరాల శాఖ తీరుపై పెదవి విరుస్తున్నారు. అధికారంలోకి వస్తే మీకు తక్కువ ధరకే పప్పు బియ్యం వంట నూనె చక్కెర ఇతర వస్తువులు రేషన్‌షాప్ ద్వారా అందిస్తామని ఎన్నికల ముందు అన్ని ప్రభుత్వాలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వస్తున్నాయని వచ్చాక కొన్నాళ్ళు చేస్తుంటారు అలాగే వైసీపి ప్రభుత్వం కూడా రేషన్‌షాప్ ద్వారా కార్డు దారులకు ఇస్తామన్న సరుకులు ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక నెల పప్పు ఇస్తే ఇంకో నెల పంచదార ఇవ్వరు ఒక్క బియ్యం తప్పితే ప్రతి నెల మిగిలిన వస్తువులు ఏవీ సరిగ్గా ఇవ్వడం లేదనేది కార్డుదారులు ఆరోపణ.ఎల్.కోట మండలంలో జూలై నెలకు సంబంధించి ఏ ఒక్క చోట కందిపప్పు ఇవ్వలేదు అడిగితే సరఫరా లేదని అధికారులు, ఎడిఎయూ ఆపరేటర్‌లు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు కేజీ 120 రూపాయలు ఉండటంతో పేద, మధ్య తరగతి ప్రజలు పప్పు దినుసులు లేక రేషన్‌షాప్ ద్వారా సరఫరా లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నెల ఇచ్చేవి మూడు సరుకులు అందులో కొందరికి ఇస్తారు మిగిలిన వారికి లేవంటున్నారు. అవి ఒక్క బియ్యం తప్పితే పప్పు పంచదార ప్రతి నెల సక్రమంగా ఇవ్వడం లేదనేది పెద్ద ఆరోపణ. మరి ప్రభుత్వం సరఫరా చేయడం లేదా లేక సరుకులు పక్కదారి పడుతున్నాయో అనే ప్రశ్నకు అధికారులే సమాధానం చెప్పాలి.

## సామాజిక తనిఖీ అనేది సామాన్య ప్రజలకు హక్కు



రామభద్రపురం, జూలై 17 ప్రభాతవార్త

మహాత్మగాంధీ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీంపైన సోమవారం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన ఈ తనిఖీలో మండలంలో ఉన్న ఇరవై రెండు సిమెంటు రౌండ్ సోషల్ ఆడిట్ ఈ నెల 6 నుంచి 16 వరకు జరిగింది. రికార్డింగ్ 2023 మార్చి 31 నమోదైంది. పంచాయతీలో నుంచి టెక్నికల్ అసిస్టెంట్లు రికార్డులతో హాజరై ముందు జరిగిన గ్రామ స్థాయి అధికారులు పర్యవేక్షణ జరిగింది. ప్రతి చోట కొన్ని పనుల్లో లోపాలు గుర్తించారు. జాబ్ కార్డులు తయారీ లక ఎం బుక్కులు సరిగా నిర్వహించకపోవడం కొన్ని పనులు నిర్వహించక లోపభూయిష్టంగా జరిగింది. తనిఖీ అధికారులు అందరూ రికార్డుల్లోనూ గ్రామస్థాయి పనుల్లోనూ సరిదిద్దామని హెచ్చరించి నివేదికను జిల్లా రాష్ట్రఅధికారులకు నివేదించడమైంది. ఈ తనిఖీఓల ఎస్.ఆర్.పి మాధవరావు, అచ్యుతరావు, క్లస్టర్ జనార్ధనరావు, ఎంపిడిఒ రమామణి, ప్రొసైడింగ్ అధికారి లక్ష్మణరావు, ఎపిఒ హరనాత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సమస్యలు పరిష్కారానికి కృషి



కోటబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో టెక్కలి నియోజకవర్గం యాదవ సంఘం నాయకులతో చర్చించారు. పలు సమస్యలను యాదవ సంఘ సభ్యులు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు ఇప్పిలి జగదీష్, గంగులు, తదితరులు ఉన్నారు.అలాగే టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా చేయాలి

### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, జూలై 17 ప్రభాతవార్త

ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా విచారణ కార్యక్రమాన్ని బిఎల్ఓలు పగడ్బందీగా చేయాలని నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు సూచించారు. జరజాపుపేటలోని సచివాలయంలో సోమవారం బిఎల్ఓలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి ఓటరుగా చేరే అవకాశాన్ని శత శాతం అమలుచేయాలని అన్నారు. బిఎల్ఓలు ఇంటింటికి తిరగడం ద్వారా కుటుంబంలోని సభ్యుల వివరాలను ఫార్మేట్‌లో నమోదు చేయాలని అన్నారు. అలాగే మృతుల వివరాలను జాబితాల నుంచి తొలగించాలని ఆయన సూచించారు. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 21 వరకు జరిగే ఈ కార్యక్రమం షెడ్యూల్ గురించి అన్ని రాజకీయ పక్షాల నాయకులు సమాచారం అందించి వారిని భాగస్వాములుగా చేయాలని రామారావు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించండి

### జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ



నెల్లిమర్ల, జూలై 17 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు బాల్యంలో బాగా చదువుకుని ఉన్నత స్థానంలో స్థిరపడాలని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలతో, జెసి మయూర్ అశోక్ సూచనలతో సోమవారం ఆయన మండల కేంద్రం నెల్లిమర్లలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు ,రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల పేదరిక విషవలయంలో చిక్కుకుంటున్నారని అన్నారు. అనారోగ్యంతో మరణాలు సంభవిస్తున్నాయని రామకృష్ణ వివరించారు. ప్రతి ఒక్కరు బాల్య వివాహాలను నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహాలు జరిగితే 112 నంబరుకు కాల్‌చేసి ఫిర్యాదు చేసినా, సమాచారం అందించినా అధికారులు, పోలీసులు స్పందిస్తారని అన్నారు. హెమోగ్లోబిన్ 12 శాతం కన్నా తక్కువగా ఉంటే రక్తహీనత ఉన్నట్లు గుర్తించాలని,ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నా బాల్యం చదువు కోసం... పెళ్లి కోసం కాదు ' అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమాదేవి, వీరమణి, అప్పలనర్సమ్మ, శాంత కుమారి ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## టిడిపి దళిత మహిళా నేతపై దుష్ప్రచారం తగదు

### ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజప్పన్న



నెల్లిమర్ల, జూలై 17 ప్రభాతవార్త

టిడిపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, మాజీ ఎంఎల్ఎ, దళిత నేత వంగలపూడి అనిత పై దుష్ప్రచారం తగదని ఆ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న అన్నారు. నెల్లిమర్లలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అనితపై ప్రసార మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలుచేస్తూ కించపరిచే విధంగా ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మహిళలకిచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. వైసిపి పాలనలో మహిళలకు గౌరవం లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. తప్పుడు ప్రచారం చేసిన వారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అన్నారు.కాని పక్షంలో మహిళలు ఆందోళన చేస్తారని రాజప్పన్న హెచ్చరించారు.

## అభివృద్ధి సంక్షేమం జనసేనతోనే సాధ్యం

### పార్టీ నియోజక వర్గ కన్వీనర్ లోకం మాధవి



నెల్లిమర్ల, జూలై 17 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం జనసేనతోనే సాధ్యమని జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ లోకం మాధవి అన్నారు. మండలంలోని పూతికపేట గ్రామంలో ఆదివారం రాత్రి గడప గడపకు జనసేన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలో ఎన్నో నెలల నుంచి కాలువల్లో చెత్త పేరుకుపోయిఉందని అన్నారు. ప్రజలు వైసిపి ప్రభుత్వాన్ని తిప్పికొట్టేందుకు అప్రమత్తంగా వ్యహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరుమజ్జి గోవింద్, పతివాడ శ్రీనివాసరావు,పతివాడ సువర్ణ, శీల ప్రసాద్, యడ్ల పండు,శీర శ్రీనివాసరావు, యడ్ల వెంకటేష్,కొత్తూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హంతకులకు కొమ్ము కాస్తున్న జగన్


### రాష్ట్రష టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష విమర్శ



పలాస, జూలై 17 ప్రభాతవార్త

ప్రభుత్వం హంతకులకు, స్మగ్లర్‌లకు కొమ్ము కాస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష దుయ్యబట్టారు. ఈ మేరకు సోమవారం పలాసలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. విజయనగరం జిల్లా రాజాం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఏగిరెడ్డి కృష్ణ హత్య చేయడం ఈ ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందన్నారు. గ్రామాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారనే అక్కసుతో ఉపాధ్యాయుడిని కర్కశంగా హత్య చేశారు. గ్రామంలో దుండగుల ఆదిపత్యానికి అడ్డు పడుతున్నారని హత్య చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. గతంలో ఎన్నడూలేని రాక్షసత్వం ఈ ప్రభుత్వం చూపిస్తుందని, పోలీస్ వ్యవస్థను స్వేచ్ఛ లేక రాజకీయ నాయకుల ప్రమేయంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అనే దానికి రాజాం గ్రామానికి చెందిన ఏగిరెడ్డి కృష్ణ హత్య, రేపల్లెలో బిసి సామాజికవర్గానికి చెందిన అమర్నాథ్ హత్యలే ఉదాహరణ అని అన్నారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయునికి, విద్యను అభ్యసించే ఒక విద్యార్థి హత్యలు జరిగితే ఈ జగన్‌రెడ్డి కనీసం ఖండించలేదు అంటే ఈ ప్రభుత్వానికి శాంతిభద్రతలు పట్ల ఎంతటి నిబద్ధత ఉందో అర్థమవుతుందన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలో హత్యకు గురైన బిసి సామాజికవర్గానికి చెందిన అమర్నాథ్ కుటుంబానికి ఎప్పుడు న్యాయం చేస్తారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని, హత్య చేసిన రౌడీలకు వత్తాసు పలుకుతూ బాధితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. అమర్నాథ్ సజీవ దహనం రాష్ట్రంలో శాంతిభద్రతల దుస్థితికి నిదర్శనం. రేపల్లెలో జరిగిన ఘటన ముమ్మాటికీ జగన్‌రెడ్డి చేతకాని పాలనే కారణం. చంద్రబాబు బాధ్యత గల ప్రతిపక్ష నేతగా బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థికసాయం అందించి మృతుడి సోదరిని దత్తత తీసుకుని ఆమెను ఎన్‌టిఆర్ ట్రస్ట్ స్కూల్‌లో చేర్చారు. కానీ మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన జగన్‌రెడ్డి బ్యాచ్ అయిన మంత్రి జోగి రమేష్, ఎంపీ మోపిదేవి బాధితుడి ఇంటికొచ్చి రాజకీయాలు మాట్లాడటమే కాకుండా కుల సంఘాలను హెచ్చరించి తమ వక్రబుద్ధి బయటపెట్టుకున్నారని అన్నారు. బాధిత కుటుంబానికి భరోసా ఇవ్వాల్సిందిపోయి నిందితులకు వంత పాడుతూ బిడ్డను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న కుటుంబాన్ని మరింత క్షోభకు గురి చేశారు. మరోవైపు బీసీలకు అండగా ఉంటున్నామని చెప్పుకునే జగన్‌రెడ్డి నాలుగేళ్లుగా బీసీలపై దురాగతాలు చోటు చేసుకున్నా ఇంత వరకు నోరెత్తి మాట్లాడింది లేదు. నెల రోజులవుతున్నా ఇంత వరకు నిందితులకు ఎందుకు శిక్ష పడలేదో సమాధానం చెప్పాలని అన్నారు. తన వారిని రక్షించడం కోసం ఒక బీసీ కుటుంబానికి జగన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఘటన జరిగి నెల కావస్తున్నా నిందితులు స్పాట్‌లో దొరికినా ఇంకా శిక్షించకపోవడం వెనుక అధికారపార్టీ నాయకులు, జగన్‌రెడ్డి ప్రోద్బలం ఉందని అన్నారు. జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సప్ప నవీన్, మల్లా శ్రీనివాసరావు, గురిటీ సూర్యనారాయణ, వెంకటరావురెడ్డి, తమ్మినాన ధనుంజయ హాజరయ్యారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి పూజ



ఇచ్ఛాపురం, జూలై 17 ప్రభాతవార్త

దేవాంగ కుల ఆరాధ్య దైవం చౌడేశ్వరి అమ్మవారి పూజ ఘనంగా జరిగింది. ఆషాడ అమావాస్య రోజు పూజలు నిర్వహించడం ఆనవాయితీ. స్థానిక రామలింగేశ్వరాలయంలో ఈ పూజలు నిర్వహించారు. లింగార్చన కార్యక్రమం, హోమం, జరిగింది. కులపెద్దలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

18–7Pg 9cheli:Layout 1 1/1/02 6:12 AM Page 1



# వర్షాలకు ఇంటి జాగ్రత్తలు ?



వర్షాలు మొదలయ్యాయి. వేడి తగ్గుతోందని ఆనందంగా ఉంది కదూ! కాలానికి తగ్గట్టుగా దుస్తులు, ఆహార జాగ్రత్తలు గురించి ఆలోచన మొదలుపెట్టి ఉంటారు. ఆ జాబితాలో ఇంటినీ చేర్చారా మరి?

**తేమ..** ఇంట్లో, కబోర్డుల్లో చెమ్మ చేరుతుంది. గోడలకు పగుళ్లుంటే బాగుచేయడం, తేమ చేరే ప్రదేశాల్లో వాటర్ ప్రూఫ్ పెయింటింగ్ వేయించడం చేయాలి. ఈ కాలంలో దోమలు బెడదా ఎక్కువే! వాడని మొక్కల కుండీలు, డబ్బాలు.. ఇలా నీరు నిలిచేవేమైనా ఉండే ఖాళీ చేసేయండి. టెర్రస్, బాల్కనీల్లోకి చేరిన నీరు సులువుగా పోతోంది అనేదీ చేసుకోవాలి. లేదంటే బాగు చేయించుకోవాలి.

**ఫర్నిచర్ జాగ్రత్త....** ఈ కాలంలో చెక్క ఫర్నిచర్ వాతావరణంలోని తేమకు ఉబ్బుతాయి. ఫంగస్‌లకు నెలవుగా మారి ఇవి పాడవడమే కాదు. ఆనారోగ్యానికీ కారణమవుతాయి. గోడలు, కిటికీలకు ఫర్నిచర్‌ని దూరంగా ఉంచండి. వ్యాక్స్ వేయొచ్చు లేదా ఆలివ్ ఆయిల్‌తో తుడిచినా తేమ బెడద ఉండదు. పైగా మెరుస్తాయి. కొద్దిగా నిమ్మరసాన్ని కలిపి రాస్తే తడి వల్ల వచ్చే ఒకలాంటి వాసనా దూరమవుతుంది. కుషన్ల కింద కర్పూరం లేదా ఎండిన నిమ్మ ఆకుల్ని ఉంచితే తేమ, దుర్వాసన ఉండవు. లెదర్ ఫర్నిచర్‌కీ ఫంగస్, పగుళ్లు రావడం వంటి సమస్యలుంటాయి. చెమ్మ చేరకుండా ఎప్పటికప్పుడు పొడి వస్త్రంతో తుడుస్తుండాలి. ఈ కాలంలో సర్ఫ్, క్లీనింగ్ స్ప్రేలకు బదులుగా లెదర్ కండిషనర్‌ను ఎంచుకోవాలి. తడి ఎక్కువగా ఉంటే తక్కువ వేడితో హెయిర్ డ్రైయర్‌తో ఆరబెడితే సరి.

**మొక్కల మాటేంటి ? ....** అందం, వ్యాపకం, కారణమేదైనా ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ మొక్కలు తప్పనిసరే! సాధారణంగా ఎండ బాగా తగిలే ప్రదేశాల్లో పెడతాం కదా! అంటే వర్షం పడే అవకాశాలూ ఎక్కువే. ఒక్కోసారి బలమైన గాలులూ వీస్తుంటాయి. వీటితో మొక్కలకు హాని, కుండీల స్థానాలను మార్చండి మరీ అవసరమైతే తప్ప నీరు పోయొద్దు. ఎండ వచ్చినప్పుడు తిరిగి యథాస్థానానికి చేరిస్తే సరిపోతుంది.

**షాక్ కొడతాయ్..** ఈ కాలం ఎక్కువ భయం కరెంటుతోనే! తీగలు, వైర్లువర్షానికి తడుస్తున్నాయా, నీరు తగిలే అవకాశముందా చెక్ చేసుకోండి. పొరపాటున స్విచ్‌లు,కరెంటు సాకెట్ల వద్ద నీరు కనిపిస్తే తుడవక నిపుణులకు కబురు పెట్టడం మేలు. తడి చేతులు, వస్త్రాలతోనూ వాటిని పట్టుకోవద్దు.

**వంట గది...** దృష్టి పెట్టాల్సి ప్రధాన ప్రదేశాల్లో ఒకటి కొన్ని ఆహారపదార్థాలు ఉదాహరణకు ఉప్పు, బెల్లం వంటివాటికి నీరు చేరుతుంది. ముసురుకి పప్పుధాన్యాలకు బూజు పట్టేస్తుంది. వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. వాటిని ముందుగానే గాలి చొరబడని డబ్బాల్లోకి మార్చండి. ఎండ ఉన్నప్పుడేఎండబెట్టుకుంటే ఫంగస్ చేరదు. కబోర్డులో దుర్వాసన వస్తోంటే కొద్దిగా కాఫీ పొడిని చిన్న పాత్రలో వేసి మూలనుంచితే దూరమవుతుంది.

**తెరచి ఉంచాలి....** కబోర్డ్లలను మూసే ఉంచొద్దు. అప్పుడప్పుడూ లేదా ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు తెరుస్తుండాలి. ఇంకా చిన్న వస్త్రంలో కర్పూరం, లవంగాలను వేసి మూటకట్టి ఉంచితే దుర్వాసన సమస్య ఉండదు. షూర్యాక్‌కీ ఇది వర్తిస్తుంది. కొన్ని రకాల చెప్పులు, బూట్లు త్వరగా ఆరవు. దీంతో ఫంగస్ పెరిగి కాళ్లకు అలర్జీ వచ్చే అవకాశాలెక్కువ. కాబట్టి వాటిని ర్యాక్‌లో కాక బయటే ఉంచాలి. తరచూ వాడని వాటిల్లో నాఫ్తలిన్ గోలలు, సిలికాజెల్ ప్యాకెట్‌లు ఉంచితే తేమ చేరదు.

**మారుస్తున్నారా ?** .కార్పెట్లు, దుప్పట్లు ఆరవని త్వరగా ఉతకం. కానీ వాటిల్లోకీ దుమ్ము త్వరగా చేరుతుంది. తడీ తోడైతే దుమ్ము లోపల పేరుకుపోతుంది. చూడటానికీ బాగోవు. పైగా దుర్వాసన, మారుస్తుంటేనే అందం. ఎండగా ఉంటే ఇంట్లోకి వచ్చేలా కిటికీలు తెరుస్తుండాలి. ఈ కాలం లేత రంగు కర్టెన్లకు ప్రాధాన్యమివ్వాలి. ఇంటి ముందేసే డోర్‌మ్యాట్‌లు పెద్దగా ఉండేలా చూసుకోవాలి. రబ్బర్, కాయిల్, వెదురుతో చేసినవైతే తడుస్తాయన్న భయముండదు. మట్టి, బురద వంటివీ ఇంట్లోకి రానివ్వవు. ❑

# రైతులకు డ్రోన్‌తో మందుల పిచికారీ..



పైలట్ కావాలన్నది ఆమె చిన్ననాటి కల. కానీ తన కూతురు వ్యవసాయ రంగంలో సేవలందించాలన్నది ఆ తండ్రి కోరిక. ఈ రెండింటినీ ముడిపెట్టి అటు తన కోరికను, ఇటు తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చింది హరియాణాకు చెందిన నిషా సోలంకి. అదీ డ్రోన్ పైలట్‌గా మారి! ఆ రాష్ట్రంలోనే తొలి అగ్రి డ్రోన్ పైలట్‌గా పేరు తెచ్చుకున్న ఆమె.. డ్రోన్ల సహాయంతో వేలాది ఎకరాల్లోని పంటలకు మందులు పిచికారీ చేస్తోంది. మరోవైపు ఈ టెక్నాలజీని ఉపయోగించుకొని పంటలు పండించడంపై రైతులకు అవగాహన కూడా కల్పిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ రంగంలో ఇలాంటి మార్పులెన్నో తీసుకురావచ్చుంటోన్న నిషా స్ఫూర్తి తెలుసుకుందాం.

నిషాది హరియాణాలోని జజ్జర్ పట్టణం. ఆమె తండ్రి ఆర్మీలో పనిచేసి రిటైరయ్యారు. చిన్నతనం నుంచి తన తండ్రి ధైర్య సాహసాల్ని చూస్తూ పెరిగిన ఆమె పైలట్ కావాలని తన జీవితాశయంగా పెట్టుకుంది. అయితే అదే సమయంలో తన కూతురు వ్యవసాయ రంగంలో సేవలందించడంచూడాల నుకున్నాడు ఆమె తండ్రి. ఈ విషయంలో తన తండ్రిని నొప్పించడం ఇష్టం లేక, తన ఆశయాన్ని వమ్ము చేయకుండా.. రెండింటికే న్యాయం చేయాలనుకుంది నిషా.

**అలా ఇద్దరి కోరికా తీరింది !...** ఈ క్రమంలోనే ఏరోనాటికల్ ఇంజినీరింగ్ ఎంచుకోవానలుకున్న తన కలను పక్కన పెట్ట..



'చౌధరి చరణ్ సింగ్ హరియాణా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఫార్మ్ మెషినరీ పవర్ ఇంజినీరింగ్ విభాగాల్లో చదువు పూర్తి చేసింది నిషా. ఆపై ఎంటెక్ కూడా పూర్తిచేసిన ఆమె. 2019 'రాష్ట్ర ఉద్యానవన శాఖ'లో ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరింది. అయితే ఇదే సమయంలో అక్కడి ఓ డ్రోన్ల సంస్థ రైతుల కోసం ఇచ్చిన డెమోలో పాలుపంచుకుంది నిషా. తాను డ్రోన్‌ను చూడడం అదే మొదటిసారి అంటూ చెప్పుకొచ్చిందామె. ఇక్కడి ఓ సంస్థ వ్యవసాయం కోసం తయారుచేసిన డ్రోన్‌ను రైతుల ముందు పరీక్షించింది. దాని తాలూకు వివరాలు వారికి వివరించింది. నిజానికి నేను డ్రౌన్‌ను చూడడం అదే తొలిసారి. చాలా ఆసక్తిగా అనిపించింది. ఇదే మక్కువతో మహారాణా ప్రతాప్ హార్టికల్చర్ యూనివర్సిటీ అసోసియేట్ డైరెక్టర్, సర్టిఫైడ్‌డ్రోన్ పైలట్ అయిన సత్యేంద్ర యాదవ్‌ని కలిశాను. ఆయన ప్రోత్సాహంతోనే డ్రోన్ పైలట్ కావాలన్న సంకల్పం నాలో మొదలైంది. ఈ ఆశ గతేడాది నెరవేరింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిఎ) నుంచి రిమోట్ పైలట్ సర్టిఫికెట్ అందుకున్నా. ఈ సంస్థ నుంచి సర్టిఫికేషన్ పొందిన వారు అగ్రి డ్రోన్స్ ఆపరేట్ చేయడానికి అర్హులు. ఇలా పైటల్ కావాలన్న నా కోరిక తీరింది.

వ్యవసాయ రంగంలోకి రావాలన్న నాన్న ఆశయమూ నెరవేరింది. అంటోన్న నిషా హరియాణాలోనే తొలి అగ్రి డ్రోన్ పైలట్‌గా గుర్తింపు పొందింది. ఆ తర్వాత కొన్ని రోజులకే ఢిల్లీలో జరిగిన భారత్ డ్రోన్ మహోత్సవ్‌లో పాల్గొని ప్రధాని మోదీని కలిసిందామె.

**నువ్వు చేయగలవా? అన్నారు ...** ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్)'తో కలిసి పనిచేస్తోన్న నిషా. ఈ క్రమంలో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై ఆ రాష్ట్ర రైతులకు అవగాహన కల్పిస్తోంది. మరోవైపు డ్రోన్ పైలట్‌గా..డ్రోన్ల సహాయంతో పంటలకు మందులు పిచికారీ చేస్తోందామె. అయితే ఈ క్రమంలో తనకెదురైన పలు అనుభవాలను ఇలా పంచుకుంది నిషా. డ్రోన్ పైలట్‌గా, డ్రోన్ల సహాయంతో పంటలకు మందులు పిచికారీ చేస్తోందామె. అయితే ఈ క్రమంలో తనకెదురైన పలు అనుభవాలను ఇలా పంచుకుంది నిషా. డ్రోన్ పైలట్లుగా పురుషులే ఎక్కువమంది కనిపిస్తారు. అందుకే నేను క్షేత్రస్థాయిలో రైతులతో మమేకమయ్యేటప్పుడు చాలామంది. ఇది నేను చేయగలనో లేదోనని సందేహిస్తుంటారు. నిజానికి లింగ భేదం అనేది నేను ఇక్కడే ప్రత్యక్షంగా చూశాను. ఇంట్లో అమ్మానాన్నలెప్పుడూ నువ్వు అమ్మాయివి ఈ పనులే చేయాలి. ఈ రంగాలే ఎంచుకోవాలి అని అనలేదు. అందుకే రైతుల మాటలు నవ్వు తెప్పించేవి. ఇదే సమయంలో డ్రోన్ ఆపరేట్ చేస్తూ.. అక్కడే వారి సందేహాలకు తెరదించేదాన్ని. అంటూ క్షేత్రస్థాయిలో తానెదుర్కొన్న అనుభవాల్ని తెలిపారు.

**750కి పైగా సెషన్స్..** డ్రోన్ల ద్వారా వ్యసాయం చేసే విషయంలో ఇప్పటికే హరియాణాలోని కర్నాల్, హిసర్, అంబాలా, కురుక్షేత్ర, సోనిపట్.. వంటి ఎన్నోప్రాంతాల్లో రైతులకు డెమోలిచ్చింది నిషా. ఇలా సుమారు 750కి పైగా సెషన్స్ నిర్వహించిన ఆమె.. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా సమయం ఆదా అవడంతో పాటు ఇటు పర్యావరణానికి అటు రైతుల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చెబుతోంది. 'చేత్తో, ట్రాక్టర్ సహాయంతో పంటకు మందులు పిచికారీ చేయడం వల్ల నీళ్లు–ఉపయోగించే పెస్టిసైడ్స్ ఎక్కువ మొత్తంలో అవసరమవుతాయి. అదేడ్రోన్ల ద్వారా ఈ వినియోగాన్ని చాలావరకు తగ్గించవచ్చు. ఇక చెరకు, మొక్కజొన్న వంటి పంటలకు, చేత్తో లేదంటే ట్రాక్టర్ సహాయంతో మందులు పిచికారీ చేయడం వల్ల అది రైతుల శరీరాలపై పడుతుంది. వాతావరణంలోనూ కలుస్తుంది. దీనివల్ల అటు పర్యావరణానికి నష్టం. ఇటు రైతులకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు. చర్మ వ్యాధులు తప్పవు. ఈ తిప్పలన్నీ తప్పాలంటే డ్రోన్ల ద్వారా ఏరియల్ స్ప్రేయింగ్ చక్కటి ప్రత్యామ్నాయం. నా సెషన్స్‌లోఎక్కువగా ఈ విషయాల పైనే రైతుల్లో అవగాహన పెంచుతున్నా. ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగంలో ఎన్నో సానుకూల మార్పులు తీసుకురావచ్చు. అంటోన్న నిషా.. మరోవైపు డ్రోన్ వ్యవసాయంపై పలువురు విద్యార్థులకూ శిక్షణనిస్తోంది. ❑

## చెలి చిట్కా

బియ్యం, తృణధాన్యాలను నిల్వ ఉంచిన డబ్బాలో నాలుగు పసుపు కొమ్ములు లేదా వెల్లుల్లి రేకలు వేస్తే పురుగు పట్టకుండా ఉంటాయి. ❑

# తీపిపై మనసా?

అమ్మాయిల్లో ఎంత లెక్కలేసుకొని తిండి తినేవారైనా చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల దగ్గరికొచ్చేసరికి మాత్రం మనసు మార్చేసుకుంటారు. ఎప్పుడో అయితే పర్లేదు. రోజు తీపివైపు లాగుతోంటే మాత్రం హార్మోనుల్లో అసమానతలు, నెలసరి ఇబ్బందులే కాదు.. మరెన్నో అనారోగ్యాలకీ దారితీయొచ్చు అంటున్నారు నిపుణులు. ఈ అలవాటును కట్టడి చేయండిలా..



- చాలాసార్లు ఆకలేసినా,ఏవైనా తినాలనిపించినా తీపి తినడానికే ఆసక్తి చూపుతామట. ఈ సారి మనసు దానివైపు లాగుతోంటే గ్లాసు నీళ్ల తాగేయండి. తీపి తిన్నభావనే కలుగుతుందట.
- ఏదైనా తాజా పండును ఎంచుకొని తిన్నా సరే. నాలుకా శాంతిస్తుంది. పోషకాలతోపాటు పీచూ అందుతుంది. జీర్ణ ప్రక్రియకీ మేలు జరుగుతుంది. ఫ్రిజ్, హ్యాండ్ బ్యాగు, ఆఫీసు డెస్క్.. తరచూ మీ కళ్లలో పడేచోట చాక్లెట్లు, స్వీట్లు వంటివి ఉంటే తీసేయండి. కళ్ల ముందు కనిపిస్తున్నా.. మనసు వాటివైపు లాగేస్తుంది. ఫోన్లలో స్విగ్గీ, జొమాటో యాప్‌లు ఉండే ఉంటాయి. వాటి ఆఫర్లు చూసినా.. ఈ ఒక్కసారికి అని ఆర్డర్ ఇచ్చేస్తుంటాం. యాప్‌లను తొలగించండి. లేదా నోటిఫికేషన్లను మ్యూట్‌లో పెట్టుకోండి.
- రోజూ తింటే ఒక్కసారిగా మానాలన్నా కష్టమే కదూ! దగ్గర చూయింగ్ గమ్ ఉంచుకోండి. అవీ షుగర్ ఫ్రీ రకాలై ఉండాలి. తినాలని అనిపించినప్పుడల్లా వీటిని నోట్లో వేసుకుంటే సరి. నోటికీ వ్యాయామం తీపి తిన్న భావనా సొంతమవుతుంది.
- శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతున్నా శరీరానికి తీపి కావాలనిపిస్తుంది. డైటింగ్ పేరుతో కడుపు మాడ్చక మూడు పూటలా వేళ ప్రకారం ఆహారం తీసుకోండి. అన్ని పోషకాలూ వాటి ద్వారా అందేలా ప్లాన్ చేసుకోవాలి. అప్పుడు ఈ సమస్య నుంచి త్వరగా బయటపడొచ్చు. ❑

# ఆ ప్రదేశాన్ని ఆహ్లాదంగా..

పని వాతావరణం సాఫీగా సాగాలన్నా, మీ భావోద్వేగాలను ఇంటివరకూ తీసుకెళ్లకూడదన్నా. ఆ ప్రదేశాన్ని ఆహ్లాదంగా మార్చుకోవడానికి కొన్ని నియమాలు పాటించాలి. అవేంటంటే..

**అందరినీ గౌరవిద్దాం :** ఒకే ఉద్యోగం చేస్తున్నా.. అక్కడున్న అందరూ భిన్న నేపథ్యాల నుంచి వచ్చినవారే. అందుకే అంతా మీలా ఆలోచించాలని అనుకోవద్దు. అక్కడ మీకు నచ్చని పనులేవైనా జరుగుతున్నా, ఎవరి తీరైనా నచ్చకపోయినా. నేరుగా చెప్పేయాలనుకోవద్దు. దానివల్ల మీకేమైనా నష్టం వాటిల్లితే.. అదే విషయాన్ని సున్నితంగా చెప్పడానికి ప్రయత్నించండి. అందరినీ సమానంగానే గౌరవించండి.

**నీతి తప్పొద్దు:** పని చేస్తోన్న చోట కొందరి స్నేహం, విభేదాలు, పనితీరు వంటివన్నీ ఆసక్తికరంగా అనిపించొచ్చు. అయినా సరే, మీకు తెలియకుండా ఇతరులకు సంబంధించిన విషయాలను వేరొకరితో పంచుకోవడం, వదంతులు సృష్టించడం, నచ్చని వ్యక్తులు ఉండే వారిని చులకన చేయడం వంటి పనులు మిమ్మల్ని మీరు తక్కువ చేసుకునేలా చేస్తాయి. అంతేకాదు, ఇతరుల అనుమతి లేకుండా వారి వస్తువులను వాడటమూ మంచిది కాదు.



**వాళ్ల తరఫున నిలబడండి:** ఎవరూ కావాలని తప్పులు చేయరు. పొరపాట్లు జరిగినప్పుడు ఎదుటి వాళ్లపై రాళ్లేసి మరింత కుంగదీసే ప్రయత్నం చేయకండి. వీలైతే వారికి మద్దతుగా నిలబడండి. దాన్ని ఎలా సరిదిద్దుకోవచ్చో చెప్పండి. అలానే మీ వల్ల ఎదుటి వారికి అసౌకర్యం కలిగినప్పుడు క్షమించండి అని, వారి వల్ల మీకు మేలు జరిగినప్పుడు 'థ్యాంక్స్'అని చెప్పడం మాత్రం మరిచిపోకండి. అది కొన్నిసార్లు ఇతరుల అహాన్ని దెబ్బతీయొచ్చు. పనిలో ఇతరుల సాయం కోరడమే కాదు. వారికి అవసరమైనప్పుడు మనం అండగా నిలబడటమూ ముఖ్యమే.

**వాదనలెందుకు?...** అందరి అభిప్రాయాలూ ఒకేలా ఉండవు. పెరిగిన ప్రాంతం, పరిస్థితి ఆధారంగా మారుతూ ఉంటాయి. ఇతరుల అభిప్రాయంతో ఏకీభవించకపోయినా ఏమీ కాదు కానీ.. వాటితో జతచేసి హేళన చేయడం మంచిది కాదు. వాదనల జోలికి పోవద్దు. ❑

# వేపతో అందం



ఈ కాలంలో చాలామందిని పొడిచర్మం, చుండ్రు వంటి సమస్యలు వేధిస్తుంటాయి. వాటికి వేపతో చెక్ పెట్టేయండి! దాంతో మరిన్ని ప్రయోజనాలూ ఉన్నాయి.

- వేపలోని విటమిన్–ఎ, సి, కెరొటి నాయిడ్స్, లినోలియిక్, ఒలియిక్ ఇంటి సమ్మేళనాలు చర్మానికి కావాల్సి న పోషణ అందిస్తాయి.
- మొటిమలు, మచ్చలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నిరోధిస్తాయి. వేపాకుల పేస్ట్, పసుపు కొబ్బరి నూనె కలిపి ముఖానికి పూత వేసుకుని పావుగంటాగి చల్లటి నీటితో కడిగేయాలి.

ఇలా తరచూ చేస్తే చర్మానికి కావాల్సి తేమ అందుతుంది. వేపలోని గుణాలు ఎక్స్ ఫోలియేట్‌గా పనిచేసి చర్మరంధ్రాల్లోని మురికిని పోగొడతాయి. యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బయోటిక్, యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. యాంటీ ఫంగల్ సమ్మేళనాలు చుండ్రుతో పాటు దానివల్ల కలిగే దురద, మంట, ఫంగల్ సమస్యలనూ అరికడతాయి. హార్మోన్ల అసమతౌల్యం, ఎండ, ఒత్తిడి.. లాంటి కారణాల వల్ల జుట్టు త్వరగా నెరుస్తుంది. వేపలోని యాంటీ ఆక్సిడెంట్లు ఈ సమస్యనూ నిరోధిస్తారు. ❑

# సిరి ఉండే చోటు

ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే వరకు వేచి ఉండి తదుపరి తనువు చాలించేందుకు భీష్ముడు అంపశయ్య మీద ఉన్నాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ధర్మరాజుతో భీష్ముడు సకల ధర్మాలూ తెలిసిన లోకజ్ఞాని, మహాత్ముడు. రాజ్యపాలన ఎలా చేయాలో ఆయన్ను అడిగి తెలుసుకో అన్నాడు. ధర్మజుడు అలాగేనని వెళ్లి తాతా శీలం అంటే ఏమిటి? దానికి అంత ప్రాముఖ్యత ఎందుకిస్తారు? అనడిగాడు. ధర్మజా దీనికి సంబంధించిన త్రేతాయుగం నాటి ఓ ఉదంతం చెబుతాను. విని అర్థంచేసుకో! ప్రహ్లాదుడు మూడు లోకాలనూ జయించి అధిపతి అయ్యాడు. రాజ్యం కోల్పోయిన ఇంద్రుడు మళ్లీ తన పదవి ఎలా సంపాదించుకోవాలో తెలుసుకునేందుకు దేవతల గురువు బృహస్పతిని ఆశ్రయించాడు. అతడు ప్రహ్లాదుడి గురువైన శుక్రాచార్యుణ్ణి అడగమన్నాడు. ఆయనేమో ప్రహ్లాదుణ్నే అడగమన్నాడు. ఇంద్రుడు బ్రాహ్మణవేషంలో వెళ్లి ప్రహ్లాదుడికి శుశ్రూష చేస్తూ మెప్పు పొందాడు. మహాత్మా ముల్లోకాలనూ జయించి పరిపాలించే శక్తి మీకెలా వచ్చింది? అనడిగాడు. నేనెన్నడూ గర్వించను. సకల లోకాలూ సుఖంగా ఉండాలని తమ తపస్సు ధారపోసే బ్రాహ్మణులను నొప్పించను. ఆ సచ్ఛీలతే ఇందుకు కారణం అన్నాడు. అయితే మీ శీలం నాకు ప్రసాదించండి అని బతిమాలాడు. తన శీలం కోరుతున్నాడంటే ఇతడెవరో గొప్పవాడై ఉంటాడనే అనుమానం వచ్చింది. అయినా అడిగినవారిని కాదనకుండా తన శీలాన్ని దానం చేశాడు. వెంటనే ప్రహ్లాదుడి దేహం నుంచి శీలం, ధర్మం, సత్యం ఇలా తేజో దైవస్వరూపాలు ఒక్కొక్కటిగా బయటకు రాసాగాయి. చివరిగా పద్మ ముఖంతో మరో రూపం బయటికొచ్చింది. అందమైన ఆ రూపాన్ని చూస్తూ అమ్మా నువ్వెవరివి? అనడిగాడు ప్రహ్లాదుడు అతడికేసి జాలిగా చూస్తూ నేను సిరిని నీ శీలాన్ని దేవేంద్రుడికి దానం చేశావు కదా! శీలం ఉన్నచోట ధర్మం, ధర్మం దగ్గర సత్యం, అది ఉన్నచోట నడవడి, దాని వెంట బలం ఉంటాయి. ఇవన్నీ కలిసి ఉన్నచో సరిని నేనుంటాను. నీ నుంచి శీలం తొలగిపోగానే ఒకరొకరుగా అందరూ వెళ్లారు. వారితోపాటు నేనూ వెళ్లిపోతున్నాను అంటూ సిరి వెళ్లి పోయింది. దేవేంద్రుడికి మళ్లీ అలా రాజ్యం వచ్చింది. కనుక సంపదలు కోరేవారికి శీలం ఉండితీరాలి. ఇదే శీల విశిష్టత అంటూ వివరించాడు భీష్మపితామహుడు. ❑

ఆధ్యాత్మికం

# నిత్యం కనిపెట్టుకుంటూ..

పిల్లలు ఏ విషయాన్నైనా ఇట్టే నేర్చేసుకోగలరు. ప్రతి విషయాన్నీ అనుకరించగలరు. వారి నడవడిక సరిగ్గా ఉండాలన్నా, భాష, భావ వ్యక్తీకరణ బాగుండాలన్నా.. వారిని నిత్యం కనిపెట్టుకుంటూ ఉండాలి. వారి తప్పుల్ని సరిదిద్దుతూ.. మార్గనిర్దేశం చేయాలి. అదెలాగో చెబుతున్నారు నిపుణులు.



- బుజ్జాయిల ముద్దు లొలికే మాటలు ముచ్చటేస్తాయి. అందుకే, వారు వెక్కిరించినా, ఎదిరించినా కాదని ఖండించడం, దండించడం కాస్త కష్టమే. అలాగని అబ్బురంగా చూస్తూ ఉండిపోతే.. అదే సరైన పద్ధతి అనుకునే ప్రమాదం ఉంది. లేదంటే మాటలతోనే మిమ్మల్ని ఆటాడిస్తారు. అందుకే, తప్పొప్పులను ఇప్పుడే నేర్పాలి. మరీ ముఖ్యగాఅభ్యంతరకర భాషా ప్రయోగాలకు ఆరంభంలోనే అడ్డుకట్ట వేయాలి.
- పిల్లలతో మాట్లాడేటప్పుడు.. బెదిరించినట్లో, అదిరించినట్లో కాకుండా అనునయంగా చెప్పి చూడండి. ఇలాంటప్పుడు శరీర భాష కూడా హుందాగా ఉండేట్లు చూసుకోండి. అప్పుడే వారికి ఎదుటివారితో సంభాషించే తీరు తెలుస్తుంది. అంతేకాదు. చిన్నారులతో మాట్లాడేటప్పుడు వారు చెప్పేది ఆసక్తిగా వినండి. అప్పుడు వారికి మీపై నమ్మకం పెరుగుతుంది. ప్రతిదీ చెప్పుకోగలరు. మీరే చెప్పినా చెవికెక్కించుకోనూగలరు.
- ఎంత పరిజ్ఞానం ఒంటపట్టించుకున్నా మనసులో మెలిపెట్టే బాధ ఎంతున్నా.. అది ఇతరులకు సరైన పద్ధతిలో వ్యక్తం చేయడమూ ముఖ్యమే. అంటే కోపం సంతోషం బాధ, అనునయం వంటివన్నీ వారికి అర్థమయ్యేలా సందర్భానికి తగ్గట్లు చెప్పి చూడండి. కచ్చితంగా వారు పాటిస్తారు. ❑

# సగ్గుబియ్యం ఇడ్లీ

**కావలసినవి :** సగ్గుబియ్యం – కప్పు, ఇడ్లీ రవ్వ–కప్పు, పుల్లటి పెరుగు–రెండు కప్పులు, బేకింగ్‌సోడా–పావు టీస్పూను, ఉప్పు–రుచికి సరిపడా, జీడిపప్పు–8.

**తయారీ .....**



- ముందుగా సగ్గుబియ్యం, ఇడ్లీ రవ్వలను కడగాలి.
- ఒక పెద్దగిన్నెలో సగ్గుబియ్యం, ఇడ్లీ రవ్వ, పెరుగువేసి కలపాలి.
- ఈ మిశ్రమంలో రెండు కప్పులు నీళ్లుపోసి కలిపి రాత్రంతా నానబెట్టుకోవాలి. సమయం లేనప్పుడు కనీసం ఎనిమిది గంటలైనా నానబెట్టాలి.
- నానిన పిండికి రుచికి సరిపడా ఉప్పు, బేకింగ్ సోడా వేసికలపాలి.
- ఇడ్లీ ప్లేటుకు కాస్త ఆయిల్ రాసి జీడిపప్పులు వేసి, వీటిపైన పిండిని వేయాలి. సిమ్‌లో పదిహేను నిమిషాలు ఉడికిస్తే సగ్గుబియ్యం ఇడ్లీ రెడీ. ఏ చట్నీతోనైనా ఈ ఇడ్లీ చాలా బావుంటుంది. ❑

## జగన్నాథ సాగరంలో ఆక్రమణలు తొలగించండి

**ఆయకట్టు రైతులు మంత్రికి ఫిర్యాదు**



పలాస, జూలై 17 ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపల్ ప్రజలకు త్రాగునీరు, రైతాంగానికి సాగునీరు అందిస్తున్న జగన్నాథ సాగరంలో ఆక్రమణలు తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుని ఆయకట్టు రైతులు కోరారు. ఆదివారం పలాస ప్రగతి భవనంలో మంత్రిని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జగన్నాథసాగరంలో కోట్లాది రూపాయలాక్రమణలు జరిగాయని ఈ విషయంపై గత టీడీపీ ప్రభుత్వంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని వాపోయారు. మంత్రి అప్పలరాజు హయాంలో జగన్నాథసాగరంకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. 20 ఎకరాల్లో ఆక్రమణలు జరిగినా అధికారులు, నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్రాగు, సాగునీటికి ఉపయోగపడే జగన్నాథ సాగరంలో ఆక్రమణలు తొలగించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్ పండా, పి.హరి, ఎస్.రవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డి.భవాని, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, నవర సోమేశ్వరరావు, జగన్నాథసాగరం ఆయకట్టు రైతులు నాగరాజు పండా, వాసు, గిరి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పేదల పక్షపాతి : తిలక్

నందిగాం, జూలై 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ పేరాడ తిలక్ అన్నారు. సోమవారం కవిటి అగ్రహారం గ్రామంలో సర్పంచ్ బొమ్మాళి వరలక్ష్మి గున్నయ్య అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ పాల్గొని మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ నాలుగేళ్లలో రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా, అవినీతి రహితంగా, మధ్యవర్తిత్వం లేకుండా కేవలం పేదరికమే ప్రామాణికంగా అన్నిరంగాల సంక్షేమ పథకాలు అర్హులకు అందించి పేద ప్రజల పక్షపాతిగా పేదల మనసుల్లో జగన్మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో నిరుపేదలకు న్యాయం చేయడం జరుగుతుందని, అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు 11రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఎంపీడీఓ శివప్రసాద్, మండల పరిషత్, ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావుయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు తమిరి భద్రుకారావు, జెసిఎస్ మండల కన్వీనర్ జడ్డావ జయరాం, సర్పంచ్‌లు దబ్బి తమిరు వెంకట్, కణితి నారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు అంబటి విష్ణు, కణితి రామచంద్రుడు, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, వైసీపీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని అడ్డుకుని అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం

**నిర్వాసిత నేతల ధ్వజం**



కొత్తూరు, జూలై 17 ప్రభాతవార్త

వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా అక్రమంగా బైక్‌ర్యాలీని అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గమని నిర్వాసితుల సంఘం నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం కొత్తూరు పోలీస్‌స్టేషన్ వద్ద సిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో వంశధార నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కొత్తూరు నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీని అంబేద్కర్ విగ్రహం ఎదుట కొత్తూరు పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టులు చేసి స్టేషన్‌లో నిర్బంధించడం దుర్మార్గమని నిర్వాసితుల సంఘం నేతలు గంగారు సింహాచలం, పొగిరి బుచ్చిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వంశధార నిర్వాసితులకు ఇవ్వవల్సిన అదనపు పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని పిడిఎఫ్ కుటుంబాలకు కొద్ది మందికి 2 సెంట్లు స్థలం ఇచ్చి మోసం చేసిందని డివట్టు భూములకు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కారం చేయాలని, నిర్వాసితులకు ఉద్యోగాన్ని ఇవ్వాలని సమస్యలన్నీ పరిష్కారం అయ్యేవరకు పోరాటాలను తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో సురవరపు సింహాచలం, గోవిందరావు, శంకరరావు, రామకృష్ణ, రాంబాబు, సూకరాజు, పతివాడ గోవిందరావు, శ్రీనివాసరావు, షన్ముఖరావు, సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు మెరుగైన సేవలు

ఆమదాలవలస, జూలై 17 ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాని సీఎం జగన్మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసుకువచ్చారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో రామచంద్రాపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సచివాలయ పరిధిలో 11 రకాల సేవలను ఉచితంగా ప్రజలకు అందించే వెసులుబాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల ఉష, ఎంపీటీసీ కొల్లి యమున, ఎంపిడిఓ ఎస్.వాసుదేవరావు, తహశీల్దార్ గణపతిరావు, పంచాయతీ కార్యదర్శి పి.రమణమ్మ,ఎస్.హరీష్, బి.నాగరాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## సురక్షితమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

**ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం**



ఆముదాలవలస, జూలై 17 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా సురక్షితమైన త్రాగునీరు కల్పనకు కృషి చేస్తున్నట్లు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం మండలం తోటాడ, అక్కివరం, గోపినగర్, మూసన్నపేట గ్రామాల్లో సుమారు 2 కోట్ల 12లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కొళాయి నీటి సరఫరా వలన మహిళలు మరియు యువతులకు ప్రయోజనకరంగా ఉండనుందన్నారు. రోజువారీ గృహ అవసరాలను తీర్చడానికి నీటి భారాన్ని మోసుకెళ్లే కష్టాల నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. మరోవైను మహిళలు నీటిని సేకరించడం, ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలు, కొత్త నైపుణ్యాలనునేర్చుకోవడం మరియు వారి పిల్లల చదువుల కోసం ఆదా చేసే సమయాన్ని ఉపయోగించుకోవచ్చన్నారు. ముఖ్యంగా నవజాత శిశువులు నీటి రోగాలకు ఎక్కువగా అవకాశం ఉందన్నారు. ప్రతి 4 మరణాల్లో 1 మరణం 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు సంబంధించినవన్నారు. సురక్షితమైన నీటిని అందించడం ద్వారా వీటిని నివారించవచ్చని సభాపతి తెలిపారు. పలు గ్రామాల ప్రజానీకంతో పాటు గ్రామాల పరిధిలో గల వివిధ ప్రభుత్వ సంస్థలకు జెజెఎం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీటి కల్పనకు ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ మెట్ట శారద, స్థానిక ఎంపీటీసీ తాండ్ర లక్ష్మి, స్థానిక నాయకులు బెండి జయరాం,బెండి శ్యామలరావు, తాండ్ర ధనుంజయరావు, మాజీ ఎంపీటీసీ తాండ్ర రమణ, గురుగుబెల్లి నీలారావు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ వ్యవస్థతోనే ఇబ్బందులు : సర్పంచ్ శంకరరావు

నరసన్నపేట, జూలై 17 ప్రభాతవార్త



నరసన్నపేట పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ వలన నేడు వర్షాలకు రహదారులు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని సర్పంచ్ బూరెళ్ల శంకరరావు తెలిపారు. సోమవారం స్థానికులు అందించిన సమాచారం మేరకు మార్కెట్ ప్రాంతాన్ని వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థలో పైపులు పూర్తిగా ధ్వంసం కావడంతోనే ఈ పరిస్థితులు వచ్చాయని దీనిని చక్కదిద్దుతామని అన్నారు.

## అర్ధశాస్త్ర అధ్యాపకులు లేక ఆర్ట్స్ విద్యార్థుల అవస్థలు



కొత్తూరు, జూలై 17 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్ధశాస్త్ర అధ్యాపకులు లేక ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులు ఎన్నో రకాల అవస్థలు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హరీష్ చందులు జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన స్పందనలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వీరిరువురూ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతూ కొత్తూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గడచిన రెండేళ్లుగా అర్ధశాస్త్ర అధ్యాపకులు లేకపోవడంతో ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. నెలకు ఒక్కో విద్యార్థి 100 రూపాయలు చందా వేసుకుని ఒక ప్రైవేటు అధ్యాపకున్ని ఏర్పాటు చేసుకున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఇదిలా ఉండగా ఇటీవల కొన్ని అనివార్య కారణాల వలన ఆ అధ్యాపకులు కూడా మానేయడంతో కళాశాలలో ఆర్ట్స్ విద్యార్థులకు ఏమి చేయాలో పాలుపోక నానా అవస్థలు పడుతున్నట్లు కలెక్టర్‌కు తెలియజేశారు. ఇదివరకే ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చాలా మంది విద్యార్థులు ఈసబ్జెక్టులో ఫెయిల్ అయ్యారన్న విషయాన్ని కలెక్టర్‌కు గుర్తు చేశారు. దీనికి పరిష్కారంగా వెంటనే ఒక అధ్యాపకున్ని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే కళాశాలలో త్రాగునీరు మరియు మరుగుదొడ్లు లేక చదువుతున్న విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం అధ్యాపక సమస్యతో పాటు కాలేజీలో ఉన్న త్రాగునీరు, మరుగుదొడ్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్‌ని కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.హరీష్ చందులు ఉన్నారు.

## మరువాడలో ఉచిత మెగా వైద్య శిబిరం

సంతబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడలో జెమ్స్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం సోమవారం జరిగింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ప్రారంభించారు. వైద్యుల సమక్షంలో పలువురికి ఉచితంగా బీపీ, షుగర్, గుండె, కిడ్నీ, కీళ్లు, క్యాన్సర్, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలకు జెమ్స్ హాస్పిటల్ రాగోలుకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ వైద్యబృందం, మాజీ సర్పంచ్‌లు మైలపల్లి శ్రీరాములు, మెరుగు నూకయ్య, గంట వల్లభరావు, కొవిరి కోటేష్, కొవిరి శ్రీను, తై.వెంకటేష్, షావుకారి వైకుంఠరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడిని అరికట్టాలి



ఆముదాలవలస, జూలై 17 ప్రభాతవార్త

న్యాయవాదులపై దాడులను వెంటనే అరికట్టాలని, లేకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి భాయ్ అన్నారు. సోమవారం ఒకరోజు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవనిగడ్డ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది గోరిపత్తి శ్రీనివాసరావుపై కొందరు వ్యక్తులు హత్యాయత్నం చేయడంపై నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదులపై నిరంతరం దాడులు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని దీనిపై పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాధు ధనుంజయరావు, పైడి వరహానర్సింహం, గురువెల్లి ప్రభాకరరావు, తమ్మినేని అన్నమనాయుడు, వి.రాజేశ్వరరావు, అల్లాడ విజయకుమార్, హనుమంతు అచ్చెంనాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రేయకు చిరు సత్కారం



పాతపట్నం, జూలై 17 ప్రభాతవార్త

పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన జాతీయ అవార్డు గ్రహీత శ్రేయమిశ్రా విశాఖపట్నం రిషికొండలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వస్వామి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం శాస్త్రీయ నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. శ్రేయ ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలకు అభినందిస్తూ మెమోంటోను బహుకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమ నిర్వహకురాలు హరి లక్ష్మి, నాట్యాచార్యులు అర్చన ఉషశ్రీ, మౌనికలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ఒక నూతన విప్లవం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, జూలై 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వ పాలనలోనే ఒక నూతన విప్లవమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాత పట్నం మండల కొరసవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కుల, మత, వర్గ పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షకు తావు లేకుండా నూటికి నూరుశాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు పొందని లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు గాను అవసరమైన సర్టిఫికేట్లును సేవా చార్జీలు లేకుండా 526 మందికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి అందజేశారు.

## అంకితభావంతో పని చేయండి : తిలక్

నందిగాం, జూలై 17 ప్రభాతవార్త



సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అంకితభావంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకోవాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి అధ్యక్షతన బెజ్జిపల్లి, పెద్దతామరాపల్లి, పెద్దబాణా పురం సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లతో జగనన్న సురక్షపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిలక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నతాశయంతో సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని, సంక్షేమ పథకాలన్నీ నిరుపేద అబ్ధిదారులకు అందజేయాలనే లక్ష్యం ఈ వ్యవస్థ ద్వారా నెరవేరుతుందని అన్నారు. అందరూ బాధ్యతతో పని చేసి ముఖ్యమంత్రి ఆశయ సాధనకు పాటు పడాలని కోరారు. ఎంపీపీ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంకు తీసుకోవల్సిన చర్యలు, ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివప్రసాద్, సర్పంచ్‌లు దేవేంద్రరావు, పైల నారంనాయుడు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నాలుగేళ్లలో రాష్ట్రాన్ని లూటీ చేశారు

ఇచ్ఛాపురం, జూలై 17 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాలుగేళ్లలో రాష్ట్రాన్ని లూటీ చేశారని జిల్లా పార్లమెంటరీ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్ర ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కొనసాగింది. ఈదుపురం గ్రోయిన్‌ను పరిశీలించారు. ఎఎస్‌పేట టిడ్కో ఇళ్ల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ తీసుకున్నారు. ముత్యాలమ్మ గుడి, స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం దర్శనం చేసుకున్నారు. ఈదుపురం బాహుదా వంతెనపై సెల్ఫీ ఛాలెంజ్ తీశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాలు పూర్తి చేయలేదని అన్నారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి యాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలకు ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. బాహుదానదిపై 5 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉంటే పది వేల ఎకరాల పంట పొలాలకు సాగు నీరు అందించవచ్చన్నారు. 13లక్షల కోట్లు అప్పులు చేశారని, జిఎస్‌టి ద్వారా వచ్చిన 22లక్షల కోట్ల ఆదాయం ఎవరి జేబులోకి వెళ్లాయని అన్నారు. రోడ్లు, డ్రైన్‌లు కూడా వేయలేకపోతున్నారని అన్నారు. జిల్లాకు ఇద్దరు మంత్రులు, నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్‌తో పాటు పలువరు కార్పొరేషన్ చైర్మన్లు ఉన్నా ఏం ప్రయోజనమని అన్నారు. స్పీకర్ కూడా స్థాయిని దిగజార్చారని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను ప్రజలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. 3వేల రూపాయలు పెన్షన్ పెంపు జరగలేదని అన్నారు. జర్నలిస్టులకు ఎక్రిడేషన్ హెల్త్‌కార్డులు కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. మద్యపాన నిషేదం పక్కదారి పట్టిందని అన్నారు. జాబ్ కేలండర్ ఏమైందని ప్రశ్నించారు. ఒక్కటీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని అన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో లూటీ చేశారని అన్నారు. ఇసుకపై ఆదాయాన్ని దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి సరఫరా అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ యాదవ్, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళ కార్యదర్శి ఆశి లీలారాణి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## వైకాపా దగాకోరు ప్రభుత్వం

కంచిలి, జూలై 17 ప్రభాతవార్త



రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైకాపా ప్రభుత్వం దగాకోరు ప్రభుత్వమని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు అన్నారు. సోమవారం కంచిలిలో భవిష్యత్ గ్యారెంటీ చైతన్య బస్సుయాత్ర మఠం కంచిలి నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా తెదేపా అధ్యక్షులు కూన రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పథకాలు అందించడంతో పాటు ఉచిత గ్యాస్ ఇస్తారని అన్నారు. ఎక్కడికి వెళ్లినా, ఎటువైపు చూసినా రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ అవినీతి కనిపిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారని చెప్పారు. ఈ ర్యాలీలో 50 కార్లు, 300 బైక్‌లు, ఆటోలతో పాటు వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఇచ్ఛాపురంనియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కంచు కోట అని చెప్పారు. కార్యక్రమంలో బంగారు కురయ్య, మద్దిల ఆనంద్, గుమ్మడి వెంకటరావు, మాదిన రామారావు, జగదీష్ పట్నాయక్, బొడ్డు అప్పారావు, మర్రిపాటి పూర్ణ, బొడ్డ కిరణ్, వాసాల రమేష్, ఎంఎస్‌పల్లి, కంచిలి, పోలేరు, తలతంపర, బొగాబెణి ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్ తొలగింపు



కంచిలి, జూలై 17 ప్రభాతవార్త

కంచిలి మండలం జలంత్రకోట పంచాయతీ సచివాలయం పరిధిలో గల వాలంటీర్ ఎస్.భువనేశ్వర్ జగనన్న అందిస్తున్న పథకాలకు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో అధికారులు విచారణ జరిపి తొలగించారు. భువనేశ్వర్ జలంత్రకోట పంచాయతీలో గల చాలా మంది దగ్గర ప్రతి పథకానికి డబ్బులు వసూలు చేయడంతో జగనన్న సురక్ష సమావేశంలో ఆయనపై ఫిర్యాదు రావడంతో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి ఒక టీంను ఏర్పాటు చేశారు. ఆ టీంలో సెక్రటరీ ఈశ్వరావు, జి.లక్ష్మి వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, రంగారావు విచారణకు వెళ్లి పైసలు వసూలు చేస్తున్నట్లు రుజువు కావడంతో అధికారులకు తెలియజేశారు. ఆయనను వాలంటీర్‌గా తొలగించినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## అర్హులకు మరింత లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష

కోటబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త



అర్హులకు మరింత లబ్ధి చేకూర్చేందుకే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని వైసీపీ టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. సోమవారం మండలంలోని చిన్న సాన గ్రామంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాల ద్వారా సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నప్పటికి సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారేమోనని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ధ్యేయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు అందివ్వడం జరుగుతుందన్నారు. అర్హులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, సర్పంచ్ బోనెల పావని, ఎంపీటీసీ నంబాళ్ల రాజశేఖర్, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, బోనెల ఎల్లయ్య, రామేశ్వరం సర్పంచ్ బెలమర మహేష్, బలగ సూర్యారావు, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామపెద్దలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కళింగ కోమటి జాతిని ఓబిసిలుగా గుర్తించాలి



కోటబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త

కళింగ కోమటి జాతిని ఓబిసిలు గుర్తించాలని కళింగ కోమటి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బోయిన గోవిందరాజులు కోరారు. సోమవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సమస్య రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే ప్రధాన కార్యదర్శికి ఈమెయిల్ ద్వారా వినతిపత్రం పంపించడం జరిగిందన్నారు. వ్యక్తిగతంగా కూడా కలవనున్నామన్నారు. ఎన్‌సిబిసి చైర్మన్ న్యూఢిల్లీవారు, అలాగే సంబంధిత కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వానికి అడిగిన సమాచారం త్వరితగతిన స్పందించి ప్రభుత్వం అందజేయాలని ఆయన కోరారు. శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఈ సమస్యపై పార్లమెంట్‌లో ప్రస్తావన రావడం తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ నెల 24న కొంత మంది ప్రతినిధులు న్యూఢిల్లీ వెళ్లనున్నామని 25న ఎన్‌సిబిసి చైర్మన్‌కు సంబంధిత కేంద్ర మంత్రికి కలిసి సమస్యను విన్నవించనున్నట్లు ఆయన అన్నారు. ఈయనతో పాటు సాధికార సమితి డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

## మాకు అదనంగా ఒక జూనియర్ లైన్‌మెన్ కేటాయించండి

**మండల సాధారణ సర్వసభ్య సమావేశం**



మెళియాపుట్టి, జూలై 17 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారు. చాపర గ్రామ సర్పంచ్ రామారావు విద్యుత్ సమస్యలపై మాట్లాడుతూ మా గ్రామానికి 420 ఎలక్ట్రికల్ పోల్స్ ఉన్నాయని, మాకు అదనంగా ఒక జూనియర్ లైన్‌మెన్ కేటాయించాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. లైన్‌మెన్ లేనందున గొప్పలి, ముక్తాపురం, మాకన్నపల్లి,పెద్దపద్మాపురంకు సంబంధించి విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని సభ్యులు ఎలక్ట్రికల్ ఏఈకి తెలిపారు. ఆరోగ్యశాఖకు సంబంధించి మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ జ్వరాలకు సంబంధించి తెలిపారు. నీటి నిల్వలు, ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని, నీళ్ల ట్యాంక్‌లను క్లీనింగ్ చేయాలని, క్లోరినేషన్ చేయాలని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ పిల్లలకు పోషకాలు గురించి తెలిపారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు ఉన్నది బోర్డు పెట్టమని ఎంపీపీ తెలిపారు. ఎపిఓ రవికుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ పనులు ఏడుకోట్ల 70లక్షల వరకు చేశామని తెలిపారు. మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు యూరియా, డిఎపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కౌలు రైతులకు 400 కౌలు రైతు కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సుమారు కోటి రూపాయల సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఐటిడిఎ ఇంజనీర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆగస్టు 15 కల్లా ఏకలవ్య స్కూల్ మెళియాపుట్టిలో ప్రారంభం జరగాల్సి ఉందని అన్నారు. పంచాయతీరాజ్ శాఖపై జరిగిన చర్చలో గ్రామ సచివాలయాలు ఆర్‌బికెలు గూర్చి తెలిపారు. అందుకు పెద్దపద్మాపురం ఎంపీటీసీ ప్రతినిధి ఉల్లాన రుషి మాట్లాడుతూ మా ఆర్‌బికెకి సంబంధించి ఇసుక 78వేలు, సిమెంట్ 49వేల రూపాయలు మాకు ఇవ్వకుండా ఇచ్చినట్లు లెక్కలు చూపించారని అది ప్రతి మీటింగ్‌లో తెలిపినా ఇంతవరకు దాని పరిష్కారం జరగలేదన్నారు. అనంతరం మిగతా శాఖల వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముగియడం జరిగింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, ప్రత్యేక ఆహ్వానితులు ఉదయ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ బాలరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అలికాన మాధవరావు,ఎంపిడిఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## తుపాన్ నష్ట బాధిత రైతులను ఆదుకోవాలి

**వాలంటీర్లుకు వేలిముద్రలు ఇస్తే ప్రమాదం -తెలుగుదేశం బస్సుయాత్రలో కూన రవికుమార్**

కవిటి, జూలై 17 ప్రభాతవార్త



తుపాన్ ప్రభావిత ఉద్దానం రైతుల నష్టపరిహారాన్ని అందించేందుకు మీరంతా చిత్తశుద్ధితో కృషి చేయాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు రైతులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. సోమవారం కవిటి మండలంలో తెలుగుదేశం పార్టీ బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు రైతులు తిత్లీ తుపాన్‌లో జిల్లాకు చెందిన సుమారు 7వేల మంది రైతులకు కొబ్బరి, జీడికి సంబంధించిన నష్టపరిహారం అందలేదని మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కూన రవికుమార్‌కు వినతిపత్రం అందించి వేడుకున్నారు. కాగా జిల్లా తెలుగుదేశం అద్యక్షుడు కూన రవికుమార్ మాట్లాడుతూ వాలంటీర్లుకు ఈ వేలిముద్రలు వేస్తే భవిష్యత్తులో మీ కుటుంబం యావత్తు సమాచారం తల వెంట్రుక నుంచి ఆస్తిపాస్తులు బొటనవేలి వరకు సమాచారం అందించడం జరుగుతుందని దీని వల్ల అనేక నష్టాలు ఉన్నాయని ఇందుకు ఇటీవల జరిగిన సంఘటనలే తార్కాణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యే కలమట మోహనరావు, మాజీ జెడ్పీటీసీలు బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, పలువురు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర బీసీ కోకన్వీనర్ కొర్రాయి వాసుదేవరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఓటమితో జకోవిచ్ కన్నీటి పర్యంతం

**వింబుల్డన్:** వింబుల్డన్ పురుషుల సింగిల్స్‌లో ఏడుసార్లు టైటిల్ సాధించిన 36 ఏళ్ల నొవాక్ జొకోవిచ్‌పై 20 ఏళ్ల అల్కరాస్ గెలుపుసాధించి వింబుల్డన్ టైటిల్ ముద్దాడాడు. 4గంటల 42 నిమిషాలపాటు సాగిన ఈ ఫైనల్‌మ్యాచ్ అత్యంత ఉత్కంఠగా సాగిన సంగతి తెలిసిందే. జకోవిచ్‌ఓటమి ఆతనితోపాటు కోట్లాదిమంది అభిమానులను కంటతడిపెట్టించింది. తాను మ్యాచ్ ఓడినా అభిమానుల్లో ఉన్న కుమారుడు నవ్వుతూ కనిపించడం సంతోషాన్నిచ్చిందని జకోవిచ్ కన్నీరు పెట్టాడు. ఇది నారోజు కాదు అల్కరాజ్‌రోజు అని మొదటి టైటిల్ గెలిచిన అల్కరాజ్‌కు అభినందనలు, అద్భుతంగా సర్వ్‌లు, ప్లేస్‌లుచేసాడు. మ్యాచ్ ఓడిపోవడం నాకుకూడా చాలాబాధగా ఉంది. రెండుమూడు, ఫైనల్స్‌లో పరాజయం చెందాను. కానీ ఈమ్యాచ్ మరింత బాధగా ఉందన్నాడు. నా చరిత్రలో ఎన్నో అద్భుతగేమ్‌లు ఆడానని, ఈమ్యాచ్‌కూడా అందులోచేరుతుందన్నాడు. 2022లో యుఎస్ ఓపెన్ నెగ్గిన కార్లోస్ అల్కరాస్‌కు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్‌లు గెలిచి జోరుమీదున్న జొకోవిచ్ విబుల్డన్ ఫైనల్‌లో ఓటమిపాలు కావడం జీర్ణించుకోలేకపోయాడు.చ 2018నుంచి వరుసగా నాలుగుసార్లు వింబుల్డన్‌టైటిల్ సాధించిన జకోవిచ్‌కు ఈసారి చిన్నకుర్రాడు షాక్ ఇచ్చాడు. వింబుల్డన్ టైటిల్ గెలిచిన అల్కరాస్‌కు 23 లక్షల 50 వేల పౌండ్లు లభించాయి. మన కరెన్సీలో 25.29 కోట్ల నగదు దక్కింది. రన్నరప్‌గా నిలిచిన జకోవిచ్‌కు 12.64 కోట్లు వచ్చాయి. జకోవిచ్‌పై అల్కరాస్ 1-6, 7-6, 6-1, 3-6, 6-4 తేడాతో ఓడించి టైటిల్ సాధించాడు. 20 ఏళ్లుగా పురుషుల టెన్నిస్‌లో రోజర్ ఫెదరర్, రాఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్‌ల హవానడిచింది. ఇపుడు కొత్తగా చిన్నవాడయిన అల్కరాస్ హవా ప్రారంభం అయింది.

## భారత్ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో వీడని జాప్యం



**గువాహతి:** భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరింత జాప్యం జరిగేసూచనలున్నాయి. గువాహతి హైకోర్టు ఈనెల 28వ తేదీ ఎన్నికల పిటిషన్‌పై విచారణచేస్తామని వెల్లడించడంతో ఈనెలలో జరగాల్సి న ఎన్నికలు కచ్చితంగా వాయిదాకు వెళతాయి. ఈనెల 11వ తేదీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా గువాహతి హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. అస్సాం రెజ్లింగ్ సంఘం దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించేక్రమంలో ఎన్నికల ప్రక్రియను నిలిపివేసింది. భారత సమాఖ్యలో తమకు సభ్యత్వం హక్కు ఉందని అస్సాం సంఘం వాదిస్తోంది. అయితే జాతీయ సమాఖ్య ఈ సంఘానికి వోటింగ్ హక్కులను తిరస్కరించింది. అంతేకాకుండా గుర్తింపునివ్వలేదు. అస్సాం సంఘం న్యాయవాది దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ విచారణకు ఈ కేసు వాయిదాపడిందనిఅన్నారు. జాతీయ సమాఖ్యతరపున న్యాయవాది కోర్టుకు రాలేదు. క్రీడామంత్రిత్వశాఖ ప్రతినిధి హాజరయి వారంరోజులపాటు వ్యవధిఇవ్వాలని అఫిడవిట్ దాఖలుచేస్తామని చెప్పారు. అయితే కోర్టు క్రీడాశాఖను ఈనెల 26వ తేదీలోపు దాఖలుచేయాలని ఆదేశించింది. ఐఒసి తాత్కాలిక కమిటీ ప్రతివాదిగా ఉన్నప్పటికీ కేసు విచారణలో తమ తరపు న్యాయవాది ఎవ్వరూ రాలేదు.

## ధోనీ ముందు నానోరు మూతపడిపోతుంది

### -స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ అంటే తనకు మాటలు రావని, ఆతని ముందు నిలుచుంటే మాట్లాడలేకపోయేవాడినని సీనియర్‌క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్‌అన్నాడు. వాస్తవానికి ధోనీ టీమ్‌లో ఎంతకూల్‌గా ఉంటాడో సహచర ఆటగాళ్లతోనూ అంతే సరదాగా ఉంటాడు. అందుకేజట్టులోని ఇతర ఆటగాళ్లుకూడా ఆతడిని ఆరాధిస్తూ ఉంటారు. ఇక ఛాన్స్ దొరికితే ధోనీ వారికి ఆటలో సూచనలు,మెళకువలు చెపుతాడు. మహీ కెప్టెన్సీలోనే ఎదిగిన స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ ఆతడితో తన అనుబంధాన్ని ఒక ఇంటర్వ్యూలో స్పష్టంచేసాడు. ఆన్‌ఫీల్డ్, ఆఫ్‌ఫీల్డ్‌లో తనచేష్టలతో ఆటపట్టించే చాహల్ ధోనీ ఎదురుపడితేమాత్రం సైలైంట్ అయిపోతాడట. తనే స్వయంగా చెప్పాడు. ధోనీముందు మాత్రమేనేను సైలెంట్‌గా ఉంటాను. ఆతడు నాముందుకువచ్చేసరికి నానోరు ఆటోమేటిక్‌గా మూతపడుతుంది. అనవసర విషయాలు మాట్లాడను. మహీభాయ్‌ముందు కూర్చుని అతడు అడిగిన వాటికి మాత్రమే సమాధానమిస్తానని లేకపోతే నిశ్శబ్దంగ్గా ఉంటానని చాహల్ వివరించాడు. దక్షిణాఫ్రికా టి20 సిరీస్‌లో ధోనీ తనభుజం తట్టిమరీ ప్రోత్సహించిన అంశాన్ని ఛాహల్ గుర్తుచేసాడు. ధారాళంగా పరుగులు ఇస్తుండటంతో ధోనీ తనవద్దకు వచ్చి ఈరోజు నీదికాదు అయినా పర్లేదు అంటూ భుజం తట్టివెళ్లాడని అదే తనకు ధైర్యాన్ని పెంచిందని చెప్పాడు. చాహల్ ఇప్పటి వరకూ 72వన్డేలు ఆడి 121వికెట్లు తీసాడు.75 టి20లు ఆడి91 వికెట్లు సాధించాడు. ఐపిఎల్‌లో కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు.




## ధోనీ రికార్డు కోహ్లీ బ్రేక్!

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లుకలిపి టీమిండియా తరపున అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన రెండోప్లేయర్‌గా నిలిచాడు. టీమిండియా దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీ రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న విరాట్‌కోహ్లీ తొలి టెస్టులో అర్థసెంచరీతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 141 పరుగుల తేడాతో గెలిచింది. దాంతో అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ 296వ విజయం అందుకున్నాడు. ఈజాబితాలో సచిన్ టెండూల్కర్ 307 విజయాలతో టాప్‌లో ఉంటే ధోనీ 2195 విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. మరో 12 విజయాలుసాధిస్తే కోహ్లీ టెండూల్కర్ రికార్డును కూడా అధిగమించే వీలుంటుంది. డొమినికావేదికగా జరిగిన తొలిటెస్టులో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఇపుడు ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా అగ్రస్థానంలో ఉంది.

# రెండోటెస్ట్‌మ్యాచ్‌కు టీమిండియా రెడీ



**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్ పర్యటనలో రెండో జట్టుకు టీమిండియా మార్పులుచేర్పులతో సిద్ధం అవుతోంది. విండీస్ రాజధాని వేదికగాజరిగే రెండో టెస్టులో అతిథ్య వెస్టిండీస్‌పై గెలిచి తీరాలన్న పట్టుతో ఉంది. కనీస పోటీకూడా ఇవ్వలేక అభాసుపాలైన వెస్టిండీస్ రెండో టెస్టులోనైనా మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తోంది. భారత ఆటగాళ్లు రికార్డులు కొల్లగొడుతున్నారు. సెంచరీలమోత మోగిస్తున్నారు. తొలిటెస్ట్‌లో అరంగేట్ర ప్లేయర్ యశస్విజైస్వాల్‌తోపాటు రోహిత్‌శర్మ సెంచరీలతో సత్తా చాటారు. విరాట్‌కోహ్లీ తృటిలో శతకంచేజార్చుకున్నాడు. 20న జరిగే రెండో టెస్ట్‌మ్యాచ్‌లో ఎలాంటి మార్పులు లేకుండానే దిగాలనిచూస్తోంది. బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్‌స్తే సీనియర్లకు రెస్ట్ ఇస్తారు. రుతురాజ్ గైక్వాడ్‌కు ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే రోహిత్‌శర్మ, కోహ్లీల్లో ఒకరు బెంచ్‌కేపరిమితం అవుతారు. రోహిత్‌కెప్టెన్ అయినందున కోహ్లీకే రెస్ట్ ఇస్తారని చెపుతున్నారు. 99శాతం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటిమ ఆర్పులు ఉండనవ తెలుస్తోంది.ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా అక్షర్‌పటేల్‌ను ఆడించాలనుకుంటే జయదేవ్ ఉనద్కత్‌బెంచ్‌కుపరిమితం అవుతాడు. ఇక వెస్టిండీస్‌తో రెండోజట్టుఅంచనాగా యశస్విజైస్వాల్, రోహిత్‌శర్మ,శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, అజింక్యారహానె, రవీంద్రజడేజా, ఇషాన్‌కిషన్,రవిచంద్రన్ అశ్విన్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్‌ఉనద్కత్/అక్షర్‌పటేల్, మహ్మద్ సిరాజ్‌లుంటారని అంచనా.

# ఆర్సీబీలో ఆ ఇద్దరికీ ఇక చెక్!



**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ప్లేఆఫ్స్‌చేరలేకపోయిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు శిబిరంలో ప్రక్షాళన సాగుతోంది. ఆ ఫ్రాంచైజీ కోచింగ్ స్టాఫ్‌ను మార్చేస్తోంది. క్రికెట్ ఆపరేషన్స్ డైరెక్టర్ మైక్ హసన్, హెడ్‌కోచ్ సంజయ్ బంగర్‌ల కాంట్రాక్టుపొడిగించే ఉద్దేశ్యంలో ఆర్సీ బీ లేదని స్పష్టం అయింది.వీరికాంట్రాక్టులు డిసెంబరులోముగుస్తాయి. కానీఫ్రాంఛైజీలు సాధారణంగా ఇప్పటినుంచి సెప్టెంబమరులోగా కాంట్రాక్టులు రెన్యువల్‌చేస్తాయి. కానీ ఇద్దరి కాంట్రాక్ట పొడిగించే యోచనలో ఆర్సీబీలేదని చెపుతున్నారు. కివీస్‌కు హెడ్‌కోచ్‌గా పనిచేసిన మైక్ హెసన్ 2019లో బెంగలూరు ఫ్రాంచైజీలో చేరాడు. చసైమన్ కటిచ్‌రాజీనామా తర్వాత 2022 సీజన్‌కు ముందు ఆర్సీబీ సంజయ్‌బంగర్‌ను హెడ్‌కోచ్‌గా ప్రమోట్‌చేసింది. ఇద్దరి కాంట్రాక్టులు రివ్యూచేస్తున్నామని ఎవరినీ తప్పించడంలేదని ఆర్సీబీహెడ్ రాజేశ్‌మీనన్ చెపుతున్నారు. కానీ ఇద్దరినీ వదులుకునేందుకు ఆర్సీ బీ సిద్ధం అయిందని సమాచారం. గతసీజన్‌లో ప్లేఆఫ్స్ చేరలేకపోవడం, ఇప్పటివరకూ ఐపిఎల్ ట్రోఫీ నెగ్గలేకపోవడంతో బంగర్, హెసన్‌ను ఆర్సీబీ తప్పిస్తున్నట్లు భావిస్తున్నారు. టాప్4లో నిలిచేందుకు చివరి లీగ్‌మ్యాచ్‌వరకూ పోరాడినా ఫలితం లేకపోయింది. మిడిలార్డర్ బలహీనంగా ఉండటం బౌలర్ల ప్రదర్శన అంతంతమాత్రంగా ఉండటంతో ఆజట్టు కీలక మ్యాచ్‌ల్లో తడబడింది. బంగర్‌స్థానంలో విదేశీ హెడ్‌కోచ్‌ను తీసుకుంటారా లేకభారత్‌నుంచే తీసుకుంటారాఅన్నది స్పష్టత రావాల్సి ఉంది. మహిళా లీగ్‌లో జట్టు ఇన్‌ఛార్జిగా కూడా హెసన్‌పనిచేసాడు. తొలిసీజన్‌లో 5జట్లు డబ్ల్యుపిఎల్‌బరిలోకి దిగితే స్మృతిమంధాన నేతృత్వంలోని బెంగళూరు నాలుగోస్థానంలోనిలిచింది.

# స్టాక్ సూచీల్లో లాభాల జోరు

**ముంబై, జులై 17:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు కొత్త రికార్డులు సృష్టించాయి. కొన్ని రోజులుగా వరుస లాభాలతో దూసుకు పోతున్న సూచీలు కొత్త జీవితకాల గరిష్టాల ను తాకినట్లు స్పష్టం అవుతోంది. అంచనాలకు తక్కువగా చైనా వృద్ధి గణాంకాలు వెలువడటంతో ఆసియా మార్కెట్లు ప్రతికూలంగా స్పందించి నప్పటికీ మన మార్కెట్లు రాణించడం విశేషం. ముఖ్యంగా ఆర్థిక రంగ షేర్లలో కొను గోళ్లు పెరిగాయి. హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్ల లో కొనుగోళ్లు సూచీలకు కలి సొచ్చాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ 19.700 ఎగువన ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.05గా ఉంది. ఉదయం 66,148 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,256 వద్ద గరిష్టం చూసిన సూచి చివరికి 529.03 పాయింట్ల లాభంతో 66,589.93 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు లాభాలతో 19,711.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో భారతీయ స్టేట్ బ్యాంకు, విప్రో, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు రాణించాయి. టాటా మోటార్స్ భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు నష్టాలు చవిచూసాయి. ఆటో మినహా మిగిలిన రంగాల్లో షేర్లు లాభాల్లోనే ముగిసాయి. ఏంజెల్‌వన్‌కు ఎన్‌ఎస్ఇ జరిమానా విధించింది. నిబంధనలు పాటించలేదని బ్రోకరేజి సంస్థ ఏంజెల్ వన్ లిమిటెడ్‌కు ఎన్‌ఎస్ఇ 1.67 కోట్ల జరిమానా విధించింది. ఆరునెలలపాటు అథరైజ్డ్ వ్యక్తులను నియ మించవద్దని సూచించింది. ఈ పరిణామంతో ఏంజెల్‌వన్ స్టాక్ ఇంట్రాడేలో ఏడుశాతం నష్టపోయింది. ప్రస్తుత వ్యాపారంపై ఈ జరిమానా ప్రభావం ఎక్కడా ఉండదని ఏంజెల్‌వన్ ప్రకటించింది.



## వైఫైని తలదన్నే లైఫై ఎంట్రీ !




**న్యూఢిల్లీ, జులై 17:** మొబైల్ వినియోగం విపరీతంగా పెరగడంతో ఇంటర్నెట్ లేనిదే రోజు గడవడం లేదు. స్పీడ్ విషయంలో వైర్డ్ నెట్‌వర్క్‌తో పోలిస్తే వైర్ లెస్ కొంత వెనకబడిందని చెప్పవచ్చు. పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా స్పీడ్ పెంచడానికి, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలను విస్తరించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. అతిత్వరలో అందుబాటులోకి రానున్న లైఫై టెక్నాలజీని గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వైఫై స్పీడ్ చూసి మనం థ్రిల్ అవుతున్నాం. ఒకవేళ దానికి 100 రెట్లు వేగంతో ఇంటర్నెట్ వినియోగించుకోగలిగితే, ఇది త్వరలోనే సాకారం కానుంది. 802.11 వైఫై స్పీడును ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఇఇఇ) అప్‌డేట్ చేస్తోంది. లైట్ ఫిడిలిటీ (లైఫ్)గా పిలుచుకుని 802.11బిబి అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. వైఫైలో సాధారణంగా వినియోగించే రేడియో ఫ్రీక్వెన్సీ బదులు లైఫైలో కాంతి ద్వారా డేటాను ప్రసారం చేస్తారు. తద్వారా దాదాపు కాంతి వేగంతో ఇంటర్నెట్ అందుకునే అవకాశం లభిస్తుంది. ఈ సాంకేతికత ద్వారా 224 జిబి స్పీడ్ సాధించవచ్చని చెబుతున్నారు. దీనికోసం మోడెమ్స్, రూటర్స్, రిసీవర్స్ వంటి ఇతర పరికరాల అవసరం కూడా ఉండదు. ఇంట్లో వీధి లైట్లలో ఉపయోగించే లెడ్ బల్బులకు లైఫై టెక్నాలజీని కనెక్ట్ చేయవచ్చు. తద్వారా అదనపు విద్యుత్ వినియోగం ఖర్చు కూడా ఉండదు. ఈ సాంకేతికతను ఉపయోగించి దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించవచ్చు. అతి త్వరలోనే ఈ టెక్నాలజీ ఇంటర్నెట్‌ను ఏలుతుందని అంచనా.

## భారీగా తగ్గిన పెట్రోడీజిల్ విక్రయాలు!



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా ఈ నెలలో ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలు గణనీయంగా క్షీణించాయని గణాంకాలు తెలిపాయి. జూన్ నెలలో మొదటి పక్షం రోజులతో పోలిస్తే ఈ నెలలో ప్రయాణాలకు డిమాండ్ తగ్గడం వల్ల ఇంధన విక్రయాలు కూడా దెబ్బతిన్నాయి. జులై 1 నుంచి 16వ తేదీల మధ్య రోజువారీ డీజిల్ అమ్మకాలు 19.7శాతం తగ్గి 29.6 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని గణాంకాలు వెల్లడించాయి. సాధారణంగా వర్షాకాలంలో వినియోగం పడిపోతుంది. వ్యవసాయం రంగం నుంచి కూడా గిరాకీ చాలా తక్కువగా ఉంటుంది. అయితే ఈ సారి ప్రైవేట్ రిఫైనరీ కంపెనీలు ప్రభుత్వ రంగ సంస్థల కంటే కొంత తక్కువకే ఇంధనాన్ని విక్రయిస్తుండడంతో డీజిల్ అమ్మకాలు ప్రభావితమయ్యాయి. ప్రభుత్వ రిటైలర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం రోజువారీ పెట్రోల్ అమ్మకాలు 10.8శాతం క్షీణించి 12.6లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకున్నాయని డేటా పేర్కొంది. ఇక విమానాలకు వాడే జెట్ ఇంధనం డిమాండ్ 6.1శాతం పెరిగి 3,01,800 టన్నులకు చేరుకుంది.


## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లాభం రూ.12,370.38 కోట్లు

**ముంబై, జులై 17:** ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆకర్షణీయ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.12,3709.38 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే నికర లాభం 29.13శాతం పెరగడం విశేషం. గతేడాది రూ.9,579.11 కోట్ల నికర లాభాన్ని కంపెనీ ప్రకటించగా, మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.12,594.47 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. నికర వడ్డీ ఆదాయం రెండు శాతం పెరిగి రూ.23,599 కోట్లుగా నమోదుచేసింది. సమీక్షా త్రైమాసికంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆదాయం 62,021 కోట్ల రూపాయలకు పెరిగింది. గతేడాది ఆదాయం రూ.44,202 కోట్లు మాత్రమే. నిర్వహణ వ్యయాలు రూ.11,355 కోట్ల నుంచి రూ.15,177 కోట్లకు పెరిగినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. గతేడాది 1.28 శాతంగా ఉన్న స్థూల నిరర్థక ఆస్తులు 1.17శాతానికి తగ్గినట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంకు మొత్తం డిపాజిట్లు 19శాతం పెరిగి 19.13 లక్షల కోట్లకు చేరినట్లు వెల్లడించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం అనంతరం వెలువడిన తొలి ఫలితాలు ఇవే కావడం విశేషం.




## అంబానీకి రూ.70వేల కోట్ల రాబడి

**ముంబై, జులై 17:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సామ్రాజ్యం తన పెట్టుబడిదారులకు భారీ పెట్టుబడి అవకాశాన్ని కల్పించింది. జులై 20న రిలయన్స్ ఇండస్ట్రీస్ రెండోసారి ఇండియన్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్ట్ కానుండడంతో గతవారం రోజులుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ ర్యాలీని నమోదు చేశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌కు చెందిన ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్మ్ రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ జులై 20న డీమెర్జ్ చేయబడి ముంబై స్టాక్‌ఎక్ఛేంజీలో లిస్ట్ చేయబడుతోంది. రిలయన్స్ షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులందరికీ స్పిన్-ఆఫ్ కారణంగా రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 1:1 షేర్లు పొందుతారు. అంటే రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను కలిగి ఉన్న ఇన్వెస్టర్లకు అదే సంఖ్యలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు ఇవ్వబడతాయి. దాదాపుగా ఐపిఒ తరహా పెట్టుబడి అవకాశం కావడంతో రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి ప్రైవేట్ ఈక్విటీ ఇన్వెస్టర్ల వరకు రిలయన్స్ షేర్లలోకి భారీ మొత్తాలను కుమ్మరిస్తున్నారు. అంబానీల వ్యాపారంపై నమ్మకం ఉన్న చాలా మంది ఇన్వెస్టర్లు తమ సొమ్మును పెట్టుబడి పెట్టేందుకు అస్సలు వెనకాడడం లేదు. దీంతో ఒక్కసారిగా రిలయన్స్ షేర్లకు డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఈ కారణంగా గడచిన వారం 5రోజుల్లోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ మార్కెట్ విలువ రూ.69,990.57 కోట్లు పెరిగి మొత్తం మార్కెట్ విలువ 18.53 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది.



# వాణిజ్యం

## ఐపిఒకు 'ఫ్లెయిర్' పెన్నుల కంపెనీ !

**ముంబై, జులై 17:** ప్రముఖ పెన్నుల తయారీ సంస్థ ఫ్లెయిర్ రైటింగ్‌ఇండస్ట్రీస్ త్వరలో ఐపిఒకు రానుంది. ఈపబ్లిక్ ఆఫర్ ద్వారా కంపెనీ రూ.745 కోట్ల మేర నిధులను సమీకరించాలని భావిస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి ప్రాథమిక పత్రాలను దాఖలు చేసింది. కంపెనీ అందచేసిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టర్ (డిఆర్‌హెచ్‌పి) ప్రకారం, ఐపిఒ మొత్తం రూ.365 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను, ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ ఎంటిటిల నుంచి రూ.380 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ప్రస్తుతం కంపెనీలో 100శాతం వాటాను ప్రమోటర్లు, ప్రమోటర్ గ్రూప్ సంస్థలు కలిగి ఉన్నాయి. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ తన పెన్నుల తయారీ ప్లాంట్ ఏర్పాటుతో పాటు మూలధన అవసరాలకు, ఇతర కార్యక్రమాల కోసం ఉపయోగించుకున్నట్లు తెలిపింది. ఫ్లెయిర్ బ్రాండుతో దేశీయ మార్కెట్లో ఆదారణ కంపెనీ 45 యేళ్లుగా పెన్నుల తయారీ రంగంలో మొదటి మూడు సంస్థల్లో ఒకటిగా ఉంది. కంపెనీ పెన్నులతో పాటు స్టేషనరీ ఉత్పత్తులు, కాలిక్యులేటర్ సహా ఇతర రైటిన్ పరికరాలను తయారు చేస్తుంది. అలాగే గృహోపకరణాలు, స్టీల్ బాటిళ్ల తయారీలోనూ విస్తరించింది.

## ఆఫ్‌లైన్ సేల్స్‌పై షావోమీ ఫోకస్

**న్యూఢిల్లీ, జులై 17:** భారత్ మార్కెట్లో రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచే దానిపై దృష్టిసారించనున్నట్లు చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ షావోమీ ఇండియా వెల్లడించింది. తొలి నుంచి ఆన్‌లైన్ అమ్మకాల నుంచి గణనీయమైన వృద్ధిని సాధిస్తున్న షావోమీ కంపెనీ ఇక మీదట రిటైల్ ఔట్‌లెట్ల నుంచి అమ్మకాలను పెంచాలని భావిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పెరుగుతున్న స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌గా ఉన్న భారత్‌లో 44 శాతం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరుగుతున్నాయి. అయితే ఇటీవల శాంసంగ్ నుంచి పెరిగిన పోటీని తట్టుకునేందుకు షావోమీసంస్థ ఆన్‌లైన్ అమ్మకాలకే పరిమితం కాకుండా రిటైల్ ఔట్‌లెట్ల నుంచి వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఉంది. ఆఫ్‌లైన్ మార్కెట్లో తమ అమ్మకాలు ఆన్‌లైన్‌లో కంటే చాలా తక్కువగాఉన్నాయని షావోమీ ఇండియా హెడ్ తెలిపారు. ఆఫ్‌లైన్‌మార్కెట్లో ఇతరస్మార్ట్‌ఫోన్ బ్రాండ్లు బలమైన పట్టు కలిగి ఉన్నాయి. ఈ యేడాది తమ మొత్తం అమ్మకాల్లో ఆఫ్‌లైన్ నుంచి కేవలం 34 శాతమే జరిగాయి. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 18 వేల స్టోర్లున్నాయి. దీన్ని రానున్న రోజుల్లో గణనీయంగా విస్తరించే పనిలో ఉన్నామని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.